అముద్రితాంధ్రగ్రంథసర్వస్వము, ౯.

121

శ్రీరంగమాహాత్మ్యము.

ఇది

కట్టా వరదరాజేంద్రకవిచే

రచియింపఁబడి

శ్రీ చెలికాని లచ్చారావుగారిచే

సంపాదింపఁబడినది.

చిత్రాడ:

శ్రీ రామవిలాస ముద్రాక్షరశాల ముద్రితము.

1921.

వెల రు 1—8—0.

పీఠిక.

కవి వంశము.

ఈ శ్రీరంగమాహాత్మ్యమును వ్రాసిన కవి కట్టా వరదరాజేంద్రుఁడు. ఇతఁడు వేంకటేశ్వరభక్తుఁ డనియు, యతిరాజస్వామి యను వైష్ణవగురువు శిష్యుఁ డనియు, హరిదాసరాజ కృష్ణాంబా సతీరత్నములకుఁ బుత్రుఁ డనియు నతని కృత్యాదివలనఁ దెలియవచ్చుచున్నది. ఈతఁ డొక ప్రభుఁ డైనట్లును, పాతలోఁ గృత్యాదియందు స్వప్నవివరములు మొదలగునవి యాముక్తమాల్యద ననుకరించె ననియుఁ గూడఁ జూడ నగును. ఈతఁడు తాను సూర్యవంశపువాఁడ ననియు, కరికాళచోళ విభు, బిజ్జలరాజుల సంతతివాఁడ ననియుఁ జెప్పుకొనినాఁడు. కావున క్షత్రియుఁ డని చెప్పుకొనుట కవి మతము. ఇతఁడు దానచింతామణి యనియుఁ దెలియుచున్నది. ఇతఁ డళియరామరాజు పెదతల్లి కుమారుఁ డని శ్రీ మానవల్లి రామకృష్ణ కవిగారు తాము ప్రకటించిన భైరవుని గ్రంథ పీఠికలో వ్రాసి యున్నారు. కాని దాని కాధారములు చూపరైరి.

కవి కాలనిర్ణయము.

ఇదివఱకు వ్రాసిన శ్రీరంగమాహాత్మ్యములను గూర్చియు, భైరవకవి, వరద రాజకవుల కాలనిర్ణయమును గూర్చియు శ్రీ వంగూరి సుబ్బారావుగారు హితకారిణి (23_12_17 ; 1_1_18) ఆంధ్రపత్రిక (రౌద్రి పుష్య బ 13) లలో విపులముగఁ జర్చించి యున్నారు.

భైరవుని కాలనిర్ణయమును గూర్చి శ్రీ మానవల్లి రామకృష్ణ కవిగారు స్వగ్రంథ పీఠికలో క్రీ॥ శ॥ 1500 లకుఁ బూర్వుఁ డనఁగల్గిరి. కాని శ్రీ వంగూరి సుబ్బారావు గారు 'ఆంధ్రపత్రిక సారస్వతానుబంధము (రౌద్రి, పుష్య, బ 13 శనివారము) లో నిట్లు వ్రాసిరి.

“కావునఁ బోతరాజు పై శాసనము ననుసరించి శా॥ శ॥ 1298 లో నుండెంగా నాతని తమ్మునిపుత్రుఁడు గౌరనయు నాతనిపుత్రుఁడు భైరవుఁడును క్రీ॥ శ॥ 1377 ప్రాంతముల నుందురు గాని పై మువ్వురు చరిత్రకారులును సూచించిన కాలములో నుండుట పొసఁగదు.”

భైరవుఁడు గౌరనసుతుఁడే యైనచోఁ దప్పక క్రీ॥ శ॥ 1400 పై నున్నవాఁ డనుట స్పష్టము. అనఁగా 15 వ శతాబ్దారంభమువాఁడు. వరదరాజు శ్రీ కవిగారు

చెప్పినట్లు రామరాజు బందుగుఁడైనచోఁ దప్పక 16 వ శతాబ్దము కడపటివాఁడగును. ఇరువురకు రమారమి 150 సం॥ములు పైఁగా భేద ముండియుండును. పైఁగా నాముక్తమాల్యద పోలిక లుండుట నీతఁడు 16 వ శతాబ్దము కడపటిభాగముననే యుండియుండవచ్చును.

అందువలన నీతఁడు కృత్యాదిని దనకు ముందు శ్రీరంగమాహాత్మ్యములు లేవనుటకుఁ గారణ మీతఁడు భైరవుని గ్రంథ మెఱుఁగకుండుటయే యై యుండును.

కవి మతము.

కవి వర్ణనములవలనను, కృత్యాదివలనను గూడ స్పష్టముగ వైష్ణవుఁడు. భైరవుఁడు శైవుఁడు. ఐనను భైరవుని కృతిలో శివపక్షపాత మగు నంశములు లేవని శ్రీ కవిగారనుచున్నారు. కాని భైరవునకును వరదరాజునకును భేదము కనఁబడుచున్నది. భైరవుఁడు బహుశః ధనాశచే నిది వ్రాసెను గాని వైష్ణవభక్తి శూన్యము. వరదరాజు భక్తిభరితుఁడు. ఈయంశము పెక్కుచోట్ల కనఁబడుచున్నది ఉదాహరణముగ నొక్కటి చూపెదము. ద్వితీయాశ్వాసాంతమున వరదరాజు శ్రీరంగవర్ణన కగడయు, పంచమాశ్వాసమున సర్వతీర్థమహాత్మ్యము లోని వనిత చేసిన సుకృతము భైరవుఁడు చెప్పినదానికిని, వరదరాజు చెప్పినదానికిని భేదమును జూడుఁడు.

క. ఒక వైష్ణవుఁ డర్ధనిశా, ధిక వర్షము చేత నొగిలి తీరని చలిచే
నొకచోటఁ జేరఁగాఁ గా, నక వాకిట బంచనిరుసనన్ నగాఁకుఁ దరిన్.

వరదరాజు (80 పుట).

“ సీ. పాదము॥ హరిభక్తుఁ డగుసిద్ధనకుఁ డొకఁ డేతెంచి యుండె ”

భైరవుఁడు (113 పుట).

కావున వరదరాజు వైష్ణవభక్తుఁడు. కావున నావేశమున నిందు వైష్ణవమతవిషయముల వర్ణించుచు వచ్చినట్లు కనఁబడుచున్నది. భైరవుఁడు వైష్ణవుని హరిభక్తుఁ డగుసిద్ధుఁ డనెను. వరదరాజు పక్షపాతముచే వైష్ణవు నొనర్చెను.

కవి యితర గ్రంథములు.

వరదరా జీవఱకే పరమభాగవతచరిత్రము వ్రాసి వేంకటేశ్వరునకుఁ గృతియిచ్చెనట. ఇప్పుడీగ్రంథము చిక్కుట లేదు అప్పన్నకవి యను మఱియొకఁడు పరమభాగవతచరిత్రము వ్రాసినట్లు రంగరాట్ఛందమునఁ గలదు.

కవి వివరములు.

కవి యెప్పటి వాఁడో చెప్పుటకు వీలు లేదు. కాని దాక్షిణాత్యుఁడు కావచ్చును. ఇతఁడు వేంకటేశ్వరవరప్రసాదాసాదితుఁ డనియు, చాటుధారానిర్ఘాట

సరసచతుర్విధకవితావచనాచమత్కారుఁ డనియు, సకలవిద్వజ్జనాధారుఁ డనియుఁ జెప్పుకొనినట్లు గద్యవలనఁ దెలియును.

ఇతర కవులు.

ఇతఁడు నన్నయ, తిక్కన, యెఱ్ఱన్నలను, నాచన సోముని, పెద్దిరాజును, శ్రీనాథుని మాత్రము పొగడియున్నాఁడు.

శ్రీరంగమాహాత్మ్యములు.

ఇది సంస్కృతములో గారుడపురాణమున నూఱధ్యాయములుగను బ్రహ్మాండపురాణమున తొమ్మిదధ్యాయములుగాను నున్నది. భైరవుఁడు నితఁడును గారుడపురాణమునుండియే తెలిఁగించిరి, భైరవుఁ డైదాశ్వాసములుగాను, వరదరాజు పదియాశ్వాసములుగాను వ్రాసిరి. శ్రీరంగమాహాత్మ్యము ననేకు లనేకవిధముల వ్రాసియున్నారు. క్షేత్రమాహాత్మ్యములలో నిన్ని గ్రంథము లున్న మఱియొక క్షేత్రమగపడదు.

	కవి పేరు.	కావ్యస్వరూపము.	మూలము.
1.	గుండుపల్లి జగన్నాథకవి	పద్యము	బ్రహ్మాండమే?
2.	కవి పేరు లేదు.	వచనము	బ్రహ్మాండమే
3.	భాగవతుల రామకవి	పద్యము	,,
4.	కవి పేరు తెలియదు.	పాట	తెలియదు
5.	ముకుందయోగి	ద్విపద	బ్రహ్మాండమే
6.	వరమల నరసామాత్యుఁడు	కందపద్యములు	,,
7.	చెన్నమల్లు శ్రీగిరన్న	పద్యము	తెలియదు
8	పులిపాక రామన్న	వచనము	బ్రహ్మాండమే
9.	సోమరాజు భైరవుఁడు	చంపువు	గారుడపురాణాంత
10.	కట్టా వరదరాజు	,,	గారుడము

[1, 2, 10 వివ్రాతప్రతులు ఆంధ్రపరిశోధకమహామండలిలో నున్నవి. 8, 9, ముద్రితములు. 5, 6 లు శ్రీ మానవల్లి రామకృష్ణకవిగా రుదాహరించినవి. 3. 4 ప్రతుల భాగములు చిక్కినవి. 7 వ గ్రంథము ప్రబంధరత్నావళిలోఁ గొన్ని పద్యములు లున్నవి.]

ఈ గ్రంథము లన్నిఁటిలో నుత్తమమైనవి 9, 10 సంఖ్యల గ్రంథము లని శ్రీ కవిగారి యభిప్రాయము. అందు వా రుదాహరించిన భాగములఁ బరీక్షించినను

మాకు వరదరాజు కవితాశిల్పమే మిన్నగాఁ గానవచ్చినది. పాఠకులే రెండుగ్రంథము-లను జదివి మంచిచెడ్డ లరయుదురు గాక! ఇందలి శైలికై —

గీ. మోక్షమున కాదుసరణి ముముక్షుఘోర, కలుషజలరాశితరణి సౌఖ్యములభరణి
పుణ్యములకుసరణి చంద్రపుష్కరిణి స, మాపహరణి వసించె నమ్ముద్దుని కరణి.

ఉ. వాకిటఁ దొంగిచూచియును వైష్ణవుఁ గన్గొని యెవ్వరయ్య పైఁ
గోకయు లేక యీ నిసిఁ దగుల్పడి ఘోరనువర్షధారలన్
మూకవలెన్ వణంకుచును ముచ్చముడింగినవారు లేచిరం
డీకడ యింటిలోనికని యించుక చోటొకయోర పాకలోన్.

ఈగ్రంథంబునం దచ్చటచ్చట భాషాదోషములు కొన్ని యున్నవి ప్రత్యంతరము చిక్కకపోవుటచేఁ గొన్ని యచ్చుతప్పులును బడినవి. కాని యీనెరసులు వరదరాజుని మధురకవితలో నొకలెక్కలోనివి కావు. ప్రత్యంతరము చిక్కిన రెండవ ముద్రణమున సవరించుకొందుము. కవి సంగీతకళాభిజ్ఞుఁ డనియు, మహాభక్తుఁ డనియుఁ దెల్పుభాగము లున్నవి. కవి మూలముకంటె భక్తి, వర్ణనములుఁ బెంచి రసవంతముగ వ్రాసెను. భైరవునికంటె నీతఁడు పండితుఁడు కాకపోయినను కవితలో మిన్నయనుట కేభాగమైనఁ జాలునని మాయభిప్రాయము.

ఈగ్రంథము తొండంగి గ్రామనివాసులగు మ॥ రా॥ రా॥ కందిమళ్ల వెంకయ్యగారిచే నాంధ్రపరిశోధకమహామండలి కొసఁగఁబడినది. వారిది యిచ్చినందులకుఁ గృతజ్ఞులము.

ఈపీఠికాధారములు : — 1. ఆంధ్రకవులచరిత్రము (నూతనముద్రణము) 2. ఆంధ్రులచరిత్రము 3. హితకారిణి (23-12-17 & 1-1-18 మొదలగునవి) ఆంధ్రపత్రిక (రౌద్రి, పుష్య, బ ౧౩ శనివారము) లలోని వంగూరి సుబ్బారావుగారి వ్యాసములు 4. భైరవకవి శ్రీరంగమాహాత్మ్యము పీఠిక మొదలగునవి.

చిత్రాడ,
18—3—21.

ఇట్లు,
చెలికాని లచ్చారావు,
సంపాదకుఁడు.

శ్రీరస్తు.

శ్రీరంగమాహాత్మ్యము.

ప్రథమాశ్వాసము.

:(o):

శ్రీరామాజనతాశిరోమణి వరించెన్ నాథు నంకంబుపై
నారా యాచను నెంత లేదనుచు తా నాముక్తమాల్యంబు చూ
శిరతోఁ బరి బూన్చు ధారుణిమనోలీలారతిం జొక్కనా
శ్రీరంగేశుఁడు వేంకటేశ్వరుఁడు రక్షించున్ బ్రపన్నావళిన్.

సీ. సాధితాసురవీర చక్రంబు చక్రంబు దాసుల భయములఁ దరము దరము
నమదమరానందకము నందకంబును విదళితాశ్రితమనోగదను గదను
శక్తినిర్జితశంభు శార్ఙ్గంబు శార్ఙ్గంబు నచ్యుతాజానేయు నాంజనేయు
ద్వాదశసూరుల ద్వాదశశూరుల నజకృతానతిని సైన్యాధిపతిని
నతులితైశ్వర్యరాణ సహాయు భాగ, వతగణాధ్యేయు మునిగేయు వైనతేయుం
దలఁచి పూజించి పెక్కుచందములఁ బొగడి, సేవసేయుదు నను వాక్సిద్ధికొఱకు.

మహాస్రగ్ధర.

కృతపుణ్యశ్లాఘలింపం గృతులు కృతులుగా నీప్సితార్థంబు లొందన్
బ్రతిభా పాండిత్యసందర్భములు నవరసప్రౌఢి వాటించి మించన్
శతసాహస్రప్రణామస్తవము లొనరుతున్ మామకాచార్యవర్యున్
యతిరాజస్వామి నారాయణచరణసరోజానుషం గాంతరంగున్.

ఉ. నన్నయభట్టుఁ బెద్దన నాచనసోముని సార్వభౌము తి
క్కన్నను పెద్దిరాజు మొదలై తగు నాంధ్రకవీంద్రముఖ్యులన్
సన్నుతిఁజేసి వారు రచనల్ పొసఁగించిన త్రోవఁగాంచి యా
యెన్నిక నేను గొంత రచియించుటకున్ మది నుత్సహించితిన్.

ఉ. చెప్పినపద్యముల్ రసము చిప్పిలుచున్నవి మేలుమేలనన్
దప్పది యింతలేదనుచు చాకొనికొంద అసూయనాడ నా
యొప్పిద మంతయున్ సరియె యొచ్చెములెన్నక వేంకటప్రభుం
డప్పుడు నిల్చి మెచ్చగలఁ డక్కఱలేదు మదీయవాణికిన్.

వ. అని యిష్టదేవతాప్రార్థనంబును, సుకవిబహూకరణంబును, కుకవితిరస్కారంబునుం గావించి పరమపావనంబును, సనాతనంబును, పురుషార్థప్రదంబును, జగద్విదితంబును, నగు నొక్క మహాపురాణరాజం బాంధ్రభాషావిశేషరచనాచమత్కారగౌరవంబుగా రచియింప నాస్థాలోచనంబుఁజేసి యొక్కశోభనదినంబున సుఖసుప్తినొంద నాస్వప్నంబున బ్రభాతపూర్వముహూర్తంబున,

సీ. శ్రీపాదయుగమది సేవించుసుకృతి నా యరచేతిమణియున్న కరమువాఁడు
తొలుకారుక్రొమ్మించు దులకరాదనమించు దులకించుమేల్మి దువ్వలువవాఁడు
ఘనఘనాఘన సమాకలితాబ్జహిత రేఖ యొఱవచ్చు డామేనికటితవాఁడు
భాగ్యరేఖాయుత ప్రచురమాణిక్యకుండలవిభాయుత లోచనములవాఁడు
రత్నకోటీరమును కప్పురంపుపూత, చవులుగలహారముల కెంపురవలయందె
లమర నమర శిరఃకిరీటాబ్జరాగ, జాలనీరాజితాంఘ్రి సాక్షాత్కరించె.

క. నాకల నీగతి సురలల, నాకలిత విశాలచామరాఖేలిత సు
శ్రీకరవైభవు డవ్విభుఁ, డాకర్ణింపుమని యిట్టు లానతియిచ్చెన్.

గీ. మున్ను నాపేర నంకితంబుగ నొనర్చి, తవని బొగడొందఁ బరమభాగవతచరిత
మిపు డొనర్చుప్రబంధంబు నిమ్ము నాకు, నంకితంబుగ నేవేంకటాధిపతిని.

క. నీకవిత విన్న వీనుల, కాకడఁ బెరకవుల కృతుల నరుచిజనించున్
మాకు మతిమతియు యుష్మ, చ్ఛ్రీకర వాక్యంబులందుఁ జిత్తము వొడమెన్.

క. కృతిసేయుము గారుడసం, హితహితమది మాకు గారుడేలా దరమూ
ర్జిత నిజధామంబగుటఁ, బ్రతిపత్తివిశేషమగుచుఁ బాటిలు నందున్.

ఉ. చేయరె తొల్లి సత్కవు లశేషపురాణములుం దెనుంగులో
నీ యితిహాస మెందురచియింపమి తావకపుణ్యమింతె యా
మ్నాయచతుష్కసారము సనాతన గారుడసంహితాశతా
ధ్యాయి తెనుంగుసేయ నొకఁడుఱ్ఱుఁడె నేఁటి కవీంద్రకోటిలోన్.

క. అని యానతిచ్చి గరుడా, ద్రినివాసుఁ డదృశ్యుఁడైన దిగ్గన నేమే
ల్కని కార్యకరణములు నెస, నొనరిచి కొలువుండి యతిశయోత్సాహమునన్.

ఉత్సాహ. చేరిరాజులుం దొరల్ ప్రసిద్ధులైన సత్కవుల్
ధీరులుఁ బురోహితుల్ సుధీనిధుల్ ప్రధానులుఁ
జారులుఁ భటుల్ నటుల్ ప్రసంగికోల్వఁ గొందఱిఁ
వారినిండ్ల కనిచి యాప్తవర్గముల్ భజింపఁగన్.

గీ. ఉండి సముఖంబువారికి నొక్కస్వప్న, మఖిలకల్యాణకారణంబైన దేవ
గంటి నని సర్వమును దెల్పఁ గవులు బుధులు, బలికి రిట్లని నాతో సుభాషితములు.

సీ. అవధరింపుము దేవ యంజనాచలనాథుఁ డైన వేంకటనాథుఁ డాదరమున
స్వప్నసాక్షాత్కార సంవిధాన మొనర్చె నది యితోధిక విభుత్వాభివృద్ధి
కృతి సేయుమని యానతిచ్చుటితోధిక సారస్వతోద్యోత కారణంబు
తనకంకితముగాఁగ నొనరించుమను టితోధిక దయాకిమ్మీరితేక్షఁ గనుట
గారుడపురాణము తెనుఁగుగా రచింపు, మనుటితోధిక కామితార్థాభివృద్ధి
యొకరి నే మెచ్చననుటతోధిక కుమార, విభవదీర్ఘాయువుల చేత వెలయుమనుట

క. నీయంత రాజు చేఁ గా, కాయంజన శైలభర్త యందునె కృతులి
చ్చాయుక్తిఁ జేరి నుండి మ, హాయత్నముతో నొనర్చి యర్పింపు కృతిన్.

మ. హరిదాసక్షితిపాలశేఖరుఁడు కృష్ణాంబాసతీరత్నమున్
జిరకాలంబు రమేశుఁ గూర్చి రహిఁ బూజింపంగఁ బూర్వార్జిత
స్థిరపుణ్యం బిది నీస్వరూపమయి మించెం గాక యీభాగ్య మి
ద్ధరపై నన్యుల కేలకల్గు వరదేంద్రా! దానచింతామణీ.

క. సాధారణ రాజన్యుల, కీధర్మము నిట్టిదయయు నీదాక్షిణ్యం
బీధైర్య మేలకలుగు కృ, పాధన నీయన్వయంబు పావనమయ్యెన్.

సీ. తనదు మిత్రత్వంబు గనిపింప నెవ్వాఁడు కడనుండి తమ్ముల గాసి మాన్చె
తనజగన్నేత్రత్వ మొనరంగ నెవ్వాఁడు జనులకు లోచనోత్సవ మొసంగెఁ
దనలోకబాంధవత్వము చూడ నెవ్వాఁడు శ్రీమోభివృద్ధులు సేయనేర్చెఁ
దనతరణిత్వవర్తనము చే నెవ్వాఁడు దనరు సంసారాబ్ధి దాటఁజేసె
తనరు నెవ్వాఁడు తాత్రియాతనుఁడుగాఁగ, మేనఁ జోటిచ్చె నిందిరాజాని కతఁడు
వరలు భాస్కరుఁడే తదన్వయమునందు, హాళి విభుఁడయ్యెఁ గరికాళచోళవిభుఁడు.

క. ఆకరికాళుని కులని, రాకరమునఁ గల్పభూరుహాకారముతో
రాకారమణీకార, శ్రీకారణమూర్తి బిజ్జశేఖరుఁ డలగన్.

మ. తెలుగుం బిజ్జరరాజశేఖరుని గీర్తిక్షాత్రి గాథావళుల్
దలమే యెన్నఁగఁ గర్తై రంగవిభుఁడే తద్వంశవిస్తారుఁడై

బలవత్సంగరరంగభీము ధరణీపాలావళీసింహుఁడై
లలనామంగళలక్షణాసహనఖేలత్ఖడ్గబాహాగ్రుఁడై.

క. ఆరంగవిభుని తనయుఁడు, శ్రీరంగాధీశ్వరాంశ సిద్ధాకృతియై
శ్రీరంగదేవభవుఁడై, శ్రీరంగప్రభుఁడు వెలసె స్థిరశౌర్యమునన్.

క. ఆకట్టరంగవిభునకు; నాకద్రుమపంచకంబు బనఁగ గుణరత్న
శ్రీకర నీరాకర మహి, మాకరులై వెలసి రేవు రాత్మజు లందున్.

సీ. చటాప్రలపైఁగాక యెటాప్రమొలిచె కట్ట కటాప్రజనుచు రిపుల్ గంపమొంద
పెద్దరాజులలోన నద్దిరా పేరెందు పెద్దిరాజునకన్న పద్దు వెలయ
శరదాగమారూఢ శరదాభినుతకీర్తి హరిదాస రాజశేఖరుఁడనంగ
రఘునాథతేజో నిరఘుసాధితారాతి రఘునాథరాజన్య రవణమెసఁగ
యిచ్చి రాకున్న బిలిపించి యిచ్చురాజు, లచ్చిరాజని యాచకు లిచ్చఁబొగడ
కట్టరంగేశగర్భముక్తాఫలములు గలిగి రేవురు వారిలో నలఘుయశుఁడ.

షష్ఠ్యంతములు

క. కుంభీనస రాట్తల్పున, కంభోరుహబంధుమండలానల్పునకున్
శాంభవశిరోవిభూషణ, జంభత్సంభవపదాంబుజాత నటునకున్.

క. కల్పితఫణికిన్ గిరివా కల్పితమణికిం గటాక్ష కరుణాకలనా
కల్పితజగత్పతికి ప్రా, గ్జల్పితపతికి శిఖిరహిత సతతవిహ్యృతికిన్.

క. మధ్యేసముద్రవాసున, కధ్యేతవ్యప్రభావ హరికి మునీంద్రౌ
ఘధ్యేయవిలాసున కన, వధ్యేయప్రభవ దుర్భవదురాసునకున్.

క. దర్వీకర వరకుధరా, ఖర్వశిఖరభాగ కేళికలనాదరికిన్
గర్వితసుపర్వ శాత్రవ, శార్వరనిర్వాపణైక చణదోరరికిన్.

క. నిత్యునకున్ నమదఖిలా, దిత్యునకు పయఃపయోనిధిస్ఫూతాకృత దాం
పత్యున కతికమనీయా, పత్యునకు నజాండభరణ పాండిత్యునకున్.

క. రంగాధ్యక్షున కలమే, ల్మంగాశ్రితవక్షునకుఁ గళాధ్యక్షునకుం
మాంగళ్యాకృతికిం దిరు, వేంగళపతికిన్ సమస్త విశ్వాద్భృతికిన్.

వ. సమర్పితంబుగా నారచియింపంబూనిన గరుడపురాణశేతాధ్యాయి శ్రీరంగమా
హాత్మ్యంబను మహాప్రబంధంబునకుం గథాసంవిధానం బెట్టిదనిన.

క. పుణ్యామయి విబుధమానస, గణ్యామయి మునికృత విష్ణుకథనకథాప్రా
వీణ్యామయి నైమిశాఖ్యా, రణ్యము వెలయుం ధరణ్యరణ్యోత్తమమై.

మ. అనఘుండై తగునట్టి నైమిశసమాఖ్యారణ్యరాజంబునం గాం
చనశైలాదులనుండి గాలవ వశిష్ఠ వ్యాఘ్రపాదానుశా
మునికంఠీరవులాత్మయోగఘను లానందాత్ములధ్యాత్మవా
సనలందర్ గుమిగూడి చేరిరి మనోజ్ఞారంబులుప్పొంగఁగన్.

ఉ. గణనకు నెచ్చుగా మునినికాయము తప్పనసేయు స్రుక్స్రువా
రణి సమిధాదులౌ పరికరమ్ములు చేకొని ద్వాదశాబ్ద ప్రా
రణమగు సత్రయాగము కరంబొనరింపుచు సునిక్రౌసుసూ
రిణియు మహర్షులున్నసభ చందము కన్నులవిందు సేయఁగన్.

క. చేరవచ్చిన సూతు, న్వారలుగని సముచితాసనమున నునిచి యా
త్మారాములగుచుఁ గుశలము, లారసి యానాటవిల నమ్మహోమును దెల్లన్.

గీ. ఓయిపౌరాణికోత్తమ! యొకపురాణ, మాత్మకలుషంబునణఁచి సౌఖ్యంబులొసఁగ
జాలునది యానతిమ్మ మీసంప్రసాద, మహిమనఖిలంబుఁ గనఁదెలియుమలకసుగుణు.

క. ఇందఱమును సంశయములు, చిందఱవందఱలుఁ జేసి చిత్తములకు నా
నందము కందళితముగా, నిందుము బలె వీనులలర వినుపింపు మగన్.

క. నావిని యబ్బురమున నో, పావనమతులార యిట్టి భాగ్యము గలదే
యేవచ్చినపని యెట్టిదె, మీవచనము లట్లయగుట మెచ్చొదవించెన్.

సీ. వినుఁడెట్టులనిన నజ్జనకమహారాజు భూరిదక్షిణల సపూర్వమైన
సత్రయాగమొనర్ప మైత్రేయ నారద కణ్వ వశిష్ఠాత్రి గౌతమాది
మునులు పారాశర్యమునిఁ జూచి మీరు నన్నడిగినగతి వారు నడుగుటయును
సాత్యవతేయుఁ డాసంయమీశ్వరులు వినంగ గారుడపురాణమ్ము దెలిపి
యెన్నిలే వితిహాసంబు లీప్సితార్థ, కేవలానందపదములు లేవుగాక
ధరణిజనులకు కర్ణామృతంబుగాదె, తత్కథామార్గ మనుమలు దలఁగుటెంత.

క. వారలు వేడినచందము, పారాశర్యమునిచేతఁ బలుకంబడెఁ ద
త్ప్రారంభము వినుపించెద, నేరుపడఁగనంచు సూతుఁ డిట్లనిపలికెన్.

మ. యతివర్యుల్ బహుతీర్థవాసులతిపుణ్యశ్లోకులాభాగవతా
మృతసంభ్రాంతి వివేకసాగరుసుహార్ద్రవాత్రవిచ్ఛేదక
ప్రతిభాలోకన నిరంతరాభికలిత బ్రహ్మానుసంధాను నా
నతులై నూత్నసరోజకోరక సమానస్వాగ్రహస్తంబులన్.

క. సన్నిధి నిల్చిన దీనుల, సన్నిధి శుకమౌని తండ్రి సాత్యవతేయుం
డున్నత కరుణారసమొక, మున్నిరగఁ జల్లఁ జూపు మునులం బొదవన్.

ఉ. చూచి యభీష్ట మెద్దియనుచున్ గురుశేఖరుఁ డానతిచ్చినన్
ప్రాచిరవిం గనుంగొనిన పద్మములుం బలె నుల్లసిల్లుచున్
గోచరభాగ్యరాశి యని కోరిక లీరికలెత్త బల్కరుం
జూచుచు నాత్మలోఁ బరమశోభనకారణులై మహామునుల్.

శా. ఆచక్రాంచల మైనతీర్థముల నాయాసంఖ్యలం జూచి ము
ఖ్యాచారక్రియ లెందు నేమరక మే మశ్రాంతముం జుట్టియున్
మీచేఁ గాని మనఃకళంకవికృతుల్ మీటంగ మార్గాంతరం
బాచార్యోత్తమ కానలేక భవదీయాంఘ్రుల్ శరణ్యంబుగన్.

గీ. వచ్చితిమి మాతలంపులు వరుస నీకు, విన్నపముఁ జేసి తగినవి వేడి మీర
లానతియ్యంగ వినుమని యాదరమును, నాగదంతుని నియమించినార మిపుడు.

క. ఆనాగదంతమునితోఁ, బూనిక గారుడపురాణమున సందేశం
బానతి యిండన వ్యాసులు, కానిండని వారిమీఁదఁ గరుణాపరతన్.

క. ఆనాగదంతుఁ గనుఁగొని, యేనెఱుఁగుదు వీరితలఁపులెల్ల నదైనం
గానిమ్ము వేడు మెయ్యది, యేననవుడు గేలుమొగిచి యిట్లనిపలికెన్.

సీ. ఎవ్వాఁడు రక్షించు నీవిశ్వమంతయు నెవ్వాఁడు రక్షించు నీప్రపంచ
మెవ్వనిలోపల నిమిడియుండు జగంబు చేసె నెవ్వాఁడు సర్వజీవసృష్టి
యూహోదుములమాయ నెవ్వాఁడు గల్పించె నెవ్వని నిగమంబు లెఱుఁగలేవు
సకలశబ్దార్థవాచ్యంబు లెవ్వనిమూర్తి యంతకుఁ దాకర్త యెవ్వాఁడయ్యె
నట్టి యీశ్వరుఁ డెవ్వఁ డీయంబునిధులు, ద్వీపములు తత్ప్రమాణంబు దివ్యదేశ
తీర్థపుణ్యవ్రితాదుల తెఱఁగు లెఱుఁగు, నెల్లఁ బేర్కొనుఁ డెందు నభిజ్ఞులగుచు.

గీ. అనిన నక్షరు నవ్యయు నాదిపురుషు, శ్రీశు నచ్యుతు హరి హృషీకేశు బరము
సర్వమయు విష్ణు తా మానసమున దలఁచి, మ్రొక్కి యిట్లనిపలికె నమ్మునివరుండు.

సీ. ధన్యమానస విను తత్పరమతితోడ గారుడసంహితఁ గల తెఱంగు
దక్షుండు మును దేవతాసమూహము మౌనిగణములు గూడి యాగంబు సలుప
నాయాగశాలలో నధ్వరుఁ డుద్గాత బ్రహ్మయుఁ దమతమపనులు నడప
నందు నుద్గాతకర్ణామృతంబుగ సామగానంబు సేయ నాకాశవీధిఁ
బుట్టె నొకమ్రోఁత జగము లిట్టట్టుగాఁగ, దిశలు ఘూర్ణిల్ల మౌనులు దిగులునొంద
వేలుపులు మాఱుపడ సభ వెఱఁగుఁ జెంద, దక్షుఁ డిదియేమి యనుచుఁ జిత్తమున గలఁగ.

క. ఆసామగాన మప్పుడు, చేసిన నామంత్రిణంబుఁ జెలువమర త్రిఖా
వాసి సనాతనుఁ డాగమ, భాసురతనుఁ డింద్రముఖసుపర్వులుఁ గొలువన్.

సీ. ఒకచోట దేవతాప్రకర నమోవాక్కు- జయజయధ్వను లాకసంబు నిండ
నొకమేర సామవేదోక్త సుగానంబు ఘుమ్మని రోదసీకుహర మాన
నొకవంక దివిజవైణికనారదాదుల పాట లజాండమంబు ప్రబలికొనఁగ
నొకచాయ వివిధరంభోర్వశీమేనకాలాస్య విలాసకేలులు జెలఁగ
నొక్కయెడ దివ్యదుందుభుల్ డెక్కటూహ, పాటన ధిమంధిమల జెవు ల్వగులఁజేయ
నొక్కతెరి జైత్యమాత్యగంధోత్కటూహ, చందనాచలపవనంబు సందడింప.

క. ఛందోమయుఁడు ముకుంద, స్యందనరాజంబు దేవసంయమి జనతా
మందారము వినతాప్రియ, నందనుఁ డయ్యాగశాల నడుమ న్నిలిచెన్.

సీ. శ్రీమహారోహణ శిఖరోపమానమై డాలించుమణికిరీటంబుతోడ
నతులఫణామణిద్యుతులచే నసియాడు పన్నగకుండల ప్రభలతోడ
నాజానుదీర్ఘ మహాగ్రీవమరకతకమనీయమణికంకణములతోడ
కాంచనాచలముపై మించు బాలాతపశ్రీను చెంగావిచేలతోడ
చకచకలు జల్లుము త్తెపుసరులతోడ, నాత్మమణి మేఘులావలయంబుతోడ
కనకమంజీర చరణయుగ్మంబుతోడ, నతుఁడుఁడు తార్క్ష్య డపుడు బ్రత్యక్షమయ్యె.

ఉ. ఆకరణిం బ్రసన్నమతియై బొడచూపిన వైనతేయు లో
కైకశరణ్యు నచ్చటి మునీంద్రులు దివ్యులు జాగిమ్రొక్కి- యా
లోకనభాగధేయమయి లోపలి జీకటివాయఁజూచి య
స్తోకమనస్కులై తగునుతుల్ ప్రకటించి రనేకభంగులన్.

వ. దేవా ! యేమొనర్చు నీయాగంబు సఫలంబయ్యె. యజ్ఞపురుషుండవు నీవ. నీస్వ రూపంబు లెట్లనిన, సర్వతిప్రదైవత్స్వరూపంబై ధారుణీభారావహాశక హూలాకిరాత వారసంహారకారణ మహాన్నత్యకరంబితాగ్రానాసంబగు మీముఖమండలంబునకు జయమంగళంబు. విశాలవర్తులంబులై గాయత్రీస్వరూపంబులగు మీలోచనస్థులకు శోభనంబు. సకలలోకసంరక్షణజాగరూకంబై సోమాత్మకంబైన మీయాత్మకు భద్రంబు. వామదేవ్యరూపంబై వనమాలికాలంకృతం బయిన మీగాత్రంబునకు స్వస్తి. యూపప్రభావంబులై రాహుగ్రస్తదృశ్యమాణపహరిణాంకపార్శ్వశకల రేఖాకారంబులగు మీకోరలకుఁ గుశలంబు. ఛందోమయంబులై యనురూపంబుల యిన మీసకలాంగకంబులకుఁ బ్రణామంబు. సామరూపంబై సకలప్రపంచనిర్వా హకంబయిన నీబలంబునకు నుత్తరోత్తరాభివృద్ధి. చిత్స్వరూపదర్భాంకురమయం బులై సంధ్యారుణారుణంబులయిన మీపాదపెక్కగములకు విజయంబు. యజు ర్వేదప్రపంచంబై వజ్రసారంబయిన మీదంతంబుల కనంతకల్యాణంబు. చతుర్వే

దాకారంబులై యమృతోత్పాదనసహాయ గజకచ్ఛపచ్ఛేదన బిరుదాంకంబులగు మీచరణంబులకు మేలువార్త. త్రయీవిద్యాస్వరూపంబై సప్తజిహ్వాతులితంబగు మీజిహ్వారంగంబునకు సాధువాదంబు. సామాంగంబులమర్యాదయై విక్షేపమారుతతులాయమాన మేరుమందరాచల ఘుళఘుళాయమాన సప్తసాగరకల్లోల సముత్పాటనోన్మూలాయమాన మహామహీరుహంబులై కుపితాఖండల దంభోళిధారాపరిభావ పరిపాలనార్థ ప్రతిపాదిత నిజైకదేశాగ్రపక్షంబయిన మీపక్షద్వయంబునకు నిరంతర క్షేమంబు. ధర్మవిధానంబై దివ్యమందారదామహరిచందనపరమాభరణముక్తామాలికాద్యలంకృతంబయిన మీహృదయంబునకు సేమంబు. అథర్వణాత్మకంబై హిరణ్మయబ్రహ్మాండకటాహబహిరావరణపావకవికాసంబయిన మీచెందిరికావిదుకూలంబునకు భావుకంబు. మహానియోపనిషన్మయంబై విలయావసరసకలలోకగ్రసనవ్యసనానపాయ క్షుధాధురీణంబయిన మీకుక్షికి సర్వరక్ష. సామగానాత్మకంబై సర్వజ్ఞప్రకటంబయిన మీబుద్ధికి శుభంబు. అక్షరాత్మకావయవంబై ఱెక్కలతోటి మేరునగంబో యనం బరగు మీతిరుమేనికి శుభంబు. నారాయణచరణారవిందాఘాతకిణాంకితంబై కుంకుమకస్తూరికాపంకాలంకారంబగు మీపరిణద్ధకంధరంబునకు నిత్యోత్సవంబు. విష్ణుశక్తియంతయునం జాలు మీయనంతశక్తికి నిరంతరసంతోషంబులు. వేదాత్ముండవు. వేదమయుండవు. నీవు గానవేదవేద్యుండవు. విశ్వభావనుండును నగు పరమపురుషుండు పుండరీకాక్షుండు నీయండ నుండుననుటకు నితరప్రమాణంబు లేల ? అట్టి నీకు సాష్టాంగనమస్కారశతసహస్రంబులు. నాగాంతక, సుపర్ణ మాకు నీచరణంబులే శరణంబులు. నీవే దిక్కు. జగంబు తావకాధీనంబు. క్రతుమూర్తివి, త్రయీమయుండవు, భగవంతుండవు నైన నీకు దాసానుదాసులము. నీవీ దివ్యమంగళాకారంబున బ్రసన్నుండవైతివి. నీయనంతకల్యాణగుణంబు లెఱుంగ మే మెంతవారము. కరుణింపుమని భయభక్తిపరవశులై కైవారంబుఁ జేసిన.

మ. ఉరగారాతి దయామతిం బతిత సామోద్గాతవర్గించు నీ
శ్వరదిగ్భాగము వేసెపై సవనరక్షాబుద్ధిచే దక్షుఁ డా
దరణ న్నిల్పఁగఁ జూచి రత్నఖచితోద్యత్పీఠికాసీనుఁడై
సురమానీంద్రులఁ జూచి యిట్లనియె దక్షుం డెంతధన్యుండొకో.

మ. వినుమే నిచ్చితి మీకు నొక్కవరముం వేడంగ రాదంచు లో
ననుమానింపక యెద్దియేనియును నన్నర్థించి కైకొండు కో

ప్రథమాశ్వాసము.

శివకోటుల్ సమకూర్తునన్న సభవారే కోరుచుఁ గొంతసే
పునకుఁ నిశ్చితకామితార్థులయి యుద్యుక్త ప్రమోదంబునన్.

గీ. అందఱును జాగి మ్రొక్కి కరాంబుజములు, ఫాలతలమున గీలించి పలికిరిట్లు
సర్వతత్త్వమయుండవు స్వామిలోల, చక్రపాణికి నాధారశక్తి వీవ.

క. తొలుత చతుర్దశవిద్యలు, నెలకొన్నవి నీదుమనిని నిగమంబులతో
నలశౌరి జగము దాల్పఁగ, జలజాక్షుని దాల్చితీవు సామాన్యుఁడవే.

ఉ. కోరితి మేము వాఙ్మనసగోచరమై పరతత్త్వవాచ్యమై
కారణమూరమై సకలకారణమై శరణాగతభూమియై
దూరితకర్మబంధభవదుఃఖజరామరణాదిభేదమై
కారణజన్మ బ్రహ్మమనగా నది యెట్టిది యానతీయవే.

క. నావిని సుపర్ణుఁ డిట్లను, నా వేలుపు మునులఁ జూచి యనురాగముతోఁ
బ్రావృడ్జలధరగర్జా, ప్రావీణ్య శరణ్య వచనభంగి జెలంగన్.

చ. తగిన తెఱంగు వేడితిరి తత్త్వవిచారవివేకదక్షులై
నిగమరహస్యసార మతినిర్మల మాశ్రయణీయ మీహితం
బగుణము నిర్వికల్పము నిరంజనమవ్యయ మేను దెల్పఁగాఁ
దగునని యానతిచ్చి విదితంబుగ సర్వము నానుపూర్విగన్.

మ. సగుణబ్రహ్మమయుండు సద్గుణమహైశ్వర్యుండు చిన్మూర్తియుఁ
భగవంతుండును నైన విష్ణురథరూపస్వామి యాదిత్య ప
న్నగగంధర్వముఖస్తుతుల్ సొలయ నంతర్ధానముం బొందఁగా
జగదాశ్చర్యమహానుభావము మదిం జర్చించి రమ్మౌనులున్.

క. ఈగరుడనిర్మితంబగు భాగవతారాధ్యమైన పరమపురాణం
బాగుణనిధులెల్లను మది, లోఁ గురుతుగనిల్పి రంతలో వినువీధిన్.

సీ. ఆకారమునఁ జతురామ్నాయములు మ్రోయ వందిబృందమ్ము భావమ్ముఁ బొగడ
పాణిస్థితంబైన వీణయు నొసపరిపాటల భాషావధూటి గొలువ
స్తుతులు నారదవశిష్ఠులు వెంటరా వారిపజ్జల దేవతాప్రభులు రాఁగ
గరుడ గంధర్వ కింపురుష నానానృత్త గీతవాద్యములు దిగ్వితతినిండ
మూర్తివంతంబులాయాగమములుఁ బురాణ, ములును ధర్మంబులును గెలఁకుల భజింప
హంసవాహనుఁడై సరోజాసనుండు, దక్షుఁ డలరంగ ధాత ప్రత్యక్షమయ్యె.

[illegible]. ఎదురుగవచ్చి మౌనులు సమీహితభక్తి నమస్కరించి హ
ర్షదయగు నర్ఘ్యపాద్యముఖసత్క్రియచేఁ బరిణామమొందఁ నా

సుముఖులఁ బూజించి నవరత్నమయాసనకోటి నింపుచున్
ఆ దురితదూరులఁ బరతరంబున సొంపుగఁ జేసి భక్తితోన్.

ఉ. పన్నగభోగిపచ్చిన పరిభావము తోరు మనోభిలాషముల్
విన్నపమాచరించుటయు వీనులకిందులుగా రచించి యా
పన్నశరణ్యుఁ డవ్విభుఁడు వల్కిన తార్క్ష్యపురాణవర్తనం
బెన్నికమీఱఁ జెప్పుటయు నెంతయు సంతసమందె ధాతయున్.

సీ. ఆనందపరుఁడై శతానందుఁ డప్పుడుఁ బలికె సత్యంబె మీపలుకులెల్ల
నకలంకవిజ్ఞానులై సూక్ష్మసూక్ష్మావలోకనులై యతిలోకులైన
పరమయోగులకు నేర్పడ దెట్టియర్థంబు వేదంబులెట్టిట్లు వేదమూర్తి
హైనట్టి వైనతేయకృతేతిహాసంబు సంహితాశ్రేష్ఠంబు సమ్మతంబు
కాన నాగదంతమహా నంతరంగంబు, లోసనరసి సకల లోకహితము
సేయునట్టి తలఁపుచే నభిమానించి, వచ్చినాఁడ నిత్తు వరము మీకు.

క. సాహసము మీరువిన్నది, కారణముగ నన్నుఁ జూడఁగలిగెఁ మీరల్
కోరుఁ డభీష్టము లన్నఁడు, వారందఱు కేలుమొగిచి వనజజుతోడన్.

క. దేవా కాలము గెలువన్, దేవాదులం నేరరట్టి తెఱఁగిడి కాలం
జేవెరపున గెలువఁగనగు, నేవేలుపు నాశ్రయింతు మెఱిఁగింపుమనన్.

గీ. ధాతయిట్లను మీరెంతఁ దలఁచినారు, మాటలో నిది చిక్కులమాట గాదె
మిగులమెచ్చితి వివరింతు మీరలెల్ల, హెచ్చరికెగాఁగ వినుఁడని యిట్లనియె.

సీ. నిత్యంబు సత్యంబు నిరవద్యమాద్యంబు నిర్వికల్పముఁ జిత్తనిర్గుణంబు
నిష్కలంబును సాక్షి నిర్హేతుకంబు నానందకందముఁ గరుణామయంబు
నపరిచ్ఛేదంబు బ్రహ్మంబనా విలసిల్లు నారాయణాపరరూపనామకముల
తద్దేవు దివ్యావతారంబు లమలినభూతిహేతువు లట్టిపుణ్యనామ
వాచ్యుఁడే కాలచక్రప్రవర్తకుండు, కాలమయుఁ డట్టికాలంబు కర్మవశ్యు
లైనవారికిఁ గర్తయౌఁగాని తాను, కాల మీశ్వరునకు నెందుఁ గర్తకాదు.

క. కాలమునకుఁ గర్తయనన్, జాలు విరాట్పురుషుఁ డతఁడు సమయాశాంశ
శీల దనయోగమున నే, వేళల ధరియించునట్టి విశ్వము నెల్లన్.

చ. జగదుపకారియై హరి రసావలయంబున దేవమానుషా
దిగతల సర్వజీవవితతిం జనియించును బద్మవాస లో
నగతరుణాల్ విహంగమఁ డాదిగ పార్శ్వచరుల్ సుదర్శనా
ది ఘనసాధనంబులు మతిందిరిగా జనియింతు రందులన్.

గీ. ఇచ్చవచ్చినట్లు జేసేవొ నెవ్వడైన, నేమి సేయవలయు నీశ్వరునకుఁ
దలఁచినపుడుఁ బుట్టి తానట్లు గావించు, నాయుడెవుడు వైనతేయుఁ డతని.

ఉ. తాంబుధరక్తశార్ఙ్గముయి దానవభేదనవిమండు జాయమా
నో బహునామునన్ శ్రీనివాసు చటుగాను తాత్త్విడఁ శిష్టతే
జో బలతాలియై పొదనుచున్ హారియట్లు మలగు నట్టినాఁ
డే బహుపుణ్యసంహిత మహిన్ వలయున్ రచియించెఁ గంటిరే.

వ. అన నవశాత్మనులు దేవ! పద్మభవ! మీ రవ్వైనతేయు నుతించిన మాటలు
చల్లనయ్యెను. జగన్నిర్మాణతంత్ర కార్యశ్రేయ నియామకం నినుబోల నాతఁడు త్రి
యీవర్గంబు మీయిచ్చినందున పూర్ణంబులు గాఁగ నిచ్చినవి యెన్నన్నిషుత్ర త్రి
యంత్రములు.

గీ. వైనతేయుని శ్రీహరివనసమాసములు, భక్తి సేవించి తత్ప్రీతి పొందితిమిలు
విని కృతార్థులమగుట యవిద్యమానె, మిమ్ము శుభయి నపఁగలిగెఁ బుణ్యముత్రగాద.

క. అని వినుతించిన వారిం, గని దీవనలిచ్చి ధాత కటహంసముపై
జనియె న్వేల్పులు గొల్వఁగ, మునులయ్యధ్వరము సాంగముగఁ జెల్లుటయున్.

క. అన్యోన్యటింపి నలసిన, యిప్పలఁ జనినందునుండి యేనిప్పటికిన్
వచ్చితి నీకథ జెప్పెద, మచ్చటవిలాసంగ వినుము మునివర యనుచున్.

క. కరయుగముఁ గన్నుదమ్ములు, నర మొగిచి రమేశు నీశు నద్యుతుని మతిం
స్మరణమొనరించి గారుడ, పరమపురాణంబు భక్తి బాటుగఁడు తెల్పెన్.

మ. విను నీప్రశ్నకు నాగదంత యఘుడీవిశ్వంబు బ్రహ్మంబునం
దునె యుత్పత్తియు వృద్ధియున్ లయము నొందున్ బ్రహ్మ మాధారమై
దనరున్ సర్వచరాచరాత్మకమును నిత్యంబైన లోకాళికి
ల్లను జన్మంబులఁ బాపమ్మువిను తెల్లం గన్మతమ్మూర్తియున్.

గీ. అట్టిబ్రహ్మంబు భగవంతుఁ డనఁగ విష్ణుఁ, డనఁగ నారాయణుం డన నతిశయిల్లి
నది బహుశయ్యాసకవ్యోమయంబుగాన, బ్రహ్మ మనుపరిమాణ్యమై పరిణమించె.

క. ఘృతకోశాంతకియనుటనుఁ, బ్రతిమయై యిరియలకును బ్రహ్మత్వంబున్
బ్రతిపాద్యమయ్యె నీశ్వరుఁ, డతఁడొక్కఁడె బ్రహ్మమనఁగ నభినుతిఁ గాంచున్.

శా. ఆయీశుండుఁ బ్రపంచనిర్మితికిఁ దానాది స్మృహోపూర్ణమగున్
ధీయుక్తిన్ స్ఫురియించె భూతబహుధాని గ్మాణశక్తి ప్రభా
వాయత్తప్రకృతిన్ సృజించె నతఁ డందాపిగ్భవించెన్ దమం
బాయం దజ్జనితంబహూకరణమం బయ్యెన్ గుణావ్రీతముల్.

గీ. అవియ వైకారికమన భూతాదితైజ, సంబన సగుణభేదత్రయంబు వాని
వివరమెట్లన్న భూతాదివికృతివలన, బెరసె నాకాశతన్మాత్ర బీజసరణి.

సీ. గగనంబు మొదట శబ్దగుణాత్మకము దానస్పర్శతన్మాత్రతో పవనుఁడుదయ
మయ్యె నందునఁబుట్టె ననలుండు రూపతన్మాత్రచేత రసతన్మాత్రవలన
గలుగు నంబువు దాన గంధతన్మాత్రలయ్యె నేతన్మయంబరయఁగా న
జాండము ... ... బ్రహ్మాం బనంతనామ
కలితమై యుండు బ్రహ్మను గలుఁగఁజేసి, బ్రహ్మచేఁ గల్గిరట నవబ్రహ్మలనఁగఁ
బదియునలువురు మనువు లాబ్రహ్మలకును, మనువులకుమానవులు బుట్టి రనఘచరిత.

క. స్థావర మానవ తిర్య, గ్దేవాదుల జీవకోటి తీరనికర్మం
బే విత్తుమొదలుగా యం, దావిర్భవ మొందుదురు క్రియాపరవశులై.

క. యుగములు వేనరుసల నా, లుగుగడచిన బ్రహ్మకుఁ బగలుగడచుఁ బదునా
లుగు మన్వంతరములు నవు, డగు నింద్రాదులు నశింతు రాదిత్యులతోన్.

గీ. నలువ మరునాఁడు లేచి మున్నట్టియమల, సృష్టి కుద్యుక్తులైన విరించులెల్లఁ
దమదు బ్రహ్మత్వశక్తిచేఁ దత్తదుచిత, జీవకర్మానుగతి సృష్టిఁ జేతురపుడు.

క. దేవాదియోను లందున, నావిర్భవమొంది కర్మమను సారిగతిం
మావరియించిన సుఖదుః, ఖావని నొందుదురు త్రియనగు నే తమకున్.

క. విత్తు మొదలి చెరిచినగతి, నుత్తమధర్మమున శ్రీశు నుల్లమునందుఁ
హత్తించి కర్మఫల మతఁ, డెత్తుకుచనఁ దారు ముక్తి కేగుదు రధిపా.

శా. అన్యోపాస్థులు నన్యదైవభజనం బన్యక్రియాలోకనం
బన్యాసక్తిఁ దదన్యమంత్రజపపూజారాధనాదుల్ వృథా
యన్యాయంబుగఁ జేయ నేమిఫలమో హా! యర్థులే వారలే
మాన్యుల్ భేదములేని మంచియెడ ... ...

గీ. తనరజస్తామసగుణాళి ననుసరించి, యెందుఁ గడలేనిజన్మంబు లెత్తవలదు
సత్యమిది శ్రీనివాసుని శరణమొంది, మనుట లెస్సయు నాబుద్ధి వినుట లెస్స.

క. వైకారికగుణములు రెం, డైకనుపడు రాజసాఖ్యమే తేజసమై
ప్రాకట వైకారిక ధ, ర్మాకలితచిదింద్రియంబులై జనియించెన్.

సీ. అనఘ వీనులు మేను నక్షులుఁ జిహ్వ నాసాఖ్యలు జ్ఞానేంద్రియంబు లండ్రు
పనివడి వాక్పాణి పాదయుగోపస్థలైదును కర్మేంద్రియంబులండ్రు
సంకల్పభువనముల్ జనులు కర్మాధీనమైయుండు బుద్ధికర్మాదులెల్ల
కాలవశంబులు కాలంబు నీశ్వరాధీన మీశ్వరుఁడు శ్రీజానిసుమ్ము

కలరె మఱియన్యథా దైవములు ప్రపంచ, సృష్టియెట్లయ్యె నెట్టిదాశ్రితమునుండు
భూమ్యచలసాగరద్వీపములు తెలుఁగు, లానతీఁడన మఱియు నిట్లని యానతీఁడు.

చ. అడిగెడి దీశ్వరావయవమైన ప్రపంచములో తెలుఁగు దా
నొడువుదునంచు నెంతటిఘనుల్ వచియింపసమర్థులే తలఁ
పడుగుటఁ జేసి శౌరికృప నాత్మకు లోనగునంతమాత్రమే
ర్పడ వివరింతునంచు నిరపాయవివేకనిధాన మిట్లనున్.

గీ. పృథివి తొమ్మిదియగు వర్షభేదములను, ద్వీపభేదంబులను సప్తవిధము లయ్యె
భూమిపరిణామవిధముఁ దన్నామములును, లోకములచంద మెఱిఁగింతు నీకునిపుడు.

సీ. వర్షభారతము కింపురుషంబు హరివర్షంబనంగ నిలావృతంబనంగ
కెలనభద్రాశ్వంబు కేతుమాలా హిరణ్మయము నాగ వర్షనామములు దాన
నొక పేరు వర్షంబునకు వేరువేర తొమ్మిదిఖండములు సౌఁజ్ఞలాదవు మొదటి
భారతవర్షంబు నీరీతి నవఖండములనొప్పు నిందు ద్వీపులు వచింతు
జంబువును ప్లక్షనామంబు శాల్మలియును, శంబు క్రౌంచంబు శాకపుష్కరము లనఁగ
లక్షయోజనములనొప్పు ప్లక్షమిటుల, యొక్కటొక్కటి ద్విగుణించియొప్పుచుండు.

గీ. ఇట్లు ధారుణి యేఁబదికోట్లయోజ, నాలివర్తించు డెబ్బదివేలఁ గోట్లు
పాదవుమీఁదటిలోకముల్ బుడమిగ్రిందు,నుండు యొండొండఁ బదివేలయోజనములు.

క. ఇంతయు బ్రహ్మాండంబగు, నంతయుఁ దా బ్రహ్మశక్తి నాదలనిడి ని
శ్చిత్తుండై శేషభోగి య, నంతుఁడు వర్తిల్ల జగము లారాధింపన్.

గీ. సూర్యచంద్రులదీప్తి యచ్చోటనుండు, నంతమాత్రంబె భూమియు నాకసంబు
దిక్కులనుగాని యామీఁద నొక్కటియును, గానమిరవొందు బ్రహ్మాండకర్పరంబు.

సీ. జగతికి లక్షయోజనములపై సూర్యుఁడుండు నిన్మడిఁ జంద్రమండలంబు
తద్విగుణంబు బుధగ్రహమండలం బలవడ శుక్రమండలముసట్ల
యామీఁద భౌమ బృహస్పతి శనిమండలంబులు తద్విగుణంబు వాని
పైలక్షయోజనపరిమాణవసతి సప్తర్షిమండల మొప్పు దానిమీఁదఁ
గాలచక్రప్రమాణశిఖాముఖమున, నమరున్ధ్రువుఁడటు మూడులోకములు నయ్యె
దానిపైఁ గోటియోజన స్థలమునందు, నమరుచుండు మహాలోక మనఘచరిత.

క. యోజనకోటిద్వయమిత, మై జనలోకంబుమీఁద నగు తద్విగుణం
బాజగతి తపోలోకం, బాజమిలిఁ సత్యలోక మభినుతిఁ గాంచున్.

క. సత్యాదిలోకషట్కము, ప్రత్యేకము వాయుపాశబద్ధములై సా
తత్యము ధ్రువమురుదు ధ్రువా, దిత్యులకు న్నడుమునిచి ప్రగిపిఁతుఁ డయ్యెన్.

క. ఈలోకములకుఁ బదియును, నాలుగుకోటులకు యోజనమ్ము లజాండం
బాలెక్క విస్తరిల్లుం, బైలెక్కయుఁ గలదు కొంత పరికింపంగన్.

సీ. అందుమీఁదటను తోయావరణంబు బ్రహ్మాండమునకుఁ బదియంతలయ్యె
నన్నియు వాయువు నాకాశము మహత్తహంకారమును ప్రకృత్యాదులైన
యావరణంబును నట్లయుండొంటికి దశగుణోత్తరవృద్ధి దనరి యట్టి
యాద్యంతమును మహత్తనఁదగు తత్త్వంబు ప్రకృతిరూపకుఁడైన బరమపురుషు
చేత నావృతమయ్యె నీసృష్టియందు, మీఁదఁ గాలంబునవధియు మీఁదగ్రిందు
దిక్కులును నాకసములేదు తెలియ నక్క, రుండు చిన్మూర్తి నిండుకయుండు నందుఁ.

గీ. అట్టి యీశ్వరుఁడైన బ్రహ్మంబు శక్తి, యందనేకీభవించి పాయదు తదీయ
మహిమమున కధికంబు సామ్యంబులేదు, సగుణుఁడై తానె సృజియించుజగములెల్ల.

మ. ఇది నానామరచూళికాతటమణీప్రేంఖన్మయూఖోల్లస
త్పదపంకేరుహయుగ్ముఁడైన గరుణాపారీణు లక్ష్మీయుతుం
మదిఁజింతింపుచుఁ దత్ప్రసాదమహిమన్ వాకొంటి నట్లుండెఁ దే
ల్పెద నారాయణమంగళాయతనముల్ క్షేత్రంబులున్ దీర్థముల్.

శా. లక్ష్మీవక్షోలద్యక్ప్రదాబ్జయుగళీలాక్షారసాక్లిష్టతా
లక్ష్మీపంచితపక్షిరాక్షసభుజశ్లాఘాహారప్రాభవా
సూక్ష్మప్రేక్షిజితాక్షమానివిదితజ్యోతిర్మయాకార శే
షక్ష్మాభృత్తటకోటరస్థలచిరంసాస కృచిత్తాంబుజా.

క. ప్రాభాతికాబ్జశోకా, సౌభాగ్యధురీణనయన సరసమధురవీ
క్షాభృంగకిశోరావళి, కాభూషితజలధికన్యకాముఖకమలా.

స్రగ్విణి. మంజరీపుంజ సద్భ్రాంతి భృంగాంగనా
మంజుసంగీత సంపద్విశేషోల్లస
త్కుంజ నానాలతాద్యుత్కరత్నానుభా
గంజనాహార్యశృంగాగ్రిలీలాంబుదా.

గద్య

ఇది శ్రీవేంకటేశ్వర వరప్రసాదాసాదిత చాటుధారానిరాఘాట సరస చతుర్విధ
కవిత్వరచనాచమత్కార సకలవిద్వజ్జనాధార కట్ట హరిదాసరాజగర్భాబ్ధి
చంద్ర వరదరాజేంద్రప్రణీతంబైన గారుడపురాణోత్తాధ్యాయి
శ్రీరంగమాహాత్మ్యంబను మహాప్రబంధంబునందుఁ

ప్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

శ్రీరంగమాహాత్మ్యము.

ద్వితీయాశ్వాసము.

—:(o):—

శ్రీకమలముఖీ ముఖాకే
ళీకమల మరందరస విలిప్తభ్రమరా
ళీకలన కటాక్షాంచల
యాకల్పవిలాస వేంకటాచలవాసా.

వ. అవధరింపుము. ఇట్లు నాగదంతమహామునికి వ్యాసు లానతిచ్చిన తెఱంగున సూతుండు శౌనకాదుల నుద్దేశించి.

సీ. మాధవాధీనమౌ మనుజకర్మమె కర్మ పరమేశుఁ గూర్చిన పలుకు పలుకు
హరిగేహమున కేఁగు నడుగులె యడుగులు కేశవుఁ బూజించు కేలు కేలు
నారాయణా యను నాలుక నాలుక శ్రీనివాసున కిచ్చు మేను మేను
పంకజాక్షునిఁ గూర్చు భావంబు భావంబు భక్తుఁడై మనువాని బ్రతుకు బ్రతుకు
దాసు లెందుండి రదియె తీర్థస్థలంబు, హరిపరాయణావసతి పుణ్యాశ్రమంబు
భాగవతకోటి శ్రీపాదపద్మరేణు, మిశ్రమంబు వియన్నదీ మిశ్రమంబు.

గీ. కర్మపాశనిబద్ధులుఁ గలుషమతులు, గుణసహితు లట్టిమనుజుల గణనఁ జేసి
పలికెదరటన్న స్మృతిమాత్రకలుషనాశు, లయిన గరుడధ్వజునిదాసు లౌటఁ జూవె.

క. గంగానదికిన్ శ్రీహరి, మంగళకరచరణకమల మహనీయరజ
స్సంగతిఁ ద్రిలోకపావన, మాంగళ్యముఁ గలిగె నది ప్రమాణము గాదే.

శా. కావేరీనది మున్నుగా నదులసంఖ్యల్ విశ్వవిశ్వంభరన్
వేవేలెన్నఁడు గ్రుంకినన్ దలఁచినన్ విన్నన్ మహాపాతక

గాత్రవాత్రము వజ్రపాతహతి భగ్నంబౌగతిం బోవుటల్
శ్రీవిష్ణుస్థలవాససేవను గదా సిద్ధాంత మీవాక్యముల్.

గీ. స్పర్శనముచేతఁ బూతులు స్మరణచేత, ముక్తులును ధ్యానమున భవమోచనులును
గారె హరిదాసులనుచు నాగమములెల్లఁ, దెలుపుచున్నవి హరిభక్తిసులభులగుట.

సీ. నదులలో ముఖ్యమైనది విష్ణుపదపద్మసంభూతమైనట్టి జహ్నుకన్య
దత్తీరమున జగత్త్రయపూజ్యముఁ బ్రియాగ మట్టిదె యమునామహాస్రవంతి
యందు రాధానాథుఁడైన శ్రీకృష్ణుఁడు గోపాలబాలలఁగూడి యపుడు
రాసకేలీమహోల్లాసుఁడై తటవనశ్రేణుల నెపుడుఁ జరించుకతన
నెపుడు నన్నది గనవేడుటే తదీయ, సైకతస్థలమంజులజలజనయన
హలకులిశవజ్రపద్మరేఖాంచితంబు, లైన యడుగులుఁ జూడ భాగ్యంబుగాదె.

క. ఆతీరంబునఁదగు మధు, రాతీర్థముఁ గృష్ణపాదరాజీవరజో
వ్రాతసమాకులకలనా, పూతంబై జనులదురితముల వోనడఁచున్.

క అచ్చట మూనాన్నాళ్వారు, వచ్చి కృతస్నానులగుచు వనమాలిజపం
బుచ్చరియింతురు వారు వి, యచ్చరులరుదందగనుదు రచ్యుతునందున్.

క. గోవర్ధనగిరిచెంగట, ధీవైభవుఁ బుండరీకతీర్థము మదిలో
పావనమై భవబంధపు, తీవలు దెగఁగోసి జనతతిఁ రక్షించున్.

క. ఆగోవర్ధనతీర్థము, భాగవతులపాలి కల్పపాదప మనఁటఁ
భోగాపాలక తీర్థము, నాగోమతితీర్థ మభిమతార్థము లిచ్చున్.

క. కాళిందీసరమున గో, పాలుఁడు చలిదారగించు పట్టున నటఁ
మేలెంతురు పితృకర్మలి, కేలా యితరములుగాన మిహపరములకున్.

క. ఒకయెడగూఢము నొకయెడఁ, బ్రకటము నై దోఁచెఁ దా సరస్వతిగానఁ
సకలార్థంబులు నిచ్చును, నికటామరతరువు మనుజ నికరంబులకున్.

ఉ. ఏల తదీయతీర్థముల కేఁగ జనాళి సరస్వతీనదీ
కూలనికుంజమంజుతరుగుల్మలతావళిఁ దేఁటిచూచినఁ
బాలన కోటిజిహ్వలను భారతి తాండవమాడ బ్రహ్మయి
ల్లాలఁట యమ్మహానది ప్రియాశయముల్ దమ కీయఁజాలదే.

గీ, ఆదెనుండియుఁ బరిశుద్ధులగు సరస్వ, తియును భాగీరథియు యమునయుఁ దలంపఁ
గారణములపుడు నీతులుఁ గడమనదులు, తలఁప నసునాశ మిన్నదిత్రియమునందు.

గీ. పావనములైన బుణ్యసరోవరముల, యందులో రెండుముఖ్యంబులయ్యె దాన
నుత్తరమునకుఁ బుష్కరం బుత్తమంబుఁ, గడమకాసారములు పెక్కు గలిగియున్న.

గీ. దక్షిణంబున గల్గు తీర్థములకెల్ల, వాసియును జంద్రపుష్కరిణీ పరంబు
యిట్టి రెండును దలంచిన నెందు నున్నఁ, బరమపద మొందుఁ గొంగుపసిండి గాదె.

శా. కావేరీ సరయూ నదీద్వయము వేగన్ బావన శ్రీలంగో
భావింపం జెలువొందె మున్నదియు నీ భాగ్యస్థితుల్ గాంచెనే
దేవారాధ్యుఁ డయోధ్యలో దశముఖారాతిక్రియలం జంప రా
మావిర్భావము నొందె దాశరథియై యాదిత్యులం బ్రోవఁగన్.

క. శ్రీతరుణి తాను బుట్టదె, సీతానామమున వారు చేరుటగాదే
పూతత్వమొందె సరయువు, భూతలమున నాటనుండి బుధసేవితమై.

క. సాకేతనగరిలో యి, క్ష్వాకుఁడు మును దెచ్చినిలిపె సరయువు ప్రాంతన్
శ్రీకర రంగవిమానము, కావున్న నదెట్లు వాపు కలుషములెల్లన్.

శా. రంగస్వామ్ల విమాన శేషశయన ప్రారబ్ధం బమేయంబు శ్రీ
రంగబ్రహ్మము వచ్చి నిల్చుటఁగదా ప్రాపించె కావేరికిన్
భంగవ్రాతవిధూతశీకరపరిస్పందస్ఫురన్మారుతా
సంగత్ సంగనిరస్తపాదతతులౌ సౌభాగ్యగాధావళుల్.

క. శ్రీమద్రంగవిమాన, స్వామిమహిమను తోడనెనపి యలరుటగాదే
భూమిజనులకు సహ్యజ, యీమేనుల భుక్తిముక్తు లియ్యఁగ నేర్చున్.

సీ. సర్వపాపప్రణాశనియయి బహుతీర్థకోటి రమ్యోభయకూలమగుచు
ఖచరచారణసిద్ధగంధర్వ సేవ్యమై జలధిపర్యంత నిజప్రవాహ
పావనోభయ పార్శ్వభాగనిరంధ్రరసాలచందననారికేళపనస
పూగరసాలజంబూప్లక్షఖర్జూరకదళీలనంగమాకందకుంద
పాటలీముఖ్య తరుపుష్పఫలసమృద్ధి, శుకపికాదివిహంగమప్రకర మధుర
కలకలారవభృంగ ఝంకార కలిత, యైన కావేరిమహిమ యేమనఁగవచ్చు.

మ. చిరకాలాగతప్రాణనాయకుని తాఁ జేదోయి నాలింగనా
దరణన్ మెచ్చఁగఁజేయు మానవతిచందంబొప్ప కావేరి తా
నిరువాగై కవగూర్చి యెన్నఁదుచు రంగేశున్ భజించెన్ దయా
పరుఁడై యచ్చోటుబాయకుండెను బరబ్రహ్మంబు రంగేశుఁడున్.

గీ. శ్రాద్ధయాగాదికర్మముల్ శ్రద్ధలేక, యైన మంత్రక్రియలులేకయైన నరుఁడు
చంద్రపుష్కరిణీతీర జగతియందుఁ, జేసి తాను భగీరథి శ్రీవహించు.

శా. కావేరీమహిమంబుఁ దెల్పుటకు శక్యంబే జగత్పావనం
బీవిశ్వంభరపై మహామహుని రంగేశుం గృపాళోలు భ

క్త్యావేశంబున నవ్విభీషణుఁడు కళ్యాణార్థియై తెచ్చి తా
నావిర్భావము నొందఁజేయుట కదియారామసీమంబునన్.

మ. కలనైనన్ నిముషంబుబాయనగునే కావేరికావేరికం
దళితోత్తుంగ శుభోత్తరంగ విలుఠత్కల్లోలమాలామిళ
న్మళినామోదిసమీరణాంకురవిభిన్నక్రూరపాపావళీ
కలనన్ సంగముదవ్వయీనిగమరేఖాశృంగముల్ రంగమున్.

గీ. తెచ్చిన విభీషణునిరేక తేరఁబనిచి, హరికావేరికాసైకతాంతరంబు
పుణ్యవనవాటికలు చంద్రపుష్కరిణియు, నుల్లమున మెచ్చి తరలక యున్నవాఁడ

క. శ్రీరంగనాథునసతియు, సారసరిత్తీర్థరాజ సహచరయును నై
యేరులనెల్లను తిరుకా, వేరిసమానంబులేని విఖ్యాతిఁ గాంచెన్.

చ. సనకసనందనాది మునిజాలము దేవతలున్ దదీయపా
వన వనభూములందుఁ దరువర్గలతౌషధులై జనించినా
రనయము రంగనాయకసమాశ్రయ మాత్మలఁగోరి యట్టిచో
దునుమఁగరాదు పూరియును తోడనె దోషములందుఁ గావునన్.

గీ. సప్తపర్వతజలరాశి సందునందు, నుభయకావేరి తీరంబు లభినుతించి
ధరణిపైగల పుణ్యతీర్థంబులెల్ల, నెనసియున్నవి ములుమోప నెడము లేక.

క. స్వర్గద్వారంబనఁగ న, నర్గళమతిరంగమునత నమరున్ స్థలమై
సర్గికబహుమహిమమునన్, స్వర్గాదిసుఖంబు లిచ్చు స్నాతలకెల్లన్.

క. అచ్చట దేవారాధన, లిచ్చిన దానములు కోట్లకెచ్చిన ఫలమై
నచ్చి పరలోకమునఁ దమ, యిచ్చల మెచ్చులనుగూడి యెదురుగవచ్చున్.

ఉ. రంగము తెన్నఁగా శుభతరంగము తీర్థము పుండరీక మ
చ్చెంగట నొక్కగట్టు విలసిల్లును దానిపయిం బుధాళికిం
గొంగుపసిండి శ్రీపతిదగుం గమలాక్షుఁడు బ్రహ్మహత్య వా
యంగఁ దపంబొనర్చి హరుఁ డచ్చటఁబావనుఁ డయ్యెగావునన్.

గీ. అట్టి తిరుపళ్లిలో నరు లెట్టివారు, పుండరీకాక్షు సేవించి పూజ్యమైన
యుభయలోకసుఖోన్నతి నొందఁగలరు, తత్స్థలాగ్నేయవకుళ తీర్థంబు నటుల.

క. వకుళమహాతీర్థము చెం, తకు నిందుఁడువచ్చి తాపదభ్రష్టుండై
యొకమేడు తపంబొనరిచి, యకలంకత మరలఁగాంచె నైశ్వర్యంబుల్.

గీ. అందు నాగ్నేయభాగంబునందు నమరు, మందరంబైన శ్రీరంగమందిరంబు
చెంత నింద్రవటంబు విశేషతీర్థ, మదెగదా కామగవియయ్యె నాశ్రితులకు.

శా. శ్రీరంగంబు విలోకనీయమగుటన్ జెన్నొందునందాక న
ప్పేరన్ లోఁగొను ధారుణీవలయసమ్మిశ్రంబులే చెట్లలో
పూసైనన్ గొనకొమ్మయైన దునుమన్ బుణ్యక్రియల్ దూరమౌ
చేరన్ దోడనెహత్య మానినురలాచించాది భూజాతముల్.

సీ. మహిష మూషక ధేను మర్కట మార్జాల గజ వరాహ తురంగ కాసరములు
నురగ వృశ్చిక జంబుకోలూక కుక్కుట మీన పారావత మేషములును
కాక ఘూక శ్యేన కంక గృధ్ర బలాహ కేకి శారీ భృంగ కోకిలములు
శుక తిత్తిరి పిపీలిక ఘుణ మత్కుణ మక్షిక మచ్ఛోద మశకములును
మొదలుగా జీవకోటి యమ్మనుజులు సురలు, యక్షగంధర్వసిద్ధవిద్యాధరాదు
లని యెఱుంగుము శ్రీరంగమున జనించి, పొల్చి కైవల్యమునకేఁగ నిల్చినారు.

సీ. పరమపుణ్యులు ధర్మపరు లతికారుణ్యశాలు లుత్తములు నిష్ఠాగరిష్ఠు
లాచారపరు లాగమాంతార్థవేదులు సర్వభూతహితులు శాంతమతులు
నిర్దోషు లానందనిరతు లీక్షణబంధరహితు లాత్మారాము లహితదూరు
లుత్తము లధ్యాత్మవేత్తలు నిర్జితేంద్రియులు ధన్యులు గుణాధికులు సములు
వీతరాగు లభిజ్ఞులు విష్ణుభక్తు, లాఢ్యు లన్యోన్యహితులు మహానుభావు
లాస లుడిగినవారు సత్యనిను లౌర, రంగవాసుల మహిమ నెఱుంగవశమె.

క. పరతత్త్వమతులు వేదాం, తరముఖులును నుభయవేద నానార్థకళా
పరిణతులుగారె రంగా, వరణాంతర్వాసులైన వైష్ణవు లెల్లన్.

సీ. అజ్ఞాని యున్మత్తుఁ డలసాత్ముఁ డవివేకి యప్రసిద్ధుఁ డపూజ్యుఁ డనృతవాది
నాస్తికుఁ డపకారి నాస్తివాదకుఁ డల్పుఁ డన్యదూషకుఁడు జనాపవాది
గర్వాంధుఁడును మూర్ఖ కాముకుండు దురాత్ముఁ డధముఁడు వంచకుఁ డర్థలోభి
ద్రోహి పాషండుఁ డంధుఁడు మూక బధిరుండు దుర్వ్యసనుఁడు పంగు దుష్టబుద్ధి
మలినుఁడును దుర్గుణుం డసమర్థకుండు, పాపి యన్యాయపరుఁడు దుర్భాషకుండు
కొండియుఁడు కోపి హింసకుం డుండరాదు, రంగపతియాజ్ఞచేత శ్రీరంగమునను.

గీ. మోక్షలక్ష్మిరతిశ్రీమమ్మన జనించు, యలతకును బోలె సహ్యకన్యాంతరమున
సోమరతనానఁ బవళించె జూడరమ్మ, రంగఁ డనికొల్తు రాదిత్యరాజముఖులు.

చ. విను మితిహాసమొక్కటి పవిత్రచరిత్రము నాగదంత స
జ్జనవినుతుల్ సుబోధనుఁడు సత్యుఁ డనంగ మునీంద్రు [illegible]
వ్వనములఁ గందమూలఫలహారముచేత శరీరయాత్రగా
దినములుబుచ్చుచున్ సవిధదేవనివాసము రంగధామమున్

క. సేవించి ప్రదక్షిణముగ, గావేరికి నటిగి నిత్యకర్మానుష్ఠా
నావళిదీర్చుచుఁ దోర్వన్, శ్రీవైష్ణవకోటిఁగని భజింపుచు భక్తిన్.

శా. శ్రీరంగేశ్వర పాదపద్మయుగళిన్ సేవించి యాసజ్జనా
ధారున్ సన్నుతిఁజేసి యిచ్చిన ప్రసాదస్వీకృతిన్ గోపుర
ద్వారంబుల్ గని నిర్గమించి యొక కాంతారోటజావాసులై
వారల్ విష్ణుపురాణకర్తసల సద్వారంబు వో ద్రోయుచున్.

క. మీరిరి పరాశరునకున్, వారలు ప్రియశిష్యులగుచు వర్తిలు గంగా
ద్వారమున దపమొనర్పఁగ, వారితపం బింద్రుఁ దలిగివారించుటయున్.

క. అప్పేటువాని యమ్మను, లెచ్పటఁ దపమాచరించ నింద్రుఁడు దోడ్తో
నప్పేటికరిగి చక్రిని, యచ్చరలును దాను విఘ్న మాపాదించున్.

క. ఆవెంబడి మునులిరువురు, కావేరీతటముఁజేర కలుషములడఁగెన్.
రావెఱచె సునాసీరుం, డావైష్ణవు లందునహిత మాపాదించున్.

ఉ. వారిమరుద్భ్రమావిమల వారిని స్నానమొనర్పఁ జేరుచో
నీరములేక వీడయిన నివ్వెఱనొంది యిదేమిచిత్రమో
వారి యవారిని స్నధికవారిగ కారణమేమియంచు న
య్యోషపయి న్విలోకనము లేగక దీరక చూచుచున్నెడన్.

సీ. ఉల్లోలకూలంకషోన్మూలికానేకభూరుహావర్తవిస్ఫురిత మగుచు
ఘళఘళాయతవిశృంఖళ మరుత్ప్రేరితాభంగురరంగానుభావ మగుచు
పార్శ్వోపవనతరుప్రకర పుష్పపరాగమాధ్వీరసప్లవమాన మగుచు
తవిరళలహరికానిబహూల్లోద్భాసితపాండురడిండీర ఖండమగుచు
వచ్చె నాకస్మికముగ దేవస్రవంతి, సవతి జలరాశిరాణివాసంబు సహ్యా
తనయ కావేరి శ్రీరంగధామవసతి, దిగులుపడి తీరవాసులు పగిలిపాఱ.

క. మునులు భయమంది యౌరా, పెనువెల్లువ వచ్చెననుచు బెదరుచు నహ్యా
హినిఁ దేరిచూచుచుండఁగ కనుపండువుచేసి సహ్యకన్యామణియున్.

సీ. వికసించి నెత్తమ్మివిరి మోము బాగుగా కలువలు కన్నుల చెలువుగాఁగ
కప్పుమీరిననాచు విప్పుపెన్నెరులుగా జక్కవల్ గుబ్బలనిక్కు గాఁగ
పుప్పొడి నెమ్మేనిబూయు కుంకుమగాఁగ తెల్లని తెరలు కుచ్చెళ్లుగాఁగ
జెలుకుజేడినలు చూపుల మిటారంబుగా జవ్వాడునురుగులే నవ్వుగాఁగ
జహాళవిహగారావము మధుపానమత్త, కలకలాయతమధుర వాక్యములుగాఁగ
మగనికౌఁగిలి యాశించి మగువపచ్చు, తీరుఁగనిపించి మించి కావేరి యపుడు.

క. దిగులుపడి సత్యుఁ డాత్మన్, సగుణబ్రహ్మంబు రంగశాయిఁ దలంచెన్
నగుమొగముతో సుబోధుఁడు, మగతనమున దలకఁడయ్యె మదిని మకయమున్.

గీ. అమరవాహినిపై జహ్నుఁ డలిగినట్లు, మండి కోపించి దిక్కులు నిండినట్టి
సహ్యజనుజూచి యమ్మునిజాతరాగ్ని, యడఁపఁగాఁబలె మ్రింగెదనని తలంచె.

మ. కలగెన్ పిండిలిపండుగా జలధు లాకంపించె ముల్లోకముల్
కులశైలంబులు సంచలించె నభ మాక్రోశించె భూచక్రమ
ల్లలనాడెం దడబాటునొందె దిశలెల్లన్ మౌని నేత్రాగ్నిసం
చలకోపానలజాయమానవిశిఖా సహ్యోద్భవన్ డాసినన్.

గీ. చిత్రమిది యపార యంగుష్ఠమాత్రుఁడయ్యు, వార్ధులాపోశనించె నూర్వశీసూజుఁ
డింతవాఁడను కావేరి యెంతనాకు, నంచు ద్రాగుటకై తోయమంచునంత.

క. యేరెల్ల నడగి కాలువ, తీరై యొకమందకట్ట దిక్కులునాహా
కారంబునిండ ముని కర, వారిజముల పుర్వుఁదేని పడువున నిలిచెన్.

శా. ఆలోనంబరవీధివార్షికపయోధారావధీరంబుగా
యేలా చాలును మానుమాను తగునే యీయత్న మింతేహితం
బాలోకింపఁగ నాదుపల్కులని యత్యాశ్చర్యకందంబులౌ
నాలాపంబులుఁ వీనుసోకిన నతం డాలించి మేలెంచుచున్.

ఉ. చల్లనివై సుధామధురసౌష్ఠవశైలములై దయావిశే
షోల్లసనంబులైన చతురోక్తులు నానతియెవ్వరిచ్చిరో
మెల్లనిమాట యేలనిఁక మ్రింగకమాన కవేరికన్యకన్
దెల్లమిగాఁగ మానుమనుదేవుఁడు మాకుఁ బ్రసన్నుఁడౌటకున్.

క. వలసిన నాకున్ మ్రోల, న్నిలుచు న్నిలకున్నవైన నిష్ఠురమాయా
చలమీడేరతునన్నన్, వలదనువాక్యంబు వినఁగవచ్చె న్మతియున్.

శా. ఏమీ మౌనివరేణ్య మాకు నిదిభూయిష్ఠంబు కావేరియే
శ్రీమద్రంగశయానుమందిరము ధాత్రీలోకపూజ్యంబు ని
స్సీమానేకమహాత్మ్యరూపమఘురాశిచ్ఛేదనం బన్నచో
నామాటల్ విని మౌనినాయకుఁ డమంధానందకందాత్ముఁడై.

ఉ. ఈపలుకేలబోల నిఁక నెన్నిభవంతము లీవుచేసినన్
జూపుల కోర్కెదీరనినుఁజూడక కోపముదీర దూరి కే
జూపులుజేసినమ్మను నెసహ్యజ నామతమిట్టిదన్న యా
లాపములిచ్చి మెచ్చి చదల న్మునివీనుల కొక్కవెండియున్

గీ. ఇల మునినాథ కావేరి యిసుకదివి, పుణ్యకోటులనడుమ నపూర్వమైన
బంగరుపుటెజ్జలోన శ్రీరంగధాముఁ, డింపుగను దాను నిద్రించు నెందు నెపుడు.

గీ. వాసుదేవుని పడకయిల్లయి సమస్త, జనులకును కామధేనువై సకలదురిత
హారిణియు నైన నదిమీఁద నలిగి నీవు, కట్టుకొను టేమి యనవాతఁ డిట్టులనియెం.

క. నీవేమి గట్టుకొనియెదు, దేవా పాదచూపరాదె తీరనిపనికిం
నావేడికినగు నాకగు, చేనదలనటన్న మాట చెవిసోఁకుటయున్.

మ. అనుగుము నీకు నేవరము నైన నొసంగెదనన్న నెవ్వరం
డడిగను నిన్నుఁ జూపక బయల్విని నావుడు నీశ్వరుండ నే
క్షపడ నన్నుఁ జూడ బ్రహ్మయు సుపర్వులు నోపరటన్న నీవు నా
యెడయుఁడ వేను నీయడియ నోపుదు సన్నిధిగమ్ము నావుఁడున్.

సీ. శ్రీవత్స మనుమచ్చ జెలఁగు నెమ్మేనితో కౌస్తుభమణిపతాకంబుతోడ
మకరకుండలభాసమానకర్ణములతో దండైన మణికిరీటంబుతోడ
శంఖచక్రాదిరాజద్భుజాగ్రములతో దయలీను నేత్రపద్మములతోడ
నొంపరివలువాటు పసిఁడిదువ్వలునతోఁ గమలగాపున్న వక్షంబుతోడ
హారమంజీరకటకకేయూరకంక, ణాంగదంబులతో మందహాసవదన
చంద్రబింబంబుతో గుణసాగరుండు, హరి సుబోధుని యెదురఁ బ్రత్యక్షమయ్యె.

క. కలమో భ్రమపటితనోకో, నిలుకడమో యనుచు నలరి నివ్వెఱగాంచెన్.
తిలకించుచుఁ బులకించుచుఁ, దిలకించుచుఁ దెలివిగాంచు ధృతివాటించున్.

గీ. తోడఁబ్రణమిల్లి లేచి చేదోయి మొగిచి, వాసుదేవాయ సద్బ్రహ్మవాచకాయ
శ్రీనివాసాయ రంగవిమానశేష, శేషశయనాయ తే నమస్తే నమోస్తు.

సీ. దేవ నీవదనంబు తేజోమయంబు చంద్రార్కులు నీలోచనాంబుజములు
దిక్కులునాల్గు మీచక్రిని భుజములు మీకు నాభిస్థలం బాకసంబు
ఘ్రాణికగా కాష్ఠములు నీదువీనులు భూమిరుహమ్ములు రోమరాజి
పర్వతద్వీపరూపచరాచరము మేను పంచభూతస్వరూపంబు నీవ
మహదహంకార నామతన్మాత్ర నీవ, ప్రకృతిపురుషుండవును పరబ్రహ్మ నీవ
సృష్టినటనంబులెల్ల నీచేతనయ్యె, కొలుతు నెప్పుడు మిమ్ముఁ బుణ్యులు రమేశ.

క. నిన్నుఁ గొలుచునట్టి సుజను, లనయంబును ఘోరసార మగుసంసారం
బనుమతులై తరింతురు, కనలే రీజాడ యెంతఘనులు ననంతా.

క. నీచక్రిని ముఖ్యేంద్రుని, జూచితి నీకరుకులైన చూపులచేతఁ
నీచుండ నానేరముకు, నీచరణమె గాక దిక్కు నెమకినగలదే.

క. చక్కని తామరలకు నెన, యొక్కుడుగల మీపదంబు లెక్కడ కేలన్
మ్రొక్కంగ జేరిన నాశిర, మెక్కడ యీ మొక్కలీఁడున కేమననేర్తున్.

క. కావేరిమీఁద నూరక, యే వెత్తినిగాక యలుగనేల యలిగినన్
మీవాక్యము లౌ గాదని, సేవాదించుటకు నన్ను సేయుదు హరీ.

చ. బలిమిని నిన్ను నాదుకనుపండువుసేయుట నీవు భక్తవ
త్సలుఁడవుగాన నాకనువు సాఁగఁగఁజేసితి వింతమీఁద మీ
తలఁపున నెంచినట్టి దయతప్పదు నాకునభీష్టమట్లు కా
దలఁచితినంచు గేల్వదలితాఁ బ్రవహింపఁగఁజేసె సహ్యజన్.

క. కరుణింపు మనుడు శ్రీహరి, వరమిచ్చెద వేడుమనిన వరమిదె నాకున్
ధరణిఁగల పుణ్యతీర్థము, లరసేయక నిమ్ము నీమహానదిలోనన్.

గీ. ఇచట మనుజులుగావించు నెట్టిదాన, మైన నొక్కటికొకటిగా ననుచు నెల్ల
దూషమై పోవ వారు నీవారుగాఁగ, భుజగశయన యనుగ్రహబుద్ధి యనువు.

గీ. అనుఁడు నట్టులవరమిచ్చి యాపప్రధాన, పురుషుఁ డవ్యయుఁడనిమె సుబోధ నీకు
నిటుల సన్నుతిఁజేసితి నేనెనుమ్ము, వాసుదేవుఁడ శ్రీరంగవల్లభుండ.

క. ఖగరాజయాన సుఖముల, నగుదుఁ బ్రత్యక్షమచ్చటచ్చటగొని ప
న్నగరాజయానమున నా, లుగుమొగములవేల్పు నిటకిఁగొనపెయింతున్.

ఉ. అంతియకాని యెవ్వరు ననంతశయానుని నన్నుఁగాన రీ
వెంతటిభాగ్యశాలివికదే పొడకట్టితి నిట్టిమేన నా
చెంతన రంగమందిరము జేరి మదిన్ భజియింపుచుండు ని
శ్చింతతనన్న నమ్రుడయి చేతులు మోడ్చి సుబోధుఁ డిట్లనున్.

క. ఓకమలేక్షణ పరమద, యాకరమగు దివ్యమంగళాకారముతో
లోకేశు నింటిలోపల, నేకతమున నిల్చి తానతిమ్మని పలుకన్.

శా. ఏ నాచే సచరాచరాత్మకవిధం బీవిశ్వముత్పన్నమా
యే నాకన్యము లేదొకప్పుడు సమస్తేలాస్థితిం జూడుచో
నేనన్నన్ బరమాత్ముఁడంచు శ్రుతులే యేవేళ ఘోషించు నీ
వా నన్నున్ వినవేఁడిపల్కితివి నీకాద్యంతమున్ దెల్పెదన్.

ఉ. శ్రీయుతమై మదీయమగు క్షీరపయోనిధిలోన నాదినా
రాయణ ముఖ్యనామక మనంతములౌ నిజమూర్తినున్న న
న్నాయజుఁ డాత్మలోనిలిపి యబ్దసహస్రములుగ్రతం దపం
బాయతభక్తి జేయుటయు నందుకు మెచ్చి కృపావిభూతితోన్.

లయవిభాతి. తొంటఁగోల్ల నలుగడల తొలుకరి మొగుల్గుములు
బలిసి యిల జీఁకటులు బలె బొదువు మేనన్
గలుగులమిత్రాళి చెలువమున వరభూషణము
లలరియు మణికుండలపు టలవుగన జకుర్కల్
జలజముఖసాధనము లలర గరముల్ దయను
చిలుకకును దామగలు చెలువుపిడ హారం
బులు వెలుఁగ వేదములు చిలున పెనుగద్దియను
నలునకును మ్రోలఁ దగ నిలున నతిభక్తిన్.

సీ. శరణ మొందెదనయ్య వరమృగేంద్రాసన దాసుఁడనయ్య పద్మానివాస
సాష్టాంగమయ్య వేదాంతవేద్యపదాబ్జ యభయ మీవయ్య పద్మాయతాక్ష
కరుణింపుమయ్య భక్తజనైకమందార తలఁచితినయ్య ప్రధానపురుష
మనఁగంటినయ్య సమస్తలోకాధార, రక్షింపుమయ్య కారణశరీర
తపము లీడేరెనయ్య సత్యస్వరూప, పావనుఁడ నయితినయ్య కృపావిశాల
నన్ను మన్నింపుమయ్య యనాథనాథ, యరసి నను గావుమయ్య క్షీరాబ్ధిశయన.

క. అని నుతియించిన యేనా, వనజాసనుఁ జూచి యిత్తు వరమేమైనన్
నను వేడుమనిన వేడెద, మనమున గలకోర్కె సర్వమయ పరమేశా.

క. ఇనిట్లు నిన్నుఁ దపమున, ధ్యానము జేసితిని తదవతారంబున నా
చే నెపుడు పూజఁగొనుచు ర, మానాయక నిలువవలయు మద్గేహమునన్.

మ. అన నేగ్రిక్కన శేషపీఠమ్ము దుశయ్యారీతిగానుంచి యుం
డినయట్లన్ బవళించి యుక్తమగుమూడ్కిన్ సత్యమోంకారమున్
తనకున్ సజ్జగజేసియిచ్చిన ప్రమోదంబంది యారంగమున్
తన మస్తంబులదాల్చి ధాత పరమోత్సాహంబు సంధిల్లఁగన్.

గీ. సత్యలోకంబుజేరి పూజాగృహమున, నను బ్రతిష్ఠించి నిత్యంబు నలినభవుఁడు
సముచితారాధనోపచారములచేత, పంచరాత్రికసరణి పూజించు నంత.

క. ఇనసుతుఁడు మనువు ధాత్రికి, నను దేనియు మించి యొక్కనాఁ డిక్ష్వాకున్
దనయు నయోధ్యాపురిలో, నునిచి వనంబునకుఁజనియె నొక్కఁడు ధృతితోన్.

ఉ. పోయి వనప్రదేశమున భోరనవానలు సుప్రుక్కరింపఁగాఁ
గాయుచు ఘర్మకాలముల గాటపుయెండలు మించఁగా నవ
స్యాయముమించి యీదు తనుసంధులుమూర హుతాశనార్చు లే
చాయలునిండ నన్నడుమ జల్పె తపంబు తదేకచిత్తుఁడై.

మ. తప మత్యుగ్రముగానొనర్చి యతఁ డాత్మన్ నాకలోకంబుఁ దా
నిపుడే కైకొనఁ జూచెనంచు మదిలో నింద్రుండు కోపించి చే
తిపవింబంచిన ధారుణీవలయము శిలావళిం గప్పి రా
జూపయిండానతఁ డస్మదర్చితమహోజ్జ్వలుండై విరాజిల్లఁగన్.

గీ. చాల గరుణించియే సుదర్శనముఁ బంప, నది సహస్రార్కసంకాశమగుచు వచ్చి
కొట్టినం గాలకాష్ఠమై కులిశమడఁగి, యల్లటువడంగ చక్రింబునవిగె ముజల.

క. తా నదియెఱుఁగక యచలత, పోనిష్ఠం దైత్యరాజపుంగవు చిత్తం
బేనరయుట జైవాత్రికుఁ, డైన ద్విజాకారమున హితాలాపములన్.

ఉ. ఏమిటికయ్య సర్వధరణీశ్వర మేను కడిందియెండలన్
సాముగ దావపావకవిశాలశిఖావళిచేతవంగి యీ
భీమవనంబునం దపము పేరిట గాసిల బుద్ధిచాలదే
నామదిలో నెఱింగితి వినన్ బనిలేదు భవత్ప్రచారముల్.

శా. నీవా రుద్రముఖామరవ్రజశిరోనిత్యార్చనద్యున్మణి
శ్రీవిన్యాసపదాంబుజాతయుగళున్ జిన్మూర్తి నేతెంచి యీ
భావంబేలజనించె నీకు నకటా బ్రహ్మాదులుం గానరా
దేవుంజూడ నయోగ్యకేగుము విపత్తింబొంద నీకేటికిన్.

క. నామాటవినిన మేలగు, నామీఁద నున్నదుచిత్తమనవినుము నా
భూమీసురుఁ గనుఁగొని నగు, మోమున నిట్లనియె డెందము వికాసింపన్.

ఉ. ఎచ్చటనుండి వచ్చితిరొ యెయ్యెడకేఁగఁదలంచినారొ యీ
ముచ్చటలేల మీకు ద్విజముఖ్య లెసంజను డట్టివోటికిన్
బచ్చన మాటలేల పనిమానినపాట రమావిలాసి రా
డిచ్చటికంటి రవ్విభు మునీంద్రులు గానరటంటి రెందులన్.

గీ. వచ్చునని మీకుఁ దెల్పినవార లెవ్వ, రేపదము సేయరాము మీకేమి గొఱత
తను వనిత్యంబు యిరునది జననములకు, దినము లూరక జెల్లింపఁజనదు గాన.

గీ. భోగములచేతఁదనిసి యేప్రొద్దువోక, తపము చేసెద నెన్నివత్సరములైన
మేను దొఱఁగిన మఱియును మేనులెత్తి, యిటులనుండుదు సంకల్ప మిదియ నాకు.

క. విచ్చేయుఁడన్న మాయల, రచ్చ మృషాద్విజుఁడు కాన రాకతొలఁగఁగా
నచ్చెరువున నితఁడే హరి, యెచ్చటికో బోవు బోయి యెఱుఁగమివచ్చెన్.

స్రగ్విణి. పోవునె కాండుగాఁబోలు రానట్టివాఁ
డేసగ్గవచ్చె మున్నేమి రమ్మంటినే

పావనంబై రూపంబుతో రాఁగ దా
దేవతారాధ్యు డీతీరుకఁ వ్రాఁటముల్.

తోటకం. రాదరిచూడక రాదుగదా యీ
బోదలకేమది చూచెద రాడే
తాదనయిచ్చు వృథాతపమీడఁ
బోదల పోడలు బోలునె నాకున్.

మ. అని వెడిదంబుగా మొదటియట్లన ఘోరతపంబొనర్చుచుం
డిన మనుభూవరుం డిదిగణించి బలారిబలాబలానురే
ఖుని శతకోటియట్లు పొగనూరునె రాజునకై యిదేల నా
కనిమిషరాజ్యమింకనని యంబుజగర్భునిఁజేరి యిట్లనున్.

క. అంభోజగర్భ యొకవి, శ్వంభరపతిమీఁద నసుప వసుధాస్థలికిన్
[illegible] కిపులమనిమిన, దంభోళికి యిప్పుడు యన్యథాత్వము వచ్చెన్.

క. నాకేటి కిందిరిపట్టం, బాకడ నీమైలబాసినపు డయ్యేదు వే
[illegible]కట్టక నేయింపుము, నాకము మామననువచ్చిన నుపర్వునికిన్.

గీ. అనిన నింతటిపనివచ్చెనా సురేంద్ర, చింతిలఁగనేల నేఁగల్గ నింతపనికి
ననుచు నెందుకో తపమాచరింపు, చున్నవాఁడని భావించె యోగదృష్టి.

క. కాంచనజలజము జారి వి, రించిబడిమె వెజ్జు బొబ్బరించినరీతిన్
[illegible]ంచిన మూర్ఛన్ గని యిది, మంచిపనామెనని నముచిమథనుం డల్కన్.

క. నారదుచేత కమండలు, విరచుచేఁ గమలభవుని నేత్రాంచలముల్
[illegible] సారపక్షితమున నుసువ సభయుండగుచున్.

గీ. [illegible] నాయింట దలకదెపుడు, రంగపతి సర్వలోకశరణ్యుఁ డనుచు
[illegible] పాయనేర్తునె నే నిన్ను న్యాయముగను.

క. అ[illegible], మునవప్పుడు వైనమగుచు మూలవిమానం
[illegible] జనైనమై యుం, డిన రంగస్వామివాకిటికి నడ్డముగన్.

క. [illegible] యడుగుఁజామరలు వాసి యరగడియైనం
[illegible] జలనిధిపర్యంక యింత జను నే నీకున్.

[illegible] బాసిపోవనని నానాదైన్య వాక్యంబులన్
[illegible]ముఁ జింతిలు విధాతం జూచి రంగేశుఁ డి
[illegible] పాఱిఖాతికపూజచేసితివి మధ్యాహ్నంబు భూమండలం
[illegible] నానాజనరక్షణైకభరముఁ బూనన్ విచారించితిన్.

క. సాయంసమయమునకు నీ, సేయుసపర్యలువరింపఁ జేరుదు నీతో
నీ యెడలేమిటికని ఫణి, నాయకశయనమున వచ్చి నరవరమౌళిన్.

క. నిలిచితిని కటకటంబ, గలిగెం శ్రీరంగనాయకనిధానము నా
తలఁపులుఫలించి గెలిచితి, నలువన్ మనఁగంటి ననుచు నర్తించె వడిన్.

మ. తలపై నన్నుధరించి భూవరుఁ డయోధ్యాప్రాగ్దిశాప్రాంగణ
స్థలియందున్ సరయూతటంబున బ్రతిష్ఠానంబు శ్రీరంగమున్
వెలిపారంబనఁగా నమోఘ్యభవనావిర్భావముం గోపురం
బులు ప్రాకారము లాయతించె సురశిల్పుల్ వచ్చి నిర్మింపఁగన్.

మ. మను విక్ష్వాకున కిచ్చె నవ్వెనుక నమ్మార్తాండవంశంబునన్
జననంబొందిన రాజులెల్ల బహుపూజాసంతతారాధనల్
దినమాహోత్సవముల్ ఘటించి మదినెంతం దృప్తిగావించి రా
ఘునిపర్యంతము నర్చఁజేసిరి జనంబుల్ గాంచి రిష్టార్థముల్.

మ. ధరణీభారముమాన్ప దాశరథియై తాఁబుట్టి కైకేయి యా
భరతున్ బట్టముగట్ట వేఁడువరముం బాటించి సౌమిత్రియున్
ధరణీజాతయు వెంటరా భయదకాంతారంబుల న్మౌనులం
బరిపాలించి ఖరాదిదైత్యుల ననిన్ మర్దించి శౌర్యోన్నతుల్.

గీ. దండకాటవినుండ సీతను హరించె, పంక్తికంధరుఁ డది రామభద్రుఁ డెఱిఁగి
యర్కతనయహనూమన్నరాదులైన, కపులచే వార్ధిఁగట్టి లంకకును జనియె.

చ. దురమున నింద్రజిత్ప్రముఖదుష్టనిశాటుల లక్ష్మణుండు దు
స్తరశరలాఘవక్రియల శౌర్యమునన్ దశకంఠ కుంభక
ర్ణ రణకలాకలాపము తృణంబుగ నెంచి వధించి రాఘవుం
డిరవుగఁ దా విభీషణున కిచ్చిన పూనిక నిర్వహింపఁగన్.

గీ. జలధితీరంబునందు లక్ష్మణునిచేత, కట్టెపట్టంబు మునుపె లంకకు నిజముగ
వెనుక పట్టంబుగట్టించె వెలఁదితోడ, రామచంద్రుఁ డయోధ్యాపురంబు చేరి.

ఉ. తా నభిషిక్తుఁడై రఘువతంసము చాలబహూకరింపుచున్
భానుతనూజవాలిసుతపావనిముఖ్యులఁ బంచి రాక్షసేం
ద్రానుజుఁ డవ్విభీషణు ప్రియంబున రమ్మని శాశ్వలంకకున్
మానకు మెప్పుడున్ మమత మాయెడనంచు వచించి పంపినన్.

మ. భయమున్ దత్తఱపాటు దైన్యమును దోఁపన్ స్వామి శ్రీరామ మీ
దయకుం బాత్రుఁడగానె యేమిటికి నిర్దాక్షిణ్యచిత్తుండవై

తి యథార్థస్థితి రాక్షసుండనియు భక్తిం గొల్వలేదో హిత
క్రియలం దేమరియుంటినో పలుకులం రెంటాడి కానైతినో.

క. ఎక్కడి లంకాపుర మే, నెక్కడ నినుఁ బాసి కడకు నేలా చనుదున్
రక్కసుఁడనైన నీవే, దిక్కనియున్నాఁడ తండ్రి దిగవిడుతురటే.

క. పొమ్మనినప్పుడె మేనం, తమ్ముఁగదా యనుచు ననువితానము దొలఁగన్
సమ్మతమొందెను నాకిది, సమ్మతమే సభకు మీకు సమ్మతమైనన్.

గీ. కించుఁడగువాని నాజ్ఞ సేయించునటుల, వెడలిపొమ్మన్న నే నేల కడకు బోదు
పుణ్యమున కొడిగట్టి యీపాంతనున్న, వార లోకమాటయనరయ్య వాసిచెడదు.

క. అని పెదవులుదడపుచు నగ, తనుగనుఁగొని రిచ్చనున్న దానవవిభు పై
ననురాగము కరుణయు మది, నినుమడిగా రామచంద్రుఁ డిట్లని పల్కెన్.

క. ఈబోలనట్టి యర్థము, చేఁ బరమప్రీతినిచ్చి సేయఁగవలయున్
నేబోవవలయు లంకకు, తాబోవం డితఁడు కడమ తలఁపుల ననుచున్.

క. రమ్మని దనుజాధీశు క, రమ్ము కరమ్మునదగిల్చి రఘుపతి శ్రీరం
గమ్మునకుఁ దోడుకొని చని, సమ్ముఖమున నునిచి రంగశాయిం జూపెన్.

శా. సేవించఁదగు సంతతంబు సుజనుల్ శ్రీనర్తకీరంగమున్
భావాతీతపదాబ్జసేయమగు నత్పద్మాక్షు సారంగమున్
దావప్రాయభవాదితామృతసరిత్తారంగమున్ హాటక
గ్రావోత్తుంగమునాగ మత్ప్రికరరంగద్భృంగమున్ రంగమున్.

క. మాయిక్ష్వాకునివంశజు, లీయీశ్వరు రంగధాము నిలవేలుపు నా
దాయము నిక్షేపముగా, పాయకఁ గనికొల్తు రింతపర్యంతంబున్.

క. నాకన్న నధికమైనది, నీకున్ భువనముల లేదు నెమకిన నొసఁగన్
నాకారాధ్యుఁడు శ్రీపతి, నా కారాధ్యుం డితండె నాకధిపుఁ డగున్.

క. ఈరంగస్వామిని నా, మారుగ గనికొల్వు మారుమాటాడకుమీ
యూరికె జను మొసఁగెదనని, శ్రీరంగవిమాన మతనిచేతికి నిచ్చెన్.

ఉ. ఇచ్చిన మిన్నుముట్టి యతఁ డెంతయు సంతసమంది రాఘవున్
ముచ్చటదీర లేచి పదముల్ తనఫాలము సోఁక మ్రొక్కి పై
నచ్చరదుందుభుల్ మొరయ నంబరవీధిని వచ్చి వచ్చినా
యిచ్చదలంచినట్లుగ మహీస్థలి గాంచె కవేరికన్యకన్.

గీ. కాల్యకరణీయములు దీర్పఁగాఁ దలంచి, మిట్టయైనట్టి కావేరి నట్టనడుమ
వనవసైకతామయద్వీపమున నతండు, మస్తకము నూఁడి రంగధామంబు డించె.

క. తానును సమయార్హాను, ష్ఠానంబులు దీర్చి పురికిఁ జనువాఁడై నా
వూనిక దెలియక రంగవి, మానము తలవంచి మ్రొక్కి మది బోఁదలఁగన్.
గీ. మ్రొక్కి యెత్తెదనని చేర మున్నెయదియు, శేషజిహ్వాకలన ఫణిశ్రేణి మాఁత
నారసాతలముగ వ్రేళ్లువారి మేరు, పర్వతోపమై ధాత్రిని బాదుకొనియె.
క. చులకగ నెత్తఁగఁ జూచెం, బలిమిం గదలించిచూచె పళ్లుగఱచి యటా
తలనానియెత్తిచూచెన్, నలుగురుమంత్రులను గొని పెనంగియుఁ జూచెన్.
క. దానవపతి యీకరణి వి, మానము తాఁ జుట్టుకుట్టి మల్లాడి దిగుల్
వూని యిదియేమి రంగశ, యానా యిఁకనేమిచేయునయ్యా యనుచున్.
సీ. కనలేక నీయందునునిచిన కావేరియమ్మ రంగస్వామి నంపవమ్మ
దీనునిపై వనీదేవకామినులార కరుణింపరమ్మ రంగవిభుఁ గూర్చి
యాకాశవాణి నీవైన రంగేశ్వరుహృదయ మిట్లని యానతియ్యవమ్మ
ధారుణీసతి రంగధాముఁ డేటికిరాడు కలయర్థ మీవైన బలుకవమ్మ
తండ్రి శ్రీరామ నీవు నీదాసునన్ను, యలమటలుదీర్చి రంగేశు ననుపవయ్య
స్వామి శ్రీరంగశయన నీచరణయుగళి, నమ్మివచ్చితి రావయ్య నన్నుఁగావ.
ఉ. హా యను నీవొసంగిన మహాధన మంకెవురాదు రమ్మ రా
మాయను నోసమీరణకుమారక సజ్జదెమల్పఁ దోడుగా
వేయను తెచ్చియారక కవేరిజలోనిను డించిపోదు రం
గాయను నిక్కమో కలయొకాయను నేరము వచ్చెఁగా యనున్.
క. ఈతెఱఁగు చారజనముల, చేతన్విని నిచుళరాజశేఖరుఁడు నతి
ప్రీతుండై ధర్మవర్మపు, నీతుఁడు దా వచ్చెనని వినీతుండగుచున్.
సీ. కలిగెఁగా కృతతపఃఫలసారసామగ్రి చేకూరె సంకల్పసిద్ధి నాకు
పొందెగా దేవతాపూజాఫలంబెల్ల నబ్బె ననంతపుణ్యాతిశయము
దొరికెగా బహుదానపరిలబ్ధభాగ్యంబు పరగశరీరసాఫల్యమహిమ
జతగూడెగా సమార్జితసుకృతవ్యక్తి నిండు కోరికలెల్ల పండెనిపుడు
నే కృతార్థుండ నన్నింట నేటిదినమె, దినము నాజన్మమేజన్మ మనిన నిట్టి
రంగధామంబు లోకైక మంగళంబు, వెలసె కావేరి ననుమాట విన్నకతన
మ. అని నానాహితబాంధవద్విజనృపాలామాత్యవర్గంబు చెం
తనుగొల్వన్ దనుజేంద్రుఁ జేరఁజని నీదాసుండ శ్రీరంగధా
మునికిన్ దానుఁడవీవు నీపదయుగంబున్ బూజఁగావింపఁగ
ల్గెను జాలింపు విచారమేల తనుపీలీలన్ శ్రీనుంబొందఁగన్.

సీ. అని యారడించి మహానుభావ విమాన మజహరేంద్రాదులకైన బలిమి
నెత్తరా దిదిమొద లుత్తరాఫల్గునినాటిపర్యంతంబు నలినభవుని
నియమంబునను రోహిణీనామకామృతసిద్ధయోగంబున జేసినావు
రంగప్రతిష్ఠ తీరదు చేర నెంతటవేగిరించిన నది విస్తరింతు
చల్లకై వచ్చి ముంతదాచంగనేల, యెదురు జూచుచునుంటిని మిన్నినాళ్లు
నీకతన నాదుకోర్కెలన్నియు ఫలించె, ననఘుము తదీయపూర్వాగమానుకరణి.
గీ. దశరథుడు పుత్రికామేష్ఠి తానొనర్ప, బూని పిలిపించె రాజుల బుడమియెల్ల
నేలువాడౌట బోయితి నేను నట్టి, యుత్సవమునకు బోరామి యున్న కతన.
క. నరపతి జన్నము దొడ్తో, నరివిరియలరించె నియతి నవబృథస్నానం
బిరువుగ జేసియు భూనా, థుల బహుమానముగ వేడ్కతో ననుపుతరిన్.
చ. ఉడుగరలేనునంది నతం డూరికి పొమ్మనిపంప నూరకే
వెడలక వారి గుప్తమగువిత్తము నేర్పున మోసపుచ్చి యి
ప్పుడు గొనిపోదు దీనికొకబుద్ధియు దోచదు డించిపోవగా
నడుగులురావు రంగనిలయా నిను నెన్నడు జూడగల్గునో.
మ. అని దాయాదివిరోధ మేరుపడ నే నాలోచనల్ జేసి రం
గనివాసుల్ గొనితేర నప్పటికి మార్గంబేమియున్ లేక వ
చ్చినత్రోవ న్మరలంగవచ్చి మదిలో చింతింపుచు న్నాపురం
బున కాలూద నసహ్యమై యువతిసంభోగాదులున్ మానితిన్.
మ. అశనాదుల్ భుజియింపగా నరుచి భూషాదుల్ గనన్ వేసటల్
స్వశరీరాదిశరీరరక్షణవిధా సంసక్తిపై నొల్లమున్
పశులందున్ మొగమీక యుండుటయు చాలంగల్గి యేప్రొద్దు రం
గశయాను న్మదినిల్పి మౌని నియతిన్ గావేరితీరంబునన్.
మ. లవలీ లుంగ లవంగ వకులైలా నాగ పున్నాగ చూ
తవితానమ్ముల మంజులప్రసవగంధప్రోత్తకుంజాంతర
స్రవదుద్వేలమరందపూరితసరిత్సామీప్యభాగంబులన్
భువనాధీశ్వరు గూర్చి చేసితి తపంబు న్మాసపర్యంతమున్.
క. ఈజాడనుండగా న, వ్యాజోపకృతిస్వభావు లచ్చట భార
ద్వాజాదిమునులు నను గని, రాజ తపం బీవు చేయు క్రమమెద్ది యనన్
చ. తెలిపిన వారలందుకు మతి న్సహియింపక ధాత్రినేలుటో
చలమున శత్రుభూవరుల సంగరవీథిని గెల్చుటో జనా

వలెఁబరిరక్షసేయుటయొ వచ్చినయర్థులకిచ్చుటో తపం
బులకును రాజపుత్త్రికకు పాత్త్రగునే మనువంశభూషణా.

గీ. ఉరక చేకూడుపనులకు నుప్పవేసి, పాత్త్రుగలయంగ నేకేల భూవరేణ్య
సులభమే రంగధామనివాసుఁ గనఁగ, కలిగియున్నది మనల భాగ్యంబుఁ జేసి.

క. రానున్నవాఁడు శ్రీపతి, కానున్నది గాకపోదు కావేరీ మే
లానందమేనితపములుఁ బూనికఁ గావించి రవ్విభుని దెచ్చుటకున్.

క. ఇచ్చుటనసింప నానతి, యిచ్చెను శ్రీరంగధాముఁ డీరఘురాముం
డిచ్చిన విభీషణుఁడు గొని, వచ్చుఁ గవేరి జనుడించు వాలాయముగన్.

క. వరమిది తెగుదినములలో, పరమశ్రీసోంపమ్మద్ధి పాత్త్రముగా నీ
వెలుఁగక తపంబుసేయఁగ, నెఱిఁగినవారలును గాన నిటులనవలసెన్.

క. చాలింపు తపము నిజముగ, నాలింపుము మాహితోక్తు లాగా దనకీ
మేలెంచుము మదిలో మహి, పాలింపుము లేచిరమ్ము పార్థివముఖ్యా.

గీ. వారిమాటలు మదినమ్మి వదలి తపము, మారుపలుకకయే నోరయూరు జేరి
కాచి యేవేళ యెదురులు చూచి చూచ, యిన్నినాళ్లకు ననఘామ్మ నిన్నుఁగంటి.

క. నోములు ఫలించె రంగ, స్వామిపదాబ్జములు గంటి చాలదె భాగ్యం
బే మంచిదినము నేడు ధ, రామరులం బిలిచి జేయు మర్యాద విధుల్.

క. ఇదిమొదలుగాగ నొకతొమ్మిదినాళ్లకు బ్రహ్మపేర మించినతిరునా
ళ్లది మాయుభయంబులఁగని, మదినోరిచి నిలిచి మమ్ము మన్నింపు దగన్.

గీ. యుత్సవదినంబులగుట నీయున్న నెలను, తరలకున్నాఁడు శ్రీరంగధాముఁ డిపుడు
తొమ్మిదిదినంబు లస్మదాదులకు నెల్ల, సేవ లొసఁగినవెనుక విచ్చేయఁగలఁడు.

ఉ. లంకకువెంటనచ్చు నకలంకమతిం గొనిపొమ్ము నేఁడు మా
యంకకురమ్ము నీపదములాన యథార్థము విన్నవించితిన్
బొంకిన నాజ్ఞసేయుము విభుండవు నీవు ధరిత్రికెల్ల ని
ష్పంకగుణాఢ్య నామనవి పాలనసేయుము మీఁద మేలగున్.

చ. అనవిని తత్ప్రధానవరు లట్లొనర్పుడు మంచిమాట తీ
రనిపనికెట్టులైన సుకరమ్ములు నా నడపింపఁగావలెన్
జనవరుఁ డీతఁడాడినది సత్యము నాపుడు నవ్విభీషణుం
డును మదిసమ్మతించె విభుఁడున్ సవరించె యథోచితక్రియల్.

గీ. తననగరిలోన దనుజేంద్రు నునిచి తత్ప్ర, ధానజనులకు వివిధోపధానవిధాన
పూర్ణగృహములొనర్చియపూర్వమహిమ, నడపె శ్రీరంగవిభుతిరునాళ్ళనతఁడు.

చ. అతిశయభక్తి గోపురమహావరణాదుల విశ్వకర్మని
ర్మితి యొనరించి యచ్చదలుమించు పురంబు కరంబమర్చి యు
న్నతమును రత్నకాంచనసనాథము నైన రథంబుమీఁద నా
క్షితిపతి రంగధాముని వసింపఁగఁజేసె మహోత్సవంబునన్.

గీ. ఉత్తరను తేరునడపిన యుత్తరక్షు, ణంబ శ్రీరంగవిభు విమానంబుఁ జేర్చి
ధర్మనర్మయుఁ దనరాజధాని కరిగెఁ, బ్రీతి దనుజేంద్రునే ననుజ్ఞాతుఁ డగుచు.

సీ. క్షేమంబు శ్రీరంగధామంబు భువనాభిరామంబు నుతనుతస్తోమ మవఁగ
సారంబు దివ్యావతారంబు శోభనాగారంబు సజ్జనాధార మగుచు
నాద్యంబు వేదాంతవేద్యంబు నిరతానవద్యంబు చిన్మయాపాద్య మీశ
గానంబు కృతమునిధ్యానంబు మునివరాధీనంబు శ్రీవభూస్వాన మఖిల
శేషశేషిత్వ మశ్రాంత శేషతల్ప, ముభయకావేరికావాస ముత్పలాభ
మైన రంగేశ్వరబ్రహ్మ మమరు సజ్జఁ, బేరుకొని జేరి మ్రొక్కె విభీషణుండు.

క. ఆలంకాపురి కరుగఁగ, నాలోచనఁజేసి మొదట యల్లనశుచియై
మూలవిమానము నెత్తఁగ, కేలం గదిలించిచూచె గెంటకయున్నన్.

శా. దిక్కుల్ జూచుచు చూచి రంగరమణా దిక్కెవ్వరేయంచు తా
దృక్కోణంబుల నశ్రుబిందువులు వర్షించున్........లక్ష్మణా
చక్రంజూడవదేమి సంగరములోఁ జావుండ రక్షించి యా
శంకం గారణమేమి యేమరితి వీస్వామీ ప్రసాదింపవే.

వా. రంగా యేటికిలేచిరావు రఘువీరా నావిధంబెట్టి నీ
యంగీకారమె కాక యిత్తెఱఁగు లేలా కల్గునో జానకీ
భంఢించీక్రియ నీతనూజునకు సంప్రాప్తంబుగా నిట్లుపే
క్షుంగా బ్రేమదలంతు రమ్మ యిఁక లంకారాజ్య మేమానొకో.

క. శ్రీరంగధామ నన్ని, మేరందయఁ జూడవేని మీఁదటి కిఁక నీ
పేరైన విన్న నమ్మరు, ధారుణిఁ గలజనులు నీకుఁ దగ నీతలఁపుల్.

ఉ. నాకిఁక నేదెబుద్ధి కరుణామతి నిట్లని యానతీయవే
నాకడమాట నీవెక నెదాడుకొనన్ బనిలేదు రంగనా
థా కమలేక్షణా తగునె తండ్రి యనాథశరణ్య లేచిరా
వే కడతేర్పవే యని మహింబొరలాడుచు నశ్రులొల్కఁగన్.

గీ. ధూళిధూసరితాంగుఁడై చాలనడలి, బడలి వాపోవఁ జూచి కృపావిభూతి
నేల చింతిల దనుజేంద్ర యిచటనున్న, నేమి నీవాఁడ విను మనెనీహితంబు.

సీ. కడకేగనవ్వునె కావేరికావేరి లహరికాలోకనోల్లాసములను
తొలఁగిపోవుదమన్న దలఁపుపుట్టించునె యీసైకతస్వైరవిహార మహిమ
మొదవాయవచ్చునె యీయుభయకూల రమణీయశోభనారామవసతి
యొంత వేదనవచ్చునే సప్తశాల విశాలపట్టణ మహైశ్వర్యగరిమ
కాన నిత్యనివాసయోగ్యంబు మాకు, నిచ్చట నపేక్ష నరయ లేనిచ్చినాఁడ
కోరి కావేరియున్నగు వారికెల్ల, మాకు హితమైన నీకు సమ్మతము గాదె.

శా. రక్షోరాజ్యము లంక మాకు నిలువన్ రాదిచ్చటే నిల్పియుం
బక్షం బెప్పుడునుండి నిన్నెకనుమన్ బాటించి నీరాకలన్
బేరిక్షామాలికలుంచి నీయభిమత శ్రీరీత్తు రామాయణం
భిక్షోణిం గలయంతకాలమును నిన్నేలింతు సామ్రాజ్యమున్.

గీ. వినవినయము రాముఁ డనిభేద మింత లేదు, కొలిచితివి మమ్ము నీకింత గలుగ నేల
లంకకును బొమ్ము జలయువేళైన వచ్చి, రాకపోకలు నడుపు శ్రీరంగమునకు.

క. మానసపూజావేళల, నే నచటికి వచ్చి నీదు హృదయమునందున్
ధ్యానించినట్లు నిలుతు న, నూనదయామహిమ నను చు నుపదేశింపన్.

మ. అనుమానంబులు మాని భేదములు మాయంజేసి యానందవా
రినిధిన్ దేలుచు నేకృతార్థుఁడను చేరన్ నాయభీష్టంబులున్
నినుఁ గావేరి పరీక్ష చేసె నపుడింతే చాలదే నావ వే
రనఁగా నెవ్వరు నీకృపామహిమచే నేఁగంటి నిష్టార్థమున్.

గీ. అనుచు వలగొని మ్రొక్కి పోయెను విభీష, ణుండు లంకకు దనవారలందఁ గొలువ
నాటనుండియు నేను కావేరినదుము, లోకరక్షణ తా జాగరూక మహిమ.

క. ఊన్నాఁడగాన నీకు ప్రి, సన్నుఁడనైతిని మదీయచరితము నా చే
విన్నట్టికతన నెవ్వరు, నిన్నుఁదలంచినను వారి నేరక్షింతున్.

సీ. వినుము సుబోధ నావినుపించు మకథ విన్న వ్రాసిన జదివిన జనంబు
సకలకల్యాణముల్ సంగ్రామవిజయంబు పుత్రలాభము సర్వభోగములును
కామితార్థములు సంకల్పఫలంబులు ధనధాన్యవస్తువాహన సమృద్ధి
ఆరోగ్యభాగ్యంబు హతకల్మషంబును దీర్ఘాయువును పితృదేవహితము
దివ్యభూషణవస్త్రముల్ భవ్యకీర్తు, లతులసంతోషములు సుఖస్థితుల బొంది
వెనుక కైవల్యసౌభాగ్యమున నపెంతు, రింతయు సత్యము ధ్యానతిచ్చె గాన.

క. గాయత్రీసంహిత లోపల, శ్రీరంగమాహాత్మ్య మిది సరిత్రి జను లె
వ్వారు పఠించిన వినినన్, వారి యభీష్టార్థములు ధ్రువంబుగ గలుగున్.

రగడ. శ్రీనీరజాసంతత కావేరీసరళతరంగము శ్రీరంగము
పావనమగు మణికాంచన సప్తప్రాకారమయాంగము శ్రీరంగము
తీరనివస న్మల్లీజాతిలతా నారంగము శ్రీరంగము
సారస నీహార సరళరసాస్వాదన సారంగము శ్రీరంగము
నరజనులార్జిత పుణ్యఫలవిధామ్నాయ చతురంగము శ్రీరంగము
తరుణమహత్తూలమహాతల్పితధన్యాది భుజంగము శ్రీరంగము
సకల ధరాదివ్యస్థలబహువిలసన్మహిమోత్తుంగము శ్రీరంగము
మకరధ్వజతోరణకేతనచామరముఖరాభంగము శ్రీరంగము
మోహనలీలాస్వకశోకుల ముక్తి నదీరంగము శ్రీరంగము
మోహింపఁగఁజేయును సజ్జనుల ముముక్షుసమాగము శ్రీరంగము
మద్యద్భాసిత ముఖమంటపరుచి వద్రుడతురంగము శ్రీరంగము
మధ్యమ భువనసమంచిత శోభనమహిమానిషంగము శ్రీరంగము
దనుజవరానుజభాగధేయమహా దర్మశరనిషంగము శ్రీరంగము
తనరు మహాశార్ఙ్గగదాయతనందకశంఖరథాంగము శ్రీరంగము
రామానుజముని తనమహిమను వర్ణనసేయఁగ మెచ్చెను శ్రీరంగము
తామసజనులకుఁ దనదర్శనమందఁగ నీయఁ డొకప్పుడు శ్రీరంగము
గోపురమునుమించిన మణికాంచనగోపురములు మించును శ్రీరంగము
నూపురమై లక్ష్మికి గణికాపదనూపురములుఁ జెన్నగు శ్రీరంగము
నిచ్చలు నచ్చరవంశముకొమ్మల నెలవై జెన్నొంగును శ్రీరంగము
ముచ్చటలను తమదలఁచినవారల ముక్తులుఁగాఁ జేయును శ్రీరంగము
రంగరంగరంగం బనితలఁచ నరంగంజేయును చిత్తము శ్రీరంగము
రంగరంగా యనుభక్తులకుఁ జెరంగుల బంగారము శ్రీరంగము
మరికలడా తిరుపతులను బ్రతి భూమండలి ననవెలసెను శ్రీరంగము
పురుషార్థంబులు నాలుగు దమలో బోధింగ వెలయించును శ్రీరంగము
చేసినపుణ్యము కోటిగణితమై చేకుఱ ఫలియించు శ్రీరంగము
వాసిగ తలఁపగరానిమహాత్మ్యము వర్ణింపందగినది శ్రీరంగము
దుర్గాగణపతిభైరవులను జేకోడుగఁ గాపుంచును శ్రీరంగము
వర్గత్రియముల గిరిగడువల యపవర్గమునకు నియ్యును శ్రీరంగము
బ్రహ్మేంద్రిలరాక్షకులాసురదిక్పాలనివాసంబగు శ్రీరంగము
బ్రహ్మర్ష్యానపరాయణ నానాభాగవతావనము శ్రీరంగము

కోరి పాడుచుఁ దెల్పఁగ వినువారికి కోరిక లీడేరుచు శ్రీరంగము
కూరిమి తనలో చంద్రపుష్కరిణిఁ గ్రుంకిన జయమిచ్చును శ్రీరంగము
కల్పకచింతామణికరధేనూత్కరములఁ గర మొప్పును శ్రీరంగము
కల్పాదిని మును ధాతకు పూజాగారంబై దనరును శ్రీరంగము
దాసులవేషముఁ బూనిన సురలకు దలఁగఁ గోరియ రానిది శ్రీరంగము
దాసోహం బను వైష్ణవకోటుల తానకమై మించును శ్రీరంగము
చూచినవారికి నపవర్గము మఱిఁ జూపఁగఁ జేయిచ్చును శ్రీరంగము
వాచంయములకు నేకాంగంబులకు నివాసంబై తనరును శ్రీరంగము
యేటికిఁ బోవఁగ తపములాసఁగా నిదిగో సేవింపుము శ్రీరంగము
యేటికి నొకనాఁడైన తలఁచినను నిహపరము లొసంగును శ్రీరంగము
కంటిమి కన్నులకరువెల్లను బో కామితము లొసంగెడు శ్రీరంగము
కంటిమి జన్మాంతరముల సుకృతంబుల కళ్యాణఫలంబగు శ్రీరంగము
అపగతకల్మషమగు శ్రీరంగము అపవర్గార్జనమగు శ్రీరంగము
జపసిద్ధిప్రదమగు శ్రీరంగము జటిలాస్పదమగు శ్రీరంగము
శ్రీరంగము నాచారనివాసము శ్రీరంగము దివ్యమహోల్లాసము
శ్రీరంగము హనుమత్పరిచర్యము శ్రీరంగము నుతసన్మునివర్యము
శ్రీరంగము సజ్జనగుణసేవధి శ్రీరంగము సద్గుణమణినీరధి
శ్రీరంగము శోభననిధవారిణి శ్రీరంగము సేవకచింతామణి
శ్రీరంగము శ్రీరంగము శ్రీరంగము శ్రీరంగము.

క. శ్రీరంగ రగడ విద్యా, పారంగతు లగుచు జనులు భక్తిఁ బఠింపన్
గోరిన కోరిక లిచ్చున్, శ్రీరంగస్వామి యిది ప్రసిద్ధం బయ్యెన్.

క. ఈజలధికామినీనది, నీజనములు వినఁగఁ జూచిరే మునిఁగిరియే
నీజలముఁ ద్రావి రేనియుఁ, బూజించిరయేని ముక్తిఁ బొందుదు రెందున్.

క. అని యానతిచ్చి శ్రీపతి, యును నంతర్ధాన మొందె నుల్లంబున న
మ్ముని యలరి రంగధామము, గని కొలుచుచునుండె ముక్తికై రసమునుటన్.

శా. పుణ్యోపేతకథాసుధారసరసాంభోమాల్యపుష్టిక్రియా
గణ్యాత్రిణవిలోపకారణరణాగ్ర్యగ్రిచక్రానలా
రణ్యానీభవరుగ్రదానవనవారంభక్రమోదార హై
రణ్య శ్రీలసదంశకోజ్జ్వలకటీరన్యస్తహస్తోజ్జ్వలా.

క. శ్రీ నీళా ధరణీ మహి, ళానందనిధాన చందనారామవనీ
మానిత వేంకటభూధర, సానువసత్కాలమేఘ సరసగుణౌఘా.

పంచచామరము. కలాకలాప సింధుకన్యకా కపాలపాళికా
విలాస దర్పణావలోక విభ్రమైకలాలసా
ద్గళద్గళత్ స్ఖలత్ స్ఖలత్ ప్రకామనిష్పతత్పత
చ్చలచ్చల స్మహానిశాట వక్రచక్రసాధనా.

గద్య

ఇది శ్రీ వేంకటేశ్వర వరప్రసాదాసాదిత చాటుధారానిరాఘాట సరస చతుర్విధ
కవిత్వరచనాచమత్కార సకల విద్వజ్జనాధార కట్ల హరిదాసరాజగర్భాబ్ధి
చంద్ర వరదరాజేంద్రప్రణీతంబైన గారుడపురాణశతాధ్యాయి
శ్రీరంగమాహాత్మ్యం బను మహాప్రబంధంబునందుఁ

ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

శ్రీరంగమాహాత్మ్యము.

తృతీయాశ్వాసము.

—:(o):—

శ్రీచరణకమలమకరం
దోచిత సురవాహినీ మహోర్మినిచయము
క్తాచయ విలసన్మంజీ
రాచరితవిలాస వేంకటాచలవాసా.

వ. అవధరింపుము నాగదంతమహామునికి వ్యాసు లానతిచ్చినతెరంగున సూతుండు శౌనకాదుల నుద్దేశించి.

మ. అది యట్లుండెను నాగదంత విను మత్యాశ్చర్య మింకొక్క టు
న్నది యాలింపుము చంద్రపుష్కరమహాత్మ్యం బొందు మున్నచ్యుతున్
మదిలోనుంచి సనత్కుమారుఁ డతిభీమంబౌ తపం బుర్వియున్
జదలున్ యోగదవానలార్చులఁ దపింపం జేసె ఘోరంబుగన్.

క. ఇంద్రుఁ డదియెఱిఁగి యితఁడీ, సాంద్రతపం బెద్దివేడి సల్పెడినో ని
స్తంద్రుండై యని మాన్పఁగ, చంద్రాస్యల ననుప వారు సంయమియెదురన్.

సీ. చల్లనై వలపులు జల్లుచు నసియాడు మలయాగశీతలమారుతములు
కలయంగ పండువెన్నెలనిండ మిన్నంది పొదచూపె పున్నమ కడలిపట్టి
మాయఁ బూయకపూచెఁ గాయకకాచెనా కనిపించె పేరటామని తుపాకి
వెలచాగవిల్లు పువ్వులకోలలుం బూని దండుపూనిక మదనుండు నిలిచె
శారికాకీరకేకిమయూరహంస, కోకిలమధువ్రతాదులుకోకలుగలసె
పూనినసనత్కుమారు తపోవనమున, నెందుఁజూచిన శతమన్యుఁ డెచ్చరించె.

క. జిలిబిలిపాటలు వాటలు, కులుకులు కిలకిలలు ముద్దుగొనరెడు నలుకల్
కలికిమిటారపుఁజూపులు, గలయన్నరలిందిరపింతముగా వసవీధిన్.

సీ. శ్రుతిగూర్చె వీణతంత్రులు గుమ్మనఁగ రంభ బిరుదుపెండేరంబు బెట్టెహారిణి
జడపారిజాతపుసరులు జుట్టె ఘృతాచి కళుకుబంగరుకాసెగట్టె హేమ
తిలకంబు మృగనాభితీర్చె తిలోత్తమ మణిభూషలొనరించె మంజుఘోష
కులుకుచుఁ బసిఁడిగజ్జెలు దాల్చె నూర్వశి చలువకుంకుమపూసె చంద్రరేఖ
యితర సురకామినులు తమయిచ్చవచ్చు, జాడ నైనేసి యమ్మహాశ్రమముఁ జేరి
దేవతానాథు కనుసన్నహావభావ, హారిసరణి సనత్కుమారాగ్రసరణి.

క. మేళమ్ముగూడి దండెలు, తాళములును చంగులును మృదంగములు స
మ్మేళము జేసిన యొసపరి, యాలాపములెత్తి పాడి యాడిరి వరుసన్.

మ. అది చిత్తంబున జీరికిం గొనకఁ దా నంతర్ముఖాలోకమా
మది నయ్యోగివరుండు మూర్తమగు బ్రహ్మధ్యానపారీణుఁడై
కదలుంజూపు నెఱుంగుటల్ వదలి రాకంబంబు చందంబునన్
బదిలుండై తపమాచరింప దివిషద్భామామణుల్ సిగ్గునన్.

ఉ. ఇమ్మని కిన్కచేత నొకయించుకఁ గన్నులువిచ్చి చూడలే
దమ్మకచెల్ల యింద్రపలు కొదలనున్నది యాతఁ డల్కచే
హుమ్మని శాపమిచ్చిన బయోజభవుండు మరల్పఁజాలునే
యిమ్మెయి మాని రండనుచు నేగిరి వచ్చినత్రోవ నందఱున్.

క. భూగోళమెల్ల నిండె ది, శాగగనము లాక్రమించె సముదగ్రతపో
యోగంబున ననలంబ, య్యోగిశిరోగ్రమున బుట్టి యుత్కీలలతోన్.

శా. లోకంబుల్ తపియించి రూపఱఁగ నాలోకించి నానామరు
ల్లోకంబుల్ వికలాత్ములై కొలిచి రాలోకేశుఁ జేరంగ త
న్నాకేశుండు పినాకియుం జని విపన్నస్వాంతులై ధాతతో
లోకాధీశ సనత్కుమారు తప మాలోకింప వింతేనియున్.

శా. నీరంబుల్ తపియించి యింకి జలధుల్ నిర్వారులయ్యెన్ దతా
గారంబుల్ దరికొన్నమాడ్కి భసితాకారంబు లయ్యెన్ బనుల్
తీరెన్ సర్వచరాచరాత్మకధరిత్రీప్రాణిసంఘంబు నీ
వేరూపంబున సృష్టిజేయు దొకచే యీమీఁద పద్మాసనా.

గీ. బీజమాత్రంబు చిక్కక చేలపోవు, నెల్లసరణియు నింతట నెచ్చరిల్లి
కాననిది వేళ తగినమార్గంబుఁ జూడు, మనిన నెంతయు భీతిల్లి యబ్జభవుఁడు.

శా. వారుం దాను మునీంద్రకోటియును గీర్వాణావలింగూడి యా
క్షీరాంభోనిధిఁ జేరనేగి యచటన్ శ్వేతాహ్వయద్వీపమున్

నీరేజాక్షుని వాసముం గని హరిన్ విష్ణున్ దయాసాగరున్
వారల్ భావనజేసి నమ్రులయి కైవారంబుఁ గావింపుచున్.

సీ. దండంబు మీనావతార విహారున కభివాదనము కచ్ఛపాత్మకునకు
మాయావరాహరమ్యశరీరునకు మ్రొక్కు లంజలి స్వామి హర్యక్షమూర్తి
కారాధనము వామనాంగసంపన్నున కర్చనల్ పరశురామాహ్వయున
కర్ఘ్యపాద్యములు రామాభిధానవిలాసి కలరు దోయిళ్ళు నీలాంబరునకుఁ
గృష్ణునకుఁ గేలుమోడ్పు కల్కికి జోహారు, శరణు నారాయణునకు శ్రీహరికి జోత
లిందిరామందిరునకు నానందమూర్తి, పురుషునకు మంగళంబు లీశ్వర ముకుంద.

మ. అని బ్రహ్మేశసురేంద్రముఖ్యసుర లధ్యాత్మానుసంధానులై
వినతుల్ వారలు సేర్చినట్టికొలఁదిన్ వేస్తోత్రంబుఁ గావించి యో
వనజాతేక్షణ భక్తవత్సల జగద్వ్యాప్తస్వ లోకంబు లె
ల్లను మాయించె సనత్కుమారశప మేలా యిట్లుపేక్షింపఁగన్.

క. రక్షింపు జగంబులు మము, వీక్షింపు కృపాకటాక్షవీక్షణములఁ బ్ర
త్యక్షముగా నీమూర్తి స, మక్షమునకుఁ జూపు నీరజాక్ష యనంతా.

ఉ. ఇంతకు సర్వలోకములు నేమనునో కొ సనత్కుమారు ని
శ్చింతతపోదవానలవిజృంభితఘోరశిఖాముఖంబులన్
గొంతకుఁ గొంత యైననిలకుం బ్రజ నిల్వఁగఁజేయు మిందిరా
కాంత ! యనంత ! తల్పత్రిజగద్భరణా ! మొర యాలకింపవే.

మ. అని జేజేల్ గుమిగూడి కూయిడఁగ క్షీరాంభోధిరంగత్తరం
గనికాయంబున నల్లబట్టు తెరలో కాకున్న నీరాస వ
చ్చిన నీలాంబుదమాలికాంగయమొ నా చీకట్లు మిన్నెల్ల నిం
డెను కొంజీఁకటి గట్టియై కరడుగట్టెన్ మూర్తిమంతంబుగన్.

క. ఆదిత్యతేజమనయమి, యై, దివ్యాదివ్యమగు నాకారముతో
వేదాంతవేద్య మహిమము, తో దృగ్గోచరవిభూతితోఁ గనిపించెన్.

సీ. శశియొ కాదిది పాంచజన్యంబు రవియేమొ కాదిది పరమచక్రంబుగాని
తమ్ములో కావు నేత్రమ్ములు నీలోత్పలమ్ములో కాదు దేహమ్ముగాని
కస్తూరిపట్టి మో కాదు శ్రీవత్సంబు జిలుగుపట్టో కాదు పసిండిచేల
గ్రహతారకంబులో కావు హారంబులు కనకాచలము గాదు గజవరుండు
మూపు కొనుము త్రియపుజగ మ్మంచు గొడుగు, కాదు భోగింపనీశదభోగములుగాని
జననభేదంబు లడఁగించు మనల భాగ్య, రాశి యనఁగ నితండు నారాయణుండు.

క. అనుచుం బ్రణవనమోహా, కనిహితనారాయణాత్మక చతుర్థ్యంతా
భినుతి సమంచిత సాష్టాం, గనమస్కృతిపూర్వకంబుగా సురలెల్లన్.

క. సర్వమయ సర్వభావన, సర్వాత్మక సర్వసాక్షి సర్వశరణ్యా
సర్వేశ సర్వభావన, సర్వపవిత్ర సర్వరూప సర్వారాధ్యా.

క. విశ్వనుత విశ్వనిర్మిత, విశ్వావన విశ్వనిలయ విశ్వాధారా
విశ్వేశ విశ్వరంజన, విశ్వాలయ విశ్వమూర్త విశ్వాకారా.

క. ఉరగాయతేశ నతసు, స్థిరమూర్తి వచింత్యభుండవు చిరతరవిద్యా
సురమూర్తివి పరమాత్మవు, పరమానందాత్మకుడవు బ్రహ్మమవు హరీ.

గీ. అనుచు నజహరముఖ్యులిట్లభినుతించి, పల్కిరి సనత్కుమారు తపంబుచేత
కమలిపోనున్న యెల్లలోకములు గాన, దెలియ నిదె మాన్చి మముఁ గృపాదృష్టిఁ గనుము.

క. ఈయత్నమైన జాలుఁగ, మాయందటి పనవులెల్ల మన్ననతో మీ
రాయోగివరున కిచ్చిన, యోయచ్యుత మాకు మిగుల నుత్తమ మధవా !

ఉ. ఈశుఁడు శౌరి యాతఁ డజుఁ డీతఁ డితండు సురేశ్వరుండు మా
చేతను గానికార్య మిది చిత్తములోఁ గృపయిచ్చి వేగ వి
చ్చేతురుగాక యన్న సురజేకులపై యెలనవ్వు మీఱ ల
క్ష్మీశ్వరుఁడీ సహాయుఁడును జీవల గానతియిచ్చెఁ జేరి మతోన్.

క. ఇప్పుడా సనత్కుమారుని, తపమే నెఱుఁగుదును వాని తలఁపౌనగూర్తుం
గృపచే మానుఁడు మీరీ, చపలత్వము లనుచుఁ బనిచె సకలామరులన్.

సీ. అత్యంత ఖేదభరాతురులైవచ్చి శ్రీహరిఁ జూచి యలకొంటిరనుట యెంత
యెదురు నారాయణస్మరణ పర్యవసానపావనంబును బూర్వభాషితంబు
విన్నామె కామె యన్వేషుఁ డింద్రాదిమల ననిచి సనత్కుమారాశ్రమంబు
తా జేరునపుడు పాంథ్యాయుఁడై వెంట ననంతాహిరిపులు సేనాని పంచ
సాసనమ్ములు శిష్యులజాఢ కృష్ణ, మృగమహితచర్మపరిధానులగుచు దాను
పలుక పాదార్ఘ్యకమ్యాముములను వరుస, నన్యయన మొనరింపుమ ననుసరింప.

గీ. ఆగమాంతపురాణేతిహాసములు శి, రోహితాకారములను జేరుర భజింప
నారద సనందనాదులుఁ బార్షదులును, భాగవతులును సురలు నప్పగిదిఁ గొలువ.

శా. చేరన్వచ్చి సనత్కుమారు నెమరఙ్ జితేంద్రియుం గానిల్చి దే
వారాధ్యుం గని లేచి యంజలిపుటీహస్తాబ్జుఁడై ధాతమో
స్వారాజో హరుఁడో మరుండో యితఁ డిచ్చాభూమిసంచారుఁడై
యీరూపంబున నన్నుఁ బ్రోచుతునని లక్ష్మీశుండో నిక్కంబు గన్.

మ. అన నయోధ్యుఁడు చేరవచ్చి మునినాథా యీతపంబేల నీ
కన నారాయణుఁ జూడ నన్నమది నే యర్థంబు గామించినా
వన మోక్షార్థిని మీ రలెవ్వరన నే నాచార్యులందెల్ల పె
ద్దయ నీ నేమముఁ గోరి వచ్చితిఁ జుమీ దైవానుకూలంబుగన్.

గీ. అనినవిని యస్మదభ్యుదయార్థి నగుచు, వచ్చితినటన్న నీమాట వైపు జూడ
మనుజుఁడవు కావు నన్ బ్రోతువని తలంతు, నాదినారాయణుఁడవు తథ్యంబు సుమ్ము.

క. వీరెవ్వ రాజినాంబర, ధారులు మీ యాకృతికెని దగు శిష్యులు ని
న్నేటికిఁ గూర్చితిరి మీ, పేరును దలిదండ్రులెవరొ పేర్కొనుఁ డనుడున్,

సీ. ఎట్టిపేరనువాఁడ యెల్లపేరులు నావి గురుఁడెవ్వఁడందువు గురుఁడ నేను
యెందుండుదువనందు నెల్లకోట్లును నాను నెవ్వారు తలిదండ్రు లెఱుఁగ నేను
యిది జాతిపుట్టువ యిదియనఁగా లేదు నాకుఁ బుట్టంబు లేనాట లేరు
కాన చెన్నఁడు నార్తిగల యార్తులను బ్రోతు నేను నమ్మినవానిఁగాని చేర
కారణము లేని శిష్యులు వీరు నాకు, జాతునని నన్ను నెవ్వరుఁ జూడలేరు
కోరినను వారికిత్తును గోర్కెలెల్ల, వత్తు వలపిన యెడ కిందు నచ్చినట్టుల.

క. నానాసుపర్వులందును, మానులను సనత్కుమారమానియు పరమ
జ్ఞానాధికుఁ డుత్తముఁడన, నే నెప్పుడు వినుచు నునికి నిటు రావలసెన్.

గీ. నన్ను మీ రెవ్వరని వేడినారు కొన్ని, యభ్యసించి యుపాధ్యాయులైన ద్విజులు
సకలమును నేర్తు గావున జగతిగురుల, కెల్లనుఁ బ్రధానగురుఁడని యెఱుఁగుమనఘ.

క. దీనికి నిదర్శనంబుగ, మానసమున దెలియఁదగిన మర్మంబులు నీ
చే నడిగి తెలుతు ననుచు ర, మానాయకుఁ డా సనత్కుమారున కనియెన్.

సీ. జనులెల్ల జయపెట్టఁ జను నర్థమది యెద్ది మనుజులాడెడియట్టి మాటయెద్ది
యందఱకును దృష్టియని యెఱు పలుకెద్ది యొక్కటై బహుళమై యుండునెద్ది
యాధారరూప మా నదియెద్ది వినుపుట్టు నెద్ది పుట్టక యుండునెద్ది తలఁప
సత్తు నసత్తునా జనియెనెద్ది జలంబు బహుజన్మమెద్ది నా ప్రశ్నలెఱిఁగి
వరుసగా నేర్పరుపుమన్న వాక్యములకు, నెఱసుగా ననుఁ బ్రోవఁగ నెంచి యిటుప
చేరు నారాయణుఁడవీవు వేరు సేయ, నేల మీ రానతిండన నిట్టులనియె.

క. నీతపముచేత నోగిలెన్, భూతలమని యెల్ల వేలుపులు మొరయిడ నే
నీతీరున వచ్చితి విను, నాతలఁచిన ప్రశ్నములకు నాయుత్తరముల్.

తే. జనులు స్వధర్మానుసారంబు నేయుట యన్నాతంబు దొరలని యదియె మాట
సూర్యుఁ డందఱకుఁ జక్షువునాగ విలసిల్లు ప్రకృతి యొక్కటియేని పలుకఁబడియె

బహుళంబుకార్య ప్రపంచవిధంబులు బ్రహ్మమాధారమై బరఁగుచుండు
క్షరము పుట్టినది యక్షరము పుట్టనిదయ్యె సత్తీశ్వరుండు నసత్తు ప్రకృతి
అజము పరమాత్మ బహుజన్ముఁ డతఁడెసుమ్ము, విష్ణుశక్తినె యంతయు విస్తరిల్లు
నడుగు మీఁకయెద్ది సంశయంబనినఁ జూచి, వారిజాతాక్షునకు మునివర్యుఁడనియె.

క. సందేహము లణఁగఁగ నీ, సందేశముఁ గోరియున్నఁ జాలదె మిగులన్
సందేహంబులె నామది, సందడిగొనఁ బలికితివి పొసంగదటన్నన్.

సీ. అనఘ సనత్కుమార నిజంబపలికితి వనుమానములుఁ దీరు వినుము నీవు
వేఱొక్కమార్గానువృత్తి ధర్మము హింస సోకకుండెడుమాట సూనృతంబు
జ్ఞానదృష్టియె దృష్టిగానెఱుంగుము కారణంబనియంటి బ్రహ్మంబె యొకటి
కార్యకారణములగానె బహుత్వంబు విమలావతారభేదములచేత
యతఁడెయాధారమునుసత్తు నక్షరంబు, క్షరమున నసత్తు ప్రకృతియుజన్ముఁడతఁడు
తానె బహుజన్ముఁడయ్యు నింతయునిజంబు, విష్ణుశక్తిని సర్వంబు విస్తరిల్లు.

క. క్షణపప్రాయము నారా, యణశక్తిం బొరలదేని యఖిల మఖిలమా
గణుతింపఁగఁ బవననభో, మణిహింపప్రముఖు లటుల మనిఁ బరికింపన్.

క. ఆరయ బరమవ్యోమా, కారంబున నిండియుండు కమలాక్షుఁడు శ్రీ
నారాయణు నవ్విభునకు, వేఱెందును లేదుసుమ్ము విశ్వమునందున్.

గీ. ఊర్జితంబును ముఖ్యమై నుండు నెద్ది, యందులను నిండియుండు నారాయణుండు
సకలరూపచరాచర సంజ్ఞవలన, నడువగవలసిన నెద్ధియే నడుగవలయు.

క. అడిగితిరి మీరు నన్నవి, యడిగిన యుత్తరములీ సమర్థుం డొకఁడే
నుడివిడిరి మీరె మదిలో, విడువని సందేహలతలు విడివడిపోవన్.

సీ. సంశ్రితాశాపాశ శైవాలజాలంబు కామమోహాది నక్రనక్రజంబు
ప్రతికూలతాపత్రయతరంగజాలంబు నిరత దుర్విషయవాక్నిబిడితంబు
క్రోధలోభాదిసంకులమీనజాలంబు బాంధవబడబాగ్ని బరిచయంబు
రమణీతనూజనిర్వర్తనిరంతరమాత్సర్యమదతమోమానితంబు
నైన సంసారవారాశి నలసి మునిఁగి, యీనె దరిఁజేర నేరక యేదులొత్తు
వానిగతియన మెఱుఁగనివాని నన్ను, గాతునని వచ్చినావు నిష్కారణముగ.

గీ. పెక్కుజన్మములను బుట్టిపెరిగియడఁగి, ఖేదమోదవియోగయోగాదిశయము
లీషణాదికము లపార మెఱుఁగనట్టి, నన్ను నేరీతిఁ బ్రోచెదవన్న నలరి.

క. కమలాక్షుఁ డిట్టులనియెం, దిమిరము కన్నులనుగప్పు తెరఁగున నజ్ఞా
నము మదిఁగప్పిన విజ్ఞా, నము దీపమురీతి వెలిగినన్ దమమడఁగున్.

క. జ్ఞానంబె హృదయసిద్ధియు, జ్ఞానమె శుభకారణమును జ్ఞానమె యానం
దానుభవహితమగుటన్, జ్ఞానంబగు నావగడుపు సంసారాబ్ధిన్.

గీ. ఆత్మయనియెడు బుద్ధిని నాత్మయందు, ననుప సంసారభూరుహంబునకు నదియె
హేతువగుఁగాన విజ్ఞానహేతిచేత, యదిమొదల్గాని తెగఁగోయ నతఁడయోగి.

క. ఓయాచార్యోత్తమ నిను, డాయుట మదినే వినిష్టుఁడనఁగా వలతున్
మీయడుగులు జేరుటకయి, యే యత్నముఁ జేసినాఁడ హృదయములోనన్.

శా. కారుణ్యామృతసాగరుండవు మనఃకాలుష్యముల్ దీర్ప నీ
వేరూపంబున బల్కనేర్తువన లక్ష్మీశుండు యోగీంద్ర నీ
ప్రారంభించిన యాత్మయోగ మతిగోప్యం బేరికిం దెల్పరా
దీరూపంబునఁ గూడ దెవ్వరికి నే నీయొక్కడన్ దక్కఁగన్.

సీ. అదియెట్టులన్న యశా నాశచే బయలుగా నణకు సంసారకాననము నీవు
శాస్త్రంబులందు నిశ్చయబుద్ధినునిచి యాపత్కృతిని విడనాడి పలుకునపుడు
స్వస్తికామిదయి యాసనములలో నొక్క యాసనంబంది లస్యాసేనగుచు
పోనీక యింద్రియంబులవెంటఁ జిత్తంబు మగుడింపు నీవశంబగుచునుండు
పారయుమహదాదులెల్లనబ్బురముఁజేసి, తోఁచినవియెల్ల మిధ్యగాఁ ద్రోచియపుడు
నిలకడైయెద్ది నిలచినే నెమ్మనంబు, దానదవిలించి పొందుమాత్మానుభవము.

గీ. నిర్వికారంబు నిత్యంబు నిష్కళంక, మఖిలకర్మవిదూరమౌ నాత్మనెఱిఁగి
నాత్మనానందసౌఖ్యరసానుభవము, నొంది సుఖియై రమింపు మేమున్నయట్టుల.

క. నీవైదును రెండై తగు, నావరణము లుత్తరింప నని బ్రహ్మంబౌ
కైవల్యము ముక్తియు నది, యావల మఱిలేదు నీకు నన్యము పలుకన్.

గీ. అనుభవైకవేద్యమగునది విశ్వాస, హీనులకును భక్తిలేనివారి
కెందు నాస్తికులకు నిదియుపదేశింప, వలవ దనిన మౌనివర్యుఁ డలరి.

ఉ. విచ్చెను సంశయంబులు పవిత్రగుణాకర దాసశక్తి దా
నెచ్చటనుండు పొందనదియెక్కడ నున్నది బ్రహ్మమెట్లు నా
యిచ్చఁ దదాత్మతం బొరయనీయక యించుక చిక్కఁ బేర్చ నీ
వచ్చినరాక నాసుకృతవాసనమున్ ఫలియింపఁ జేయదే.

గీ. అనిన నీక్రియ శ్రీమంతులైనవారు, నితరవిజ్ఞానపరతత్వ నిర్మలాత్మ
లింద్రియాతీతు లడుగరే రిట్టిదనుచు, నెవ్వఁడెఱింగించునని గురుఁడిట్టులనియె.

క. మానీంద్ర మునుపు వింటివి, వీనుల నిది యనుభవైకవేద్యం బనఁగా
జ్ఞానాధికు లెవరందురు, మానసమున బ్రహ్మమనెడు మహితార్థంబుల్.

క. పరమవ్యోమాకారము, పరిపూర్ణము నిత్యమనుచుఁ బలికినమాటల్
తెరఁగునఁ బోనిచ్చితి మీ, యెరుఁగమిఁ జాలించి కనుము హృదయమునోనన్.
గీ. అనుచు నుపదేశమిచ్చి మాయాగురుండు, శిష్యులను దాను కను మాయజేసినట్లు
యింద్రజాలకురీతి నదృశ్యుఁడైన, యబ్బురమునొంది ఖేదమోదాత్ముఁడగుచు.
మ. ఇతఁడే నాదుతపఃఫలం బితఁడె నాయిష్టార్థ మీతండె శ్రీ
పతి యేవేలనెఱుంగనైతి యిఁక నాపాలింట రాకుండునే
శ్రితసంరక్షణజాగరూకమతి లక్ష్మీజాని యందాక నే
నతినిష్ఠం దపమాచరింతునని బ్రహ్మధ్యానపారీణుఁడై.
గీ. మోక్షమునకాదు సరణి ముముక్షుఘోర, కలుషజలరాశితరణి సౌఖ్యముల భరణి
పుణ్యములకుసరణి చంద్రపుష్కరిణి స, మీపభరణివసించె నచ్యుతుని కరణి.
శా. ఏదేవుండు మహాశ్రమంబునకు నేఁడెమ్మెనితోవచ్చె నో
నేదేవుండు హితోపదేశమున తానీడేర్చె నాచార్యుఁడై
యేదేవుం గనలేక చింతిలెద నేనేప్రొద్దు నిచ్చో తపం
బాదేవుం గురుతించి చేతునని యాత్మాలోకుఁడై యున్నచోన్.
మాలినీ. కాంచనపక్షయుగంబు విదిర్చిన గండని బంగరుటూళ్లె దిశల్
మించి వసంతములాడు తురంగముమీఁద నురల్ ప్రణతాస్మయటం
చంచల రానిగమావళి వందిచయంబయి మ్రోల నుతుల్ సలుపన్
కాంచనగర్భుఁడు సన్నిధిఁ జేసినఁగాంచి మునీంద్రుఁ డెదుర్కొనియెన్.
క. కొనియర్ఘ్యపాద్యముఖ్యము, లొనరిచి యుచితాసనమున నునిచి విరించిన్
గని యాచార్యునిరాకయుఁ, దనకానతి యిచ్చుతెరఁగుఁ దగఁదెల్పుటయున్.
చ. వెరగున సంతసంబు నొదవించిన యాపలుకాలకించి యో
పరమమునీంద్ర భక్తిసులభంబగు బ్రహ్మము రంగమందిరాం
తరనిలయంబు నీకుఁ బరతత్వముఁ దెల్పఁ బ్రసన్నమూర్తియై
హరి యతఁ డాత్మసాధనము లాశ్రితకోటియు శిష్యవర్గముల్.
ఉ. నీవు కృతార్థచిత్తుఁడవు నీయెడ శౌరి ప్రసన్నమయ్యె నా
శ్రీవరు మాదృశుల్ మునులు సిద్ధులుఁ గానఁగలేరు కొల్వుమ
ద్దేవుని జంద్రపుష్కరిణి తీర్థములాడుము ముఖ్యసంపదల్
కైవసమౌ నటన్న మదిఁ గ్రమ్మఱ ధాతను గాంచి యిట్లనున్.
క. ఈతీర్థమహిమ యెట్టిది, యీతీర్థములాడ ముక్తి కేఁగఁగవచ్చున్
జేతఃకళంక మడఁగఁగ, నాతో వివరింపుమనిన నలినజుఁ డంతన్.

క. మానసతీర్థమె తీర్థము, గాని వృథా నీటమునుఁగఁగల్గునె కైవ
ల్యానందసుఖము గావున, జ్ఞానమె తీర్థంబు నిగమజాలము పలుకన్.

క. జ్ఞానమపు డాత్మయగు న! జ్ఞానము జీవులకుఁ బ్రకృతిసంగతి గలిగెఁ
గాన త్రిగుణాత్మకము జడ, మా నది పుట్టుగల బీజ మరయుఁగ బోల్పన్.

గీ. విత్తునే చెట్టు చెట్టున విత్తుగలిగె, కడ యెఱుంగనిచందాన గర్మవశ్య
జీవులకు నాదివాసన జెడదుగాన, వదలి కర్మంబు జ్ఞానిగావలయు సుమ్ము.

మ. తపముం దానము ధర్మముల్ వ్రతము తీర్థస్నానముల్ యజ్ఞముల్
జపముల్ సత్యపరోపకారములు పూజల్ సత్సంతానముల్
నిపుణుల్ జేతురు మాధవార్పణముగా నిర్వాణలోభాత్ములై
విపరీతంబుగ గోరి సేతు రధము ల్వీనిం బడిం గోరుటన్.

గీ. జ్ఞానశక్తికి నిదియెల్ల సాధనములు, జ్ఞాన మీశ్వరరూపము సంశయంబు
జ్ఞానమే తీర్థమగు వెండి చంద్రపుష్క-, రిణియె తీర్థంబు ముక్తికిఁ గారణమ్ము.

క. అయకారణమనుచు జితం, తయతిమనూక్తముగుఁ జేయుస్నానము దానన్
లయమగుచు మహాపాతకఁ చయ మాకల్పంబుగాఁగ సంచితమయ్యెన్.

సీ. పాలసునై శుక్లపక్షపంచమినాఁడు సతిఁగూడి యందున స్నానమాడి
తిలలు దానమొనర్పఁ గలుగు సంతానంబు ఘృతదానమునఁ గల్గు సుతసమృద్ధి
హేమప్రతిమ పరకయెత్తు దానము సేయ మానుసరాజ యక్ష్మయును ధేను
దానంబు తనజన్మతారలోఁ జేసిన జ్వరకుష్ఠగుల్మరుజలు దొలఁగు [నుచు
పాపియుఁ గృతఘ్నుఁడును మద్యపాయి ద్రోహి, యందు మునిఁగినయతఁడు కృతార్థుఁడగు
పుష్కరాక్షుండు కుముదుండు పుష్కరుండు, గాలుడును సుప్రతీకుండు గాచువారు.

క. ఈయేవురు హరిదూతలు, పాయక యొకయోజనార్థపర్యంతము ర
క్షాయుక్తి గాతురచ్చట, నీయయ్యలకెరగి గ్రుంకులిడుదురు నిపుణుల్.

గీ. పర్వములను సితభానుఁ డచ్చటగ్రుంక, పొంగిచె సేరు చంద్రపుష్కరిణికి
దానిమునిఁగి రంగధాముని సేవింపు, చుండుమనుచుఁ బద్మజుండు చనియె.

గీ. నాఁడు నాటికి పోయి సనత్కుమారుఁ, డిట్లు గావించె నీయితిహాస మెందు
వినిన వ్రాసిన జదివిన మనుజులకును, మొదట ధర్మార్థపురుషార్థములు వసించు.

మ. విను మింకొక్క మహేతిహాసము జగద్విఖ్యాతమా దేవతా
మునికంఠీరవ నాగదంత శ్రవణంబు ల్పాంతసం బొందఁగా
మును శూద్రుం డొకడెందు జీవనవిధంబుం గానఁగాలేక చౌ
ర్యనిరూఢిం దరవాట్లు గొట్టుచు నహోరాత్రంబు లేజావలఁ.

గీ. కట్టి నానాట జీవులఁ గొట్టికొట్టి, గోద్విజశ్రీవధాదులు కోట్లకొలఁది
చేయుచును మీరెఱుంగక జీవనంబు, నడుపుచుండఁగ నొక పురాణుఁడు జెండు,
క. తోఁచినను రా నెటుపోయెదు, పోవఁగనిత్తునె తెగించి పాలింపక నా
చేవాలున నఁబరువున, రానెఱిచి భయార్తుఁడగుచు బ్రాహ్మణుఁ డనియెన్.
శా. చేతన్ బైకము లేదు వస్త్రము శతచ్ఛిద్రంబు భిక్షాశన
వ్రాతం బాత్మ శరీర మేమిటికి నా ప్రాణంబు లాశింప నా
యాతాయాతము లేమి నీ వెఱుఁగవే యశ్రాంతహింసాప్రమ
ర్జాతాశంబె భవత్ప్రచార మతివిశ్వాసంబు మోసంబకో.
క. వలదని కోరుండింతటి, చులకని బాపడవు హేతుశూన్యుఁడవయ్యుం
బలుకార్యములున్న గతినె, తలఁపున నెటుఁబోయెదనిన ధాత్రీసురుఁడున్.
ఉ. పోయెదఁ జంద్రపుష్కరిణిపొంతను స్నానమొనర్ప దేవతా
ధ్యేయుని శేషశాయిని రమేశుని రంగనిఁ గొల్చి ఖేదముల్
మాయఁగఁజేయు నన్న నిజమా యిది నమ్మరు నీదుమాట వి
చ్చేయుము చంద్రపుష్కరిణి జేరువనున్నది యో ద్విజోత్తమా.
క. రంగమనుమాట వినినఁ, గఱంగు న్నామనను దగ్గఱనెయున్నది యే
వెంగలినై యిన్నాళ్లును, దొంగిలిసాకితిని పక్షి డొకెక్కె మహాత్మా.
క. ఈమాట విన్నయప్పుడె, నామదిఁ గడుభీతిపుట్టె నానడకలకై
నే మీ వెంటనె వచ్చెద, సామీ కడ తేర్పుమనుచు జాగిలిమ్రొక్కెన్.
ఉ. మ్రొక్కిన భీతియేమిటికి ముందరనున్నది రంగమందిరం
బిక్కడి కామ డాసరను నీపగ లింటికిఁజేరవచ్చు ర
మ్మక్కడికేల పాపభయమందెదవంచు ద్విజుండు బోయినం
దెక్కలికాడు జేరె మహి దేవలలామము రంగధామమున్.
గీ. చంద్రపుష్కరిణీనామ సరసిఁజేరి, పాపములు వోయి యన్నాడె ప్రాణములును
వాసి పంచత్వమొందిన వచ్చిరపుడె, జముని దూతలు కట్టుసనిరి వాని.
క. యాతనలం బొదలించుచు, చేతులు బిగఁబట్టి కొట్టి సేయని బాధ
ల్పాతాళింపఁగ జేయుచు, దూతలు చనఁజూచి విష్ణుదూతలు కరుణన్.
మ. కరుణాలోకులు విష్ణుసానకరు లక్షుంజాతపత్రేక్షణుల్
శరణాభ్యాగతరక్షణైకనులు రాజత్కాంచనచ్ఛాదముల్
వరకేయూరకిరీటకుండలు లలాటాంకోర్ధ్వపుండ్రాంకులు
త్కరులై నూత్నవిశేషు యానతిని వక్కాణింపుచుఁ వేల్మిడిన్.

ఉ. పోకుడుపోకు డెక్కడికిఁబోయెదు రోరిదురాత్మకులార మీ
రాకడ పొట్టకొవ్వులను రంగము చెంగట సాగనిత్తుమే
యాకడ మిమ్ము నంపిన మదాంధుని కన్నులవెళ్ల రావలెన్
మీకును బుద్ధిరావలెను మీఁదటికైనఁ దలంచుకోవలెన్.

మ. అనుచుం గాంచనకింకిణీరవముతో నాబద్ధమాల్యాసితో
మిషకుల్ దట్టపుఁ బట్టెనామములతో మేలుకొనన్ బోసితే
చ్చిన దుడ్డున్ గుదికోలలుం దరుచుచున్ జేకొల్దులన్ మోఁదె యొ
క్కనిఁ బోనీయక సుంకురాలిచిన రక్తస్రావగాత్రంబులన్.

గీ. తలలుపగిలియు నెమ్ములున్ నలిగి పండ్లు, డుల్లి మొగములు జెదరి మూర్ఛిల్లి యముని
కింకరులువద్ద చోరునికెలకుఁ జేరి, కట్లువిడిచి హితాలాపకలన దేర్చి.

క. ఉపలాలన మొనరింపఁగ, నపు డయ్యమభటులు వీర లందఱు నెవ్వా
రిపుడును మీ నెల వెక్కడ, నిపుడును దండనముఁ జేయ నేటికి మమ్మున్,

గీ. ధరణిఁ గలజీవులకు నెల్ల దండధరుఁడు, కర్త మా స్వామియితఁడు లోకమునఁ గలుగు
సుకృతదుష్కృతకర్మవశ్యులు మఱియు, శాసనములకు లోఁగాకఁ జనుట లేదు

గీ. మంచివారికి మేమును మంచివార, మనుచుఁ బుణ్యపు నెలవుల కనుపుచుందు
మేము పాపాత్ములకు నతిభీమమైన, తనువులనునుంతు మెల్ల యాతనల వారి.

క. అనయము హింసాకారుని, పెనుబాములఁగొనుచుఁబోవ పిడుగులనతెఁ బి
ల్వని పేరంటము మీరిట, లనిమిత్తము వచ్చి మమ్ము నరికట్టుమరే.

క. ఊరకపొమ్మని పోవక, చోరునిఁ బడవైచి మమ్ముఁ జుట్టుప మోఁదం
గారణ మెయ్యది, మీకన, పారిషదుల్ యమభటులఁ బలికిరి కినుకన్.

సీ. విను దండధరుని శమనుని దూతలమన్న పలుకు విష్వక్సేన భటులమేము
శ్రీమహితాష్టాక్షరీ మహామంత్రంబు సర్వార్థములు మాకు సాధనంబు
మీరన్న కెమ్మది మిగుల కాలుండును కాలాదిగతి నొంది కాలవశ్య
లైనవారికిఁ గర్తకాని కాలాత్మఁడో హరికింకరులలోన నతఁడు యుండు
గాని హరియున్నవాఁడు పుష్కరిణిచెంత, రంగధామాఖ్యమగు శరీరంబు దాల్చి
యతనియనుమతిచే సూత్రవతిమగండు, కాపుమని వాఁడు చంద్రపుష్కరిణి మమ్ము.

క. ఎనిమిదిదిక్కుల నుండుదు, మెనిమిది మేల్ సైన్యనాథుఁ డిటుభటులము దు
ర్గను క్షేత్రపాలు గణపతి, ననిచినవాఁ డతనినిపుడు యాలమునందున్.

క. శ్రీరంగరాజు తేజం బేరికినిం జూడనిట్లు.............గు తిరుకా
వేరీ లహరీ శీకర, పూరితపవనములు వోలెను భూవలయమునన్.

సీ. కదలునే పూరికులదరి తేనెలు చింద తనయిచ్చఁ బవనకందళచయంబు
మొదలునచ్చునె మంచుగదియించి కల్వలు మొగుడింప జక్కవ బగరకైనే
కాయునే పేరెండ కామినీవదనముల్ చమరింపవేఁవి కుముదవైరి
కురియునే సస్యవిస్ఫురణకై తగినట్టి వానమాత్రమె కాక వారిదములు
మినుకవత్తురె ప్రజలుర్విమీఁద నిచటి, కిమ్మనఁగవచ్చునే యమకింకరులకు
నెపుడు మదనుగ్రహము లేక యిహపరైక, మంగళప్రదమైన శ్రీరంగమందు.

క. ఆదేవుని సేవకు బ్ర, హ్మాదులు మాయాజ్ఞమీతి యడుగిడగలరే
వేదాంతవేద్యుఁగని మధు, సూదనుఁ డిలభక్తులకును సులభుండయ్యెన్.

క. ఆరయ కల్పాంతంబులు, శ్రీరంగము కట్ట కడ్డిశీవనములలో
నారాక్షి సర్వశక్తుల, తో రంగస్వామికెపుడు తోడైయుండున్.

క. అందున్నవారు కాలుని, సందడికింబోరు వీరు చనియెడిమార్గం
బందమయి వేఱెయున్నది, యందిన ఫలముగుచు వైష్ణవావళి కెల్లన్.

మ. ఇతఁడీతీర్థముఁ జూడఁగోరియెకదా యిచ్చోటికిన్ వచ్చి తా
మృతుఁడయ్యెం గడుకల్మషంబులకు నేమీ వీడు పోరామియే
కృతపుణ్యుండితఁ డెత్తనుండియును రంగేశాధివాసంబు మీ
బ్రతుకుల్ వేడిన తేరిచూడకుడు రాఁ బాటిల్ల దిచ్చోటికిన్.

క. అనివారిఁ దరిమి చోరుని, ననురాగముమీర మేను హస్తమ్ములచే
తనిమిరియంతట వృషభము, పెనురొంపిని దేరి లేచు వేగిరవారల్.

క. పరిశుద్ధశరీరుఁడగు, పురుషుని గొనివచ్చి చంద్రపుష్కరిణీ పు
ష్కరములను ముంచి రంగే, శ్వరులను సేవింపఁజేయ సైన్యాధిపుడున్.

గీ. తనదుచిహ్నంబు లిచ్చి యాతని తదీయ, పార్శ్వచరులందు నొకనిగా పదవినొసఁగి
యనుపనిత్యుఁడు ముక్తుఁడై యుండెనతఁడు, తిరిగి జూచుచు యమకింకరులు జనిరి,

మి. చని నిట్టూర్పులతోడ నంతకుని నాస్థానంబులోఁ గూయిడన్
వినియేమే మనిదండపాణియును తద్వృత్తాంత మాద్యంతమున్
తనమాత్రల్ వినుపించి కాయములుగందన్ మోముకోగా యముం
డును నత్యాగ్రహవృత్తి కన్నుగొనలందు న్నిరముల్ గారఁగన్.

మ. భృకుటీపాశమహాభుజంగరమణీఫూత్కార మోహామయా
ధిక నిశ్వాససమీరుఁడై భయరసస్ఫీతోగ్రదంష్ట్రావళీ
శకనీభూతనిజోష్ఠశోణితతతస్రావప్రభాపుంజభీ
మకటాక్షుండయి కాలుఁడాగ్రహము మర్మానం బనూనంబుగన్.

క. నాయాజ్ఞ దాటి యంతలు, సేయఁగ నెవ్వారు గలరు శ్రీసృష్టిని వా
రేనాఁడు దాఁగన్నెరుగు, రీయత్నముఁజేసి కాచు నెవ్వరు వారిన్.

మ. అని యాలోచనఁ జేసి కాకనుచు మీ రాసహ్యజాతీరభూ
మిని శ్రీపుష్కరతీర్థమున్నదియ యమ్మేరం జుమీ రంగధా
ముని తాఁదెచ్చి విభీషణుండునిచె నమ్ముద్రాధికారుల్ మిముం
గినుకం గొట్టిరె మోసమయ్యెనని తా కేల్మోడ్చి కన్మూర్ఛయుచున్.

క. భూనాంచి పసిఁడిగుదియలతో వనమాలికలతో చతుర్భుజములతో
శ్రీనాయకు ముద్రధారి, తో వైష్ణవు లచటనుండ నోఁచె న్నదికిన్.

చ. [illegible]నాజుఁ డిట్లు హరిదాసుల చందమెఱింగి యక్కటా
గొఱుఁగక పోతి రచ్చటికి నెన్నటికిం గటికట్టి మీరలా
తెగఁగున మెల్లఁగావలను తెల్పితిఁ దెల్పితి రంగధాముఁ డా
పాయసున నిల్లుగట్టుకొనె పుష్కరతీర్థముఁ జేరవచ్చునే.

క. శ్రీరంగ యోజనార్థము, చేరకుడెన్నటికి నచటిజనులుఁ జ్ఞానా
ధారు లిఁక బ్రతుకవలసిన, మీరెఱుఁగకఁ బోయెదరు సుమీ యని పలుకన్.

గీ. వారలును గొల్వులోనున్నవారు వెరచి, అయ్యొ తలవట్టి చూచుకొన్నట్టిగాదె
వారలెటువోయె రేమి శ్రీవైష్ణవులును, డాయవలసిన మీరాజ్ఞ సేయుఁ డెపుడు.

క. ఏటికి సహ్యజలోపల, నాటె విభీషణుఁడు రంగధాముని సరసుల్
కోటులుగ త్రిము పుష్కర, మేటికి నుతిగాంచె నానతిండని పలుకన్.

క. తెలివెదను తాళుఁడని కర, ములు కన్నులు మొగిచి రంగమును రంగేశున్
దలఁచి తలంబున తా సా, గిలి మ్రొక్కి యథావిధి స్వకీయుల కనియెన్.

ఉ. మాకిది సర్వశోభనకరంబు వినుం డుపనీతిఁ బల్కెనా
రీకథ యవ్విభీషణుఁ డనేకులు మానులు వేడునట్లనన్
లోకములన్నియుం దనదులోనిడి యొక్కఁడు నిల్చి దుగ్ధనీ
రాకరలోలవీచికలయందు భుజంగమతల్పశాయియై.

సీ. ఆదినారాయణుఁడు పరమాత్ముఁ డవ్య
యుండు సకలాత్మకుఁడు చిన్మయుండు మొదలు
సృష్టి కుద్యుక్తుఁడైన రాజీవ మొకటి
నాభియం దుదయించె సనాతనముగ.

మ. కలిగెం దత్కమలంబులో కనకశృంగప్రాయుఁడై వింతగా
నలు మోముల్గల వేల్పు పెద్ద యతఁడ న్నాళీకగర్భుండనన్

బోలుపా గర్ణికఁ గూరుచుండి నిశలంభోరాశియుం జూచి యీ
జలజం బెచ్చటనుండి పుట్టెనొకో నాజన్మంబు తీరెట్టిదో,

క. తోడెవ్వరలే రికిప్రియ, నేఁడు బోడమి యమితభయము నియతిగనియె నిం
దేవమొదలొక్కని మొలచెనో. జూడఁగవలెననుచు శరధిఁ జొచ్చె విశంకన్.

సీ. తామరతూఁడుఁ బట్టుకొని ధాత యధోముఖుఁడై చనంజనన్
సోమరిపాటు భీతియును జూచెనెకాని సరోజమూలమీ
దీమున నున్నదంచు గను తేకువజాలక నాళమూఁతగాఁ
డా మొదలింటియట్ల నిజధామసరోజము చేరెఁ జింతతోన్.

క. దిక్కెవ్వ రేమి సేయుదు
నెక్కడచనునాఁడ ననుచు నిలయు గగనమున్
దిక్కులుఁ జూచుచు భయమున
నొక్కఁడు | దిగులుపడియుండియు నుపాయమునన్.

క. అప్ప డంబరభాగంబున, 'దప' యను వాక్యములు విశ్రుతంబగుడు తనుం
దపమొనరింపగ నెవ్వరో, యిపు డానతియిచ్చిరనుచు ద్రుహిణుం డంతన్.

గీ. తపము బహుదివ్యవర్షశతంబు లతఁడు, సేయ మిన్నునమతియును చిత్రలీల
హంసమొక్కటిపొడచూపి యాద్యమైన, ప్రణవముపదేశమిచ్చి కన్పడక పోఁగె

క. అదియుచ్చరింపుచును దా, వదలక తపమాచరించె వనజాసనుఁడున్
మొదటిగతి హంసము హితం, బొదవగ వ్యాహృతులు మూడు నుపదేశించెన్.

క. మౌనివర హంస మంత్ర, జ్ఞానమునొందిన విరించి తపమొనరించెన్
బూనుకొని మఱియు నిగమము, పైనాలుగు వ్యాహృతులు సమంచితమయ్యెన్.

క. నెట్టుకొని యజుఁడు పూనిక, గట్టిగ తపమాచరింపఁగా శ్రీపతి స్వా
రాట్టన ... ... సా, మాట్టన బొడచూపె బహుతరవ్యూహములన్.

గీ. కదలితెరలెల్లఁ దెరలుగా కపటనాట, కముల వివిధరూపముల ... వచ్చి
జూడ సాక్షాత్కరింపవో జలజగర్భుఁ, డుల్లమున నొల్లములుజేసి యూరకున్నె.

క. ఆపెనుక నివిమానము, నీవిపక్ష రాజతల్ప మీశయనవిధ
శ్రీమానుకేవవిగ్రహ, మీ విమలవిభూతి మెరయ నిన్నాఁటిరుచిన్.

క. కడకట్టినట్టి మాకృతి, బొడకట్టిన రంగవిభుని పొలుపు మనమునన్
గడకట్టిన కమలజుడున్, పెడకట్టుతనంబు లేక ప్రియభయములతోన్.

ఉ. సాగిలి మ్రొక్కి దేరికను సాగిలి మ్రొక్కను చిందులాడుచున్
సాగిలి మ్రొక్కి పొట్టిగొను సాగిలి మ్రొక్కను నవ్వు నూరకే

సాగిలి మ్రొక్కు మేన్మఱచు సాగిలి మ్రొక్కిన దృశ్యనేత్రుఁడై
సాగిలి మ్రొక్కుచుఁ బొగడు సాగిలి మ్రొక్కు నెఱుంగఁడేమియున్.

గీ. అలసి రంగేశకరుణాకటాక్షమహిమ, తుందుడుకుమాని యానందమంది యలరి
రంగ రంగనివాస శ్రీరంగశయన, రంగనాయక రంగేశ రంగధామ.

చ. కుగురు సమస్తలోకములకుం జఠరంబని జీర్ణశంకచే
బదిలము గాఁగ నుంచి వలపొక్కఁగ కంటికి నిద్రలేక నీ
వొదికిలి యింతయెచ్చరికనుండఁగ నోర్తుమె తండ్రి నీలనీ
రదనిభమైన గాత్రమున రంగవిహారభుజంగతల్పకా.

గీ. ఎన్నితల లెన్నివదనంబు లెన్నికన్ను, లెన్నికా ళ్ళెన్నిచేతులు నెన్ని ప్రొప్ప
నాకుఁ బ్రత్యక్షమైనట్టి మీకు నేను, మెత్తునే జూచి యెటులైన మెత్తుగాక.

గీ. శ్రీమహితమైన శ్రీరంగధామమునకు, ప్రియతమంబైన మీ శేషశయనమునకు
దివ్యమంగళమైన మీ దేహమునకు, మంగళము మంగళము నిత్యమంగళంబు.

క. అందము నానందాదిమ, కందము నర్థితకటాక్షకలితామృతవా
క్స్యందమునగు మీయాకృతి, చందము మీకెతగుగాక సామ్యముఁగలదే.

ఉ. ఏనెడఁబాసి మిమ్ము క్షణమేనియుఁ దాళఁగఁజాలనయ్య మీ
ధ్యానమెకాని యేనిముషమైన తదన్యము నొల్లనయ్య మీ
మానితమూర్తిఁ జూచి కడమంబు సహింతునటయ్య జూడభో
గానుశయాన రంగపతి యిట్లనె యుండగదయ్య సాకడన్.

గీ. అనిన రంగావతార నారాయణుండు, భక్తసులభుండు తానొడఁబడి విరించి
రమ్మ నీయింటవసియింతు నమ్మ పూజ, లిమ్మ గావింపు మిది సమ్మతమ్మ మాకు.

క. అని తనునిల్పిన ధాతయు, జని నిజనిర్మాణమైన సత్యాఖ్యంబౌ
తనలోకము నారాధన మును జేయుచు నెమ్మతములు మున్నొలయంగన్.

మ. జగముల్ తా పదునాల్గు వేఱుపఱుపన్ సృష్టిస్థేముల్ వైష్ణవం
బగు శ్రీమంత్రమహానుభావమున లోకారాధ్యతం జెందె నా
సగుణబ్రహ్మము రంగధాముఁడె సుమీ సహోద్యద్భవ న్నిల్చె నీ
భగవద్భక్తుల దేఱచూడనగునే బ్రహ్మాదిదేవాళికిన్.

క. అనవారంపటు నోయిన, తనయ యిదేమిటికి రంగధామము కావే
రిని శాముకొనియె రంగము దనుజుం డేకరణిఁ దెచ్చె నని యడుగుటయున్.

క. ఆకథ నేవినుపించెద, మీకు విభీషణుఁడు తన్న మీహితకావే
రీకూలవనీవలయా, నేకములను గంధపుష్పనిచయాపహతిన్.

లయగ్రాహి. చందన కురంట కుజ చందన కుమార హారి
చందన కుటన్నట ముకుంద కదళీ మా
కంద కరవీర పిచుమంద ఫలపూర ముచు
ళింద ఘనసార కురువింద వట పూగ హారి
కుంద వకుళా మలక బృంద సుకుమార మక
రంద మహనీయరస తుందిల విలాసా
దిందిరనినాదములు మందగతి వీనులకు
విందులుగ నవ్వనములందుఁ జను చోటన్.

క. కడువిరియక నెరవాసన, లుడివోవక పువ్వుతేనె లురులక తేటల్
నుడియక పసివేరక కను, ముడుపుం బువ్వులు ప్రధానముఖ్యులు దానున్.

గీ. స్నానములొనర్చి శుభ్రవస్త్రములుగట్టి, వలువలిడు నారికెడపుగూడలు పగంగి
సూనములుముక్కు-నూర్పులు సోకకుండ, పావగట్టి కోయించుచుఁ బరుసలిడుఁ

క. ఆయాశ్రమములు తపములు, నేయుచున్నట్టి మౌనిశేఖరులకుఁ దా
చేయెత్తి మ్రొక్కి నిలిచిన, నాయోగివరేణ్యులకు నయాలాపములన్.

క. ఎవ్వాఁడవు పేరెయ్యది, పువ్వులతోటలె మునీంద్ర పుణ్యాశ్రమముల్
నవ్వులకునైన నిచ్చటి, క్రొవ్వైరులందినను వెనక గొడవలువచ్చున్.

క. పావనమూర్తివి నీవే, రావణతమ్ముఁడవో మున్నె రఘురామునిచే
నీవృత్తాంతము వింటిని, దీవెనలీవలయుఁ బలుకు తెలివిడిగాఁగన్.

ఉ. తప్పదు నీవె రావణునితమ్ముడవైన విభీషణుండ వీ
విప్పునికేల వచ్చితివి నిక్కముపల్కుమటన్న రాముచే
నప్పుడు నాదువృత్తము దశాశనుచైదియు సీతచంద వి
తప్పనకై మదగ్రజావధక్రియయుఁ వినియున్నవారుగన్.

క. ఈతెరఁగు మీరు రఘువరు, చేత న్వినినట్టికతన జెప్పఁగపనిలే
దీతలవృత్తాంతము నా, చేత న్వినుఁడయ్య పూజ నేయఁగవలయున్.

సీ. అనినసమ్మానములోయనఘ యేడెల్ప నారాధించి దేవు శ్రీరంగవిభుని
యిపు డయోధ్యకుఁబోయి తేలేదు తెచ్చితి వేకేతి రఘురాముఁడిచ్చె నీకు
నేమిటికైనిన్ను నెడబాయువేనన్న నెందుబోయెదు లంక కేగవలయు
నెందునుంచితివి రంగేశ్వరు కావేరినడుచక్కి నిప్పుడున్నాఁడు చూడ
దేటి మాతపములపంటలేటి భక్త, పారిజాతంబు నీవెంత భాగ్యశాలి
వజుని మన్నాదులైన రామాన్వయులను, కడచి నీవాతిభాగ్యంబు కైవసంబు.

క. లోకైకకంటకుండు త్రి, లోకభయంకరుఁ డహంకృతోలుఁడు బహుళా
పాకలితుఁడు రావణునకీ, డేకరణిం దోఁడఁబుట్టితివి పుణ్యుఁడవై.

గీ. అకట నాభియు నిర్విషం బౌకటబుట్టె, నటుల హాలాహలామృత మబ్ధిఁబుట్టె
నటుల పౌలస్త్యులైతిరి ట్లన్నదమ్ము, లిట్టివారౌట గాన మేపుట్టుపులను,

క. శ్రీరాముఁడు కనికని నీ, కేకీభని రంగధాము నిచ్చెఁ గలతెరం
గేరుపఱచి మరిపొమ్మని, వారలు కౌఁగిటను గ్రుచ్చి నలగొని భక్తిన్.

గీ. రంగధామంబు దెచ్చి నీయంగ మెట్ల, పావనతఁగాంచె నేమును పావనులము
నిన్ను నాలింగనముఁ జేసి నీకునెట్లు, పసుపవేదని సరియంచుఁ బలుకవచ్చు.

సీ. నావుఁడు నోమాని నాయకులార మిమ్మందఱ రామపట్టాభిషేక
వేళ జూచినవాఁడ విన్నారెకాదె తత్పూర్వ రామాయణ పుణ్యచరిత
తరువాత కథ నయోధ్యాపట్టణంబులో నడచిన తెరఁగు విన్నపము చేతు
భానుసూనుఁడు వసిష్ఠానుమతంబు పట్టంబు రఘుపతి గట్టబనిచె
ననశనవ్రతసంకల్ప నపగతాత్మ
నిందు నగరిజ రక్షణోన్మేష జాగ
రూకున సుఖోపతుల్యగాత్రుసి సుమిత్ర
తనయు లక్ష్మణుఁ జూచి సీతావరుండు.

క. మము నెల్లఁ బేరికులుగా, సమకట్టి బ్రియోక్తులాడి సముచితయువరా
జ్యమునకు పట్టముఁ గట్టక, సుమహాప్రార్థనలు సేయ సుస్థిరమతియై.

క. తానొల్లనని సుమిత్రా, సూనునికడ కోరసిల్ల శుభమతి భరతుం
బూనించిరి మౌనులు రా, మానుమతిం దదనుసారి యగు రాజ్యంబున్.

ఉ. వాలితనూజభానుజుల వారిప్రధానుల నున్నవారలన్
మేలగు కట్టువర్గము లమేయవిభూషణగంధసూనతాం
బూలము లిచ్చి పంచినను బూర్ణమయుం బగుదృష్టిఁ జూచి మీ
పోలున కేగుమన్న నగఁబొంది తనుం బెడబాయ జాలమిన్.

ఉ. ఇచ్చితి నాదుసొమ్ము లివి యిందతికిన్ మును బ్రహ్మపాలిటన్
వచ్చిన భాగ్యరాశి పరవస్తు వదెచ్చి మనుప్రభుండు తా
మెచ్చఁగఁజేసె నిప్పురికి మిత్రకులీనుఁడు మామనీనువీ
లచ్చలలీలఁ గమ్మి నగలావల పెన్నిధి దాచిరందఱున్.

క. నాకిదె కులధనమై తగు, నాకిదె ప్రాణాధికంబు నాకిదె సకల
శ్రీకారణ మేమిచ్చితి, నీకుం గొనిచనుము పురికి నెమ్మనమునన్.

క. తనహస్తసరసిజంబున, పెనుపజ్జఁ దెమల్చి తెచ్చి పెట్టిన సేగ్రి
క్కిన మౌళిఁ దాల్చి రాముని, యనుమతమున గగనవీధి నరుదేరంగన్,

మ. ఒకచో తుంబురునారదాద్యతరగానోత్తానరావంబు వే
రొకచో దేవవిలాసినీచతురభావోన్మేషలాస్యక్రియం
బొకచో దివ్యమృదంగదుందుభిరవం బొండొక్కచో మారుత
పరికరామోదము లొక్కచోట సుమవర్షంబుల్విరాజిల్లఁగన్.

క. ఈచాయఁ గవేరాత్మజ, నీచలుపలకలికి తోఁపు లిమ్మాన్మనిచయం
బీచంద మేమొకో యని, యీచక్కని యిసుకదీవు లేఁ గనుఁగొంటిన్.

గీ. చూచి పోగాళ్ళురాక యిచ్చోట డిగ్గి
రంగపతి నొక్క యిసుకయరంగు మీఁద
నుంచి కావేటమునిఁగి పూజించు కొఱకు
పువ్వులకువచ్చి మిమ్ముఁ జూచి పోవఁ దలఁచి.

క. వచ్చితి ననవుడు వారలు, మచ్చికతో రంగధాముమారయ నతని
న్ముచ్చటలు జూచి కౌఁగిట, గ్రుచ్చుచు దనుజేంద్రు గ్రుచ్చుకొని భయభక్తిన్.

క. అందఱునుగూడి కన్నుల, విందులుగా రంగధామ విగ్రహ మత్యా
నందముతో సేవింపఁగ, గ్రొందలిరుల పూజజేసి కొలిచి యతండున్.

ఉ. లంకకుఁబోవనెంచి తనలావున దివ్యవిమానశేఖరం
బంకెకురాకయున్న కడునార్తివహించు విభీషణుఱ్ రమా
లంకరణంబుఁ జూచి కడులావునజూచి వరంబులిచ్చి షా
మ్మంకిలిలేక యుండుమని యానతినిచ్చి కృపావిభూతితోన్.

గీ. దానవేంద్రుని నిజరాజధాని కనిచి, యచట వసియించె నాటి నారాయణుండు
గాన మనయాజ్ఞ లచటసాగవు తలంప, వలదు శ్రీరంగవాసుల నర్తనములు.

క. అనిరంగాభిముఖంబుగ, తనకరములు మగుడనెత్తి దండంబిడిన
న్వినువారందఱు నట్లన, వినయంబున జాగి మ్రొక్కి విశ్వాసములన్.

క. వెలయుటను జేసి యీకథ, యిలనెవ్వరు వినినవార లినతనయునిచే
నలజడినొందక యిహపర, విలసన శోభనము లొంది వెలయుదు రెందుఱ్.

శా. సాంఖ్యాతీతగుణైకసంశ్రియసమంచద్యోగవేదాంతవా
క్సంఖ్యాదిప్రభమారశాస్త్రవిదితస్వాభావ్యభవ్యాత్మకా
సంఖ్యాక్ష్మాతలఖండితాసురచమూస్వాయత్తప్రతాపోదయా
సంఖ్యాతజ్ఞనతావిపద్ఘననిరాసప్రావృషాఖ్యాంబుదా.

క. నవనీతచోర పావన, భవనా కరుణాపయోధి భాసురచరణా
దివిజేశవంద్య సత్య, ప్రవణావర యోగివినుత పరమాభరణా.

పంచచామరము.

శ్రీకథాత్మ సత్కథాతిహృష్టవరద నారదా
శ్రీకరాప్తి లాలితాంఘ్రిసేవ నిఖిల పారదా
లోకరక్షణైకచరణ లోకన ప్రచారదా
ద్వికరతాతిరాడహార్య శృంగ సంగ నీరదా.

గద్య.

ఇది శ్రీవేంకటేశ్వర వరప్రసాదాసాదిత చాటుధారానిరాఘాట సరస చతుర్విధ కవిత్వరచనాచమత్కార సకల విద్వజ్జనాధార కట్ట హరిదాసరాజగర్భాబ్ధి చంద్ర వరదరాజేంద్రప్రణీతంబైన గారుడపురాణశతాధ్యాయి శ్రీరంగమాహాత్మ్యం బను మహాప్రబంధంబునందుఁ

దృతీయాశ్వాసము.

శ్రీరస్తు.

శ్రీరంగమాహాత్మ్యము.

చతుర్థాశ్వాసము.

—:-(०)-:—

శ్రీ ధరణీ కుంతల కికీ
టాభా ధగధగిత మందహాస కపోల
శ్రీధరణ రమాకుచకల
శాభోగవిలాస వేంకటాచలవాసా.

వ. అవధరింపుము. ఇట్లు నారదాంతమహామునికి వ్యాసు లానతిచ్చిన తెఱంగు సూతు
డు శౌనకాదుల నుద్దేశించి.

క. [illegible] పరాశర, తనయుని వీక్షించి నారదంతుఁడు శ్రీరం
[illegible] కథలు మఱియును, వినవేడుక బొడమి భక్తి విజ్ఞాపించెన్.

సీ. [illegible] నారాయణాంశజ బాదరాయణ యొక సంశయంబు వినుము
[illegible] పర్వంబుల నలినవిరోధి స్నానంబు సేయు
[illegible] తదర్థంబు వివరించి పలుకుమటన్న ద్వైపాయనుండు
[illegible] నేనన్నమాట యెచ్చరికించి యడిగితిగాన నీకనువచింతు
[illegible] కల్పని మొదలుగాఁగ, తనయు లిరువదియేడ్వురు జనన మొందె
[illegible] మెచ్చి వరుని తగిన, వాని కేనిత్తునని భావమున దలంచి.

సీ. [illegible] కన్నులకుఁ జల్లనివాని గుణంబునందుఁ బెం
[illegible] వాని [illegible] నెన్నిక గాంచినవాని నాజిలో
[illegible] వాని నొక యుచ్చ మెఱింగినవాని హారియుఫున్
[illegible] మెల్పు ములు జూచి మనంబుల నుల్లసిల్లుచున్.

[illegible] మహాత్ర్రమున నశ్విన్యాదితారావళిన్
[illegible] పెద్దగా నెల్లరున్

సురుచుల్ శుక్రుఁడు తత్పరోహిణీవిధిన్ 'సుస్వంతు తేమాంగళ్యా'
స్ఫురణాంచిత పద్యాలం జదువ సుశ్లోకంబు లుత్సాహియై.

గీ. తనయలను భాగవతో సెను దక్షుఁడప్పుడు, బొట్టుగట్టెను చంద్రుఁ డప్పాత్రికలను
వగినబ్బుద్ధులు జెప్పి నాదనల కగనా, మిచ్చి తగనంపె నత్తవారింటి కతఁడు.

ఉ. పచ్చని పేరణుల్ సుతలు పల్లకు లెక్కుడు తోడితేగ గం
ధర్వులు చేరి యష్టకవితాస్యము లెచ్చుగఁ బాడ చెంత రం
భోర్వసులాదియౌ సమయిలూశిగనుల్ పనరింప ముందటన్
స్వర్వ్యభుసంస్థమై జలధిజాతేన మాతన భావికంబులన్.

గీ. రాజు రాజసమున సురపత్నులు గొలువ, వచ్చె తనమందిరంబు దివానమునను
వంచితను హాలాక్షమునన్ ప్రవేశించి దొరలు, సంతసంబునబనిచి సుఖవృత్తి నలుసను చోత.

క. ఎవ్వరి నొల్లక రోహిణి, జవ్వనమున ముద్దుబలుకు చక్కని చెలిగముక
నవ్వులు చేయించుచుఁ బలు, జవ్వాడెదు నదుముఁ జూచి సామంతము నిత్యన్.

మ. దయవాడై మనభారికిం దగిలి యామాతస్వాంగి కౌఁగిటిలో
శయనాగారము వాపి పెల్లడక రాత్రింబు వ్విహారింపకే
మయి నో సమ్మినరాంగులం చనక యేకాంతమందు నర్తిల్లఁ ద
ద్దయము తన్మన్మథుల నిగ్రహాద్వాసము సంతాపించి చూ నీసమిన్.

గీ. అందఱును పుట్టినింటికి నరిగి తండ్రి, పాదములమీఁద వ్రాలి యప్పటిని పాద
మేమనఁగవచ్చు బొగలుచు నేడ్చుచున్న, సుతలకరుణాయనమున దక్షుండు పలికె.

ఉ. ఏమిటి కింతయార్తి కమలేక్షణలార వచింపుఁడన్న చో
సోముని మేర రోహిణికి సొమ్మయిపోవుట లీయవజ్ఞ చే
తామటనచ్చుటల్ దెలుప దక్షుఁడు దక్షుఁడుగాన నల్లుడే
మామకు మంచివాడైన మానిపి నాపెదు చందమామనన్.

క. పిలుపించి చంద్రు కిట్లను, కులపతు లందఱును నాకుఁ గూతురులె కదా
వలపెస దొక్కతె యింతుల, వలరనివారి రిపులైన నరామే మోహ్యన్.

ఆ. వె. కన్నకడుపుగాన కన్నట్టిమాట ని, న్నాడెనలని పీరి యడలు జూచి
పతియె దైవమనుచు భావించునబలల, వేరుసేయు దోసకారి గలఁడె.

క. అందఱి సరిగా నేలుము, కొందఱు కన్నిరుగానుఁ గొదవయు వచ్చున్.
ముందున నరయుము నీవని! ఎందును మా చేతనలున దపహాసంబుల్.

క మాయున్న ట్టిట్టు గుదురక, నీ యింతుల నిసవతుల నేలుము సరిగా
నేయావము ననయము న, నాయనమును భూమి తెలుఁగు నాయమనమునిగా.

క. [illegible]మ్మనుచు తనూజలకుఁ, సమ్మతపడఁ జెప్పి పనుపఁ జంద్రుఁడు ననురా
[illegible]మ్మున రోహిణిపైఁ దమి, యుమ్మరమున నింటికేఁగి యున్నిటికేలన్.

క. రోహిణిపై ననురాగ, స్నేహంబులు విడిచి మారు చిరురాకులిడన్
మోహాతిరేకపరుఁడును, త్సాహంబులునుండఁ దక్కు సవతులు వేళలన్.

గీ. చంద్రికపడకేఁగి తమరు వర్తనముఁ దెలుప, నొప్పచెడినదియయ్యె నయ్యుర్వి[illegible]
మాకు మాటాడఁ బోయిన మతియుఁ దగిలె, నేల మిముఁ గూర్మ మా పుణ్యమింతె

మ. అన సత్యాగ్రహవృత్తి దక్షుఁడు సరోజారాతి రావించి యో
రి శిశాచారబహిష్కారముల నీవృత్తంబు భావించితిన్
[illegible]మైనట్టి వయోమదప్రకృతిఁ గన్నానంగలే వింత నీ
కనుజన్మంబున కాలకూటము కళంకాక్రాంతుఁ డౌటఘ్రమే.

గీ. [illegible] ద్రోహాకరుండవు నిశిచరుండ, వాతతాయివి విరహిణీ ఘాతకుఁడవు
పాతకుండవు కర్మానుభవము చేత, ననుభవింపుము పాండుక్షయంబు నీవు.

క. [illegible]మ్మనవ్వఁడు కలువలచెలి, యుమ్మలికన్ మారుపలుక నోడి యపుడు [illegible]
[illegible] తరిమము నలకయుఁ, గ్రిమ్మకొన న్మహికి డిగ్గి కావేరిదరిన్.

క. పుష్కరిణీ తీర్థములో, పుష్కరములు కంతదన్నుముగ గంగేశుం
[illegible]ష్కరమతి భావింపుచుఁ, బుష్కరవిద్వేషి చేసె భూరితపంబున్.

శా. [illegible]హారేంద్రు నిరాశనుండగుచు సర్వేశాంఘ్రిపద్మద్వయీ
ధ్యానావంచలభావుఁడై జగము లత్యంతంబు భీతిల్ల సం
[illegible]త్సరన్ వసియించి యవ్వెనక తత్కాసారతీరంబునన్
[illegible] తప్యోగ్రతపం బొనర్చెను శతాబ్దంబుల్ నిరాహారుఁడై.

క. [illegible]చేసిన చంద్రుని, భీకరతపమునకు మెచ్చి బృందారకులున్
లోకేశుఁడు నాకేశుఁడు, నాకాశశిరోరుహుండు నండలఁ గొలువన్.

సీ. [illegible] ఫణిరాజభోగంబు నవరత్నసింహాసనంబు గాఁగ
[illegible] నాజానుదీర్ఘంబు లగు నేత్ర లక్షాంక్షియుగముఁ బాల్ప
[illegible]నేత్రపవిత్రాంగమైన తోలు మాపు జాయమానదయారసంబుఁ గురియ
[illegible] దేమ[illegible]మునఁ బెనగొన్న హారము సేనాని [illegible]
[illegible] దివ్యమంగళపాత్రకోద్వృత్తి మెఱయ
[illegible]భూమిఁ జంద్రునకు రంగశాయి సాక్షాత్కరించె.

క. [illegible] చంద్రకీ, మిడిబుచ్చ భయంబు వోవు యుగమును మదిలో
[illegible] బిడిబిడి మొక్కులిడి హస్తములు మొగిచి వేసన్.

దండకము. శ్రీరంగరాజ ద్విమానాంతరావాస పద్మాసనా మానసోల్లాస విశ్వంభరా భార ధౌరేయ పర్యంక శ్రీకార రేఖాపరాభూత మీనాంక కావేరి కావేరి తోర్మిస్ఫుటా జాత శీతానిలాలోల నానా సుగంధ ప్రగంధన్మహోరస్థలా పాద పద్మాంచల స్యంది మారంద బిందూప మాకారనద్యంబుధారా పవిత్రీకృతత్రిస్థలా పుష్కరణ్యాగ్రభాగ స్ఫురద్గోపురోద్య ధ్వజస్పర్శనాభీరకోత్కంకిణీ మంజుశింజానకర్ణే జపాదిత్యపద్యా విమానాగతాయాతవైమాని కాంక్షేక్షణా వీర పుంభావ వేగా రణత్కాంచి కాంచత్కలక్వాణ దాయాద గంధర్వ వాగ్గేయకారోక్త గీతప్రబంధాంక నూరాది నామావళీస్తూయమానాత్మ చారిత్ర శ్రీ భూమినీళా కళత్రాభవ చ్చిత్రచారిత్రముల్ నేఁ బ్రశంసింపఁగా నెంతవాఁడన్ ద్రయీవర్గముల్ నాలుగేనారువేల్ మోములయ్యున్ నిను న్మెచ్చఁ గైవారముల్ సేయఁగా నేర రన్నట్టిచో జంగమస్థావరాకార మైనట్టి యీసృష్టి యుత్పత్తియున్ వృద్ధి నాశంబు సేయన్ దయన్ డంబగుం జన్మముల్ హోత యున్నాత యూపంబు స్స్రుక్కున్ స్స్రువంబున్ పశువ్రాతశాలాధికంబున్ సమస్తంబును న్నీవె చిన్మూర్తి వాద్యంతమధ్యాత్మ పీఠుండ వాద్యంతశూన్యుండవు న్నీవె యేకం బనేకంబు కర్మక్రియాజ్ఞానకాండంబులున్ కాలచక్రస్వరూపంబు నాధారమున్ నిర్గుణంబున్ గుణాకారము న్నీవ సర్వేశ సర్వాత్మవు న్నీవ మీనావతారంబునన్ సోమకు ష్ట్రించి నానాగమవ్రాతమున్ ధాత కర్పించుటల్ దుగ్ధపాథోధినిర్మంథవేళాను సంధానభాగ్భ్యగి భోగావృతామోఘమై శైల్యధాత్రీధరంబబ్బ నెత్తంగ కూర్మంబవై నిల్చుటల్ ధారుణింబట్టి తా సందిటం బెట్టి వారాశిలోఁ డాఁగియున్నట్టి బల్ రక్కసున్ ఘోణిమై మట్టి మల్లాడి కోరన్ ధరాచక్రముల్ బూనుటల్ కొల్వుకూటంబు కంభంబునన్ శ్రీ నృసింహాకృతిం బుట్టి ప్రహ్లాదుఁ జేపట్టి దైత్యున్ విచిత్రింబుగా మట్టి మర్దించుటల్ వామనత్వంబున న్మూరి పాదత్రయం బుర్విఁ యాచించి దానిం బలింగ్రుంగఁగాఁ ద్రొక్కుటల్ గాత్రవీర్యాదులన్ రామనామంబునం బుట్టి బాహాకుఠారాగ్రధారన్ విదారించుటల్ నీవు రామావతారంబునన్ సీతకై పంక్తికంఠాదులన్ ద్రుంచుటల్ రోహిణేయుండవై ముష్టికున్ వీర చాణూరు మర్దించుటల్ రుక్మిణీసత్యభామాదిజాయాసమేతుండవై ద్వారకన్ గృష్ణమూర్తిం బ్రకాశించి కౌంతేయులన్ గాచి కౌరవ్యులన్ ద్రుంచుటల్ రౌతువై కల్కిరూపంబునం గీకటాలిన్ విదారించుటల్ శిష్టసంరక్షయున్ దుష్టనిర్వాపణంబున్ బ్రకాశింపఁగాఁ జేయఁ గాదా గదాశంఖచక్రాసిశార్ఙ్గావళిం దాల్చి యీలీల లీలావిభూతి న్విడంబించుటల్ కుండలానర్ఘ్య కోటీర మంజీర కేయూర

హారాది నానామణివ్రాతరంభోళి జాజ్వల్యమానాకృతిన్ సల్పుటల్ మీకు భాకా
మీదృగ్విధంబంచు భావించు భక్తవ్రజంబుల్ కృతార్థత్వమొందింపఁగా తా రమా
నాథ ధాత్రీసనాథాయ నా రంగనాథా నమస్తే నమస్తే నమః.

గీ. అనుచు వినుతించు హరిణలాంఛనునిఁ జూచి, చెంగటికిఁ జేరవచ్చి లక్ష్మిసహాయుఁ
డిట్లనియె నీదుతపమున కిచ్చలోన, మెచ్చితిని నీస్తవము చాల మెచ్చఁజేసె.

క. నీస్తుతిరూపం బగుభువ, నస్తుత్యము దండకము నెవరు జదివిన యా
నిస్తులపుణ్యాలక్షిత్తు స, మస్తశుభంబులును ధరణిమండలియందున్.

క. నీ వేమి నన్ను వేడిన, నా వరము నొసంగువాఁడ నడుగుమనిన నో
దేవ భవచ్ఛాసనమున, నావశి మగుమండలంబునన్ సుఖస్థితిన్.

ఉ. ఉన్నెడ దక్షుశాప మిది యూరక నాకనుభూతమయ్యె నీ
మన్నన గౌరవధీనయము మాయక మైన తుషారశీకరా
భ్యున్నతి బోధిసేయ నిఁకఁ బట్టదు త్రాణ కటాక్ష ముంచవే
నన్నుఁ బరిగ్రహించి యనినన్ గరుణావరుణాలయుం డనున్.

క. ఈపుష్కరిణీస్మరణము, పాపంబుల కెదురుచుక్క భవనాశనమై
చూపట్టు నీకు దక్షుని, శాపంబున నీవు నెంత స్నాతవుగానన్.

క. శ్రీగా వేకీపరివృత, మీకోవిలలోన నుండి యీయాకృతితో
నీకుఁ బ్రసన్నుఁడ నైతిఁ, గైకొను మారోగ్యభాగ్యకామితఫలముల్.

మ. అమలాలాస్యనివాసమండలము నీహారాంశురేఖావృతం
బమలాత్మించుక శాకలాపరతిరమ్యంబోషధీతర్పనం
బమృతప్రాయము సర్వజీవనకరం బైనట్టి నెమ్మనితో
రమణిన్ రోహిణిఁ గూడియుండుము దివారాత్రింబు లిచ్ఛారతిన్.

మ. కలవే పుష్కరిణీసమాన సరసుల్ గంగాసమానాపగల్
జలజావాసినిఁ బోలినట్టివి వధూజన్మంబులే దైవతం
బులకున్ నాదుమహత్వముం గలదె నీపుణ్యాతిరేకంబుచే
గలిగె న్నన్ను భజింపఁబొమ్ము సుఖివై కల్యాణశీలంబులున్.

క. ఇలనీరస మిది మొదలుగ, బొలుమున్ నీ పేరఁ జంద్రపుష్కరిణియనన్
జలజారి పర్వముల నీ, సలిలంబులఁ దీర్థమాడి చను మెల్ల ప్రజల్.

గీ. ఇచటఁ బ్రత్యక్షముగఁ జూతు రెవ్వ రైన, జనులు రంగస్థలంబు దర్శన మొనర్చి
కడమ నెలవుల నేఁ బరోక్షమునఁగాని, కానుపించను భక్తవర్గంబునకును.

క. పొమ్మని హరి యంతర్ధా, నమ్మున బొందుటయు నట్లు నలినారియు భా
వమ్మున బ్రమోదమందె ప్రి, యమ్మున నీలోకమునకు నరిగె మునీంద్రా.

సీ. వినుము తెల్పెద నొక్కవృత్తాంత మాచంద్రపుష్కరిణీతీర్థ పుణ్యమహిమ
యది దశయోజనాయతమయి కృతవేళఁ బొగడొందు నందునసగము త్రేత
నైయుండు నందర్ధమయ్యె ద్వాపరమున గలివేళ నందులఁగడమ నిల్చె
నపరాహ్ణమున గమలాప్తునికిరణముల్ సమయపోలికవిన సంగతులను
నాడునాటికిఁ గురుచతనంబు గాంచె, నందు నీరంబు నమృతతుల్యంబు లయ్యె
పూర్వమధురంబులై రుచిపుట్టి తేట, లై కలకలై యుగంబుగ నతిశయిల్లు.

క. కావలిగా యుండిన భూ, తావళి కలివేళయందు నంతర్ధానం
బై వరలు రాజవిజయము, లావేళ గపాయితంబులై కలగలుగున్.

క. హెచ్చిన ప్రజాక్షయంబుల, పచ్చనివర్ణములవేళ పసరువిధమునన్
గొచ్చుపడి ననావృష్టి న, ముచ్చరితమహాత్మ్యమ ద్విమోహనుం గెల్లన్.

క. యోజింపఁగ ద్వాత్రింశ, ద్యోజనవిస్తార మగుచు నుండున్ గావే
రీజలపరివృతసికతా, రాజద్వీపంబు రంగరాజాకరమై.

చ. ప్రతియుగమున్ దదర్ధపరిపాటిఁ గవేరితమంబులొప్పు జీ
ర్ణతఁ గలివేళ తేరుగడ నాశమునొందుచు గల్లహారలీ
క్షితి నది రంగవాసుఁడు నసించినపిమ్మట సర్వమంగళా
యతను సమృద్ధిబొల్పెసఁగ నాద్యపరిగ్రహ మట్టిదేకదా.

సీ. ధర్మేతరులు క్రూరకర్ములు పాషండు లాగమనిష్ఠకు లార్యనయదు
లత్యంతలోభులు కృత్యపరాయణుల్ విష్ణుదూషకులైన వైష్ణవులను
ప్రేతకూష్మాండకభేతాళికాపిశాచాఢాకినీరాక్షసవ్రజంబు
కలియుగాంతమున దుష్కథలు పాపాత్ములై విని రుద్రసేవించు వీరికెల్లఁ
గర్త పశుపతి గజముఖకాళిగొల్చి, యుండుదురు రాజసగుణాలు నుర్విబోధ
మానసులు సాత్వికులు దృఢజ్ఞానవిదులు, వైష్ణవులు లేరు నాటికి వసుధ నెచట.

గీ. రావణు హిరణ్యాక్షు హిరణ్యకశిపు, బాణు నరకాదు లతిప్రజాభర్తఁ గొలిచి
మెలఁగుకైవడిఁ దా మహాత్ములకు నట్టి, సాత్వికవినాశము కలిసంధి నోడము.

గీ. అపరము పరంబనియెనినందు నీశ, బుద్ధినిడి సత్తసత్తని బోల్పు జ్ఞాన
మనుచు నజ్ఞాని మెంచి భూజనులు జెడఁగఁ, దాను పేక్షించియుండు పద్మావిభుండు.

గీ. మోహతామసశాస్త్ర సముత్కరంబు, హరుఁడు గీలించి ధరణి జనాళిఁ జెరుప
గడగి లింగపత్రిన ర్తకుల్ గాంగఁకేతు, రంగధామంబు ధరణికి రాకమునుపు.

క. ఇందుకు నొక యితిహాసము, సందేహము లెల్లఁ దొలఁగు సంయమిజనతా
బృందారకవర తెల్పెద. డెందమున ముదంబు నివ్వటిల వినుమనుచున్.
చ. కడవఁ దీరని రాజదోషనిరతిం గావేరితీరంబునన్
విడుబట్టయ్యె భయంకరంబగు ననావృష్టిప్రదోషంబు తె
ల్లిడుముంబొంది జనాళి యట్లనుట భోగీశుండు బల్మీకచే
వడిగేల్గాదినకేపి పీచుల సద్రుక్ప్రాకీణనేత్రాళిలిన్.
సీ. ఒండొంటితో గాలి నొసరి రాజకమండి భూతిరాసులకీతిఁ బోల్చె వనము
లిట్టిఁకులిఁకి బీరెండచిన్నెటికల్ గాతంబులై తటాకములు బలసె
తాళప్రమాణభేదములైన జోడిజోడి యిసుకదిబ్బల నదులెల్ల నింకె
కాగినయట్టి మంగళములై నడి సహ్య విరహితసరణిగా విరులుగప్పె
విత్తన మొదలుకూరూరు నెపకె నేని, కృత్యములుకానె మనుజసంపలము మాని
దోషమున రాజనావృష్టిదోష మేమి, సేయనేరదు తా బ్రవేశించెనేని.
క. భూముల మృత్యువు కేళీ, భూములగతిఁ బోల్చె సహ్యభూవాహినిలో
నేమీ కొంచెపువెల్లువ, గా మూరెడు మేర నీటికాలువ నిలిచెన్.
క. ఆయాసజార మునివరు, లాయాసంబులకు నోర్చి యచ్చటి తపముల్
సేయుచునుండిరి బలసిన, యేయీతిరిగాక లోకులెల్లను గుమియై.
శా. కావేరీతటముల్ నివాసములుగా కాలంబు వో ద్రోయుచున్
దేవారాధ్యుని రంగనాయకుని భక్తిం గొల్చుచున్ దారుతే
తోద్రివం బోయినబోవనిమ్మనుచు నెందున్ ఖేదముల్ మాని యా
పోవన్ దన్మహిగాచు భూతగణముల్ భూరిప్రభావంబుగన్.
గీ. ఏముగల్గ నీయనావృష్టి దోష, మెట్లు గలిగెను కావేరి యెట్టు లింకె
సమయ మిదియని మేనుగర్భములు చించి, వానగురియించి రతులప్రవాహములుగ
ఉ. ఘోరమ నకుమాత్రిజలపూరనిరర్గళధార లుర్వికిన్
భారముగాగ ముంచి జడవెట్టిన మువ్వెలివెల్లి రీతిగా
వేరి దరుల్ వహించుకొని వెల్లువజూపగ నోడి కుండలన్
నీరెడలించినట్టికరణిన్ జలదంబులుఁ జేసెనో యనన్.
మ. ఒడలభ్రంకపనీలభూధరవరంబో నాగ కెంజాయ బల్
జడలల్లాడ మెఱుంగుకోరలు తటిత్సంగంబు నిర్మింప కృ
న్నడలంగారకణంబు లీన వివృతోగ్రవ్యాప్యగంతంబుతో
ముడిగొన్నట్టి బొమల్ నటింప నదికై మున్నాడి యాహత్యయున్.

గీ. చెంది పోఁగఁ గావేరి మిగులఁ దలఁచి, మండి కాలెడి యున్న దీ మధ్యభూమి
కాళరాత్రియనంగ నగ్గలిక నున్న, వానిఁ గని యేరు గాచు భూతవ్రజంబు.

మ. తనబాహాగ్రపరిభ్రమాయసగదాదండంబులన్ హుంకృతో
ద్ధతిఁ బోనీకుడు పోకుఁ బోకు మని పంతాలాడి వెన్నాడ తా
నతిభీతిన్ ధరణీశు పాపము గతాహంకారమై పార ద
ర్పితులై వా రరికట్టి నిల్చుటయు తా భీతిల్లి యప్పాపముల్.

ఉ. కొట్టక తాళి నాదుపలుకుల్ వినుఁ డొక్కఁడు సోమకుండు నా
రట్టడిరా జొకానొక ధరాద్విజుఁ గొంచెపు తప్పు సేయుచో
బట్టి వధించె నే నతనిపాలిఁట నిల్చిన బ్రహ్మహత్య నే
పట్టిన నుర్వి యెల్లఁ జెడపట్టుక్రమంబునఁ బాధ చేసితిన్.

ఉ. నేరముఁ జేసియుం దగిననిష్కృతి సేయఁగ నేరఁడయ్యె ధా
త్రీరమణుండు కాదనక తీర్పరులైన సమర్థులయ్యు తా
రూరక యుండి వంచుకొని రుక్కినులై తనునాటఁ గ్రోలి యి
మ్మేరఁ జరింతు బల్లిదులు మీర లదెవ్వరు నన్ను నాఁగఁగన్.

మ. అని నిర్దేశము దివ్యమైనయది యీ యబ్జారి తీర్థంబు పా
వనమైనట్టిది యీ కవేరియు జగద్వ్యాప్తన్యపాపాపహం
బని శంబన్నియు గాచు భూతగణ మల్లాడంగ గానిత్తు మే
విను బో మ్మెచ్చటికైన ప్రాణములపై నీకాస వాటిల్లినన్.

గీ. ఉన్న నిఁకఁ దాళి మనుమాట విన్నయపుడె, క్షేత్రతీర్థాపగాతి విశేషమహిమ
పాతకము రూపుచెడి మోక్షపదము నొందె, నేమనఁగవచ్చు శ్రీరంగధామ వసతి.

క. ఈ యాఖ్యానము సజ్జను, లేయెడలన్ వినినఁ జదివి రేనియు నసుముల్
పాయుం డాయుశ్శుభంబులు, సేయున్ శ్రీరంగశాయి శ్రీమంతులుగన్.

క. ఇంకొక కథ యుల్లములుక, లంకంబులు దీర్పఁగా వలంతియగు నిరా
తంక తపోధన వినుమన్న, తాం కసగోవరమహాత్మ్య మని యిట్లనియెన్.

మ. కలదావిత్యనివాసినీకుముదరాకాచంద్రుఁ డాకారన
వ్యలతాస్త్రుఁడు చిత్రసేనుఁ డన ప్రఖ్యాతుండు గంధర్వుఁడు
న్నలకాపట్టణవాసి కాంచనవిమానారూఢుఁడై ఖేచరుల్
జెలిమి న్వెంబడి పుష్పకాంతరములన్ జేదోడువాదోడుగన్.

ఉ. గీతము తాళ తుల్ తివిరి కిన్నెరలం బరికింపుచుం బద
వ్రాతము యక్షగానములు రక్తిగఁ బాడుచు గుహ్యకన్యకా

శీతలశీకరానిలముచే సిగజుట్టిన పారిజాతపు
న్నూతనపుష్పమాలికల నున్ననిరేకులు సంచరింపఁగన్.

క. గగనపదంబున రాఁగా, ధిగధిగ మను నొక్క దివ్యతేజంబున బో
లగనంబై పొడకట్టిన, బెగడి దివాకరులు జనిరి భీతిం గడలన్.

గీ. చిత్రసేనుండు మధుపానచేష్టితుండు, గాన భోగీంద్రశయన విమానతేజ
మిది యనియెఱుంగఁజాలక మదము పేర్మి, ఛాయగా దాటఁజూచియచ్ఛాయ గది

శా. ఛాయాలంఘననిర్వశక్తియయి యక్షస్వాంతవృత్తంబున
చ్ఛాయల్ రంగవిమానరక్షకులు వీక్షంజూచి తచ్ఛక్తి యి
చ్ఛాయోగంబున స్వీకరించుటయు మూర్ఛాపన్నుఁడై యుర్విపై
నేయత్నంబులు లేక దిక్కి వగతో నెత్తెత్తి యూపన్నుఁడై.

ఉ. ఏటికి నన్నడించి కడకేగె తదాప్తజనంబు లార నేఁ
డేటికి వ్యోమయానము మహీస్థలిఁ గూలి మసియ శక్తి బో
నేటికి నట్లు చేతనుడ నేనయితిం గరుణించి తోడుగా
రేటికి మీరనక్ ఖచరు లిట్లని పల్కిరి చిత్రసేను తోన్.

ఉ. ఏమొక దివ్య తేజ మది నేడ్తెఱ చండిమమైనఁ జూచి యా
సీమను నోసరిల్లి దరిఁ జేరితి మీరవతి మందబుద్ధివై
యిమ్మెయి చక్కఁజేయఁ జని యిట్టియవస్థలఁ బొందినావు ని
న్నేమనవచ్చు కర్మఫల మెవ్వరికిం దొలఁగింప శక్యమే.

గీ. పంచభూత పయోరాశి భాను చంద్ర, పర్వతాదులు సాక్షిగా నుర్విజనులు
సేయుకర్మంబు లనుభవనీయ మగుట, కీడు మే లందఱకు నొనగూడ రాదు.

క. ఈయఘమునకు న్నిష్కృతి, నేయఁగ రారాదు నీకు నేమం బనఁగా
నాయత్నము నెమ్మదిలోఁ, బాయక యొనరింపు మీవు భద్రాపేక్షన్.

గీ. అనుచు ననుచరగంధర్వు లాడుమాట, వినివిషాదంబుతో నిట్టివింత గలదె
యెన్నడు పరాభవం బెందు నెఱుఁగనట్టి, వానికిప్పాట నీదురవస్థ వచ్చె.

ఉ. ఎవ్వనిచేత నిట్టనియె నెవ్వనిశక్తి గ్రహించు నన్నన
న్నెవ్వనిగాఁదలంచెనొకొ యిప్పుడు నెయ్యెడ పాతఁ డెట్టి న
న్నెవ్వగవిన్న శోణరుచి నిర్భరలోచనవహ్నికీలలన్
గ్రొవ్వణఁగింపడే శలభకోటులుగా నిటు సేయు వారలన్.

క. ఈపక్షపాతి యెవ్వఁడ, కో పల్మరు నొక్క చోటఁగూడి మెలఁగఁ జూ
పోపగ యుందతిలో తను, దోపగబడవైచె నిట్టి దోసము గలదే.

మ. అని తా మెల్లన లేచిపోదునని యాయాసంబునం బొంది కే
లును కాలాడక ప్రాణముల్ జెదర నాలోకింపఁగాలేక మె
ల్లన యొక్కింత ముహూర్తమాత్రమున నుల్లం బూరటిల్లంగఁ బా
వనుఁ జేసెం బరమేశు శంకరు జగద్వంద్యున్ గృపాంభోనిధిన్.

సీ. వనరాశిఁ బొడమువాఁడని తలప్రువ్వతో జడలుగట్టిన గంగమడుగుతోడ
మినుకు లీనెడుకన్ను దినకరి మోముతో పూసిన మదనవిభూతితోడ
చెలఁగి రంకెలు వైచు వెలిగిబ్బమావుతో డావంక నొరపౌ మిత్రాంశతోడ
రెట్టిదాప్రుడుగాముచట్ట దువ్వలువతో చేయూపు పుణెకెల పేరుతోడ
మంటవిడిచిన మిక్కిలి కంటితోడ, సంకువన్నియ నెమ్మేని చాయతోడ
ప్రమథవర్గంబుపాలిఁటి భాగ్యరాశి, యక్షునకు మ్రోల హరుఁడు ప్రత్యక్షమయ్యె

గీ. భక్తులభుండు సంతతాపన్నరక్షు, డైకకరుణాకటాక్షావలోక్షుఁడపుడు
సంస్మరించినమాత్ర సాక్షాత్కరించి, యేల దలఁచితి వేవరంబిత్తు ననిన.

క. ఏవరమునొల్ల దేవా, దేవరకరుణాకటాక్షదృష్టి యునిచి నా
కావరముచేత వచ్చిన, యీవెరపా టుడిపి బ్రోవవే యని పలుకన్.

ఉ. ఏమిటిగొప్ప శక్తి యది యీఖచరేంద్రచరిత్రవారె నీ
వ్యోమచరైకయానమున నుండి తలంచెదగాక యంచు నా
రా మధుపానమత్తత నెఱుంగమి రంగము చేరఁబోయి యీ
బాములు నొందఁగావలసె బాపుడు వీని మనోవిచారముల్.

క. అనియెంచి వీనిఁ గొనితెం, డని ప్రమథుల కానతిచ్చి యపరిమితంబౌ
తనభూతకోటిఁ బనిచిన, వనములు గ్రోలంగ రంగవాసముఁ జేరన్.

మ. ఘనులై పుష్కరిణీకవేరిజలపై కుంభాండకుండోదర
ప్రముఖుల్ సంవిన్నృతాశ్యగర్తలగుచున్ బారల్ వెసం జూచి దా
హముదీరన్ జఠరాగ్ని యారనివిగా నంభోనిధుల్ జాలునే
తమకంచుం దమకించుచుం గళగళధ్వానం బనూనంబుగన్.

ఉ. గ్రోలఁగఁ జూచి బిట్టలిగి కొట్టుడు పట్టుడు కట్టుడంచు న
వ్వేలము భూతకోటిఁగని వేగమె భీమగదాసిపాణులై
యాలముగాఁగ మోదుటయు నాలము సేయఁగ నీరుగ్రోలకా
కాలుబలంబు వారుటయుఁ గాంచి కుమారుఁడు దర్పమేర్పడన్.

ఉ. శక్తులు భూతవర్గము పిశాచగణంబును బ్రహ్మరాక్షసుల్
భక్తులు భృంగి నంది గణపాలకముఖ్యులు మున్నుమున్నుగా

శక్తులు భిండివాలములు శస్త్రములు న్నిగుడించి భీముఁడో
శ్శక్తులబారి కొంతవడి శక్తులు మేయని వీఁగి పోయినన్.

క. పోవక కుమారుఁ డప్పుడు, లావును జేవయును నగ్గలంబుగ శ్రీరం
గావరణ రత్నకావళి, యావళికావలయుమాన్తు నని హాళిహాళికన్.

గీ. చేతనైనట్టి తా నని చేసి యలసి, చిత్రసేనుని బడనేసి జెదరి పఱచె
నజ్జవేసుకు తనవారి ననునయించి, పోయెఁ గనుపించుకొనక శంభుఁడును మరలి.

క. ఇంతయును జిత్రసేనుని, చెంతన్ గంధర్వవరులు చెప్పిన నింద్రుం
డెంతపని వచ్చెనోయని, చింతామణిపీఠి డిగ్గి చిడిముడితోఁడన్.

సీ. ఐరావతము తెమ్మటని యమరేంద్రుండు నదిని బొట్టేడిపై నవ్యవహుఁడు
లాయంబులోని లులాయంబుతే కాలు డెక్కుఁడు నరునిపై రక్కసుండు
కైజాయమర్చు వక్త్రంబుపై వరుణుండు మృగములకై చేసి మృగవహుండు
హరినిబల్లించి కిన్నరసార్వభౌముండు మిన్నంది నందినమీఁద హరుఁడు
దివ్యరథములు భాస్కరాదిగ్రహంబు, లమరగంధర్వయక్షవిద్యాధరాదు
లాత్మసద్మములను తూర్యములు మొరయ, సంగరమొనర్పఁ దిరిగె శ్రీరంగమునకు

శా. బారల్ దీరఁగ దేవతాగణము పైపై ముప్పదిన్మూఁడుగో
ట్లారూఢస్థిరశౌర్యదర్పములు డాయన్ రా విలోకించి యా
నారంభంబున శౌర్యశాలి కుముదాఖ్యున్ మీరు నారక్షుఁడ
ధ్ధీరావాసమహాగ్రభూతములు భక్తిం గొల్వఁ బార్శ్వంబులన్.

గీ. అంకమున కేగు నావిష్ణు కింకరులకు, నమరకోటికి నైనయాహవముఁ జూచి
రామరావణకృతసమరంబు దీని, వంటి దనజాలదని నభోవాణి పలికె.

మ. తెరలెం దేరులు కూలె భద్రగజముల్ ద్రెళ్ళెం దురంగంబు లా
ప్పరియన్ సైన్యము లట్టహాడె రణభూతానందనాట్యంబు లం
ర్వరవిందెన్ బ్రవహించె రక్తనదు లభ్రస్యందనాదిత్య భీ
కర శస్త్రాస్త్రపరంపరాహతిని రంగక్షోణి రక్షావళిన్.

ఉ. ఆతరి విష్ణుకింకరసహస్రముతో కుముదుండు దేవతా
వ్రాతముదాఁకి సాయకపరంపరలన్ దిగధీశముఖ్యులన్
చేతులు తీటదీర ననిఁ జేసిన పింఛమపాంగి పొత్తినన్
భీతిలి లంకకాదివిజబృందముతో తన మానసుల్ మొనన్.

క. తమతమ మాయాబలములు, సమకట్టుగ కట్టు కుముదసైన్యము మీఁదన్
సమకాలంబులు బోరిరి, యమరులకు నసాధ్యమైన యగ్రము గలదే.

సీ. కురియించి ఘోరమౌ వరపుష్కలావర్తజలధరంబులు రాలు శతముఖుండు
విసరె సప్తస్కంధ లసమానయుగపత్ప్రసారితజంఘాసమీరణములు
కాసె గండపుకొండ లీనున ద్వాదశచండమార్తాండుల మండలములు
దహియించె త్రిభువనగ్రసనాయాసపటుతిగ్మహేతిసంతతులు వహ్నిత్రయంబు
ముంచె మంచుల మిన్నుల ముంచు వేల్పు, కవిసె వికృతాకృతులను రాక్షసచయంబు
తత్తదధికారదేవతాయత్త మహిమ, సరకుగొనరైరి విష్ణుకింకరులు జూచి.

మ. పటుజిహ్వాగ్రలతాగ్ని ఘోరవిషసర్పంబుల్ పయిన్ రాగ ను
త్కటకాలాభ్రములెల్ల గప్పుకొన గృధ్రశ్యేనఘూకాది సం
కటముల్ పైకొని వృశ్చికాదులొదువన్ గల్గోద్ధతిం జూచుచున్
డు......కలంగడయ్యె నొకరుండున్ విష్ణుభక్తాళితోన్.

క. కుముదుం డప్పుడు దివిజుల, దమితమశక్తులను బోరె తమతో మాయా
సముదయముఁ జూపఁ బ్రీతిగా, సమకట్టెన్ మాయాదివిజశక్తులు మాయన్.

ఉ. ఆతతమైన వైష్ణవమహాంశుగఘోరసమీరపాతని
ర్ధూతములై సనీరదము ఖదుర్జయమాయ లడంగి గాఢమం
బైతగు క్రోధపావకశిఖావళి ఖేచరమాయ లన్నియుం
బాతకకేలియత్నముల భంగి నశించె నిమేషమాత్రలోన్.

చ. అదిగని యింద్రుఁ డాగ్రహసమాకులితాత్మకుఁడై జగత్త్రయం
బదరఁగఁ జేసి వజ్రము రయంబున ద్రిప్పి దిశల్ గలంగ బె
ట్టిదముగ వైచినంతనె వడిం గులిశం బరుదేర జేతన
వ్వేలయు మొగంబునం గుముదు డుద్ధతిఁ బట్టె కరాంచలంబునన్.

క. పట్టిన నాహాకారం, బుట్టె దిశావీథులందు నొక్కొక త్వణమై
గట్టులరెక్కలు మును తెగ, గొట్టెడు జగజెట్టియొలుఁగు కుంఠితమయ్యెన్.

క. కుముదుని హుంకారంబున, నమరేంద్రుఁడు మున్నుగాగ నాదిత్యులకున్
సమసె నిజశక్తు లప్పుడు, భ్రమసెన్ సురసైన్యమెల్ల బవరము దీరన్.

సీ. ప్రాణభయమున నొకఁడు పట్టు తొఱఁగ, నొకఁడు వారక దిక్కున కొకఁడుగాక
బరవ నింద్రుఁడు పద్మజుపాలి కరిగి, యతనియడుగుల కప్పు డానతి యొనర్చె.

క. దండమిడి లెమ్ము లెమ్మా, ఖండల నీవచ్చినట్టి కత మెట్టిదె యే
దుండగము లేక నాక ము, ఖండితమహిమానుభూతి కరమొప్పుఁ గదా.

సీ. విన్ననైయున్న దిపుడేల విబుధనాథ, నీదువదనంబు కైదువ లేదు, చేత
కిటుకు లెందైన బుట్టిన ఘటులు వోచె, కలుగఁగా కేమి వివరించి పలుకుమనిన.

శా. అయ్యా నాచెలి చిత్రసేనుఁ డనువాఁ డాకాశమార్గంబునన్
నీయాస్థానికి వచ్చుచోఁ దెరవులో నిష్క్రగణం బేలకో
చేయిం గాలుఁ గదల్పలేకిటులు మూర్ఛిల్లం దదీయారికే
నెయ్యుండౌట హితార్థినై చనితి వానిం దేవదేవాళితోన్.

ఉ. పోయిన నెవ్వరో ధరణి భూతగణంబులు కయ్యమిచ్చినన్
మా యనురాలి నొక్కఁడును మార్పడఁజాలక వెన్కఁ దీసిరే
నాయెడఁ జేతివజ్రము రయంబున బంపిన నెవ్వఁడో యొకం
డాయతశక్తిఁ బట్టుకొనినం దటిదీర మదీయశౌర్యముల్.

గీ. అనిన నమ్మాటలో కుముదానుచరుఁడు, ధాతకును గేలుమొగిచియే ధరణినుంచి
వచ్చినాఁడను నాస్వామి వజ్రిహేతి, మానవశంబున నొసఁగి రమ్మయటంచు.

క కుముదుని నేగులవాఁడని, కమలాసనవచ్చె నిందు రిక్కైదువ భాండా
గమునం బిరిలఘు చేయిం, పుము సెలవా నాకు మరలి పుడమిం బోవన్.

క. అని చారుఁ డేగుటయును నిం, దురిని గనుఁగొని పొమ్ము నీశ్వరునిపుణ్యము సే
సినకతన మగుడవచ్చెం, గననిది సింగంబు వాతికండ తెఱంగై.

శా, శృంగారోపవనాదిశోభనము లక్ష్మీనిత్యవాసంబు శ్రీ
రంగక్షేత్రము సహ్యజాంతరమహారమ్యప్రదేశంబునన్
రంగద్వైభవమొప్ప నుండునటె యారాజ్యంబుపై నల్గి యా
భంగి న్వచ్చుట క్రిమ్మరం బొడమటల్ భాగ్యాతిరేకంబునన్.

సీ. వెఱ్ఱివాఁడవుగాక వివేకివైన, రంగధామంబు నీవు చేరంగఁజనునె
చాలు మనవంటివార మాస్వామియాజ్ఞ, మీరువారల నొకని నిమిత్తముగను.

క. శశస్త్రము నాయస్త్రము, పాశుపతం బపగదివ్య బాణంబులు రం
గేశుని సేవకులందుఁ బ్రి, వేశించునె నాకమునకు విచ్చేయుఁ డనన్.

మ. కడకన్ సిగ్గున నోపరిల్లి హితులం గంధర్వులం బిల్చి తా
నడిగింపం జెవిచెంతకుం జని త్రిలోకాధీశు రంగస్థలిం
బడియున్నాఁడటె చిత్రసేనుఁ డతనిన్ బాలించి రక్షింపుమీ
యుడుకుం దీర్చునుపాయ మెట్టిదమొ మీ రీక్షింపు డుల్లంబునన్.

క. రంగవిమానచ్ఛాయా, సంగతినిన్ వాలె తదనుచర శిక్షితుఁడై
సంగతి నేఁడుచు నేము దో, రంగి చనినకతన బ్రాణలాభము కలిగెన్.

క. ఇందునకై గిరికన్యా, మందిరుఁడు వహించుకొని పరిమాదము నొందెన్
ముందెఱుఁగక తాఁ బోయి పు, రందరుఁడును కత్తియిచ్చి రాఁగా వలసెన్.

క. కలతెలుఁగు సమ్ముఖంబున, తెలిపితి మును నంతలోన దిప్రరారియును న
జ్జలజాసను సముఖంబున, నిలిచి తదన్యంబు పలుకనేరక యుండెన్.

క. ఆదటి నీక్షించి శతా, నందుఁడు మీకేల యిట్లనఁగఁ గర్మఫలం
బందక యెంతటివారల, కుం దరమే చిత్రసేన గుణఘోషంబే.

గీ. అందఱును నీశ్వరాధీను లైనవార, మతని యాజ్ఞ దుగాఁపదంబుకుట తాన
కర్మవశ్యులు యందుండి కర్మఫలము, లనుభవింపఁగఁ జేయు సర్వాత్ముఁ డగుచు.

గీ. ఇలకుఁ బతిలేమి వర్ణసంకులత నొంది, చెడుట నట్టులు నొందు నీశ్వరులు లేని
యెడ సకలలోకములునశ్వరము లౌందు, కర్త శ్రీరంగభర్త యొకఁడు సుమ్ము.

క. ఆయీశు దివ్యతేజము, ఛాయారూపమున నుండు సత్యంబని యా
మ్నాయంబు లెపుడు మొఱలిడ, నీయర్థ మెఱుంగకున్న నిటుగావలసెన్.

గీ. నిగమశృంగంబు రంగంబు గగనవీధి, నేగుచో ఛాయ యాదమై యాగి యున్న
మత్తుఁడై దాటఁబోయి యమృత్య..., పడియె కొల్చిన వాడేల చెడక యుండు.

క. దివ్యచ్ఛాయామర్దిత, నవ్యోమచరుఁ బునీతుఁ డగుచందము నా
దివ్యాధు లుడిపి బోవును, భవ్యాత్మక యనుఁడు కమలభవుఁ డిట్లనియెన్.

గీ. అనఘ శ్రీపతిమూర్తు లయ్యవనిమీఁద, తానె మొలచిన దివ్యావతార మండ్రు
సిద్ధుఁడు ప్రతిష్ఠఁ జేసిన సిద్ధమయ్యె, జనులు నిల్పినయవి పౌరుషంబు లండ్రు.

గీ. సరణి సరిసన్నిధానమై సమ్యములను, ...
... ..., నేయ కైంకర్యము ఖసమారిత ఫలంబు.

క. ఇనాపగములందు నయ్యా, వహిగా నందుంచు జేయుచారల యాసుముల్
విహితగతి ననుభవంబగు, నహాసంచాయ లుభయలుభమైన రిల్లున్.

క. ఛాయా నిజఛాయా యుప, ఛాయయు నన నుభయమై......
ఛాయల నవియె జనావళి, యీయక్షయకాలమునకు నగు విషమంబుల్.

క. తలిదండ్రులు గురువులు నీ, డలు దాటరాదు కలువడంబులు శయనం
బులు నాననంబు లట్లన, తలఁపక కడనుండు టదియె ధర్మం బెందున్.

గీ. అది యెఱింగియు మెలఁగిన హానిలేదు, వీని నెఱుఁగక నడచినవాని కొందు
నిష్కృతియు లేదు పెద్దలు నీరజాక్షు, వాసములుగాఁగ నిరె సాధువర్తనములు.

గీ. పాదహీనుండు కుంటియు పంగు డెత్తి, యెఱుఁగములుఁ జేసి పట్టిన దురితమతులు
దివ్యభవనంబులను గురుద్విజుల నెదుర, నణకువ ప్రదక్షిణంబుగా నడుగవలయు.

క. అట్టి ప్రదక్షిణములలో, మెట్టిరి నీశంకలెల్ల మెయికొను నేనిన్
జుట్టతదధీచిఛాయలు, నట్టి చరింపుఁడని శ్రుతులు బలుకుచు నుండన్.

శా. ఛాయాధారుణి మూఁడుభాగములుగాఁ జర్చించి వాఁ డానిమం
దాయాసున్ భజియించువాఁడగుచు నేయంబోలుగా కూరకే
నేయంజెల్లను స్వప్రయోజనములన్ శ్రీవిష్ణుసంకీర్తనల్
సేయన్ గేరడమాడినన్ జెవిటియై జీవించు భూమండలిన్.

సీ. దేవాలయముఁ జూచి తావేగ మ్రొక్కని యట్టినాస్తికుఁడు జాత్యంధుఁ డగును
హరిదివ్యభజనంబునకుఁ బ్రదక్షిణముగా జనకున్న బుణ్యాయుః జబ్బువదలు
నాద్వారమున నమరావాసములు జేరువారలు దుర్మార్గవర్తులైరి
హరిని సంస్తుతిలేక యాత్మస్తుతులు నేయు నల్పుఁడు మూఁగవాఁడై జనించు
దివ్యసిద్ధమనుష్య ప్రతిష్ఠ లందు, దివ్యమర్త్యంబు నిగమకీర్తితచరిత్ర
మవ్యయము సర్వకారణ మచ్యుతంబు, రంగధామంబు లోకైక మంగళంబు.

ఉ. ఘోరతపంబుచేసి గయికొంటిని రంగవిమాన మేను త
ద్ద్వారమునన్ మనుప్రభుఁడు ధాత్రికిఁ దెచ్చె నతం డొసంగి తా
గూరిమిపట్టె సల్పెనర గొన్నిదినంబులకున్ విభీషణుం
జేరఁగఁ బిల్చి రాఘవుఁడు చేతికి నిచ్చెను రంగధామమున్.

క. ఆయన పూజార్థంబుగ, శ్రీయుతుఁ డగురంగశాయిఁ జేర్చెను గావే
ర్యాయతపులినంబున త, చ్ఛాయాలంసునము వీఁడు జనునే నేఁడున్.

ఆ. వె. యుక్తమై యనంతశక్తియు క్తావ్యయం, వ్యక్తరంగరాజ పరవిమాన
ధామమైననీడ దాట తత్కింకర, భూతకోటి యేల బోవనిచ్చు.

క. వారలతోటి విరోధము, కారడవుల నహ్ని జెలికైనడి గాదే
మీరెఱుఁగక పగవడసితి, రారంగము దేరిచూడ నగునే మునకున్.

క. అనవిని యెటులైనను మీ, మనమున గంధర్వుఁ బ్రోచుమార్గము నాకున్
మనవి యిది చూడు మనవుఁడు, వనజాజనుఁ డిట్టులనియె వాసవుతోడన్.

ఉ. రంగవిమాన దర్శనము రంగనివాసు సమర్చనంబు శ్రీ
రంగనివాస పావనసరస్సలిలాద్యుతి సహ్యకన్యకా
మంగళతీర్థసేవత సమగ్రతగల్గ దదన్యనిష్కృతిన్
వెంగలులై చరింపుదురె వేఁజను మిట్టి కొనర్పఁ జేయఁగన్.

క. అని కొలువుదీర శంకరుఁ, డును జనియెన్ దివిజనాథుఁడు శ్రీరంగం
బునకు డిగి చిత్రసేనున, కొనరంగా నిహితంబు నుపదేశించెన్.

క. అతఁ డట్లుచేసి రంగా, యతనస్మరణమున లేచి యవయవముల నూ
ర్జితపూర్వశక్తిఁ గైకొని, శతముఖునిం బిలిచి తాఁ బ్రసన్నాత్మకుఁడై.

శా. శ్రీమద్రంగవిమాన దర్శనశుభశ్రీ బొంది సాత్రిత్రస్థలా
రామంబుం గనుఁగొంచు నచ్చునెడ నగ్రిక్షోణి కారుణ్యని
స్సీమన్ నిర్జితకాము కాశ్యపమునిన్ సేవించి యేమాని సా
లోనీనాయన పాపశతప్సనము వాలోకించి రక్షింపవే.

సీ. మానిందఁప్రియజను లేమగ కేమిచేతురు పలుకంగ తగునెద్ది తెలివియెద్ది
జేరఁ జొచ్చెద్ది యేమేరవాఁ డీశ్వరుం డెయ్యది విడుతు రహింసనుతులు
బ్రహ్మ మెచ్చుటనుండు బగమం బనఁగనెద్ది యేరికిఁ గనిపించు నెద్ది యొసఁగు
విజ్ఞాన మన నెద్ది యజ్ఞాన మెట్టిది సత్య మేదూఫు నసత్య మెద్ది
ఇన్నియును వరుస నానతియిచ్చి నన్ను, బ్రోవు మొకయాత్తఁగాచిన పుణ్యమునకు
యశ్వమేధసహస్రంబు లైన దొరయ, ననిన గంధర్వుఁ జూచి కాశ్యపుఁడు పలికె.

సీ. సేయునాగగనిశ్చితమైన ధర్మంబు హరిని జేకొనుట సత్యమును బలుకు
హరిచరణాబ్జంబు లందఁజేరుట బ్రోచి రక్షించు నాఁడు నారాయణుండు
పరుషవాక్యములు దబ్బరయును విడుచుట యెల్ల రోసినవాఁడు బ్రాహ్మణుండు
సౌఖ్యంబు పరమంబు జ్ఞానాధికులు గన్ దరించు మోక్షము దీని నెఱుఁగ నదియు
జ్ఞానమగు తెల్వి లేని యజ్ఞానమయ్యె, నిలుచు నయ్యది యసత్తు బ్రాంతి యుండు
నట్టిది యసత్తు బరికింపు మనినఁ జూచి, ఖచరుఁ డిట్లను మతియు నకాశ్యపునకు.

ఉ. ఎందుల నందులందుఁ గలఁడీశ్వరుఁ డంటిరి యట్టివాఁడ దీ
నెందును జూచి కాన మిదియేమియు నన్ విని సూక్ష్మదృష్టిచేఁ
గందురుగాక చూపులను కందురె జూచుచునుండి కానరే
మందురు మందుకై వడిగ దాకొను జీకటి యల్లవారికిన్.

గీ. ఎన్నఁడు దురాన్నములు మాని యింతులందు, కామకుఁడు గాక పరిశుద్ధగాత్రుఁడైన
హృదయసిద్ధిని గల్గు నభ్యుదయ మొందు, దాన విజ్ఞానమువుడు శ్రీజాని గాంచు.

క. నాయందు నందఱందును, నీయందును గలదు మనసు నిలుపలేనిచో
నీయర్థమైన నెఱుఁగనె, యీయుత్తములు ముఖవిలాపహితవు లరయఁగన్.

క. అంతఃకరణపమేత్రా, కాంతాళీకనమె దృష్టిఁగని తెలియుము ని
శ్చింతుఁడవై పరిశుద్ధ, స్వాంతంబున జూడ విష్ణుసాన్నిధ్యముగన్.

మ. ఇదియే రాజగజాళిమాటలు కృపాహీరాకనీరాకరం
బదుగో రంగము సహ్యకన్యక యిదే యశ్వాదితీర్థ మ
ల్లదె సేవింపుము తీర్థమాడుము పిపాసాత్రి న్నివారింపు నీ
కొదవున్ సర్వశుభంబులుఁ నృతనుము పా ముక్తిద్వంద్వనాంతంబుకున్.

క. అని దీనిం గనుఁగొంటిఁ, వినఁగంటిఁ మంచితోవ విజ్ఞానకళా
జనకము లగునీశ్లోకములు, లని మానికి మొక్కి యతని యనుమతి బడసెన్.
శా. కావేరీనదిఁ గ్రుంకి పుష్కరిణిలోఁ గర్మావళిం దీర్చి రం
గావాసుం బరవాసుదేవుని స్వయంవ్యక్తస్వరూపుఁ రమా
దేవీవల్లభు శేషశాయిఁ గని భక్తిఁ మొక్కి కీర్తించి య
ద్దేవారాధ్యుని సన్నిధిఁ ఖచరు లాంచెత్తుల్ తను న్మెచ్చఁగన్.
ఉ. మేళము ఘుమ్మనఁ శ్రుతిసమేతమునఁ జతగూర్చి సుద్దెలఁ
దాళము లోవజంబులును దండెలు చాగులు నొక్కమ్రోఁతగా
నాళతజేసి దృష్టిపరిహారతక్కై మును తుంబురుండు తా
గౌళవరాళి నాటలను గాయనరూఢికి వాటిచూపినన్.
క. గాంధర్వవేళ సంగతి, గంధర్వవరుండు వీణఁ గైకొని దివిష
ద్గంధేభగామినీమణి సంధించిన మసకతిత్తి జతరాణింపన్.
సీ. ఒకరాగమునకన్న నొకరాగ మందమై లయకారులను సిగ్గుపఱచుచుండ
ఒకస్థానమునకన్న నొకస్థాన మొరపులు చెవనల్లి వీనులవిందు సేయ
నొకగీతమునకన్న నొకగీతి మతిచిత్రరచనల విమతిశల్ రంగుమీఱ
నొకరాయమునకన్న నొకరాయము విశుద్ధభరతవేత్తల కుదాహరణములుగ
నొక్కతాళంబుమీరఁగ నొక్కతాళ, మొకప్రబంధంబునకుమించు నొకప్రబం
మొక్కసామావళికిమీర నొక్కటిగాఁగ, వీణెవాయించు నొకవేల్పు జాణ యపుడ
క. ఆవీణె నొకనిచేతికి, నావల యందిచ్చి దండి యొందుకు పాడెఁ
రావణ శంకర నారద, పావనముఖ్యులకు నోజి బంతి యనంగన్.
క. ఘను దేశి శుద్ధవైఖరి, వినుపించిన చిత్రసేను వీణానాదం
బున మూర్ఛనలమునింగిన, జనుల నచేతనులగా నిజంబున బాడెన్.
సీ. ఘనవిధంబునబాడ గారూఢస్తంభంబు లొగరుఁజాయల క్రొత్తజిగురు లొత్త
తంతుమార్గంబున దళుకొత్త బాడిన మణిపుత్రికలకు జెమ్మటలు బొడమ
దేశవైఖరిఁ బాడునో శిరోమాలిక లెత్తి జయ్యన భోగి యొత్తిగిలఁగ
తగహిరంగములు వింతగ బాణకాంచనకలశాంబుపూరముల్ కరడుగట్ట
పదముబాడెడుచో రూపవదము వాడు, చోటనాళ్వారులకుచొక్కు జూపఁబడియె
మాపు నెమ్మోముబయకాథు మధురగాన, రీతి రంగేశుఁ బాడ సంగీత సరణి.
క. రంగముఖమంటపంబున, బంగారపు బొమ్మలన సుపర్వవధూటీ
శృంగారరస నిధానము, లంగంబులు తళుక్కుతళుక్క మని రాణింపన్.

క. వేషములకు నాళ్యములకు, భాషలకు నుదంతరుచితపరికర నానా
భూషణములకును దుర్గా, న్వేషణుఁడై కొల్చియుండు విద్యాధరుఁడున్.

మ. ఏకతాళంబున వీరమద్దెలరవం బేకంబుగా నట్టు దాల్
ధికతోంతోం త్తకఝుంఝుం కిణతాంధిత్తాం గిణాంధికం
ధికతత్తైయ్యదిధిక్కుధిక్కుధికతాధిత్తాం తాళంబులన్
కకుబంతంబులు మారుబల్కఁగొన గోల్లక్యాండము న్నాడఁగన్.

ఉ. దేశిని గుంభరట్టణము దివ్యకళాసియు గోలచారికై
లాసకిపేరిణీవిధము లాగులు జక్కిణిచిందుకోల్వణుల్
జానలుకోపుఁ జూపులును బాట పదాభినయంబులేకయున్
వాసికమీర నాట్యకలనం బ్రకటించెను హావభావముల్.

క. పాడిన కైవడిఁ బాడుచు, నాడిన యటు లాడుచుండు నలకంగముతో
క్రీడామృగశాకీపిక, నీడజముఖ తిర్యగాత్మనిచయం బెల్లన్.

మ. కవితాగారణి యక్షగానరచనల్ గంధర్వ గాంధర్వమై
మానలింపన్ గనకప్రసూనముల కుత్సాహోదసంపర్కమై
మిపుల న్మెచ్చఁగఁ జేసె ఖేచరుల భూమిన్ సత్కళావంతులన్
భువనంబెల్లను ముంచె నద్భుతరసాంభోరాశి నుల్లాసియై.

మ. ఘటబాణస్తుతులనాసుచిత్రమనుకప్రాశంబు కాపద్యముల్
నటనప్రాయజటాటవీగ్రహిళవల్గ న్న్యోమకల్లోలినీ
పటువీచీరథసార్భటిం బొగడ నాపన్నప్రసన్నుండనై
కటికానంతళయానుఁడై యలరి రంగస్వామి గంధర్వతోన్.

గీ. మెచ్చితిని జితప్రసేన నీయిచ్చగోరు, వరము లివియెంత నాదువితరణమునకు
నీదు విద్యలకును వేడనేర వీవు, కొమ్ము సాహాస్యపదవి నాసామ్యు నీవు.

క. ఎచ్చటికి వలయుచోటికి, నచ్చుచుఁ బోవుచు విమానవర్యంబులపై
నచ్చరలఁగూడి మెలఁగుచు, విచ్చలవిడి భోగభాగ్యవిభవోన్నతులన్.

క. పొమ్మని పనిచిన శిరం, గమ్మనకుఁ బ్రదక్షిణంబుగావచ్చి ప్రణా
మమ్మొనరిచి యింద్రనిభము, ఖమ్మునకుం జనియె దివిజకాంతలు గొలువన్.

క. ప్రఖ్యాతము గంధర్వో, పాఖ్యానము విన్నవార లట్లనె మహిపై
సౌఖ్యములఁ బొదలి యింద్రుని, సఖ్యమువాటింతు రెల్లజాతుల వారున్.

శా. కంఠేకాలజటావిటంకవిలుఠద్గంగాజనుఃకారణో
త్కంఠాణాత్మగపాదపద్మనఖరుత్పక్షేందుసాంద్రప్రభా

కుంభీభూతనతోఘశార్వరమరుత్కోటీరహిందోళినీ
తత్పుంఖాబిందురశింధురాడ్దుహితృముగ్ధస్నిగ్ధచింతామణీ.

క. కోమల సజలపయోధర
శ్యామలవక్షాంతరాళ శంపాలతికా
శ్రీమహిత వినూతన కమ
లామహిళవిలాస నాతి లాలిత హృదయా.

మాలిని. జగదవన విహారీ సర్వలోకోపకారీ
నిగమభువనచారీ నిర్మలాకార దారీ
సగుణమయవిదారీ సర్వధర్మానువాదీ
ఖగవరహయసాదీ కంధికన్యా వినోదీ.

గద్య

ఇది శ్రీవేంకటేశ్వర వరప్రసాదాసాదిత చాటుధారానిరాఘాట సరస చతుర్విధ
కవిత్వరచనాచమత్కార సకల విద్వజ్జనాధార కట్ట హరిదాసరాజగర్భశుక్తి
చంద్ర వరదరాజేంద్రప్రణీతంబైన గారుడపురాణశతాధ్యాయి
శ్రీరంగమాహాత్మ్యంబను మహాప్రబంధంబునందు

చతుర్థాశ్వాసము.

శ్రీరస్తు.

శ్రీరంగమాహాత్మ్యము.

పంచమాశ్వాసము.

—:-(o)-:—

శ్రీరమణీ ధరణీ నీ
ళారమణీ యాంగరాగ లలితాలేపా
చారునితాంతలసత్కర
హారి విభాతరణి వేంకటాహార్యమణీ.

వ. అవధరింపు మిట్లు నాగదంతమహామునికి వ్యాసు లానతిచ్చిన తెఱంగు సూతుండు శౌనకాదుల నుద్దేశించి.

సీ. అనఘ ద్వైపాయన వినవేడినవి యెల్ల వింటిని నీచే సవిస్తరముగ
నిగమంబులుఁ బురాణనికరంబు లధ్యాత్మసారంబులు విశేషశాస్త్రములును
నీచేత నైనవి నిగమశాస్త్రార్థముల్ వేరు నీమాటలు వేరు గావు
రంగధామమున తీర్థము లెన్ని యందుల మహిమ యెట్టిది విన మనసు వొడమె
నానతిండన నాగదంతాదులకును, బాదరాయణుఁ డెఱిఁగించుభంగి మీకు
దెలిపెద నటంచు శౌనకుఁ దేరి చూచి, యాదరంబున సూతుఁ డిట్లనుచుఁ బలికె.

క. తీర్థంబు లాదుగల వవి, సార్థఫలప్రదము లనఘు లగువారలకీ
యర్థము ధర్మాదిమ బుధ, పార్థము లొనగూర్చు నెట్టులన వివరింతున్.

శా. భారద్వాజమహామునీంద్రుఁడు తపఃప్రారంభియై శిష్యులా
త్మారాముల్ తనవెంట రా నతులపుణ్యంబైన కావేరికా
తీరారామ రసాలపూగపనసానేకద్రుమవ్రాతముల్
పారం గన్నులవిందు సేయఁగ యదృచ్ఛామార్గసంచారుఁడై.

సీ. కల్లోలలహరికాలోద్ధూతనిర్భిన్నశాతవిషాణాగ్రసామజాళి
ఘనశైలశాఖి శ్రీవనజనూపుర రణాభ్రమదవిభ్రమ రణద్భ్రమరకులము
[illegible] ఘనత్వాంత సంతతాధ్వరహవ్యవహవధూవర్ధితవార్ధరంబు
[illegible] నిగమపరాయణ జపనూను సచ్ఛాత్రికరహారి శ్చందనంబు
[illegible] కలశవిలంఘ్యమా నాగ్రభాగ, సరణి విస్తారితార్ద్రి కాషాయవసన
[illegible] వాచలము సహ్యకన్యకాత, టంబు పుణ్యాశ్రమములఁ జిత్తంబు బొదల.

[illegible] మోముచుఁ జంద్రపుష్కరిణిఁ జూచి తదీయవిటంకసీమలన్
[illegible] ప్లుత చరిష్ణు కపోత శుకీ కల స్వన
శ్రీనాలికలన్ బలుగుచిక్కములై యలరింప మెచ్చుచున్
[illegible] నాకృతి నమేయుని రంగనివాసుఁ గొల్వఁగన్.

తే. చేరి సకలసమృద్ధిదాయి లక్ష్మివిధాయి, నజహరధ్యేయి జలధికన్యాముఖాయి
[illegible] శ్రీనివాసావిధేయి, శేషశాయిని గాంచి పూజించి పొగడి.

క. కోవిల వెలువడి తనదురు, పావన కరుణాసముద్రుఁ బరతత్త్వనిధిన్
శ్రీజ్ఞానవిలాసుని, ధీవరు వాల్మీకిముని నదీతీరమునన్.

[illegible] చేసి తదాశ్రమాంతరమునిస్తోమంబు నీక్షించి యే
[illegible] జూచితిఁగాన మద్గురువరున్ సత్యాత్మ ప్రాచేతసున్
శ్రీ[illegible]జితాంతరంగరిపుఁ గూర్మిం జూపుఁడ న్నంబరి
వా[illegible]దిత్యులు వామలూరుతనయా వాసంబు సూచించినన్.

క. తా[illegible] కొంతదవ్వున, కావేరీతీర మాని కాంతారంబున్
శ్రీ[illegible]బులు, భావుక పావన కిశోర పరివారంబున్.

సీ. [illegible] చెంతనే చేటి బాలింతకుఁ బురుడోయు సోకోర్చ్చ పులిమిటూరి
[illegible] చెఱకుల చిలువబాలకు లావు బర్హ మొండకు బూటుబట్ట చేకి
[illegible] మోరాలి నొవ్వులబిట్టకుట్ల కేమరకాచు చూపిల్లి మంత్రసాని
[illegible] కొండమూతి వారింప గోకు సింగము వాడిగోరుకొనల
[illegible] యమకు సంపెంగతేనె ముగ్గు, బోసి పోషించుఁ జీకటి పులుఁగు లేమి
[illegible] లేక నాసంయమీంద్రు, మహిమనయ్యాశ్రమము గుజ్జూచ్చెమానివరుఁడు

క. శ్రీ[illegible]యణ వరి, తామృతసంభూతి వార్ధి యగువాల్మీకిన్
[illegible] రామాయణ, రామసాక్షాత్ పరావతారుం గనిమెన్.

[illegible] హృత్పద్మమున నమస్కరమతని, పాదపద్మంబున కొనర్ప నాదరించి
[illegible] మొయ్యాలటనుండి రాక, యెచ్చటెచ్చటి కేఁగితి విన్ని నాకు.

గీ. పలుకుమన పుట్టఁబుట్టు తాపసినిఁ జూచి, తీర్థములు జూచువేడ్కఁ ధాత్రిని జరించి
మీరలున్నారు కావేరి తీరములను, ననుచుఁ గొందఱు మునులు తెల్పిన కతమున.

క. వచ్చితిమి వేఁడ మునివరు, లిచ్చటనేఁ డనెడువారు నెచ్చటనుండో
వచ్చినవారుఁ జూచితి, మిచ్చట ననువారు నగుచు నందఱుఁ బలుకన్.

క. విని వచ్చి మిమ్ముఁ గంటిన్, జననంబుఁ గృతార్థమయ్యె సఫలం బయ్యెన్
దినతతి మాచార్యోత్తమ, మనమున నానందవార్ధి మునుఁగ నైతిన్.

క. ఇచ్చటి శశిపుష్కరిణియు, యిచ్చటి రంగేశుసేవ నిచ్చటి నదియున్
వచ్చి కనుంగొను సుకృతము, వచ్చి మిముం జూపె భాగ్యవశమున నాకున్.

గీ. ఎన్ని తీర్థంబు లిచ్చోట నున్నవందు, నాశ్రయించి కృతార్థులైనట్టివార
లెవ్వ రానతియిం డన్న నిట్టులనియె, నాభరద్వాజమౌనికి నాదిమునివి.

క. ఏనాఁడు విభీషణుండను, దానవపతి నిలిపె రంగధామము నిచటన్
యేనాఁటనుండి నాయక, యీనెలవున నున్నవాఁడ నిచ్ఛాగతినిన్.

క. కలవారి పుణ్యతీర్థం, బులు రంగక్షేత్రనికటభూముల దానం
దులలేని మహామహిమము, లలవడ నశ్వత్థతీర్థ మాద్యం బయ్యెన్.

మ. కన దశ్వత్థముచెంత మాఘవియనంగా నొక్క కన్యామణీ
తిలకం బాపరసిన్ మునింగి శుచియై తీరంబునన్ తాలి పు
వ్వులు శృంగారవనంబులన్ వెదకి తావుల్ గట్టి రంగేశు కో
వెలకర్పించుచు నుండెఁ దీర్ఘనిక్షోర్విబ్రహ్మచర్యంబునన్.

మ. ఉటజావాసమునం దపోనిరతయై నుత్తుంగనద్యోజలం
బట వీక్షింపకయున్నవే తనదు మీపానీయకుంభంబుచే
నెటు కానో యను కాసరోవరజలం బేపార్చు నశ్వత్థనై
కటికావాలమునందు నింపుచును రంగస్వామి భావింపుచున్.

క. ఉండెడు నెడఁ గానరావే, దండింపక నయ్య తాళజాల ననాథన్
గండెవ్వరైన నద్దము, గండను నార్తధ్వనం బొకటి చెవిసోకెన్.

క. ఆకాశవీధి నేడ్చుచు, నీకరణిం బలుక నాథయింతిగ నమగా
నాకర్ణింపుచు నెరనకు, మోకమలేక్షణ భయంబునొందకు మనుచున్.

క. ఈ దుర్నయ యన్యాయంబును, నీ దుర్వర్తనంబుదాన నెవ్వతెవే నీ
కు మర్యాలించియు బోధించెద, నెయ్యది నీజాడ యహితుఁ డెవ్వఁ డటంచున్.

క. గగనమున జూడ దానిం, బిగఁగట్టుకొ కొట్టి తిట్టి బెదరింపుచు నో
సి గయ్యాళి నీకు నోరా, వగలించిన విడిచిపుచ్చువారమె నిన్నున్.

[illegible] దేల పోయెదరు మీ రావె మహాపూరుషుల్
[illegible] ముక్తికై పౌరుషమె యార్యంబట్టి పీడించుటల్
[illegible] కృత్యమకృత్యముం దలఁప కీచందాన బాధింప నే
[illegible] యిదె మేమిక సెప నకటా మేకే వహాద్రోహముల్.

[illegible] పిలిపింపనేల నీకు, బాల శ్రీరంగశాయిని పాలగూడు
[illegible] మేలుకొల్పిన రన్నలార, వలదె కనికరమింత యేయువ్వారికైనం.

[illegible] చిన పుణ్యమూర్తు లిదె మేమీ కూరకృత్యంబు లె
[illegible] కీనిల్లఁ జేసెదరు నావాక్యంబు వో ద్రోహికి
[illegible] ము డించి మీరు చనుఁడన్న న్మాదవీసూక్తముల్
[illegible] వాలకించి చన నవ్వామాక్షి వీక్షింపుమన్.

[illegible] తపస్విని జనులకుఁ గర్మానుసార మగుచుఁ
[illegible] సుఖదుఃఖములు కర్మమది కాలవశమగుఁ గాలపతిన గ్రతుండు
[illegible] యాజ్ఞాచక్రమరయ దుర్లంఘ్యనియమంబు గాన
[illegible] యిలకర్మవశ్యుల దండించు మాస్వామి దండధరుఁడు
[illegible] ఘోరపాతకుల నెల్లఁ, బట్టి తెంచన శమను నిపుడుఁ జేసి
[illegible] పాత్మకులను విడకి, పౌఱియుఁ గొని పోవ నట్టి మాకలను మేము.

[illegible] కేయూరకఁ గొంచుఁబోవ మిల పాతకుల
[illegible] యాఖ్యచు, బాములువెట్టుమను బాధపరుపఁగఁ దరుణీ.

[illegible] ముగ్ధ గోలయని మన్నిక్షించి వాకొంటి వీ
[illegible] సాధ్వి నీ కటం జూడంగ లేవైతి వె
[illegible] యుక్తి మీదఁ గలదో యీరాగ యిప్పాపముల్
[illegible] పేరెవ్వరిది మీకుం దెల్పరా దేమియున్.

[illegible] దురాచారిణి పావన గ్రవతేని వాడవదినె
[illegible] పాతకురాలు బలిభిక్షమిడని నిర్భాగ్యురాలు
[illegible] జంతు పసిబిడ్డలను పెట్టు పాపజాతి
[illegible] వరిగొట్టి కృతకవృత్తులదెచ్చు ముక్కుమారి
[illegible] కష్టురాలు, బరవరూపులకూయు దుర్బరలు పాశి
[illegible], కినికై నీవు కనికరమూనఁ దగునె.

[illegible] మిక్కు, శీఘ్రమాత్రంబుఁ జూచితి వింతె కాని
[illegible] వెనుకైతి, మేము నీమాటకడ్డము విసుము నీవు.

పంచమాశ్వాసము.

క. నీకేమి నోరు నొచ్చునొ, యీసులటక్ విమనుమనఁగ వేయి మాటల్
నైకొన ధర్మవిరుద్ధము, మాను స్వైరంబు నమ్మ నా మే గిరి నేన్.

క. అజ్ఞానిలంపునను మే, మజ్ఞులమే సేయ నిట్టులాడిన నీకున్
పరిజ్ఞానహీనత వాటిలు, విజ్ఞానాత్మక యెటులుగనే కాదనఁగన్.

శా. దీనిం జెట్టులుజేరి యుంగిలమునన్ దెబ్బించి పొర్లింపుమన్
నానారౌరవఘోరరూపములుగాన న్వెంచి మర్దింపుమన్
శ్యేనోలూకబకాహికాకముఖపక్షి వ్రాతకాలాయసా
నూనతోత్రిటుల గ్రుచ్చజేయునపు డెన్నిం దాంటి దుష్కర్మముల్.

క. ఆపర్యంతము మాకున్, గోపము దీరదు సునుమ్మ గోపింపకుమీ.
నీవులుకు మీరినామని, మాపైఁ గరుణింపు పోము మాయని యనినన్.

గీ. అన్నలార యిదేల సత్యంబు మీరు, పలుకు లెల్లను వినరాని పాతకములు
జేసినట్టిది యానిది జెప్పవలసె, యుండె నొకమాటఁ దెలియవినుండు మీరు.

గీ. దీనినమ్మించి వెరవకు మేనుగలుగ, బోరితనని యంటి నాకను మోరిలఁ బడిమె
మఱియు దీనికి నొకభేదమానిమేష, మాత్రిలో దీని గడతేర్పుమతము నాది.

క. ఇది తిరుకావేరినది, యిది శశిపుష్కరిణితీర్థ మిదియశ్వత్థం
బిది తత్తీర్థము గంగఁ, బిది గంగబ్రహ్మనాసతు లీవను లెల్లన్.

గీ. దీనియఘములు తీరనిదైన నేమి, యేనివటఁ జేయుచపమునం దేకవాక
ఫలమొసంగిది దీనికిఁ దొలఁగిపోండు, విడువఁ దయ్యెంతినని తపస్విని వచింప.

సీ. ఎన్నెతెనచ్చె ముల్లిడుముతోరిపల నట్టియలివేణికా యడుగడుగు మడుగు
లీచెలియఘముల కాచెలి బాధించుఁ బగవారలెల్లను బంధులైరి
యేతలోదరి మేను ఘూతలా యప్పుడే మణిమయదివ్యభూషణము లగుట
యేరామ చనుమెట్లపై రక్తధార లాకుంకుమ మృగనాభిపంక మయ్యె
నెపవిగదలించి పామ్మన్న పెద్దవాడె, మానికిని నీడకో త్తమసాని దాని
మహిమ నప్పుడె దివ్యవిమాన మెక్కి, యరిగి సురభామినులు గొల్వ నవ్వెలంది.

గీ. పుణ్యపాపక్రియలు బొందఁబోవు వారు, జముని యనుమతిలేక పోఁజనదు గాన
సంయమిని లోకశమనుని సన్నిధాన, మునకుఁ జేరి నతిఁ డెదుగొన్ని జెలఁగె.

క. జనకుని పదమున వ్రాసిన, యనువున మొత్రుకటమునఁ దాడి యర్మిలినయన్
గనుఁగొన్నయట్లు గాంగిటఁ, బెనిచి నిజాంకముల నునిచి ప్రియవచనములన్.

గీ. అమ్మనేను మా కల్యాణి యాత్మకింక, రాళి నెఱుఁగని నిన్ను దురాగతములు
చేసి యాలకించి కటినిదు చిత్తమునను, మరుతుమీ నాదుపైఁ బ్రేమ మరువవలదు.

క. నీ కిట్టి పరమలాభము, చేకూరిన కారణంబుఁ జెప్పెద నేలా
వాకొను నన్యాశంకయు, పాకం బగుపుణ్యఫలవిభాగం బొసఁగన్.

క. నీపదిరెండవ పుట్టువు, పాపంబులఁబుట్టి యెట్టి భాగ్యంబుననో
ప్రాపించి యొక్క పుణ్యము, శ్రీపతికృప నీవు వలసి సేయక యున్నన్.

క. ఒక వైష్ణవుఁ డర్ధనిశా, ధికవర్షముచేత నొదిలి తీరని చలిచే
నొకచోటఁ జేరఁగాఁ గా, నక వాకిటఁ బంచనీరునన్ వణకుతరిన్.

ఉ. వాకిటఁ దొంగిచూచియును వైష్ణవుఁ గన్గొని యెవ్వరయ్య పైఁ
గోకయులేక యీనిసిఁ దగుల్పడి భోరను వర్షధారలన్
మూకనలేక వణంకుచును ముచ్చముడింగినవారు లేచిరం
డీకడ యింటిలోనికని యించుకపో టొకయోరపాకలోన్.

క. ఇచ్చితి వానుకృతంబున, వచ్చితి విచ్చటికి ధాతవసతికిఁ జన నీ
వచ్చుటఁ దత్సన్నిధి నతఁ, డిచ్చిన సిరు లనుభవింపు మేయే వేళన్.

క. అనిపల్కి వీడుకొల్పిన, వనితామణి చనియె నజునివాసంబునకున్
పెనుబాపకర్మురాలికి, మనిచిన వైష్ణవియుఁ దీర్థమహిమము చేతన్.

గీ. అపునరావృత్తి విష్ణులోకాధివాస, సౌఖ్యముల నొందెఁగాన యశ్వత్థతీర్థ
మహిమ యిట్టిదె విన్న యమ్మానవులకుఁ, గలుగు నిష్టార్థములు రంగనిలయుఁ గరుణ

క. ఇంకొకటిగలదు, రావికొ, లంకు చరిత్రంబు వీనులకు నంగంబై
యంకించి పలుకనగు ముని, శంకర వినుమనుచు నాకసంభవుఁ డనియెన్.

ఉ. కందు మహామునీశ్వరుఁ డొకండు గలం డతఁ డొక్కనాఁడు మా
ర్తాండుఁడు పూర్వశైల మెగఁబ్రాకుతతిన్ జని సహ్యకన్యలో
నిండిన వారిపూరములు నీరము లాడి భుజంగశాయికిన్
దండము లాచరించి ప్రమదంబునఁ గోవెల నిర్గమించుచున్.

క. చెంగటననఁ గాశ్వత్థ, ప్రాంగణతీర్థములు దరసి పావనసరసిన్
జెంగటితోవల పేచుల, భృంగీనాదములు వినుచు నేతేరంగన్.

సీ. మరకతశ్యామాయమాన కోమలగాత్రు సంఫుల్లపద్మ విశాలనేత్రు
చందనపంకలిప్తొరవక్షస్థలు మందస్మితముఖారవిందుఁ గలితు
నవరత్నభాసమానకిరీటకుండలు శింజానకమలమంజీరచరణు
నంచితమాల్యదివ్యభూషణోల్లాసు శ్రీకరస్వర్ణకౌశేయవాసు
నొకమహాపుణ్యపురుషు నేత్రోత్సవముగఁ, జూచినప్పుడు యొకచల్లఁ జూపులాడి
గిలుకుటందెలు గాజులు ననుకరింప, నగుమొగముతోడ కైదండ యొసగుచు నిలచె.

క. ఆజనరా లారముగాఁడు, రాజసమునఁ దమలసీడ రా వెనక యథా
రాజాతథాపత్రిజా యను, నోజఁ దదాకారపురుషుఁ డొక్కఁడు దక్కన్.

క. ఒకయేడు పరార్ధ్యరచటికి, మకరాంకునిఁ గన్నతండ్రి మారటమూర్తుల్
సకలాలంకారమణీ, చకచక లాకారముగ దిశల్ గబ్బింపన్.

ఉ. ఉన్నెడ నిమ్మహాపురుషుఁ డొక్కఁడు వచ్చెను వెంట జంటఁగా
నన్నలమిన్న యొక్కఁ కమలాసన వచ్చెను నీరు కొండదా
నన్నియ రాజు లొక్కొకరె వచ్చిరి చేరఁగ వీర లెవ్వరో
యెన్నఁడు గాన మీచెలువ మిట్టివిలాసము లిన్ని యందముల్.

క. ఒకకొమ్మను దీరిన శ్రీయు, నొకరూపున వీరలెల్ల నున్నా రొకఁడే
యొకకొమ్మఁ గూడియున్నాఁ, డొకఁ డని వేరనియుఁ దెలియకున్నది నాకున్.

ఉ. చూచితి వీరచందములు శోభనమూర్తిఁ దలంచుకొంటివే
నీచెలువంబు వేరొకరి కెక్కఁడనున్నది రంగవాసుఁ డీ
లేచి చరించెఁగావలయు లే యిదియేటికిఁ జూతునంచుఁ దా
మైచెమరింప గ్రక్కున నెడ మై బయనెత్తి విమానభూమికిన్.

గీ. పోయి యటఁ జూచు నెడ శేషశాయియగుచు, ముందువలె నొచ్చి శ్రీరంగమందిరమందు
వెనుక పరువునవచ్చి చూచిన తపయు, వేషముల వీడనిచి భావించె నతఁడు.

క. అటుఁ జూచి చూచి క్రమ్మర, యిటుఁ జూచుం జూచి భ్రమసి యిటునటుఁ జూచున్
దిటచెడి యిటునటుఁ దిరుగుచు, జటివరుఁ డెఱుఁగక భ్రమించు సమ్మోహమునన్.

గీ. తప్ప దేలవిచారమతం డై యితఁడు, విడువ కేవేళ బవళించి వేసరిల్లి
సుఖముపోఁకల వనవీథి నబలఁ గూడి, మెలఁగుచున్నాఁడు శ్రీరంగనిలయవాసి.

గీ. అనుచుఁ దానిశ్చయించి నెమ్మనములోన, పట్టఁజాలని యానందపరత చేత
తను నెఱుంగక యాదార లీవ నెడిపాటి, పెద్దనవ్వుగ నిల్చిన పెంపుఁ జూచి.

క. అపు డాప్రధానపురుషుం, డిపుడేటికి మమ్ముఁ జూచి యిటు నవ్వితివే
మపహాసీయులమే నీ, కపవాదము వచ్చు తెలియనవుగక యున్నన్.

క. ఏల నకారణహాస్యం, బీలీలం జేయ నీకు నెఱిఁగింపుమనన్
జాలభయంబున నిలపై, వ్రాలి నమస్కృతి యొనర్చి వరమతి యనియెన్.

క. స్వామీ కోనెలలో మిము, నేమును బొడగంటి వెంటనే వెలువడువో
నీ మేర నిన్ను నియ్యా, రామంబున జూడఁగంటి రంగశయానున్.

గీ. ఇట్టి లీలావిభూతుల పుట్టువైన, నిన్ను సేవించు సంతోషనియతి గాని
యేలనవ్వుదు నోతండ్రి యితర మెఱుఁగ, నీదు చిత్తంబె యెఱుఁగు నా నెమ్మనంబు

క. [illegible]జని, నోయీశ్వర జేరి స్నానమొనరుచు కతన౯
[illegible]మ్మలును గను, శ్రీ[illegible]లాభంబు లిపుడు చేకురఁగంటి౯.

సీ. [illegible] లేదు, నచువిభీషణుఁ డిచట నేనాఁడు నిలిపె
[illegible] యి[illegible]పై మరినాటియునికి, నతని వేడుక మనవిగా నడుగుకొంటి.

క. [illegible]పుమ, నలసిన యెడ మెలఁగుచుండు వరకావేరీ
[illegible] వనాంతరముల [illegible], వలనఁ బ్రియున్నండ నగుట నలసె౯ దెలుపన్.

ఉ. [illegible]నాక [illegible]నుచుఁ జాత లవంగ మధూక మాధవీ
[illegible]ములు సంయముతోఁ దనవారితోడ న
[illegible]క్షుఁ డైన నన[illegible]యినిఁ గూడి వసించి యొక్క చో
[illegible] నిచయాపచయ ప్రచారుఁడై.

క. [illegible]పాన [illegible], దరకీర్ణసుగంధకమలదళమిళనవల
[illegible] శీతల, తరుకేమ నెసంగ సరసతరుని౯ జేసె౯.

ఉ. [illegible]పై నరుగ్రహము మైత్రి మనోరథుఁడై రమాయుతం
[illegible]బున [illegible]యాటల నాటల పాటలం దయా
[illegible] నొక దివ్యచరిత్రుఁడు వచ్చె నెవ్వరో
[illegible]మాత్రమని మచ్చిక ముచ్చట లాడుచుండఁగన్.

తే. [illegible] యాచెంతనున్న, వారు నందంద నెదురై నవారు వెంట
[illegible]క్షేత్రంబుఁ జేరి, యమ్మహాభూరుహంబు డాయంగ నరిగి.

క. [illegible]వేశించె౯, మానినియును దనదురూపు మానసులంత
[illegible] కంటుత, పోనిధి యబ్బురము భయము బొందుచు మదిలోన౯.

మ. [illegible] నన్ను కరుణాదృష్టి౯ విలోకింపవే
[illegible] నిన్నుఁగని కొల్చిం బాసి యెట్లోర్తు నే
[illegible]జాడ నీకపై నేజాడ వర్తింపుదు౯
[illegible] సుజనసంరక్షా కటాక్షేక్షణా.

క. [illegible] దారగ, ధూళిధూసరితాంగుఁడై నేలఁ బొరలి
[illegible] నేనఁకనముచుఁ, జూడ కెట్లుండు నాజాడఁ జూచుగాక.

తే. [illegible]డై, పెనురావిం దలఁపునిలిపి శ్రీశుఁదగులఁగా
[illegible], వినవచ్చె న్మింట మధురవిరళోక్తంబుల్.

సీ. [illegible] తాపసేంద్ర, నీవు నన్నెఱుఁగుటకు నేను నీకు నన్ను
[illegible]లేక, శవము సేయుదు ననుమేమి తగవు నీకు.

క. నిరుఁబోఁచి విలాసముగాఁ, గనుపించిన లీల నిజముగా నిల్చెనె సి
వనజాకరతీర్థము నా, యనికికి నిజపుట్టు యిట్టి మోహజం గంటిన్.

క. సామాన్యమె యీతీర్థము, భూమిజనం బిచటఁజేయు పుణ్యవ్రతములున్
నోములు పిత్రుకర్మంబులు, కామితదానంబు కోటిగా ఫల మందున్.

క. కావున నీతీర్థము దటి, రావిఁ బ్రవేశించి నాఁడె గమ్మని దీలో
కోవెలలోఁ బవళించి జ, నావళి రక్షింప ప్రాంతమునె యున్నాఁడున్.

వ. అని మునివరుఁ డన్న గంగనమునకు సహాయింపుము తపము చేసెను =
మనమున నింత పొన్నూరికి మాలిన మహాదేవుని జేతులున్
దనదు కపోలభాగములు తానె మోయించుచు లేచి గంగాధ
మునిఁ గని మొక్కి యిట్లు వినయమ్ క్రమయించుచు ముందె గాపునన్.

క. ఈకథ వినియెడివారికి, నేకార్యము లాల్మఁదలఁచ నదేక యత్న
శ్రీకరమై శాశ్వతముల, భీకరమై యుండు నెప్పుడు పృథివీస్థలిపై.

గీ. మఱి యొకతీర్థరాజంబు మహిమ వినుము, ధన్యమై యొప్పు కేసరితీర్థ మహిమ
సచట కాశ్యపమానిశిఖావతంసుఁ, డుగ్రతపోనిష్ఠ సలిపి యుంచి యున్న యతఁడు.

సీ. శ్రీకరం బైనకాశిపట్టణంబు నేలు జనసముద్రుఁడు సుకీర్తి యనెడు రాజు
ధార్మికుండై సర్వధారుణీచక్రంబు పాలించు కర్మానుభవము చేత
తనయను బరిమార్గమునను సామజసుగంధములను గజలు యగ్గలము గాఁగ
పీడింప నొగిలి యీ దేశము విడనాడి తీర్థసేవలఁ గాక తిరుగుమనము
దలఁచి హరికీర్తనామము మేధానిధాను, కాశ్యపునుగాంచి ప్రణమిల్లి కరయుగములు
మొగిచినిలిచినఁ గనువిచ్చి మౌనిలనున్న, రాజు నీక్షించి యమ్మౌనిరాజు పలికె.

ఉ. ఎచ్చటనుండి వచ్చితివి యెయ్యది నీ పేరిపు డేమికోరి నా
యచ్చటికేఁగఁగావలయు నేర్పడఁ బల్కుము నిన్నుఁ జూచి నే
మెచ్చితి నామదిం గరుణ మిక్కుటమయ్యె నభీష్ట మెద్ది యే
నిచ్చెద నిందు నందుఁగల దేటికి నీకు మనోవికారముల్.

సీ. అనినఁ గృతార్థుఁడనైన నో మునినాథ యేను కాశీపురం బేలువాఁడ
లోకానుకూలుండ సుబలుండ సుజ్జనవరుండ కృతపుణ్యనన్ను సుకీర్తి యండ్రు
బలవంతర వ్యాధిబాధల చేత నే సపరివారంబుగా జాల నొగిలి
యాతేమ్యలైనట్టి మాదైవ్యలు తమచేత దీరనిపని యని దిగులుపడిన [ముబు
మనుజులు సుశాంతి విధులు హోమములు సకల, దానములును జపంబులు దేవత
ప్రార్థనము మంత్రతంత్రనిబంధనములు, చేసినట్టు కేవల ఖ్యాతిగాను.

క. కొందఱు పెద్దలు ధారుణి, యందుల తీర్థములు దిరుగ ననుచులు బొగడన్
బొందపు శరీరరోగము, లందఱు సుఖమందు రనిన నగుఁగా కనుమన్.

ఉ. ఎయ్యవి పుణ్యభూములని యెయ్యవి తీర్థములంచుఁ బల్కినా
రెయ్యవి దేవతాస్థలము లెయ్యవి ముఖ్యనదీనదంబు లే
నయ్యెడలందుఁ జేరి చతురంగబలంబులతోడఁ జేయఁగా
నెయ్యది కృత్య మత్తెఱఁగు లెల్ల నొనర్చుచు వచ్చి యిచ్చటన్.

క. తీరని కర్మంబులు మది, చేరఁగడకు నీదుమఱుఁగుఁ జేరితినను మా
వారిని గడతేర్పుమనన్, యేరీ మీవార లొకఁడ వచ్చితి వనినన్.

గీ. అయ్య నీవు వసించు పుణ్యాశ్రమంబు, సేనతోఁ గూడి రారాదు గాన వెఱచి
వారి నొకకడనుంచి నే వచ్చినాఁడ, నన్ను రక్షించు మార్గ మెన్నంగవలయు.

సీ. అనవిని సుబలుని తనయుఁడవా మాకుఁ బరమాప్తుఁడవ తెట్టి పలుకు లేల
రాజేంద్ర యీశ్వరారాధనం బొనరింపఁ దాపత్రయంబులు దగలుదనియె
యెట్టివాఁ డీశ్వరుం డెట్టు లారాధింతు నెందుండు బ్రహ్మాదు లెఱుఁగ రంత్రి
గోచరించునె నాకు చూచెద నన్ను మీకరుణ పెంపెట్టిదో కాక యనిన
నవనినాథ యనంతకల్యాణమూర్తి, పూర్ణుఁ డతఁడిచ్చనుండు ప్రభుండు నిత్యుఁ
డతఁడు లోకోపకారార్థ మవతరించు, దేవతిర్యఙ్మనుష్యాది దేహములను.

క. ఆదేవుఁడు దివ్యాధిక, భేదముతఁ బ్రతిష్ఠఁబొంది పృథివీస్థలిపై
బాదుకొను నెల్లెడలఁ గన, కాదిమధాతువుల సేవ్యుఁడై యెల్లనరేన్. [టకుమొట్ట

గీ. నిర్గుణుఁడు దోషరహితుండు నిర్మమాణుఁ, డతఁడు సగుణుండు మితగాత్రుఁ డగు
లన నతఁడు సర్వశక్తిమయస్వరూపుఁ, డును స్వతంత్రుఁడు పూర్ణుఁడై యునికిఁ జేసి

క. భక్తాధీనుఁడు గావున, సక్తధ్యానులకు తనదు సరణాకృతి సం
యుక్తుఁడయి వారు దలఁచిన, వ్యక్తాకృతి దోఁచుకొఱకు వరములు నిచ్చున్.

గీ. స్తంభదారుశిలాలోహకుంభములును, దివ్యమైనసదావి ప్రతిష్ఠ లొంది
జనులరక్షింప నుర్విపై దనరియుండు, రూపనామాది భేద ప్రదీప్తుఁ డగుచు.

క. అందులలో నాద్యంబౌ, నందము దివ్యమును శుభ మనంతము సేవ్యం
బందమును స్వయంవ్యక్తం, బిందున శ్రీరంగ మితర మేలా పలుకన్.

క. భావింపుము సేవింపుము, కావింపుము పూజ లొడవుఁగా మిత మనుమన్
దీవింపఁ గార్యపునిఁగని, యావిభుఁ డిట్లనియె విరచితాంజలికరుఁడై.

శా. ఆవిర్భావము నొంది భీతిగల సైన్యంబెల్ల కోడ్రొంచు నే
నీవెట్టన్ భవదంఘ్రిసేవకుఁడనై నిరేజపత్రేక్షణా

సేవింపుచుం గరుణింపుమన్న నతఁడుం శిష్యాళితోఁ జుందరుం
బోవం భూపతి వెంబడించెనియె నాపుత్రి సేనకుల్ గొల్వఁగన్.

శా. నింబాలోకమధూకపూగవకుళానీకామ్రసిరంధ్రితా
జంబూతీర్థము మ్రోలఁగాంచి మునిభూజాని న్వీలోకించి ది
వ్యం బైనట్టిది యీసరోవరము జంభారాతి తా బ్రహ్మహ
త్యం బాసె న్మను వృత్రుఁ జంపి యది యాద్యంతంబు సూచించెదన్.

గీ. పెద్దపాపంబుచే వేల్పుపెద్ద కడకుఁ, బోయి మొరవెట్టు నెడ నాత్మభూతి వగచి
కటకటా యింతవారికిఁ గాలకర్మ, మనుభవింపంగ వలసెఁగా యనుచుఁ బలికె.

క. ఓ పాకవైరి నీకీ, పాపము భూమండలమున బాయును లీలా
రూప హరిసన్నిధాన, మ, హాపుణ్యమువలన వేగ మరుగు మటన్నన్.

ఉ. వారినిఁ జంపఁ జుట్టుకొని పాపము వెంటనె తోడునీడయై
దారము నూడితోఁ జనుచినంబున రాగ బృహస్పతిం గనా
సీరుఁడు దేశికుండగుట చెంగట రమ్మని యప్పుడంబుద
ద్వారము డిగ్గి ధారుణికి వచ్చె వియచ్చరు లిచ్చఁ గుందఁగన్.

గీ. ఇందు పాపంబు వారింప యిం...న, నూహగని రాజపాపంబు శోకహేతోయ
నంగ వినలేదె గావున నాంగిరసుని, పట్టి ముఖ్యమహాత్యయు సరాగ సాక్ష్యములను

సీ. అఘపంకపరిహారమైన గంగాద్వార మాది పుష్కరిణీభవాబ్ధితరణి
కమలజవిహిత యావిమల సన్మునిబృందవాస రణావాసి వారణాశి
శ్రీరామకృత కర్మసిద్ధి భాగయౌ గయ అమితదోషాటవీ దహన యమున
వలమాన బహుసరస్వతి యా సరస్వతి విశ్రుతపుణ్యయా కృష్ణవేణి
ప్రతిదినస్నాత సకలప్రపన్న పెన్న, వీతభవరోగ గతియైన వేగవతియు
కమలనిధి కాంచి కాదివ్యకలితకాంచి. జలధి దేవేరి కావేరి యలయఁ జూచి.

ఉ. ఎందున నేక్రియన్ మనుజులెల్ల నొనర్పుదు రందు నందు సం
క్రందనుఁ బట్టి కర్మనికరంబులుఁ దీర్పులు వచ్చి వచ్చి తన్
జెందినపాతకంబు కరజిమ్మఁగ నేరక రంగమందిరా
లిందముఁ జేరవచ్చి తరళీకృతపావనుఁడై మనోవ్యథన్.

గీ. మునుచుకొను వాదసీరుల మునిఁగి మునిఁగి, గుళ్లగుళ్లకు వేల్పులఁ గొలిచి కొలిచి
ధాతమాటలుఁబట్టి ఛందసముఁ బట్టి, యలయుటే కాని పాపంబు వదలదయ్యె.

క. పదియేడు లిరువదేండ్లున్, బదియేడులు ఘోరమగు తపం బొక్కొక్కహో
వదలకఁ జేసిన పాపము, వదలక వెంటాడ నెట్లు వారింపుదునో.

క. ఈజంబూతీర్థము తటి, నీజలధిశయానుఁ గూర్చి యేఁ జేయుదు ని
ర్వ్యాజతపం బని యిందుఁడు, నోజించి తదగ్రసరణి నున్నట్టి యెడన్.

సీ. ఇల్లు కేలనుదాల్చు యింతికి నీలంపుబిళ్ళయై యురముడాపలఁ జెలంగ
కరతమ్మిహంసంబు గ్రహరాజు దాల్చు నాకరముల శంఖచక్రములు మెరయ
సాత్వికజ్ఞాన మచ్చుట దోఁచెనన వార్థిఁబుట్టు భూనికె మెఱఁ బోలుపుఁ దెలుప
నీలాచలము మీఁద వ్రాలు గోహితదేఖకరణిఁ గాంచనకోటి కటిఁదనర్ప
తనకు వర్ణించు మునుల చిత్తముల రీతి, మేన ముత్యాలసరములు మెరయుచుండఁ
గుండలకిరీటరుచుల నాఖండలుండు, స్వామి శ్రీరంగశాయి సాక్షాత్కరించె.

గీ. తపము చేసెద ననిమదిఁ దలఁచినపుడె, చెంగటను వచ్చినిలిచె శ్రీరంగధాము
డట్టి నేఁడు కోనేటి పట్టుబడికి, నిందుఁ సంతోష మేమని యెంచవచ్చు.

మత్తకోకిల. పాపమా యట తెల్లవారఁగఁ బాయ నంతకమున్నె గాఁ
దాపమంతయుఁ దీర నొజ్జనుఁ దాను సాగిలి మ్రొక్కి యా
శ్రీపతిం గరుణాపయోనిధిఁ జేరి చేతులు మోడ్చి తా
నాపులోమసుతామనోహరుఁ డాచరించె బహుస్తుతుల్.

సీ. శ్రీరంగధామ లక్ష్మీనికేతనధామ రక్షోవిరామ శ్రీరంగధామ
శీతలానిల కోమలారామ శయారామ రవికోటిధామ శ్రీరంగధామ
నవరత్నహేమదివ్యవిభూషణోద్ధామ మాంగళ్యసీమ శ్రీరంగధామ
సేవకరఘురామ పాపనాన్వయభూమ రాజలలామ శ్రీరంగధామ
ప్రాపితవిరించిసీమ శ్రీరంగధామ, రక్షణగుణాభిరామ శ్రీరంగధామ
సంగతమునిప్రణామ శ్రీరంగధామ. ... ...

క. అని వినుతించిన నిందుని, గని రంగస్వామి వలయు కామితఫలముల్
యొనఁగూర్తు వేడు మనవుఁడు, మనమున భయభక్తు లొదవ మఘవుం డనియెన్.

మ. హత్యాదోషము మాన్చి బ్రోచితివి నీవాధార సప్తత్తనూ
భృత్యామాత్య వధూసుతాశ్వ సురనారీముఖ్యసంపత్తి కి
ట్టత్యాపన్నుని నన్నుఁ బ్రోచి తిరిగ నేలా కోరికల్ చాలదే
సత్యాధీశ సమర్చితాంఘ్రియుగళా సర్వేశ రంగాధిపా.

క. నీపాదిఁగాఁగ నమ్మనె, ధ్యానంబున నునిచినది యె పాలించు వరం
బేవరము నొల్ల ననవిని, శ్రీవరుఁడును రంగధాముసీమనుఁ జనియెన్.

మ. సురుఁడుం దాను మహీధరాదిదివిషత్కుంభేంద్రసంయానుఁడై
సురలోకంబునకేఁగి నచ్చరల వీచోపుల్ విచారింపఁగా

పురుడెందేనియుఁ దీర్థముల్ గలవె జంబూతీర్థరాజంబుతో
నరపాలోత్తమ దీనిఁ గ్రుంకిడుచు దానక్ జాల మేలయ్యెడున్.

క. ఈయింద్రోపాఖ్యానం, బేయనఘులు వినినవార లెల్ల దురితముల్
మాయించి సకలసౌఖ్య, శ్రీయంబులు నొందు నది ప్రసిద్ధం బెదున్.

శా. ప్రాగ్దిగ్రంత పరిష్క్రియాకలన కస్వాత్వాదాబ్జలక్ష్మీమృగీ
దృగ్గాఢశ్రితబాహుమధ్య కరుణాప్రేంఖ మ్మనోంభోరుహా
వాగ్గౌరీవర వాసవప్రముఖ దేవస్తుత్య నిత్యశ్రీదా
యద్గాథాశ్రవణావధూతజనతాత్యుగ్రాఘసద్భావనా.

క. యమనియమాధీనమయా, క్రమ విమలాకార మానికంఠీరవ హృ
త్కమలసరోరుహ విశద, భ్రమరాయత వేష శేషపర్వత గేహా.

మనోజ్ఞవృత్తము. ప్రసాద గుణభానురా ప్రణమదేవతా భాసురా
రసాతిభర వారణా ప్రశమితాత్వరుగ్వారణా
లసత్పృథులకంధరా లలితగాత్రభాకంధరా
యశస్కృవిభవాసనా యజహరేకభిద్వ్యాసనా.

గద్య

ఇది శ్రీవేంకటేశ్వర వరప్రసాదాసాదిత చాటుధారానిరాఘాట సరస చతుర్విధ
కవిత్వరచనాచమత్కార సకల విద్వజ్జనాధార కట్ట హరిదాసరాజగర్భశుక్తి
చంద్ర వరదరాజేంద్రప్రణీతంబైన గారుడపురాణస్థితాధ్యాయి
శ్రీరంగమాహాత్మ్యం బను మహాప్రబంధంబునందుఁ

బంచమాశ్వాసము.

శ్రీరస్తు.

శ్రీరంగమాహాత్మ్యము.

షష్ఠాశ్వాసము.

—:-(౦)-:—

శ్రీహారణ శాబనయనా
మోహన కుచకలశఘుసృణముద్రా విలస
ద్వాహాంతర మునిహృత్కమ
లా హితచంక్రమణ వేంకటాచలరమణా.

వ. అవధరింపు మిట్లు నాగదంతమహామునికి వ్యాసుండానతిచ్చిన తెఱంగు సూతుండు శౌనకాదుల నుద్దేశించి.

క. ఈజంబూతీర్థమున, భూజనులు స్నైపు గ్రుంకు భూవర యన నా
రాజట్లన యొనరించిన, తేజము బలపుష్టి గలిగి దేహంబులకున్.

క. నీరోగగాత్రులమలా, కారులునై రాజు ప్రజలు కాశ్యపువెనుకన్
శ్రీరంగమార్గమున జను, వారలు గని రామతీర్థవర్యము నెదురన్.

గీ. ఆమతీర్థంబు డాయంగ నరిగి పనస, నారికేళ రసాల ఖర్జూర వకుళ
నింబ జంబీర జంబూ కదంబ పూగ, పాటలీ కదలికా తరుప్రకరములను.

క. మీరిన యామ్రంతరత్రి, రారామములందు నున్న యానఘులతో నీ
సారసిని మహిమమును మా, కేరుపడన్ బలుకు మనిన నిందఱు వినఁగన్.

మ. అప్పుడా సంయములందు భార్గవసమాఖ్యుండు మీరు మానీంద్రుఁడో
నృప శ్రీరంగముచూడ భూమిసురుఁ డర్థిం బుష్కరాఖ్యుండు రా
కపక్షోర్వి న్సంచరించి బెబ్బులివలెన్ గన్పట్టి పట్టంగ నా
క్రూరపిశాచంబు పయింబడన్ గినిసి హంకారంబుతో విప్రుఁడున్.

క. అదలించి నిలువుమనుటయొ, నదిరా కడువింత బాపనయ్య బిగువు నే
నిది చూతుఁగాక యనినను, గదిమిన యటుఁ బోవనిత్తుఁ గనకని నిన్నన్.

గీ. పట్టి మ్రింగకపోనన్నుఁ బట్టఁదరమె, యేద్విజుండఁ దపోనిధి నిట్టి దుష్ట
జంతువులు జేరనే యన్న నింతయేల, నేను భూతంబ పోనిత్తు నేని యన్న.

గీ. భూత మెటుఁజేరు నాపంచభూతములును, సాక్షిగా భూతములకెల్ల స్వామియైన
యీశ్వరధ్యానరతు నన్న యీశ్వరుండె, పట్టుమని పంచెనని విప్రుఁ డిట్టులనియె.

సీ. ఏమిపిశాచంబ యీశ్వరుండే నిన్ను భేదబుద్ధిని బంచ ప్రేరకుండు
కాక భూసుర యేను గర్తనే యయ్యీశు యనుమతి మ్రింగెదనంటి నిన్ను
నవివేకభూతంబ యాబుద్ధి నీకెట్లు గలుఁగఁజేసినది మత్కర్మ మింతె
వెఱ్ఱిబాపడ యెల్లవృత్తులు నీశ్వరునాజ్ఞ లేకఁ దృణంబు నాడరాదు
గాలిద్రిమ్మరి యీశుం డకల్మషుండు, హింసఁజేయించునే కాల మింతెగాక
యోరి వినరోరి జాతిమాత్రోప జీవి, కాలమని యీశుఁడని వేరుగాదు వినుము.

క. కర్మఫల మనుభవించెద, కర్మము ఫలమిచ్చు నింతెకా కీశ్వరుఁ డీ
కర్మము సేయించుననన్, గర్మం బీశ్వరుని నంటుఁగదవె పిశాచీ.

మ. అనినన్ గర్తయు భోక్త కారణము కార్యంబెల్ల నీశుండె తా
వెనుగుం బాపడ నోరిసేయను సుఖాభివ్యక్తకర్మంబు లెం
దునుఁ గన్పట్టుడు నెన్నఁగాఁ బ్రకృతియందుం జూవె తద్రూపమై
చను నెందున్ గుణజాత మీశుఁ డమరున్ సాక్షిత్వ మాత్రంబునన్.

గీ. అనిన బ్రాహ్మణుఁడవుగావు మును పెనీకు, వేదమును రాదు శిక్షయు లేదు శంక
సత్యమంతర్బహిశ్చతత్సర్వమనియు, వ్యాప్తనారాయణస్థిత యనెడు చదువు.

గీ. ఉండు నిండి యథ స్తిర్యగూర్ధ్వములను, స్వామి నారాయణుండను జదువు వినవె.
వేదశిరము లవేమన్న విశ్వమెంత, నంద నొక్కొకయెడల వినంగ లేదె.

క. జందెముఁ జూచియు భ్రమసితి, నెందు కులాలుండు వాదు వేమోయన భూ
బృందారకుఁ డోరసి యల, మందరకే పుట్టినావొ మహి వక్త్రోక్తిన్.

గీ. సేయఁబడనవి సేయుట సేయువాఁడ, నొక్కఁడంటివి వచనంబు లొక్కకొన్ని
చెప్పితివి మేలు మారటచెప్ప నాతి, యీశ్వరుఁడు వేరుగా మది నెన్నికొనుము,

క. యుక్తమగు కార్యసాధన, శక్తిన్ సకలంబు నతఁడు సాధించు క్రియా
శక్తిని శుభాశుభంబులు, సక్తములుగ ననుభవింప జనులకు వలసెన్.

క. ఈశుఁడు విలక్షణుండో, దాసీకన్యాకరమయ దబ్బర వినరా
యాశాపాశ కులాగను, లేశంబును విని యు నెఱుఁగతే వేమందున్.

క. ఈమాయామిశ్రీర్థమునకుం, బోయి మహామునులతోడఁ బుట్టిన వాదం
బీయెుక వినుపింతుము వా, రేయర్థము సత్యమనిన నెపఁగుఁ జయమై.

క. ఇరుదన కోడిన వారలు, బొందిం బెడఁబాయునాజ్ఞ బొందిదువారి
పందెమునకు నిలుతే యనఁ, బొందుగఁ జెయిఁ జేతఁజఱచి పునస్కరుఁ దలఁకన్

క. సమ్మని యిరువురు చూతస, రమ్మనకుఁ జేరి మానిరాజుల కచటన్
సమ్మతిని గేలుమొగిచి, తమ్మిద్దఱు వచ్చినట్టి తలఁ పడుగుటయున్.

శా. ఈవిప్రేందు వచించు నీశ్వర వివాదాలాపముల్ వ్యాఘ్రమా
యావాదక్రమ మానుపూర్విగఁ దదీయారామమానవ్రజం
బావేళన్ విని రెండుపక్షములు తా నాగాకనన్ లేక వా
రేవాక్యంబు నెఱుంగలేక రొదగా నిట్టట్టు తర్కింపఁగన్.

మ. కురియన్ దిగ్ర్భలు కన్బొమల్ ముడివడం గోలాహలం బొప్పఁగా
నిరువారై స్వమతప్రతిష్ఠకులుగా నిట్టట్టు గట్టై వినన్
సరిగా వారిబలంబునన్ నిగమశాస్త్రగ్రంథరాద్ధాంతవా
గురుశక్తిన్ దనువుల్ చెమర్పఁ దమగెల్పోట్లొప్పంగఁ బోరాడఁగన్.

క. పోరఁగఁ దమతగవిచ్చటఁ, దీరదు వీరంటివారె తీర్చకయున్నన్
దీర దిఁక నెందు దైవం, బేరీతిఁ దలంచెనదియు నెఱుఁగ మనంగన్.

సీ. ఒసపరి సికజుట్టు పరిసవమాలికలకు నంగంబు తేటుల నామతింప
యెలనవ్వు టూరుచెక్కులకు మాణిక్యకుండలములు నీరాజనంబు లెత్త
దయలీను తెలిగన్నుదామరలకు ముఖలావణ్య మొరసి యుల్లాస మెసఁగ
వలివాటువైచు దువ్వలువ బంగరువ్రాళ్ల తరువితానము కొత్త తలిరులెత్త
జకచకల్ చల్లు కట్టాణిసరుల వలన, నొకట వననిధి రంగవల్లికలు దాల్పఁ
జాల నమ్మినవారల మేలుదలఁచి, యేలుకొను రాజు మానులమ్రోల నిలిచె.

క. నిలిచిన మానులుఁ దమలోఁ, గలిబిలి చాలించి కన్నుఁగవుపులు దీరన్
గొలవను మ్రొక్కను బొగడన్, దలఁపులు పురిగొలుపఁ జూమకతి నవ్వొనుకన్.

సీ. తీరైన జడముట్టు పారిజాతపుసరుల్ తావి పువ్వుల కొక్కతావిఁ గట్ట
మురువమోహనములు మరుపార రవికెలోఁ గాంచనాచలశృంగగరిమఁ దెలుప
ముఖచంద్రికె మెుమ్మవి ముద్దాడు రోహిణి నాసాగ్రమున మౌక్తికంబు మెరయ
చెక్కుల చిద్రింబు చిలికినారనిపించు కడవన్నియ కదానికమ్మ లమరఁ
పల్లిమాపులు చలన వసంతమాడ, సన్నదువ్వలువ పైఁట మైచాయఁ దెలుప
నారదాంతః[illegible] నాపుఁబాడి, వచ్చె నొక్కతె హరిరాణివాస మునఁగ.

క. పడిసన్నఁ జేరి యొసపరి, నడపుల నందియలు మొరయ నడు మసియాడన్
జడ వారలుగని యబ్బుర, పడ నా రాజమణి వామభాగముఁ జేరెన్.

ఉ. ఎక్కడనుండి వచ్చిరొకొ యిర్వురు ముర్వురుఁ జూడ నన్నిటన్
జక్కనివార లవ్విభుని చాయన చామనచాయ మేనివా
రక్కడఁ జేరి కేల్మొగిచి యంతట నింతట నిల్వ రిట్టివా
రెక్కడనుండి వచ్చిరని యెవ్వరుఁ జూచి యెఱుంగ రేమియున్.

సీ. ఆదిగర్భేశ్వరుండగు పట్టభద్రు డీరాజన్యుఁ డెక్కడిరాజొ యనుచు
రాజుగా డాదినారాయణుఁ డీలీల నేతెంచె లక్ష్మీసమేతుఁ డగుచు
నారాయణుఁడుగాడు శ్రీరామచంద్రుఁడో వైదేహితోఁ గూడివచ్చె ననుచు
రామచంద్రుఁడుగాడు రాధాసమేతుఁడై వనవీథిఁ గృష్ణుఁడు వచ్చెననుచు
నగుదు మీరుదలంచిన నట్టివాఁడు, యేల కలహింప మీకిఁకఁ డెవ్వఁ డట్టి
వ్యాఘ్రి యెవ్వతె వివరింపవలయు ననిన. ... ...

క. వారందఱు నోపుణ్యుల, రీర యితం డొక్కద్విజవరేణ్యుఁడు వ్యాఘ్రా
కార పిశాచం బిది వా, రారంభం బిట్టులనుచు నామూలముగన్.

గీ. తెలిపి మీరెవ్వరయ్య కన్నులకుఁ జూడఁ, జల్లనైనారు మీకటాక్షములు మిగుల
జల్లనైనవి మీసుభాషణములట్లఁ జల్లనైయున్న వని తపశ్రాంతి యణఁచి.

మ. అని నీచెంత నెయుందు మెల్లప్రుడు నీయారామసీమంబులన్
వనితారత్నముఁ గూడి యేము మృగయావ్యాపారపారీణు వ
ర్తనచే వచ్చితి మిచ్చటన్ బహుజనారావంబు శేతేర నే
మినిమిత్తం బని చూచి పోదలఁచి సుమ్మీ వచ్చినా మియ్యెడన్.

శా. ఇచ్చో మిమ్ములఁ జూచి ముచ్చటలు మా కీడేర సంతోషముల్
హెచ్చెన్ జిత్రము లందు వీరికలహం బీడేర్చు టట్లుండఁగా
నెచ్చెయ్యం బనిలేనిపాటలకుఁ దోచీనంత కొట్లాటకై
రచ్చన్ గూడుకు నింతపెద్దలకు మేరా యిట్లు పోరాడఁగన్.

గీ. నాకుఁ దోఁచినయర్థంబు నాకొనంగ, మీకు సరిపోయియుండిన మెయిగొనుడు
కాకయుండిన ఖండించి కత్యయిడుతు, యిత్తు నిందుకు నుత్తరం బిట్టులనియె.

సీ. సకలచరాచరాత్మకుఁ డీశ్వరుఁడు హేయమైన విశ్వమునకు నన్యుఁ డతఁడు
హేయరాహిత్యుఁడు నేకదోషాత్మక ప్రకృతి శరీరసంప్రాప్తి చేత
బరఁగి శుభాశుభఫలముల నందుచో సాక్షియై పరమాత్మ జలమునందు
నబ్జమైయుండియు నంటకయుండిన యీశ్వరాజ్ఞయె శాస్త్ర మిట్టి శాస్త్ర

మార్గసంచారి జీవుండు మతముచేత, నొక్కటొక్కటి జంట యైయుండు గాన
గాదు వీరల నొక్కరిం గాదనంగ, నిద్దరును సరిగెలు పోట మిందు లేదు.

క. ఇందుకు నిదర్శనంబుగ, నిందుల నిర్వురను గూయ నీయామ్రిరసం
బొందించు ముక్తినని విని, యందులం బుష్కరుండు వ్యాఘ్రి యవగాహింపన్.

క. దానన్ మణిమయదివ్యవి, మానంబులు వారలెక్కి మానులుం జూడన్
శ్రీనాకపథముం బొందిరి, నానందరసాబ్ధిమగ్నులై వారెల్లన్.

శా. ధీరంబుల్ మధురాక్షరంబులు నసందిగ్ధంబులున్ వేటలున్
సారస్యంబులు నర్థగర్భితములున్ స్వల్పంబులున్ శైత్యగం
భీరంబుల్ లఘువుల్ శ్రీవోహితములై పెంపొందు దత్సూక్తముల్
వారల్ మెచ్చుచు నాలకించి యచటన్ వశ్యాత్ములై యున్నచోన్.

క. అంత న్వారలుం జూడంగ, నంతర్థానంబుం జెందె నానుచరుండే
యంతట మానులు లక్ష్మీ, కాంతుం డితం డేమరితిమి కనలే కనుచున్.

క. విలపింపుచుం గైవారం, బులు సేయుచుం జెట్టుంజెట్టుం బొదపొద జాటుల్
కలయంగం జూచి కలయో, తెలివిడియో యనుచు నలసి దిమ్మరి వగలన్.

క. ఆయామ్రితీర్థనికటమ, హాయతనముం జేరి తపము లవ్విభుం జూడన్
జేయందలంచిన యపుడవి, హాయనము మొలచెనను నయాలాపంబుల్.

క. చేరువగా నే నిదిగో, శ్రీరంగములోన సుజనసేవధినై ర
క్షారూఢి నున్నవాడన్, గోరిక లీడేర్తుం జేరికొలువుం డటన్నన్.

ఉ. అందఱు నట్లు కేరి వసుధామరభూజము రంగమందిరా
ళిందనివాసుం గొల్చి యవలీల నభీష్ట సమస్త సౌఖ్యముల్
జెందిరి గాని మానవు లశేషము నీకథ విన్నం గామినీ
నందన వస్తువాహన ధనంబులుం గాంతు రసంశయంబుగన్.

సీ. అపుడు సుకీర్తిమహారాజు సేనతో నామ్రితీర్థస్నాన మాచరించి
తనపురోహితుండు చెప్పినరీతి నచ్చట బ్రహ్మాండఘటతిలపర్వతేభ
సాలంకరణ గోసహస్ర హేమాచలహీరాది మణితులాపురుషాశ్వ
కన్యకా కామినీగణ పాంచలాంగలోత్థతో ముఖిచ్ఛాగపంచకాగ్రి
హారముఖదానములు పెక్కు నాచరించి, దేవతాలయనీర్ఘికాధికము లైన
సప్తసంతానముల నొంది యాప్తజనస, మన్వితంబుగ రంగధామంబుం జేరి.

సీ. ఏవీధిం జూచిన శ్రీవైష్ణవ ప్రబంధానుసంధానమహానినాద
మేచాయం జూచిన వాచంయమాక్రికు ప్పహాను చేతకో [illegible]

తేనేఁ జూచిన సామాదివేదవేదాంగపారంగతాధ్యయననినద
మేజాడఁ జూచిన నిష్టమృష్టాన్నదానావాపఘోషశాంత్యాదిరావ
మెచటఁ జూచిన నుపవనప్రచురరుచిర, వికచవిచికిలకుసుమప్రకరమధుర
మధురసవివృద్ధషట్పదకుమారికామ, హాపరిహాహేయ తామరూల్యాచయంబు.

గీ. చూచి యందందఁ గన్నులఁ జొక్కుచుండ, వినెడు నోటను వీనులవిందు గాఁగ
నాఁడు నెడఁ జిత్తమవ్వల దాటకుండ, నబ్బురము నొంది చనుచోఁ దదగ్రమునకు.

సీ. కుంభధ్వజాగ్రకౌసుంభాంశుకాంశుకసంధ్యాయమాన నక్షత్రవీధి
రమణీయరత్నతోరణరశ్మిరించోళి పింజరీకృతహరిత్కుంజరంబు
కరిదంతవిదళిత కావేరికాతీర ధూళిధూసరితరోధోదిశంబు
సీమంతినీశిర స్సిందూరపరిభూత బాలార్కబింబప్రభామయంబు
నిరత వారవిలాసినీ చరణకమల, మంజుశింజానమంజీరమధురనినద
పూరముఖరిత కనకగోపుర సువర్ణ, పట్టకుట్టిమమొప్పు నప్పట్టణంబు.

గీ. ద్రవిడవారాంగనాపాంగ ధాళధళ్య, సరణి యతనుండు మోహనాస్త్రములుఁ జేసి
వెలయ శ్రీరంగవీధుల విరహిహృదయ, గోళములు లక్ష్యములు కేసి లీలనేయు.

గీ. కలితకలకంఠకాకలకలరవంబు, మదనశాస్త్రోపనిషదర్థమంత్ర మగుచు
వికచకుంజకటీగర్భ విరహమాణ, వీట విటపాళిఁ బ్రోదిగావించు వీట.

ఉ. శ్రీకరలీల నందులఁ బసిండిగృహంబులలోన సంగలీ
లాకలహోత్సవంబున విలాసవతీ జఘనాంశుకంబు లు
త్సేకమునన్ బ్రియుల్ దిగువ సిగ్గుల మున్నఁగఁ దన్నితంబముల్
పైకొని చీరపైఁ బొదవు భాసుర గుగ్గులధూప ధూమముల్.

చ. కుసుమసుగంధు లచ్ఛమణికుట్టిమహర్మ్యము లెక్కి నిక్కి ధీ
మసమున నాసికాభరణ మౌక్తికమా ననిపట్టిఁ జూచి రా
త్రుసగురుఁ ద్రిప్పిత్రిప్పి యళికంబగు బెజ్జము లేనిచేటికిం
బొసఁగదు గుడ్డుపోచయని పోవఁగ మీటుదు రప్పురంబునన్.

ఉ. చండమయూఖు మీరు పురిసాల వినిర్మిత నాటశిల్పికా
ఖండలు లుగ్రటంకకలికాశిపురంబులఁ బుండరీక గ
ర్భాండకరండకర్పురపు టాంచలముల్ పగులించి తద్బహి
ర్మండల నిర్మలోదకముఁ దార్చుదు రూర్ధ్వవిధానవేళలన్.

క. భూపాలనందన శ్రీ, శ్రీపరికరములకొకింత యారటగలదే
యాపురి పుణ్యవధూటుల, చూపులు తముఁ జేరెనెనుచు చూచుట దక్కన్.

సీ. వినుత సపక్షమేరునగాయమాన కేతనసమాకలిత రథవ్రజంబు
ప్రబలనిర్ఝరసానుభాగ శైలోపమ ధారాళదానవేదండకులము
పవమానమానస జవజిగీషు నిరర్గళోన్నతతురగసముత్కరంబు
పరవాహినీశనిర్భరనీ సారణ్యా విలయాగ్నిసంకాశ బలచయంబు
మహితగంభీరపరిమాయ సహ్య..., కన్యకాభయవాహినీ ధన్యతరము
కేళికాదీర్ఘికాయి తావేల పుణ్య. పుష్కరిణి రంగధామంబుఁ బొగడఁదరమె.

మ. నృపకంఠీరవుఁ డప్పురీవిభవముల్ నేత్రోత్సవం బొప్పఁగా
నపుడీక్షింపుచుఁ దన్మహామహిమచే నానందముం బొందిలో
చపలత్వంబులుఁ దీరి కాంచనసహస్రస్తంభమాణిక్యమం
టపముం జేరి ప్రధానులం బిలిచి బండారంబు సర్వస్వమున్.

క. తిరువీథుల యిళ్లిళ్లకుఁ, దిరుమాలికలకును ధరణి దివిజులకును జే
ర్వ్వరుపల నాచార్యులకున్, వరవైష్ణవతతికి బొంకివహిగా నొసఁగెన్.

క. ప్రాకారంబుల నొక్కొక, వాకిలిచోటు నెడదిరిగి వలగాజనుచున్
శ్రీకర రంగవిమానం, బాకేలనగాంచి నమ్రుఁడై చేరంగన్.

సీ. రత్నకురంగమరాళహారావత క్రీంకారకలరావసంకులంబు
నానామణీహిరణ్మయదర్పణప్రభాధారారజ్జమానతోరణాగణంబు
గంగాసువర్ణసైకతకవీచంకమశాతకుంభద్వయ సంభృతంబు
కనకపంజరగర్భగతకీరశారికాసంస్తూయమాన రంగస్తవంబు
భూరి పరమాన్నశర్కరాపూపనూప, గంధబంధుర దశదిశాంగణము నైన
గరుడమంటప మీక్షించి కదిసి దివ్య, ధామమైనట్టి శ్రీరంగధామమునకు.

క. ఎదురైన వైష్ణవావళి, పదములకున్ మ్రొక్కి ద్వారపాలకులకు న
భ్యుదయాపేక్షం జాగిలి, మది దలఁగఁగఁ జేరి శ్రీవిమానము లోనన్.

చ. పడగలు వేయుఁగల్గు నునుపానుపుపైఁ బవళించి పద్మపై
నడుగులు నిల్పి యొక్కకర మల్లన సాచి కరం బొకండు పెం
పడరఁ దలాడగా నునిచి యబ్జవిలాసవిలోకనంబులన్,
బొడము దయారసస్ఫురణఁ బోల్చిన రంగనివాసు నీశ్వరున్.

క. సేవించి ప్రణామంబులుఁ, గావించి తదీయమైన కళ్యాణగుణ
శ్రీవిభవంబులు మదిలో, భావించి నుతి విభుఁడు ప్రణుతు లొనర్చెన్.

సీ. శ్రీమదాదిమభోగశేఖరశయనాయ లోకలోచన శశిలోచనాయ
మహనీయ రంగనామవిమానవాసాయ సహ్యకన్యా... ...లగ్నహాయ

చందనిపుష్కరిణీపరిశ స్త భూరిఫలాయ శోభనారామసంశోభితాయ
పతిదినోత్సవ శుభపదిదర్శనాంగాయ హారముఖాద్యమరసమర్చితాయ
భక్తసులభాయ లోకైకపావనాయ, మంత్రరూపాయ సింధుజా మందిరాయ
రంగనాయక సజ్జనరక్షకాయ, దేవరాజాయ తే నమస్తే నమోస్తు.

గీ. రంగనాయక కావేరిరంగ చెలువ, రంగ కస్తూరిరంగ భుజంగశయన
రంగ నైభోగ రంగ శ్రీరంగయనుచుఁ, జూచి మెచ్చులమునిఁగి యారాచమేటి.

సీ. శ్రీకరంబును బ్రణవాకార మైనట్టి రంగధామునకు శ్రీమంగళంబు
మహియెల్ల నొకఫణామణి దాల్చు శయ్యాభుజంగమస్వామికి మంగళంబు
తమ్మికేలని మీపదమ్ములు చేఁదాల్చు మంగళాకారకు మంగళంబు
భుజమధ్యమున మిమ్ముఁబూని చరించు విహంగవల్లభునకు మంగళంబు
సజలజలధర కోమల శ్యామలాంగ, రంగదాకారునకు మీకు మంగళంబు
హరిభవదీయ కరుణాకటాక్షములకు, మంగళము మంగళము నిత్యమంగళంబు.

గీ. అనుచు వినుతించురాజుపైఁ గనికరంబు, చాలఁ గనిపింప శ్రీరంగశాయి యపుడ
ధాత మొదలు విభీషణాంతంబుఁ గాఁగఁ, గలుగు తనరాక తెలివిడిగాఁగఁ బలికె.

క. వింటివి మత్కథఁ గన్నులఁ, గంటివి నామూర్తి దీనిఁ గడచిన భాగ్యం
బొంటి మరిగలదె ధన్యత, మంటివి సుఖముండు మనుచు మరి యురకున్నన్.

క. ఆధాత్రీపతి రంగా, రాధాబహుమానవిధుల రంజిలి వెడలెన్
శ్రీధామ మతనితో సం, బోధించెఁ బురోహితుం డపు డమితసూక్తిన్

ఉ. చూచితివే నృపాలక విశుద్ధము సత్య మనంతశక్తి యు
త్కృచరితంబు రంగమహిమాహ్వాయ దివ్యవిమాన మిందుపై
గోచరమైన శృంగము లగున్ నిగమావళియే తదాకృతిన్
లోచనపద్మమూర్తి బొదలుం బ్రణవం బజహార్చిభూతితోన్.

సీ. శయనాసనాంశుక ఛత్రప్రధానపాదుకల యుద్భవమని తోయజాక్షు
సేవించుకతమున శేషి శేషత్వసమ్మద మీశ్వరునకును ఫణిపతికిని
కలుగుట శేషాఖ్యఁ గాంచనియనఘుండు వీర్యతేజోబలైశ్వర్యశక్తి
విజ్ఞానములపేర విలసిల్లు షడ్గుణైశ్వర్యంబులని నివి చాల యునికి
నయ్యోభగవంతుఁడని నీద్భశాత్మగుణము, లందుఁ బరిపూర్ణుఁడగుట ననంతుఁడయ్యో
గాన హరి కార్యభారమొక్కరుఁడె పూని, తలకు నెత్తుకుయున్నాఁడు తలకులేక.

గీ. అట్టివిశ్వంభరుని శేషు నాత్మలోన, దలఁచి తాదృశగుణధ్యానపరత నున్న
వారలకు నెల్ల నిహపరనాసనుఖము, లాత్మవలదన్న బోవక యనుసరించు.

క. ఈయూళు నీవిమానము, నీయహీవరు నెవ్వరైన యెఱుఁగ కితర దే
వాయతనసామ్యబుద్ధిం బాయరు వారలకుఁ బొలుపడు నిరయంబుల్.

క. అనుఁడు పురోహితువచనము, విని యలరుచు రంగధామ విభవంబులకున్
మనమున వెరగందుచు గ్రి, క్కున గోవెలవెడలె సైన్యకోటులతోడన్.

మ. కనియెన్ రాజు తదీయదక్షిణదిశన్ గావేరితీరంబునన్
ఘనమార్గోపనిరోధకంబగు మహాగ్రావంబుఁ దా నందుపైఁ
దనయాప్తావళిఁ గూడి యెక్కి యతులోత్సాహంబుతో సహ్యనం
దన సౌభాగ్యము రంగధామమును గాంతారాశ్రిమవాశ్రితమున్.

క, కనుఁగొని మెచ్చుచు గిరిపైఁ, దనకన్నుల నెదుర నంతధారుణిఁ గనియెన్.
గనినంతయు నర్పించెన్, జనపతి శ్రీరంగధామ సదనంబునకున్.

చ. పాడగనవచ్చు వారికిని భోగము వారికి నాటవారికిన్
దడిగెలు మోచువారికిని దండలు గట్టెడువారికిం బ్రియా
వడపుతలంపువారికిని నంబులవారికి సాచినట్టి యు
బ్బడుగుల బోయివారికి ధనాంబరభూష లొసంగెఁ బొంగుచున్.

చ. అది గిరిదుర్గమై దనరు నంతకుఁ జుట్టును గోలలట్టపల్
సదనములు న్నగళ్ళ వనజాత లగడ్తలుఁ గొత్తడంబులున్
బదిలములై యెసంగ యొకపట్నమందముగా నొనర్చి తా
మదగజ ఘోట వీరభట మంత్రి వధూటులతో వసింపుచున్.

క. దినమున్ శ్రీరంగమునకుఁ, జనుచున్ రంగేశు దివ్యచరణాంబుజముల్
గనుచుం గ్రుమ్మరుచున్ బహు, దినములు వర్తించె నపరదివిజేంద్రుఁ డనన్.

శా. ఆరాజోత్తముఁ డిట్లు వర్తిలి తలంపంతర్ముఖంబైనచో
శ్రీరంగేశు నిజాంశసంభవుని నుశ్రీలున్ సునామున్ సుతుం
గారామొప్పఁగ రాజ్యలక్ష్మి కభిషేకం బింపుమైఁ జేసి తా
నారమ్యాశ్రమవాసమందు మునిచర్యన్ రంగరాట్సన్నిధిన్.

క. కొన్నాళ్ళు నిలిచి శ్రీపతి, సన్నిధికిం జనయెఁగాన జను నీకథ చే
కొన్నను విన్నను జదివిన, సన్నుతసౌభాగ్యముల నొసంగుదు రెందున్.

క. అనిన భరద్వాజుం డి, ట్లను నావాల్మీకితోడ యల్లది కంచే
విను మోయి నల్లనై యొక, పెనుమ్రాను మహానగంబు పెంపునహించున్.

సీ. మఱియుఁ జూచితిరె క్రుమ్మరుచున్నవార లాక్రింద నానామానిబృంద మెపుడు
శ్రీఖండతామ్రపర్ణీపరిమళ శీతమలయానిలంబులు మలసె నిపుడు

సామాదినిగమఘోషంబులు వీనులపర్వమై యాచాయఁ బర్వె నిపుడు
సంతతానహనీయసమిను న్మఖోత్థితధూమ మాలికలు పైఁదోఁచె నిపుడు
నగము మాత్రంబు గాదిది నాకుఁ జూడ, పద్మలోచను విశ్వరూపంబు గాని
యచట వింతలు గలవని యాత్మఁదోఁచెఁ, జేరి చూతమె యనినఁ బ్రాచేతసుతుఁడు.

మ. అతఁడే కాదె కదంబతీర్థము సమస్తారాధనీయంబు నీ
విది వీక్షింతువుగాక రమ్మనుచు మానీంద్రుండు వాల్మీకి యా
హ్రదమున్ డాయఁగ నేగ నచ్చట మునీంద్రవ్రాత మర్ఘ్యాదిక
ప్రియమైన న్నది మెచ్చి వారలను సంభావించుచు న్మెచ్చుచున్.

ఉ. కొందఱకున్ బ్రణామ మిడి కొందఱు మ్రొక్కిన నాదరించి తాఁ
గొందఱఁ గౌఁగిలించి మఱికొందఱ హస్తవిలోచనాదులన్
విందొనరించి వారిడ పవిత్రపవిస్తరణంబుపై ననుల్
క్రిందుగనుండ నుండి ఘను గౌతము సంయమి జూచి యిట్లనున్.

ఉ. యూపము లగ్నికుండములు హోమపదార్థములున్ సమిత్తులున్
దాపసకోటి పాత్రలు సుదర్భలు సుక్స్రువముల్ సమస్తమై
చూపులకి మ్మనంబుఁ గడుఁ జోద్యముఁ బుట్ట సమాప్తిగాని యొ
క్లై పోలు పేదయున్నయది యత్తెఱఁ గానతియిమ్ము నాప్రుఁడున్.

సీ. అడిగితి రిందు కేమనువాఁడ మీమాటఁ గాదని జనదాటరాదు గాన
బలికెద నిధిరాధిపతి యిందు జన్నంబుఁ గావింపుమను బుత్విగావళికిని
బహుపదార్థము లిచ్చి భక్ష్యభోజ్యాదులఁ దృప్తిఁ గొంచింప బుత్విగ్గణంబు
బలుసంగిడీఁ జాలబిల్పారి సోమరితనములఁ బరికరద్రవ్య మెల్ల
మఱచి పనలంబుసేయ నేమఱి తనియ, శాల నిద్రింప శునకమచ్చోయ నొకటి
యిచ్చఁజొచ్చి పురోడాశ మెల్ల మెసవి, యాజ్యపాత్రలు దొలిపి తినంత జనియె.

క. అది యింతయు నెఱుఁగక నే, మ్మది యాగముఁ దీర్పఁబూని మంత్రము తంత్రం
బది యిది యనిదోఁచక దిగు, లొందనఁగఁ గాశ్యపునిఁ జూచి యుల్లము గలఁగన్.

గీ. మంత్రములు రాక యవి నడమంత్రమయ్యె, జన్న మేరీతిఁ దీర్పు రాజెన్న నతఁడు
నన్ను కొను నెమ్మనంబున నన్ను నడిగి. ... ...

క. పావన కర్మంబులచే, గావింపఁగ నర్హమైన క్రతు విట్లనుచిం
గావింప నెందుఁ దీరదు, కావున నజ్ఞాన మపుడు గప్పెను నన్నున్.

క. ఎంతటివారికిఁ దెలియని, యంతటిపని యేనుఁ దెలియ కాకశ్యపుతో
నెంత మహోత్రియమునకు, నెంతయు విఘ్నములుగాక యేలా మానున్.

శా. చేయ న్వేడినయట్టి యర్థము మదిం జింతించి కాసంగ తే
మీయజ్ఞానము పద్మపత్రనయనుం డేలాగు వారించునో
చాయాధీశుఁడుఁ జీకటుల్ గడుపు నోజన్ గాన మన్యంబు నే
చాయం జర్చ యొనర్పు టున్న విని యాసర్వంసహాదేవుఁడుల్.

క. మిధిలాధినాథు మునుఁగొని, యధిక తపోధ్యాననిష్ఠులై చిత్తములన్
విధియు నిషేధముఁ దెలియక, మధుసూదను చరణకమల మందాత్మకులై.

క. ఉన్నారన వాల్మీకియును, జన్నము గడతేరునొకొ సంయమివరుఁ డే
యెన్నిక గడతేరుదురో, యన్నియుఁ గంద మనియున్న నాసమయమునన్.

సీ. ఏలీలఁ జేసెనో యీయాహీనశయాన మచ్చుగా పులితోలు పచ్చడముగ
నెటులయ్యెనో జటామకుటరత్న మమూల్యహీరాదిరత్నకోటీరరాజ
మేగతిఁ బన్నెనో యక్షేశు మాలికావలయంబు గాఁగఁ జుట్టలుగు వాలుఁ
గావించె నెట్లకో కమ్మగంధపుఁబూత లేతగా భసితవిలేపనంబు
యోగిమానసములయందు నుండు శౌరి, యోగిగా నేరఁడే రంగయోగియౌనటంచు
ఖచరులు నుతింప సిద్ధసంకల్పుఁడైన, మూలవేలుపు మానులమోఁగిల నిలిచె.

క. మఱికొందఱు శిష్యులుఁ దమ, యఱుత నె వేదాన్వయానపరాయణులై రా
పరమారాధ్యుం డాయెడ, నరుదేరఁ బ్రణాములై మహామును లెల్లన్.

గీ. కరములు మొగిడ్చినిలిచిన బరమమునులఁ, గాంచి మీరేల యసమాస్త్రకరమ్యు లగుచు
నున్నవారలు గావింపుజన్న మేల, మానితిరి సేయుఁడన్న నమ్మౌనిగణము,

శా. దేవా! తోఁచవు మంత్రతంత్రములు సంధిల్లన్ మహాజ్ఞానమే
తోఁపం జన్నముఁ దీర్పఁగాన విది యందున్ జెల్లె మీచేతఁగా
కీవృత్తాంతముఁ జిక్కువాప నొకఁ డేడీ నీవె సాక్షాద్రమా
దేవీవల్లభమూర్తి వౌట కొక సందేహంబు లే దాకృతిన్.

గీ. అనిన నయ్యోగివరుఁ గనినట్ల వారు, పలుకఁగా విని కొన్నిమాయలు నటించి
కన్నుఁగవ మూసి భావించుకరణి నుండుఁ, దెలియువాఁడౌచు లేనవ్వు చిలుకఁ బలికె.

క. మీ రెఱుఁగరుగా కెఱుఁగని, వారెవ్వరు మనుజులెఱుఁగ వార్తలటుండెన్
భూరుహములైన నెఱుఁగున్, శౌరి సమస్తముననుండు సాక్షిత్వముగన్.

మ. విదితాత్మీయమహామహీరుహసమావిర్భావఘాటంబుచే
విదిగో చెంత కదంబభూరుహముచే నీవేళఁ బల్కించెద
న్యాది మున్నట్టితెఱంగె పల్కు కరియై యే తీరఁ దా సాక్షియౌ
నది యే శాస్త్రము మర్త్యులే పలుక మీ కేతెందు నావెంబడిన్.

గీ. అమ్మహాభూమిరుహమున కర్ఘ్యపాద్య, ధూప దీప నైవేద్యాదులు సమగ్ర
ములుగఁగావింపుఁడనినవారాను లెలంగి, రాజునకుఁదెల్పకతఁ డపారంబుగాఁగ.

క. ఆకులుఁ బోకలుఁ జీరలుఁ, గోకలు నైవేద్యములును గుజ్జులు వన్యా
నేక ఫల భక్ష్య శర్కర, శాకాదులుఁ గడిమి మాన్యజాతరఁ జేసెన్.

క. శ్రీరంగరాజయోగి మ, హారాజుం గాంచి చాలఁ దనియఁగఁ బూజల్
పేరాకట నీభూజము, నేరదు పలుకంగ సాక్షి నిక్రం బనుచున్.

క. అందఱుఁ జూడఁగ సజ్జన, మందారం బపుడు కడిమిమ్రానుగ విశితా
నందు సుఖాసీనుండై, యందుకొనియె వార లిచ్చు నర్ఘ్యాదికముల్.

గీ. పూజలు సుభోజనంబు లీభూజమునకుఁ, జాల వను మాట విని రాజసచివకోటిఁ
బంచి నైవేద్యమునకుఁ దెప్పించె నేమి, కోరినను గావె కావేరి తీరమునను.

సీ. పనసరసాలాది పరిపక్వఫలరసం బమృతప్రవాహము లై గమింప
మృదుకోమల సుగంధ కదళికా ఖర్జూర ఫలరాసు లంద కర్పూరము నొరయ
నారికేళామ్ల జంబీర పుణ్యఫలంబు లజహాసబోధిన తూహాన మొనర్ప
లికుచ చేక్షు జంబూ క్రముక దాడిమీ ఫలప్రకరచూవరణ వైభవముఁ జూప
చంపకోత్పలకుందవాసంతికాది, నవ్యసుమధామకాయమానములు మెరయ
కాళికాగరు కర్పూర ఘనకరండ, ధూపధూమంబు నెరయ వీచోపు లమర.

శా. కేలన్ బంగరుఁ గచ్చుఁగోల లురియన్ గేళీపతిం బ్న్యకాం
తాలోకం బసమాస్త్రఁగట్టికలనందన్ కైత్రిగాధావళుల్
లీలం బాడెడుగీతి సయ్యొదురఁ గోతే కోలు కోలన్న కో
లాలాపంబుల దండ లాస్యములు నాట్యంబుల్ మిటారింపఁగన్.

శా. వీణావేణుమృదంగకాహళరవావిర్భావముల్ తూర్యని
స్వానాభంగురశంఖదుందుభిరవ స్వానంబు దిగ్వ్యాప్తులన్
రాణింపం జతురంగసైన్య వివిధారావంబు ధంధంధణ
ధ్ధాణధ్వానధమామికార్భటి నృపాంతక్షోణి ఘోషింపఁగన్.

సీ. అతిరసంబులుకొండ లప్పాలుతిప్పలు బూరెలరాసులు గారెగుట్టు
లిడ్డెనలప్పాలు లడ్డువాల్ గుట్టలు గరిశనపోగులు నరిశమెట్టు
లప్పడాలకొటారు లమృతఫలాదులువడకుప్పలు దూపెమణుగు గిరులు
మణ్యాంగికణజముల్ మనుకోగాపంబు బొబ్బట్లు శైలంబు లుబ్బుగుడుము
సారువులు సుప్పటుండలు మేరువులును, పారులపేపులు నేతులశరధు లమర
శ్రీమనైవేద్యములుసమర్పించఁ జెట్టు, మీఁదఁగూర్చుండి యయ్యోగి మెసవుచుండె

శ్రీరంగ మాహాత్మ్యము

[illegible] కులును. జెట్టు చేతని పించె నిద్ధ నారగి
[illegible] కర్ణ జల్లి, నంది గొని హోవు భక్ష్యభోజ్యంబు లెల్ల.
[illegible] డెచి, ముహు రందఱుఁ జూమనెడఁ బ్రియా వాక్యకు లై
[illegible], గని విషకించె మృదుసుగ్రీకణయుంబు దొరయఁగన్.
[illegible] మహోత్సవమున కావాహనము కుటజాగ్రిమునికి
[illegible] కర్తవ్యంబు పాలవంశాధిపునకు
[illegible] కుమార్య మగశేఖరునకు భూపార్చనంబు
[illegible] కలుగుకోయిళ్ళు నగాధిపతికి
[illegible], వరుస నైవేద్యములు లశావల్లభునకు
[illegible] మూర్తి, కథిను తులు మీఁదనున్న మహాత్మునకును
[illegible], కెట్టుతోఁగూడి నమోగ్య గిశేఖరుండు
[illegible], బుట్టెనొక మాట యమ్మహాభూరుహమున
[illegible] వీర శివ్వ డిచ్చిన ప్రాజల్
[illegible] నని తెల్పి నత్తెఱఁ గెల్లన్.
[illegible], దీని పావిత్ర్యగములకు దివిజాల మింటఁ
[illegible] ములమ్యో మీహృదాబ్జంబులతోన.
[illegible], రాగమునొందించి నిజపురముఁ జేర్పుదువే
[illegible], [illegible] ములతోటి కలకదేరిన బుద్ధిన్.
[illegible] మొనర్చి కృతార్థచిత్తులై
[illegible] నైకొని హేమరత్న భూ
[illegible] కేసిన నంది యమ్మహా
[illegible] లుబ్బెడ నద్భుతంబుగన్.
[illegible], కొమ్మ గుప్పెనవెలువడి గోచరించి
[illegible], శిష్యులను దాను యావ్వారిచెంతఁ జనక.
[illegible] యొకడు మోక్షి కి మానిమొరపుఁ దాల్చి
[illegible] యొకరిదెసమున దేశికతఁ బోఁచి
[illegible] మొకరికి రంగనాయకతఁ జూపి
[illegible] జాలి మొకరికీశ్వరుఁడను యూహానొసఁగి
[illegible] కన్యకరధంగకాశ్యపగోత్రమాంత
[illegible] నేసిమి మొందుండిరాక మొదట

క. ఇందఱు సేసేఁ గూరిమిఁ, బొందికఁగల బోఁటియట్లు పొలుపగు నిత్యా
నందప్రదమగు నీకృప, నొందెను మాంధాతృ భూవరుం డొల్లఁ గుశలగుణన్.

మ. అని నానావిధరంగను జూచి నిరంకేలా మీకు నాదృత్తసా
బనిశం బిచ్చుట రంగమందిరమె నాయానానా సే గంగాధా
ముని సజ్జనులకు రాజు సనకాదులకున్ గాంచెముద్ద్ వ్యాసా
మునులకున్ నిమ్ముకుఁ గనుంగొనక్ దలఁచి యుద్యాగ్రతన్ బిలిచెన్.

గీ. నాకు నిపుడీ స్థలాభిమానంబు చేసె, యోగమున కేంగు నాందానావిను మనమున
రానల సి మీకు నిమ్మహారాజునకును, శ్రీమునినిల్పి శ్రీరంగధాము సహము.

చ. కొలిచి కృతార్థులై మనుడు గోరిక నిచ్చిరి నందుఁ జోనుప
హాలకులిశాంకుశాంబుజ మహోత్తర లక్షణలక్షితంబులై
జలధిశయాను పాదజలజాతశుభాంకము లున్న సైకతా
చలములు జూచి మొక్కుచుఁ బరిశ్రమనోగతులై మహామునుల్.

మహాస్రగ్ధర.

వసునీశుం గూడి పార్శ్వం బెలమిఁ గొలిచి రా నందిబృందారు పాపఘ్
అనుమానానామ్నాయముల్ నల్లపై ఘటించిలీలన్ బరిపూర్ణింపఁ దివ్యల్
పరిపవంబుల్ ముందరంగాధరముమ్మడు ఘంటాధ్వనానంగ జొలన్
శ్వాసనానారాత్ములుల్ మేల్ సమధికఫణిరాట్పర్యంకమై బన్నలించెన్.

గీ. అప్పుడా రాత్రి కొనంగ నాయము రత్న, రాజన రాజనోపవాగనములు నిరుపమ
నతి విభూతిఁ బరికొలుచు నాదిదేవు, రంగనాయకుఁ జూచి సాష్టాంగ మొరఁగి.

లయవిభాతి.

రంగ శయనాయితభుజంగ కరుణాంగసత రంగ విహంగోత్తమతురంగ విమలాత్మా
రంగకర దాసజన మంగళకరస్ఫురదపాంగ ధృతవారిజరథాంగ గిరికన్యా
భంగురత తపఃఫలసుభాంగ శశిపుష్కరపదాంగణవిహార మునిపుంగవమనస్సా
రంగ జలధోపరిపతంగ శశిలోచన తరంగితనివాస జయము గొల్వ నిత్యాత్మా.

గీ. అనుచు సన్నుతులొనరించి యవ్విమాన, దర్శనమహాత్మ్యమున గృతార్థులై సహించి
వెలయు భాగ్యంబు దమలోన దలఁచి పొగడి, మనము నఁగనంబున రాజుబుధవహిమ మెచ్చి.

క. లోకస్తవనీయుఁ డవు నా, లోకింపఁ భరద్వాజ గూడి మొలఁగినమదు సు
శ్లోకుఁ డసువాస్యసుయమి, నాకపరివృఢుఁ డు మునిగణంబుల కనినమున్.

గీ. ధరణిజను తెన్వరైన గదంబతీర్థ, రాజమహిమంబు వినవలెనని నల్లు
నాయురారోగ్యపుత్రపౌత్రాభివృద్ధు, లకలుష శ్రీరంగనాయకుని రంగము.

క. పాపాకరుల దంభాధముల, చ్ఛాయల విహరించువారు సౌరమహీజ
చ్ఛాయల నెలకొందు రవటల, వ్యాయామమొనర్తు మస్మ్రదాదుల మరినన్.

మ. కనకాన్యోత్తమ రోగమానస సరోజవ్రాతసప్రాశ్వస
త్క్షణ తానిర్వ్యయ దావదావ నశిఖాజ్వాలావళీ వారిదా
ననకాష్ఠా మనర్ఘ్య భూమిధర రేఖవ్రాత రాజన్య భూ
జన గాష్ఠా కరటద్విక త్రికోసమర్చ్యాయుక్త్య హాస్తాంబుజా.

క. శైరశీర పదప్రస్ఫూర్తి, లోకమలవ్రుసత్ప్ర క్షితనిపదమానా
వ్యాకరణమాన సుమమా, ల్యాకల్పితహృదయ సజ్జనావన సదయా.

మాలిని. ఉపనిషదుపనిజనాంతః ప్రస్ఫుట బ్రహ్మవిద్యా
విహితచరణయుగ్మ స్మృష సత్యప్రభావా
విహితవిహరవస్థా ప్రోద్ధలోకాంతరస్థా
విహితజహదమోఘచ్ఛా నిసర్గప్రధానా.

గద్యము.

ఇది శ్రీవేంకటేశ్వర వరప్రసాదాసాదిత చాటుధారానిరాఘాట సరస చతుర్విధ
కవిత్వరచనాచమత్కార సకల విద్వజ్జనాధార కట్ట హరిదాస రాజగర్భాబ్ధి
చంద్ర వరదరాజేంద్రప్రణీతంబైన గారుడపురాణశతాధ్యాయి
శ్రీరంగమాహాత్మ్యంబను మహాప్రబంధంబునందు

షష్ఠాశ్వాసము.

శ్రీరస్తు.

శ్రీరంగమాహాత్మ్యము.

సప్తమాశ్వాసము.

—:-(౦)-:—

శ్రీరమణీయ ని... ...
హారోచితవికచకుసుమహారిమకరందా
సారోరుపటీర తరూ
భాగవతసేవలయా వేంకటాచలనిలయా.

వ. అవధరింపు మిట్లు నాగదంతమహామునికి వ్యాసు లానతిచ్చిన తెఱంగు సూతుండు శౌనకాదుల నుద్దేశించి.

సీ. అనఘ వాల్మీకిమహామునిచంద్రుఁ డచ్చోటి కరిగె... ...
వాకొనఁదగ సత్యవతిపట్టి వైదేహయాగశాలావాసు లైన మౌని
రాజి కిట్లను భరద్వాజులతోఁ గూడి తీర్థరాజము బిల్వతీర్థమునకుఁ
జనియె మైత్రేయగార్గ్యనియోడి భూసురశ్రీలందు ముక్తికిఁ జేరిరనియు
కణ్వమునివాలఖిల్యవైఖానసులును, గాధిసుతము లొందిరనియును గమలభవుఁడు
సవన మొనరించు యాపసంచయములున్న, వనియుఁ బౌరాణికులు దెల్ప విన్నకతన

ఉ. ...ంతియకా దగస్త్యముని యాది బులోమసుతావరుండు చా
దంతిపయిఁ జనుదాలయపదంబున రాఁగయి కాన్క...గాఁగ చా
మంతిసరం బొసంగుటయు వజ్రి యొయుంగక వ్యోమకుంభికుం
భాంతరసీమ నిల్ప నది హస్తగృహీతలతాంతదామ మై.

గీ తీసి పదముల నిలమీఁద వైచి స్రాసి, మట్టిమల్లాడఁగాఁ గని యుట్టిపడఁగ
వింట్టిపడిదంచవన యోరి మిగులఁ గ్రొవ్వి, నను దృణీకారముగ నెంచినావు నీవు.

క. ఒసఁగిన సుమమాలిక, యేమునఁగ చేతికి నొసఁగ నింతటి గర్వం
బేమిటికఁ జూచి తాళిన, మానుల కిఁక నేటిబ్రదుకు మత్తుల చేతన్.

సీ. ఇల్వలవాతాపు లేమైరి నాచేత చండించి యొక నిముషంబులోన
మేరుపర్వతోఁ బోకి మిన్నెల్ల నిండిన వింధ్యాద్రి యొటఁబోయె యెఱుఁగరాదె
మహాశనప్రియమై వార్ధులన్నియు నరచేతనుంచుట మరచినావె
నీవు పట్టంబున నిలిచిన నహుషుండు గర్వించి యేమయ్యెఁ గానవైతి
యొక్కొకల బ్రహ్మరుద్రదివ్యులు నరిత్రి, కొక్కుతల యేనునైయున్న యనికి వినవె
పట్టికసంఘటఁ జిచ్చిన యలరుదదండ, నేలపై చిన సిరు లింక నేల నిలుచు.

క. ఈశికలునులు వారధి, లోనఁ బడఁగాక ననుచు లోపాముద్రా
జూచి కపించిన నిఁదుర్రిఁడు, మానసమున గలఁగి గురుని మంత్రిము చేతన్.

క. జాకిల్లికొలని చెంగటి, యాబిల్వాసరోవరము మహాత్మ్యము వ నిజ
శ్రీపాలహాల్య నైకొని, యాజర్హ్మిర్త్రుఖవిభుండు యరుగుట వినికిన్.

క. అచ్చటికిఁ వచ్చి యమ్మునిఁ, వచ్చిన ప్రియశిష్యుఁ జూచి నాకొకకథ ము
న్నిన్నిటి మహిమముగా నా, కుర్చెన్ నారదుఁడు మదికి గోచరమయ్యెన్.

మ. వినుమిం తుల్ మునుమున్ను హేమకుఁ డనన్ విశ్వంభరాభారభా
జనబాహావిమభోగి శాంతిరమవిజ్ఞానాత్మమోగాద్యవ
ద్గుణుఁ డాచక్రిమహీధరాకలిత సప్తద్వీపనానాజయా
జ్ఞానాసా పరిణాక సర్వజనరక్షాదక్షుఁడై పెంపునన్.

సీ. కరియించు నొకవేళ శరదమేయాతివృష్టి ధరణికన్నావృష్టి బరిహరింపఁ
నాము సెండలు భామకరణి విల్వరివేళ నీదుచేఁ బ్రజ నొప్పి నెనయునేక
పల్లవిగాఢ్బు లపమాన పవమాన శాబమై మందుప్రవేశపుల యందు
మ పస్యసంపద లోషధీశుఁడై తృణలతాదాత్యంతమ్మృతము నించి
ప్రజలందుఁ జనక నీదు, మృత్యువును భూమిజనుల ధార్మికుఁడతండు
లములదివి జులు యాగడములు, సాగనియఁడు మొక్కొక్క సమయములను

సీ. ఇచ్చినవియెల్లఁ బాత్రంబు లేమిచేసె, నేని నుక్రతంబులాడినవెల్ల సత్య
మెప్పనవియెల్ల ధర్మంబు లెందునున్న, నిధులుగా ధాత్రియేలె నానృపతిమౌళి.

క. సన్నుముల కెప్పు లోనరిచి, యెన్నఁడు పగయనెడి మాట యెఱుఁగక దీనా
ల పాలిట నిల్చిన, పెన్నిధియై యుండెఁ జింత పెంచేన్ మదిలో.

ఉ. యాగముల్ మహియశేషము నేలితి దానపై ఖరిక్
భూసురకోటి కెల్లను ప్రభుత్వ మొసంగితి సర్వదిగ్జయో

ల్లాసనమాఖ్యఁ గాంచి యుపలాలనఁ జేసితి నెల్లనిత్యముల్
మోసము లేని మేలునకు ముచ్చట దీరదు నెమ్మనంబునన్.

గీ. ధాత్రి శాస్త్రంబులెల్ల నపుత్త్రకునకు, గతులు లేవని వివరించుకతన నెన్ని
గతులు దలఁచినఁ బరలోకగతులు లేవు, గతి తదన్యంబుగలదె యేగతిఁ దలంతు.

క. భోగములు రోగములు నను, చాగము లుద్యోగములును సత్కర్మముగా
యాగములు శుభాగములు, బాగులు గాలేవు పరవిభాగంబుకున్.

చ. తనబలతోనకుఁ బలుకు లమృతంబులు చిందగఁ దప్పుతప్పు చి
ట్టడుగులు నందియ ల్మొరయ నాడల నిద్దపు రావిరేక ము
ట్టిడుకొన నాడుబాలకుల నెత్తు కృతార్థుల పుణ్యమెట్టిదో
కొడుకులు లేని వానిబ్రదుకుల్ బ్రదుకే పరికించి చూచినన్.

చ. జననిమృదూరుపీఠి దిగజారి తనుంగని బారచాపుచున్
దనయుఁడు రాఁగ గ్రక్కున నిధానము వచ్చెను దండ్రి వచ్చె జి
క్కని యపరంజి వచ్చె ననుగాచిన యయ్యలు వచ్చినారు మో
హనపుమురారి వచ్చెనని యక్కునఁ జేర్పని జన్మ మేటికిన్.

సీ. తరియింపనేర్చునే నిరయకూపానలావరణ వృధాతాపభర పయోధి
కడతేరనేర్చునె నడలిపోనిపితౄణగాఢాయసోమశ్శృంఖలచయంబు
త్రోయఁజాలునె నిరపాయ జన్మావధి క్రమసమార్జిత ఘోరకలుషరాశి
యనుభవించునె విలోకన తపఃఫల మానంద సౌఖ్యరసానుభవము
కటకటా పుత్త్రహీనుఁ డేకరణిఁ గాంచు; నుభయలోకసుఖంబు లొందున్న నేమి
వ్యర్థజీవనుఁ డేలెక్కవాఁడుఁ గాఁడు, తగునె యనపత్యవదన సందర్శనంబు.

శా. కేలుం దమ్ములు జాలువా సరిపిణాల్ గీలించి బాలామణుల్
డోలాశయ్యఁ గుమారకు న్నిలిపి లాలో లాలి లాలమ్మ లా
లీ లాలీ యని జోలబాడఁ జెవు లాలింపంగ నే పుణ్యముల్
చాలా చేసిరొకో నృపాలకులు సత్సంతాన లాభార్థులై.

సీ. ముద్దులతనయుండు ముందట నాడంగ వలునదే గృహములుగల ఫలంబుఁ
జెవులలో జోలలు జిలుకుకుమారుని గనుటెగా కన్నులుగల ఫలంబు
పట్టి నాగారాపుపట్టి యనుచు నెత్తఁ గాంచునె నెమ్మనుగల ఫలంబు
మాటికి నవ్యక్తమధురోక్తుల సుతుల్ పలుకుట వీనులుగల ఫలంబు
సుతవిహీనుని సామ్రాజ్యసుఖము లేల, కామినీమణు లేల భోగంబు లేల
చింతసేయుట గతజలసేతుబంధ, నంబు చందంబు చరమకాలంబు నందు.

క. నా కిన్నాళ్ళు నయపరి, పాకంబున దెబ్బదేఁడ్లపైఁ బది నడువన్
నైకార్యం జేమరి విన, యాకులమతి నతులమీఁద యాసల నుంటిన్.

సీ. అనుచుఁ జింతాపయోనిధి మునిఁగి రాజు, హితులనాప్తుల బుధపురోహితులఁ జూచి
కొలువుపెద్దల పరిమితగోష్ఠివలన, నొకప్రసంగంబుఁ దెచ్చి యందుకొని పలికె.

ఉ. మీరలు ధర్మశాస్త్ర సుపమాహితమానసు లెచ్చరిల్లఁగా
నేరకయున్నవారలు కనిఁగని లౌకిక వైదిక క్రియా
పారము లస్మదన్వయము చాలునఁ బోవక యంతరింపఁగా
నూరక యిట్లుపేక్షఁ గనుచుండఁగ ధర్మమె యా ప్రకర్మమే.

క. మనువారికిఁ జనువారికిఁ, జనియించినవారిఁ గని విచారము గలదే
యిక పరలోకసౌఖ్యం, బును మీ కిహలోకసౌఖ్యమును గనవలదే.

ఉ. ఆయము మెచ్చఁగా ధరణి నేలితి నుర్విజనాళి యెప్పుడుం
దయనిట్లు ప్రోచి పవనంబులుఁ జేసి ధరాసుపర్వుల
న్మించిన దానసౌఖ్యమనంబున దృప్తిపహించి నించి పెం
పొందితి స్వర్గసౌఖ్యములఁ బొందఁగ నేర పితౄణమోక్షముల్.

క. సంతాన మెట్టివారికి, సంతానం బగువితత్ప్రసంగతిచే నా
చింతాఁ గొఱఁగింపుఁ డన సా, మంత పురోహిత హితాప్తమండలి బలికెన్.

సీ. అధిప పశుపక్షిమృగతిర్యగాత్ము లెల్ల, సంతతియె గోరి స్వపమాత్రసంగమంబు
నిన్నుఁ గొంత్రమ నియమంబు లెచ్చరింపఁ, జేయుఁ గర్తవ్య విజ్ఞానసిద్ధి కతన.

ఉ. చేయఁగరాని కార్యములు సేయుదు రాత్మజువేడి దేవర
న్యాయము గొంద జేయనుముతైన శ్రుతిస్మృతిమార్గనిష్కృతుల్
చేయఁగొలంకుఁగాని సుతుఁ జెందనివానికి లేవు సద్గతుల్
మాయభిలాష నీతలఁపుమాటయు నొక్కటియయ్యె నియ్యెడన్.

క. మేలు సమస్తకరిత్రి, పాలక యేనింతవాఁడ బరలోకమునన్
జాలి గొనక యున్నకేయను, బాలిశ నాస్తికత లేక పలుకుట లొప్పెన్.

తే. కొంచెకోరిక విమలో, ద్యోగుఁడ విట తలఁపు నీకు నొదవుట కరత్ర
వ్యాసమఘములయుత్రాస్తవ, మాగమున జూనె యీశ్వరాధీనమునన్.

సీ. కృత్యము లనంతములు జనుకగతుల నట్లు, ప్రకృతిసంబంధదేహి కర్మముల నొందు
నిర్విరామకరుణచే సాక్షిణాప్రి, వృత్తి మరపున నెఱుఁగడు నెనకజనిన.

క. నారాయణుకేకే కార్యము, నేరదు కలుగంగ దహనునికి గార్యంబుల్
సారము నిర్ద్వంద్వము, మేలు గలుపములు చేరు మితపుణ్యములన్.

క. కాన సద్గోష్ఠియె మేలికిఁ, గానేరదు గాన కానికర్మము లెఱుఁగన్
శ్రీనాథుఁ గూర్చి యిష్టవి, తానముఁ గావింపఁ గామితము లొనగూడున్.

సీ. కొడుకుఁబడయనాఁడెఁ గుంది మాంధాత యనశనవ్రతముచే ననఘుఁ డయ్యె
దుందుమారుఁడును బుత్త్రులవేక తపముచే నకలుషవృత్తిఁ గృతార్థుఁ డయ్యె
నృపుఁడనూనత మనోవ్యథనొందె దేవతారాధనంబున బుణ్యరాశి యయ్యె
ననపత్యుఁడై దిలీపాధీశుఁ డేనముల్ మాన్చి యాగములచే మాన్యుఁ డయ్యె
పుత్త్రికామేష్టి దశరథభూవరుండు, చేసి శ్రీరాముఁ గనియె నూర్జితుఁడు జనకుఁ
డిట్లు తనయులఁ గాంచె భాగ్యమున సగరుఁ, డందె నమ్మేర నేవురు నందనులను.

గీ. మానవశ్రేష్ఠ భద్రకర్మము లొనర్చి, యంతరాయంబులకుఁ బాయుమనిన యతఁడు
సవనములొనర్చి దక్షిణచాల మొసఁగి, యుండుచందంబు విని మెచ్చె మృకండుసుతుఁడు

మ. బహుశిష్యావళితోడ హేమకమహీపాలు న్విలోకించ రా
సహమీశప్రతిమానుఁ డవ్విభుఁడు డాయంబోయి పూబోఁదులన్
బహుమానింప సుఖోపవిష్టుఁడయి సంప్రశ్నంబులం దేర్చి యా
గహవిర్భాగము లాసుయజ్ఞపురుషాకారంబుతో నిట్లనున్.

గీ. నేమమే నీకు భద్రమే సేవకులకు, కుశలమే నీదుబహునార్థకోశమునకు
నంగములయట్ల యంగంబులకు ప్రబోతె, సుఖమె రాష్ట్రము మనకెల్ల సుఖములందు

గీ. బలుసుకూరను ముళ్ళురుపగిది నీవు, రాష్ట్రకంటకశోధన క్రమముచలన
నెచ్చరిక మానకున్నారె హితులు నహితు, లిట్టివారని క్రియలందు నెఱిఁగినారె.

క. ప్రజ నీమదిభాండారము, ప్రజభాండారంబుగాఁగ బాధింప మనో
రుజచేసినంచు గావున, ప్రజయుం భాండారమునను బతిపోషింపన్.

క. సేవల మర్త్యాతురుఁడై, భూవరుఁ డుచితవ్రియంబు పొత్తైకుఁ గనిబో
నావిత్తమె మృత్యువగున్, గావున నుచితగతి యిందు గైకొనవలయున్.

క. పాపములు బొత్తుగలియక, యేపట్టున నిలువ మోదనిడ మోవక ప
శ్చాపకుము తెఱుఁగకమును, నాపురుషుల కొసఁగినావె యధికారంబుల్.

క. ప్రభుమంత్రోత్సాహములను, నభిమతశక్తిత్రయంబునందుల ప్రతికిన్
బ్రభుశక్తి ప్రధానంబుగ, విభుమతమన్వాదులందు విరచిత మయ్యెన్.

క. ఇతరాలోచనయును విను, మతమును సరిజూచి యేది మదిబలకింపన్
హితమగునది యపుడే య, ప్రతిభూలను లపుడు కార్యభాగము లెల్లన్.

క. తాతేశవిభుఁడు నొకఁడని, పాలన్ దగవిడున నృపతిపదవి నధూపం
డాలింగనవిధమై తన, వేళకుఁ జేకూడిరాక వికలత నొందున్.

క. ఒకరిని నమ్ముట తమనా, ప్పొకనికిన్నైవశముచేసి యురకుండుటగా
దొకనికి మరియొక్కఁడు శా, సకుఁడను నడపింప విబుధసతము పతికిన్.

క. పలుకక స్వకార్యపరుఁడై, చెడుబుద్ధులుగఱపి యనుపకీలకు మిద్దేల్
పసనిడుప్పనాని నమ్మిన, వెడమతి పతియనుచు జీరు వీరడిగలడే.

క. ఏదెడల దీరుపని దన, తోయపువారలనె యుంచి దొరతనవారిన్
దోఁ్రియకయుండుట లెస్సగు, న్యాయము దొరబ్రతుకుఁ జూచి నడతురె వారిన్

క. నమ్మినవారల పూర్వజ, నమ్ముల నొగలంగనీక నడపుదె విశ్వా
సమ్మున విశ్వాసమ్మను, నెమ్మదిభావింతు పరుల నిలిచిన యెడలన్.

క. కరణంబులు నధికారులు, పరిజను లానగరితీరుపరి యొకఁడైనన్
దొరతనమే దది యిహమో, పరమో రాజత్వమణఁచి పనిగొనవలయున్.

క. పరిరాజునందు సామము, పెరగూటువమూఁగదొరల భేదము బలవ
ద్వైరసముల దాన నల్పులఁ, బోరిగొన దండంబునడప భూవర వలయున్.

గీ. సంధివిగ్రహముఖతంత్ర సాధనములు, శత్రుఁడగు గడిరాజు సమితుఁడైన
యదృష్టి న్నృపాలులోఁగొన నగునువీరి, గడచిన క్రియుదాసీనుఁ దడవనేల.

చ. కొలువు పురాణచర్చ హితగోష్ఠి రహస్యవిచార మాస్థపుం
జలకము నామిత్రిర్థవిధి చందనదానవిభూషణాంబరా
వలిగయిపెత భోజనము వారిజగంధులపొత్తు నిద్రయున్
దలఁపులు వేళ తెల్పి యుచితంబులుగా నడపింతు నిచ్చలున్.

క. కాయక మానసికములన, బాయని రుజ తౌషధమున బరనూచాగో్య
క్రాయతనియమను కలిమిన్, మాయింపదె సమతచేత మనుపదె ప్రజలన్.

క. క్రతుస్థల నానావాప, స్థితుల మహీసురులనెల్లఁ జిత్తములలరన్
బ్రతిపాలింపుదె సెపలు, కతిశయమని జనులునమ్మ నలరుదువె నృపా.

క. నేరములు జూచి తాల్మియు, నేరము లేకలుగునదియె నేరము పతికిన్
దా రా జందజకును దన, కారయగా రాజనీతి యని నెరవ నగున్.

గీ. ఆత్మబుద్ధిస్సుఖంచైవ యనుట నిజము, గాని పరబుద్ధినెంతయు హానిఁజెందు
కాదు తరుణాలబుద్ధి యీక్రమమెఱింగి, నడచునృపతికి గొఱంత నెన్నఁడును లేదు.

క. పసుబుద్ధి రాష్ట్రమునకుం, బనిగొనదే నందునిందు బాక్తనులగుచున్
జనువారిపెద్దలుగని, పనిగొనఁగావలయుఁ గార్యపద్ధతు లందున్.

క. ఒరుదల నొరుకార్యంబోరుఁ, డెఱిఁగించిన నదియొనర్పఁ డెల్లిదమగు దా
నదియుఁ బడిబడిగా మతి, యిరగడఁ దగినట్లు చేత నృపయుక్తమగున్.

క. జీవితమియ్యక నేరము, లే వెదకుచుఁ దగినపనులు లెక్కింపవి ధా
త్రీవరు విరక్తి దొలఁగెన్, సేవకులకుఁ బట్టపగలుఁ జీఁకటిగాదే.

క. వసుమతి వసుమతిగాని, యసమానాధ్వరములందు నవనిసురకున్
బసఘనము లిచ్చినను నీ, యశమే విని కాశి వచ్చునది నీయెడకున్.

క. అడుగంగవలసి నేమం, బడిగితిగా కిందు సనులు నిధినులు నీకున్
బుడమి స్వాపాలుఁగాక వేఱి, ల్మడచి వచింపుటకుఁ గలదె మనువిను మనఘా.

మాలిని. సంతతపాదపకుంజసమేతము సంతము శ్వాలిగస్థగోహిత భా
స్వంతము పుష్పగుళుచ్ఛకసౌరభవాసిత బిల్లినభూజన సీ
మంతము దంతిమదోదక ప్లాగసమాగమ చంద్రికి కోపన వే
శంతము నా హిమవంతము చెంత రసాదరమొప్ప ముదాశ్రముల్.

మ. కనుఁగొంటి న్నిను నిష్ట పెద్దియన మార్కండేయు సిక్షించి యి
ట్లనిరి ఞ్ హేమకచక్రిని త్రి భువనేయం బౌ కటాక్షంబుచే
వెసనొక్కింత గొఱంతలేక ప్రజలున్ విశ్వంభరాచక్రమే
నును సౌఖ్యోన్నతి నున్నవార మొకయందున్ లేవసాధ్యాంశముల్.

క. మీకుశలంబులు మీరలు, వాకొనఁగా వింటి మీదు వాత్సల్యమునం
జేకూడెను బనులన్నియు, లోకోత్తమ యున్నవెలుతులున్ సమకూరున్,

గీ. పెరిగె నెడగింతుఁ బరలోకవిభవమెల్లఁ, బితృలయాధీనమగుఁగాన పుత్రహీనుఁ
దెట్టిపరిఁ జేరు ననిదలంచి యేను మిమ్ము, శరణుఁజొచ్చితి నాలింపు కరుణ ననిన.

క. బలభేదనతో బృహస్పతి, పలికినచందమున రాజపరమేశ్వరితో
బలికె మృకండుతనూజుఁడు, జలధరగంభీరనినద సంరంభమునన్.

గీ. ఎంతపనియిది భూపాల యేలనింత, చింతిలఁగ రంగశాయి రక్షింపఁగలఁడు.
వెన్నగలుగంగ నెయ్యేలవెదకనొకని, రమ్ము పోదము నేఁడు శ్రీరంగమునకు.

ఉ. పోయము నసూంబులన్నియును భద్రము లోకకూట సంభవించు ర
మ్మా యనసేవ యెంచుఁ దన మోలమునన్ హితమంత్రియుక్తుఁడై
యాయన సీశ్వరుండు వినయప్రియసూక్తుల వెంటరాఁగ రం
గాయతనంబుఁ జేరి శిఖరావళి దగ్గన మాచరింపుచున్.

సీ. అనఘ యీశ్రీరంగ మగుపగోజికి దాన యష్టదళపద్మ మగుచుఁ జంద్ర
పుష్కరిణియొసంగుఁ బోలుచు రేకులకెంబఁ దీర్థముల్ కేసరితీర్థ మొప్ప
పావనదిశ నుత్తరావని నమరు కదంబతీర్థము మూలఁ దనరు నామ్ర
మనెడితీర్థంబు తూర్పున బిల్వతీర్థ మింపలర జంబూతీర్థ మనలదిశను

[illegible] తీర్థంబు దక్షిణమున, దెలియు మనసీ సురాశనతీర్థ మొప్పు
[illegible] పశ్చిమదిశను పున్నాగతీర్థ, మవియె నవతీర్థములు రంగభవనమునకు.

క. [illegible] తీర్థములలో, శ్రీమత్పుష్కరిణి సర్వశేఖరమగుచున్
[illegible] తాపత్రయ, నామాదివ్యాధు లణంచు నగవరతిలకా.

క. [illegible] భాగవతులు నిజ, యోగానలదగ్ధకర్ము లుందు రిచటం బు
[illegible] తీర్థము పు, న్నాగరజచ్ఛాయం గాంచనపరిభ శీలన్.

సీ. [illegible] పానిశేషంబుచే నుతికెక్కె కీర్తిం గైకొనియె సుకీర్తి విభుండు
[illegible] నివారకుండై పొల్చి మిథిలాధిపతి మనోవ్యధ లణంచె
[illegible] రోగముల్ దొలఁగించె కాశ్యపమౌని విఖ్యాతిఁ గాంచె
[illegible] బ్రహ్మహత్యబో కడబెట్టె పూని షణ్ముఖుఁడు సేనానియయ్యె
[illegible] దక్షిణ బుష్యతీర్థ, రాజములయందు మొదటిపర్యాయములను
[illegible]తో మునివారిత మెల్లఁ, దీర్థములు తొమ్మిదనుచుఁ గీర్తింపుచుండె.

గీ. [illegible] గీర్తింపనగునె, చంద్రపుష్కరిణి మహాసరసిఁ గాన
[illegible] తీర్థముల్ వదుల్ వెండిసేయు, నేకవారాప్లవనమయ హేతుకంబు.

క. [illegible] బిల్వతీర్థ మ, మందమహామహిమములును మహనీయంబై
[illegible] కోరిక, లొందించు నృపాల దీని, నొకకథ వినుమా.

సీ. [illegible] మార్కండేయుఁ డనియె తొల్లి యవంతిజనపతి జనరథుం డనెడు రాజు
[illegible] రాజ్యము పాలింపుచు నతని పరిధానులు పాషండు లైవకతన
[illegible] యాగడంబులు చేసి యన్యదారాదుల నపహరించి
[illegible] మహీశుఁడు వారు జెప్పినట్టులు సేయు తప్పుకతన
[illegible] భువిని, హెచ్చె చోరాదిబాధలు విచ్చెపుణ్య
[illegible] వ్యాసులు మదిరె ప్రజకు, నుడిగెపాడియు సత్క్రియలడఁగెన పుడు

గీ. [illegible] లు ష, బాయిరులై పరచి దోర్బలప్యబలారా
[illegible] తమక, న్యాయమనుచు ధరణీసురలు నరచుచుం బోవన్.

ఆ. [illegible] రాజ్యము వనక్ర్యయనంబులు లేక యాగసం
[illegible] వాకమపించక ముఖ్యధర్మముల్
[illegible] నిర్వచనీయమై జనుల్
[illegible] చరింపఁగన్.

గీ. [illegible] ముల వర్ణాశ్రమంబులు గలిసి వావి
[illegible], నట్టిపాపంబు భూమి రాజుః జుట్టుకొనియె.

క. ధరణీజన దురితంబుల, ధరణీశుఁడు మునుఁగ నతని తనయులు దినముల్
వరుస నొకఁడొకఁడుగా యమ, పురికిన్ సకుటుంబముగను బోయిరి వరుసన్.

మ. కచబంధంబులువీడ గుబ్బలుపయిన్ గన్నీరు రాలంగ హా
రచయంబుల్ చెదరన్ గలస్వనగతుల్ రాయంగ నెమ్మేను తొం
తె చెమర్పన్ వదనంబులెండ తనయార్తిం బ్బంగి హాహారవ
ప్రచురాలాపములం మహిం బొరలి రార్తుల్ విష్ణుకాంతామణుల్.

చ. కొడుకులుబోవ వెంబడిని కోడలుకొమ్మలు గూలి రందుకై
పడతులు గేహాళీభవనపంక్తుల రోదన మాచరింపఁగా
యడలుచు భీతినొంది తనయాపద కడ్డమువచ్చువారి నే
యెడఁ గనలేక తా ధరణియేలిన మార్గము బుద్ధి నెన్నుచున్.

క. తనయట్టివాని కెక్కుడి, తనయవ్రాతంబు జనులు తల్లడపడుచున్
బెనుపాపంబున ధారుణిఁ, బెనుపంగా లేక యార్తిఁ బెనచితి నకటా.

క. అనుచుఁ దరిలేని చింతా, వననిధిలో మునిఁగి మిగుల వందురుచుండన్
జననాథు సుకృతవాసన, యనుఘనమున కెదురు కారుణ్యాతిశయమునన్.

గీ. మును భరద్వాజమౌని భూములుజరించి, వచ్చె వాల్మీకియెడకును వాకొనంగ
విన్నవారిఁక దా యెట్టివేళ నతఁడు, జయరఘుని పట్టణోపాంతసరణిఁ జనఁగ.

క. ఆపటి శిష్యుఁడు తారకుఁ, డీతనికిఁ బులోహితుఁడు సహిష్ణువరేణ్యుం
డాపరి తనగురుచరణా, బ్జాతంబుల వ్రాలి పూజపలిపెన్ భక్తిన్.

క. పూజించి యొయ్యన భర, ద్వాజులతో తమన్నపాలు వర్తనము నతం
డీజాడ నున్న తెరఁగున్, వ్యాజము గల్పించి మనుపవలయుట దెలిపెన్.

శా. తా తౌ గాకని యమ్మహీశ్వరుఁడు చెంతన్ శిష్యుఁడున్ రాగ ను
ద్యానశ్రేణులు జూచుచున్ జని భరద్వాజుండు వాల్మీకికిన్
మౌనిశ్రేష్ఠునకున్ జగద్గురునకున్ సాగిల్లి యీభూవరున్
దీనుం బ్రోవ కృపాసముద్ర యని యెంతేఁ బ్రార్థనల్ చేసినన్.

క. కరుణించి యతఁడు మును భూ, వరుపురమున నుండి వెడలి వచ్చినవారిన్
ధరణీశుఁ జెలగ రంపని, వరుసడి సభఁగూర్చి వినయభాషణుఁ డగుచున్.

గీ. రాజునకు నెందు నేరంబు రాదుగాని, కేలని వారలగుణదోషములను జేసి
పుణ్యపాపంబు లూరక పోవువేసు, కుందు రింతియకా కాత్మనందు లగుచు.

గీ. భూమి నర్థంబు ధర్మంబు గామ మోక్ష, ములును రాజులచేఁ గాదె గలుగునెల్ల
వానిపై వీరలలుగ నెవ్వారు దిక్కు, నేడు మాకొఱకు నితని మన్నింపవలయు.

క. మీకోపాసనల మితని పు, ణ్యాకృతసుకృతములు కాష్ఠరాశిగ నెంచెన్
లేమనికి మీరు తత్పురి, యాకసము నిరస్తతాగ మగుగతిదోఁచెన్.

క. కోపంబు తడవు నిల్పిన, పాపం బది ధారుణీసుపర్వుల కెల్లన్
భూపాలుని దీవింపుడు, చేపట్టితనితని ననిన శేషద్విజులన్.

గీ. మీయనుగ్రహంబె మైకొనునఁట యీతఁ, డెంతపుణ్యుఁ డఘము లెందు నుండు
మాకు ప్రమదమెచ్చు మనుగాక సుఖియౌను, మీసుభాషితములు మేరగలవె.

మ. అనుచు న్వారలు వెంటరా నృపతితో నవ్వేళ వాల్మీకి వ
చ్చి నమోఘంబగు బిల్వతీర్థమున కా శ్రీమన్మహాభూరుహం
బునకున్ మ్రొక్కి మునీంద్రులెల్ల నలగా పుండ్రేక్షు కోదండ శిం
జీకార్ముంకరణంబు వీనుల బ్రఘోషింపన్ బ్రసన్నాత్ముఁడై.

క. వచ్చి యొకచాయ నెలకొన, నచ్చట నొకవింతపుట్టె నను మార్కండే
యోచ్చరితము విని జయరథుఁ, డచ్చెరువున నెద్ది తెలుపుఁడన యడుగుటయున్,

సీ. వినవచ్చె నాకాశవీథి నేధితసౌరవారాంగనా మురజారవములు
జడిబట్టికురిసె నప్పుడు పారిజాతమహామహీజాతలతాంతవృష్టి
తలఁజూపె సురభికోమలచారుశీతలచందనామలమరుత్కందరములు
మెచ్చొనరించె నాయచ్చరగాయనవల్లకీఘుమఘుమధ్వానసమితి
యంటివో యిట్టివనియని యట్టిజాడ, గ్రక్కున సనత్కుమారుఁ డాకస్మికముగ
వచ్చె నచ్చటనుండి యావామలూరి, తనయుఁ డమ్మౌనిఁగాంచి సంతసము నొందె.

క. తాను నతండును సమవి, జ్ఞానతపోయోగమతివిశారదు లగుటన్
మానీశ్వరు లిరువురు ప్రేమ, దామూనాలింగనముల నమరుచుఁ బ్రీతిన్.

గీ. సమత బ్రసియనుబుష్యాశ్రమమునసుండి, కుశలములజేరి యోగి జేర్చి నినమస్క
రించి యపుడు భరద్వాజుఁ డంచితోప, చారవినయోక్తు లమర బ్రశ్నంబుచేసె.

శా. ప్రాచ్యం దట్టఁపునాన తేల గురిసెన్ బుణ్యాంబు మాకేని పైఁ
దాఘల్లద్దెదు లేత తెమ్మెరలు శీతాళించ నేలయ్య పై
తోఁచిన న్మేషముతాటపాటలవి యేతోయంబునం గద్దె యీ
రీవృత్తాంత మెఱుంగఁ బల్కుఁడన మానంద్రుండు తా నిట్లనున్.

మ. ఒక గంధర్వుఁడు చిత్రకేతుఁ డనువాఁ డుర్వీస్థలిన్ బిల్వనా
మక తీర్థంబిదిచూడఁగోర యరుదే మార్గంబునన్ దేవతా
శుకవేణీ సుమవర్ష గీత పవనస్తోమానకధ్వానముల్
ప్రకటంబయ్యెననంగ యోగివరుతో బల్కెన్ భరద్వాజుఁడున్.

గీ. అయ్యయ్యో యేమిటి కీ రాకయనిన నతఁడు, పంచమీవ్రత మీబిల్వ పద్మగీత
టంబునకున్ జేయుననిన నేమఁ బదెట్లు, పంచమీవ్రత మెయ్యది బలుకుఁడనిన.

సీ. ఆదిపాడ్యమి విదియ తదియ చవితి పంచమి షష్ఠి సప్త మష్టమి నవమియును
దశమి యేకాదశి ద్వాదశి త్రయోదశి చతుర్దశి యమావాస్య పౌర్ణమి లనఁగ
తిథులన్నిఁటిని వ్రతతిథు లుల్లసిలు నేఁడు పంచమిగావున బ్రకృతమగుట
గంధర్వకథ దెల్పఁగానయ్యె శుక్లపక్షశ్రావణంబు పంచమినిగాను
మార్గశీర్షంబు నోమఁగవలయు బంచ, మీతిథి నుత్తరాభాద్రయందు
సోమవారంబునందైన శుక్లపక్ష, మొనరునప్పుడైన నోమందు రుపక్రమించి.

క. ఈరెండుచతుర్థుల నొక, వారము భుజియించి మఱునెపమున నిరా
హారులయి యాలుమగఁడున్, శ్రీరంజిల బిల్వపూజ సేయఁగవలయున్.

క. మొదట నొకవేదియిడి యెని, మిదివిక్కుల కలశము లేనిమిదియు నునిచి శుభ
ప్రదకాంచనాదికంబుల, నొదవినకలశంబు నడుమ నునుపఁగవలయున్.

గీ. వస్త్రములుగట్టి జలములునట్టి యందుఁ, దూర్వము ల్పద్మకేతకుల్ తులసిదళము
లగరుసుమకుందకుసుమకల్హారములును, వరుస నునుపఁగవలయు నుత్తరములందు.

క. ఫలములు ప్రత్యేకంబులు, కలశంబులు నిడి లవంగకర్షతి తైలా
వళిసర్షపగోధూమం, బులు ముద్గయవాదులునిచి మొదలింటిగతిన్,

గీ. బుద్ధి శక్తి సరస్వతి శ్రీద లక్ష్మి, తుష్టి ధృతి పుష్టి యనెడు శక్తులు తదీయ
నామము ఖవర్ణములకు సన్నులు వోసంగి, బలికి యావాహనము సేయవలయు వరుస.

గీ. అన్నికుసుమము ల్ఫలావళియును, భాగ్యగాధాన్యమధ్యకుంభమున నుంచి
యష్టశక్తి సమన్విత యైనయట్టి, పెంపు భావనచేసి శ్రీ బిలువవలయు,

క. (శ్రీ)వనితకున్ శ్రీబీజమ, హావరమంత్రమున నావహ మొనరిచి యా
యావరణకలశశక్తులు, నావహ మొనరింపఁదగు మహోత్సవమునన్.

క. ప్రత్యగ్రకలశములు తా, ప్రత్యేకము పూజఁజేసి ప్రాక్సూక్తములచే
ప్రత్యయమున శ్రీసూక్త, స్థిత్యారాధనము లక్ష్మి కేయఁగవలయున్.

క. కలవంటకములు దేరఁగ, కలశములను నడిమి పూర్ణకలశంబునకున్
గలవంటలెల్ల నిడఁగా, వలయున్ నైవేద్యములు ధృవప్రార్థనలన్.

గీ. అన్నిమూర్తుల వెలయుమాయమ్మ లక్ష్మి, వ్రతము నువ్రత మొనరించినచ్చి మాకు
వరములిమ్మని కోరిక ల్వరుసఁబలికి, యనవలయు విష్ణు మావాహయామి యనుచు.

క. హరితోడఁగూడి మమ్ముం, గరుణింపుమటంచు నుతులుగావించి యలం
కరణములు చేసి ధరణీ, సురదంపతులకును దృప్తి సొంపువహింపన్.

గీ. భోజనములిడి నిర్జలంబుగ స్వభార్య, తోడ నుపవాస మొనరించి నాఁడు రేయి
జాగరము చేసి యితరభాషణము లలక, మాని నాఁ డెల్ల నోము నోమంగవలయు.

క. శ్రీరామకృష్ణ లక్ష్మీ, నారాయణ యనెడునుతు లొనర్పుచు తనదే
వేరియుఁ దానును గురువి, ప్రారాధన మాచరింప నమరుఁ షష్ఠిన్.

క. మేధన్ విప్రులకు సమా, రాధన మొనరించి పిదప బ్రాహ్మణతతిచే
సాధుక్రియ కలశాంబుల, చే ధరణీవిభుని స్నాతఁ జేయఁగ వలయున్.

క. సేవించి తమరు పెద్దల, దీవెన లపుడంది యొసఁగు దీపనివాళుల్
భావించి వేదసాధుల, కీవలయు నభీష్టవస్తు వెసఁగిన కొలఁదిన్.

గీ. దంపతులు బిల్వవృక్షంబుదరిని నీడ, తొక్కక ప్రదక్షిణముగ మాలూరపండు
కాయ పిందెలుఁ గోయక గ్రుమలపత్త్రి, రింతగైకొని శిరసావహింపవలయు.

క. కలశంబులు నర్పించిన, ఫలములును ప్రసాదములును పత్త్రి బూజన్
కలయఁగ గైకొని దానం, బులు చేసినవెనుక తమరు భుజియింపఁదగున్.

గీ. వసుధ నీబిల్వపంచమీవ్రతము తమరు, సేయఁగల్పోక్తముగ లక్ష్మి బాయకుండు
కొడవగాఁ జేయ రౌరవకూపములకు, నేగుదురు దీన సందేహ మింత వలదు.

క. ఆయుర్విద్యయుఁ దేజము, శ్రీయు మహారోగ్యభాగ్యచిరకల్యాణ
శ్రీమోమహిమంబులుగల, యీయాఖ్యానంబు వినిన నెవ్వరికైనన్.

ఉ. రావణ పాదకాంబుద హిరణ్యనిశాట లతాలవిత్ర సా
ల్వావనిపాల శైలకులిశాయుధ శూరతదూలగర్వవి
ద్రావణ చైద్యభూవరదరప్రద బాణుభుజాపహార తా
రావర దర్పభంజన ఖరత్రిశరః పటుశౌర్యవారణా.

క. కారణశరీర సురముని, చారణ గంధర్వమానససరోవర సం
చారి మదహంసకంసవి, దారణ సంసారదూర తాపసలోలా.

స్రగ్విణీ. బాహులేయాబ్జసిప్రాంతనానావనీ, వ్యూహకేళీపులిందోత్తమగ్రామణీ
రాహుమస్తిచ్ఛిదారంభకారాగ్నిస, న్నాహదివ్యాస్త్రసన్నద్ధబాహాంచలా.

గద్య

ఇది శ్రీవేంకటేశ్వర వరప్రసాదాసాదిత చాటుధారానిరాఘాట సరస చతుర్విధ
కవిత్వరచనాచమత్కార సకల విద్వజ్జనాధార కట్టు హరిదాసరాజగర్భాబ్ధి
చంద్ర వరదరాజేంద్రప్రణీతంబైన గారుడపురాణోక్తాధ్యాయి
శ్రీరంగమాహాత్మ్యంబను మహాప్రబంధంబునందు
సప్తమాశ్వాసము.

శ్రీరస్తు.

శ్రీరంగమాహాత్మ్యము.

అష్టమాశ్వాసము.

—— :-(o)-: ——

శ్రీమదలమేలుమంగా
హైమశిలాశోభమాంగ హరినీకాశ
శ్రీమహనీయ మహాబా
హామహ్యవిలాస వేంకటాచలవాసా.

వ. అవధరింపు మిట్లు నాగదంతమహామునికి వ్యాసు లానతిచ్చిన తెఱంగు సూతుండు శౌనకాదుల నుద్దేశించి.

గీ. ఆత్మజులవేడిరేని పాయసము చేసి, బిల్వమునకు నైవేద్య మిప్పించి యింతి
కిడిన వెన్నునిబోలిన కొడుకుఁగాంచు, నిటులుకేసిన మరి వంధ్య లెవరు గలరు.

క. షష్ఠినవ్రతంబు నట్లన, నిష్ఠాపరులగుచు నాత్మ నియమముతోడన్
సౌష్ఠవమతులై స్నానా, నుష్ఠానము లాచరించి నోమఁగవలయున్.

గీ. పూనియరగంట మారేడుమ్రానిమొదట, బిల్వపాటూర నరుగ గల్పించి శ్రీమ
దర్శనము నావహించియంతయు ప్రదక్షి, ణముగ దిక్పాలకాయుధోత్తముల కెల్ల.

క. నారల వారలదిక్కుల, వారలతోఁ గూడియుండ వచియించి నితాం
తారక్తగంధసుమన, స్సారాధన వస్తువుల క్రియాచతురుండై.

శా. జ్వాలానాస్తిపిగంతరాళుఁ డగు శ్రీచక్రాత్మకస్వామికై
చాలన్ భక్ష్యఫలోపహారములు పూజల్ చేసి వేఱొక్కటన్
మోరిలన్ మర్త్యులవేడి మ్రిగ్గులిడి తూముల్ రెంటిబియ్యంపుపుం
జాలంబుట్టి యమర్చి యాపయిదిలన్ సంపూర్ణభావంబునన్.

గీ. నించి నాలుగుకలశంబులుంచి నడుమ, చక్రకలశంబు లుంచిన ఛాయ నున్న
కలశముల శంఖచక్రాబ్జాసిగదల బూన్చి, పాయసగుడాజ్యదధ్యన్నభాగ మిచ్చి.

క. పంచాయుధముల నెల్లను, పంచవిధప్రసవములు విభాగించి సమ
ర్పించి సుదర్శనవిభు పూ, జించఁగవలయుఁ సుమాధ్యశేషము చేతన్.

మ. తళుకుల్ జిల్లెడునెల్ల బట్టుసిడ ముద్యత్స్వర్ణదండంబుతో
కెలన న్నాదిగరుత్మదాకృతిగతత్కేతుస్థలిఁ హేమరే
ఖలనిర్మించి తదీయచిత్రపటిపై కద్రూసుతద్వేషి ని
మ్మల నావాహనజేసి భక్తిపరుఁడై పూజావిధానంబులన్.

క. అనిపటికి జలదమాలిక, ననిలుఁడు పోవీచునటుల నస్మదఘలముల్
పెనుదెక్కగాడ్పుపోలుపఁ, బున మాలికెలట్లు పరపు భుజగారాతీ.

గీ. అనుచు వినుతించి యజమాను నవనిసురలు, ధగధగాయతగారుడధ్వజనిబద్ధ
కాంచనోత్తాలమూలవికస్వరంబు, చిఱుత గద్దియపైని యాసీనుఁ జేసి.

క. మునుమున్యకలశజలములు, వెనుకఁ దిక్కలశతీర్థవితతి స్నానం
బొనరించి కనకపాత్రిక, కనగనుమను సరసపాత్రికంబగు నత్తిన్.

గీ. నేతజాశి ప్రదక్షిణహేతువముగ, పాసగ నైమ్య లారతి యొసఁగి జోతి
పరిహరింపంగ తాశేచి కరము మొగిచి, పదనమునకేగి యా రేయి నిదురమాని.

క. మరునాఁడు కలశపూజలు, కరమర్థిఁ జేసి విప్రగణ భోజనముల్
జరగించి భూరిదానా, భరణాంబరవస్తు లిచ్చి పనిచిన వెనుకన్.

క. తామారగించి యీక్రియ, నోమినవారలకు నందనులు రణజయముఁ
భామామణు లైశ్వర్యము, సామగ్రిం గలుగు నదియ సందియ మొందున్.

గీ. జన్మనక్షత్రముల శుక్లషష్ఠియందు, దాసి మారేడుకడ గరుడధ్వజంబు
నిలిపి యుపచారము లొనర్చి యేడునాళ్లు, బ్రహ్మముల వేడఁదగుఫలప్రాప్తి కాంచు

గీ. నిలుపునది యాగ్రికలశమేవలను నొరఁగి, కదలుదానును మేల్గీడుఁ గనఁగవలయు
యుష్టిసుఖముల శత్రుజయోత్సవముల, తూర్పుగదలిన గెలుపుట ధ్రువముసుమ్ము

సీ. తెక్కెంబు దక్షిణదిక్కునఁ గదసేన నపజయంబగు పశ్చిమాశగదల
పరసైన్యములు పిగిపఁడుచు నుత్తరమున తనమూకపెరుగు నయ్యనలు ఛాయ
దొరకొనుకొరగాదు నిరృతియందు బలంబుపోలియు వాయువు దెస బోసగలుగు
నీశాన్యమున మిగ్గు నేదుకుల్ ధ్వజకాటి చినిగినగాయముల్ తనకు గల్గు
కరుడుకన్నను కేతికిఁ గొమరుతేమ, విరిగెండిరేని పగరాజు ధరణిద్రిళ్ళ
యుష్టికార్యంబు కాదల్లపెట్టునందు, పారె ఋతుగారుడధ్వజప్రశ్న మనఁగ.

క. అది నోమిన సకలప్రద, మిది తమచేగాని వారలీకథ విన్నన్
కదనజయంబును సఫలం, బొదవు నిజంబనుచుఁ బరమ యోగి వచించెన్.

ఆ. వె. షష్ఠినుపవసించి సప్తమీతిథినోము, తెరఁగు వినుము బిల్వశాఖ మొదట
చౌకమైనయరుగు సవరించి లక్ష్మిస, మేతు శౌరి నందుమీఁద నునిచి.

క. తూమెడుజలములు నించిన, హైమంబగు పాత్రియందు నలరునిచి ది
గ్భాగములు నాలుగు కలశము, లామేర యమర్చి యంబులమరించి తగన్.

క. బడినుప్పతిలలు బసపుం, బొడి ధాన్యమునించి నుట్టి మూకుడులందున్
గుడమును దేనియ పాలున్, బొడిశర్కర యునిచి విప్రపూర్ణాంగనలన్.

క. ఎనిమిది వాయనముల కొక, యెనమండ్రి నమర్చి పూజలిచ్చి యొసఁగి భో
జనమిడి కలశప్రతిమల, నెనయ రమన్ శౌరి నావహింపఁగవలయున్.

క. పూజించి పెక్కులగు నీ, రాజనములు నారతులును రమణులు పాటల్
శ్రీజాని దదష్టాక్షర, పూజారాధనలఁ బ్రీతిఁ బొదలింపవగున్.

గీ. యువిదతో నాఁటిపెన మెల్ల నుపవసించి, దక్షిణ గొంపంగి మంగళాదాయకంబు
సప్తమీవ్రత మీరీతి జరుపవలయు, జేసి మఱునాఁడు పారణ సేయవలయు.

గీ. అష్టమీవ్రత మెట్లన్న నష్టదళము, లలర పద్మంబు తండులంబుల నమర్చి
పూజలొనరించి మెట్టులబొడవుసొంపు, దనర నొకహోమకుండ మత్తరి నమర్చి.

క. దుత్తరపశ్చిమగతి, నత్తుగడన్ హోమనాళములరించి కడున్
జిత్తులు దర్భలు నమరిచి, యత్తతి పెడిదముగ జ్వాలలల్లాడుతతిన్.

క. జ్వాలాముఖ్యంబున ల, క్ష్మీలోలుని యుగ్రనారసింహుని గలుగన్
మేలెంచి తలఁపునిలిపి ద, యాళుని ప్రణవోక్తి వహ్ని నట నిల్పనగున్.

గీ. అగ్నిప్రతిష్ఠఁజేసి పూర్వాగ్రములుగ, దర్భలమరించి తత్క్రియాదర్వి మెల్ల
యొడమకడనుంచి వేలిచి యిన్మమాజ్య, మున హవిస్సున హోమము దనరఁ జేసి.

గీ. ఆయువర్తించి గలికి తొయ్యాలులు వేడి, బిల్వదళముల రజలు వోఁబెట్ట నుత్త
రేని ఘృతమున తిలలును బూని తిప్పు, తీగె నపమృత్యువునకు నర్తిల్ల వేల్వ.

క. సంపదలు వేడువారును, సంపెఁగపువ్వులును వేల్వ జను నైనుల ని
ర్జించుటకు నెఱ్ఱగన్నేరు, లింపున హోమంబు సేయ నెసఁగు మునీంద్రా.

క. మారణహోమంబునకున్, గారణ మావాలు వేపకాయలజీవురున్
మారేచ ముష్టి నెముకయు, గారంబులు తవుడు మొదలుగా వేల్వనగున్.

క. చిత్తభ్రమ నొందఁగ ను, న్మత్తలు తామరలచాత మెలతలవలపున్
బత్తియు స్తంభన మోహన, వృత్తాములకొఱకు నిట్టుల వేలునగవగున్.

క. కదళీఫలములు వేల్చిన, యది నృపవశ్యమగు నేత్రయామాహుతు లిరువేల్
పదివేలు నైకువేలుగ, గుదురుగఁ జేయవలెఁ గోరుకోరిక కొలఁదిన్.

క. అకలశోదకములనే, శ్రీకరముగ స్నాన మపుడు చేసి నిశాళుల్
నైకొని వ్రతము సమాప్తిగ, నేకడ సంకల్పసిద్ధి నెసఁగుచు నుండున్.

క. నవధాన్యవ్రత మెఱిఁగించెద, నవధాన్యముతోడ వినుము నా కావేరీ
సవిధప్రదేశ మైనన్, మిన్నల ఫలంబిచ్చు లేక మేదినియందున్.

ఉ. ఏదినమైన గుడికి సకలేశ్వరుఁ గృష్ణుని రుక్మిణీవిభున్
ధ్యాన మొనర్చి యందు సికతాస్థలి నుండఁదలంచి సస్యముల్
నూనములన్ ఫలాదులను శోభనవస్తుల పూజసేయు క
న్యాయమునంబకున్ దగినయట్టి వరుండొనఁగూడు గోరికన్.

ఉ. నేయును పాలును న్బెరుగు నించినపాత్రలు నాయనంబుగాఁ
జేయుచు దానవీధులయుఁ జేకొని యేపుర పేరఁటాండ్రకున్
హాయిక వారి వల్లభుల పంక్తిని భోజనమాచరింపఁగాఁ
జేయుట మెచ్చ్యోడన్ నవమిసిద్ధము లిట్టి వ్రతప్రచారముల్.

ఉ. [illegible] సోదరియు తల్లియు మున్నగువారిలోపలన్
గులజములోరి కన్యకలకున్ వ్రతముల్ నడిపింపనొప్పు దా
నకనముగాని మానవమియందుపవాసము జేసి యింటిరా
నసువిలంచి కుంభము నవారిగ నుంచఁదగున్ యుగస్థలిన్.

తే. త్వష్టమైన గుడాన్న నైవేద్య మిచ్చి, తిలలు మండలముగ నుంచి తిలశితాక్షు
నకలభోజంబు వ్రాసి యంతకుని గమల, భద్రకర్ణిక నావహింపంగవలయు.

క. నెమ్మిన్ గలశము పై శ్రీ. సదముని బంచాయుధము లెసంగించి ముదం
బొదవ నిరుగడలఁ బూజలు, సదమలమతిఁ జేయవలయుఁ జక్రిని విరులన్.

తే. సకలనోమ్ముక్తి హంకారసేతులఁ గూర్చి, కాలమూర్తిని లక్ష్మీశుగాఁ దలంచి
కలశసహితాయుధాంచితుగాఁగ నాత్మ, భావనము సేసి కాంచనప్రతిమ నునిచి.

క. నేమమున [illegible], మాదరమున బిచ్చి యధికమగుదక్షిణతో
[illegible] కాలవ్రతి, మాదాన మొనర్చి విప్రమండలి కెల్లన్.

తే. కామితాన్నంబు లిడి యందు కలశవారి. చేత నభిషిక్తుఁడై యున్న శేషమును
[illegible] భుజియింపంబొ మునసును, నాయువభివృద్ధియగు పిరులతిశయిల్లు

క. [illegible] లోకస్తవనీయ మెల్లలోకంబులలో
[illegible] నాకాదర నిత్య మంగళప్రద మెందున్.

గీ. పక్షపక్షాంతముల కధిపాత్రంచితంబు, వైష్ణవవ్రత మట్టి ద్వాదశియును
దశమి నుపవాసమొనరించి యశనిగాక, స్నానజలమాత్రికద్రవ్య మైనవిధిని.

శ్లో. ఏకాదశ్యామహం కించి । త్తద్ద్రవ్య పురుషోత్తమం
భోజ్యేపరేహని శ్రీయాఙ । మహీమాం పురుషోత్తమ.

క. అనుమంత్రము సంకల్పం, బొనరిచి త్రికరణముగాఁగ నుల్లములోనన్
వనమాలి నునిచి వనితా, జనితాసంసర్గమున కొసంగక విరతిన్.

క. ఆలోచనములు నిద్రయు, నాలస్యము శయనమంత్రపూర్తియు ఘూ
ద్రాలోకము బహిరింద్రియ, లోలతయు వ్యసనవిధులు లోనుగ వెలిగాన్.

క. ఏకాంతులు భగవద్ధ్యా, నాకలితాంతఃకరణ నియామకు లతిను
శ్లోకపురాణపరాయణు, లై కడపుట నాఁటిదిన మహర్నిశ లందున్.

గీ. ద్వాదశిస్నాన మొనరించి తర్పణములు, చేసి హరిఁగూర్చి మామకజీవనంబు
తావకాధీనమని పరతంత్రుఁ డగుచు, మనసువచ్చిన పరిశుద్ధి గనఁగవలయు.

గీ. భాగవతసంగమునకు నపారమైన, వత్సరంబున గంధమాల్యోపచార
విధుల భుజియింపఁజేసి యవ్వెనుకనున్న, శేష మిల్లాలు దాను భుజింపవలయు.

గీ. ద్వాదశీవ్రతనియమంబు వదలకెపుడు, నాడు హరివాసరము నట్లనడచి తాను
ధారుణీదేవతాసంయుతము త్రయోద, శీదినంబున పారణ సేయవలయు.

క. ఏకాదశిలో దశమి క, ళాష్టాంశమును తా గలసి మసురసుధా
శ్రీకలశము మఘుబిందు స, మాకలితం బైనగతి ననర్థముఁ జేయున్.

గీ. కారడవి యేర్చు పావకకరణియట్లు, సేయుపుణ్యంబు లూరక చెరిచి పోవు
కడిదిపాపంబు దశమి యేకాశి గూడి, నేల రాకాసెవేరె మహీజనులకు.

క. శ్రీయేకాదశి శ్రీహరి, సాయుజ్యం బొసఁగు నితర సౌభాగ్యంబుల్
చేయుననుటెంత మరికల, దే యెంచిన వ్రతములనఁగ నిహపరములకున్.

గీ. బ్రహ్మహత్యాదిదుస్తరపాతకంబు, లాతపముచేత చీఁకటియట్ల తొలఁగు
నమృతమో వ్రతమో కాక హరిదినంబు, మానవులకిచ్చు నమృతసౌఖ్యానుభవము.

గీ. రాట్నపుంగోటియట్లపారంబుగాఁగ, తీరనేరని విషమసంసారమునకు
కటకటా హరిదినస మొక్కటియు లేక, యున్న నేరీతి దరిఁజేరునొక్కొ నరుడు

గీ. యోగసిద్ధులు నతిపుణ్యయాగఫలము, లిష్టకామితములు తపోభీష్టపదవు
లఖిలతీర్థాచరణ లాత్మసుఖము, నట్టి యేకాదశిఁ దలంచు నాక్షణమున.

మ. అతిపాపాత్ములు విష్ణుదూషకులు వేదాచారదూరుల్ మధు
వ్రతపాషండులు మిత్రవంచకులు సర్వద్రోహు లాజన్మదూ

[illegible] వని [illegible]బు వేగ [illegible]లగో శ్రీవైష్ణవద్వాదశీ
[illegible] మాహాత్మ్యము పాలుమానిన మునీంద్రా పల్కవే వన్యముల్.

[illegible] [illegible]నంతకళ్యాణ మోక్షసౌఖ్య, ఫలద మేకాదశీస్వరూపంబు కరత్ర
[illegible] ద్వాదశిక్రియము సకల, కామితార్థప్రదంబు నకారణంబు.

[illegible] [illegible] యొక్కవిప్రుడలరుగా వేదవ్రితాఖ్యుండు పు
[illegible]నామోత్తర పద్మినీతటమహిగా గన్లి యావ్వే బరా
[illegible]ద్యుగా మతసాధనాఢ్యు ననఘుగా సన్మాని మైత్రేయుడు తా
[illegible] నమస్కరించి పరభిక్షాందేహివారంబునన్.

[illegible] [illegible] నెవ్వాడు, విట్టి విచారము దైన్యమేగా కలిగెగా
[illegible] నముగొని, యిట్లాడగనేల యానిన యిట్లని పలికెన్.

[illegible] [illegible] క్రమంపప్రవిష్ట, జంతుజా...నగోళసంపర్గములకు
[illegible] ప్రాప్తిబడి తపించు, వారిగనియును నేనట్టివాడననియు

[illegible] [illegible] వ్యాధు లనెడు ముళ్ళ, గల యహంకృతి నిబిడాంధకారకర్మ
[illegible] శాఖాకషుద్ధ, మానసాశ్వంబు దాటింప గాన లేక.

[illegible] [illegible] నీవే, దిక్కు నీ శరణాదివేడ తిలకించి కృపా
[illegible] గొని, యొక్కతెఱం గునికికెల్ల యుచితోక్తులనున్.

[illegible] [illegible] సాక్షియనగనిత్యు, డనపరంజ్యోతియనవాచ్యుడగుపరిధాను
[illegible] నమలకీర్తు, డతడు కారణమతడు కార్యాత్మకుండు.

[illegible] [illegible] నై యివి, యొండొంటికి గూడి రాశియుండియు నొకటై
[illegible] నై, యుండి జడంబైన ప్రకృతి నొనరిన వేళన్.

[illegible] [illegible] బహుశరీర, నాటకంబులు నటియించు నోటు జీవి
[illegible] నట్టిమమత, బుట్టుగొని పిశితకాయప్రర్వట్టు లణగు.

[illegible] [illegible]జంతువులు యొక్క, దైవసమస్తాకృతులనొందియలరుమృత్యు
[illegible] విజ్ఞానమార్గదీప, కలన సుమనోరథుండు గావలయు జనుడు.

[illegible] [illegible] కామము శౌచంబు శాంతి గతి మానము శా
[illegible], సాకీర్తిలనగ జ్ఞానబహుసాధనముల్.

[illegible] [illegible] యొక్కటి జాడము, మలభోపాయముగ ననిన జూచితి దేవా.
[illegible] నొక్కటి, తెలుపుము నిర్వాణదానధీకంబనగన్.

[illegible] [illegible] నేమటక యూపన, నించి ముఖ వాడు నీరాడి శ్రీనివాస
[illegible] మాహాత్మ్యము స్మరించి, ద్వాదశిని బారణ మొనర్పవలయు గాన.

క. కలదే యేకాదశికిన్, ఇలగా వ్రతమనిన ముదముతో మైత్రేయున్
వలనచ్చి మెచ్చి యిట్లని, పలికెన్ తద్వ్రతము మోక్షసంగతి నొందెన్.

క. ఏకాదశ్యాంగంబై, వైకుంఠప్రాప్తిఁ జేయు ద్వాదశి వినుమీ
నీకథయని తా నొడివియు, వాకొనియెన్ యోగివలన వాల్మీకి వినెన్.

చ. కుశలుఁ డనంగ రాజొకఁడు కుంభినిపై స్వశరీరముక్తుఁడై
దశదిశలన్ మణిద్యుతివితానము నిండు విమానమెక్కి తా
ను శమనురాజధానికి జనుఁడు తదర్చలొసంగి కొల్వులో
విశద సువర్ణపీఠమున వేడుక నుంచె సమాదరంబునన్.

క. తనదు పురి నైనవనమున, గనుపింపఁగఁ దగిన మహిమగాండ్లను గూర్పన్
జనపతి వారలవెంబడి, జని సంయమనీపురప్రముఖము లెల్లన్.

ఉ. దక్కసి కూలముంగొని పరామరిశింపుచు రాఁగ నొక్కచోఁ
జక్కని దేవకామినుల సందడి జేర్చి సుఖించువారి నొం
డొక్కెట రత్నభూషణసముజ్వలులై వెలుగొందువారి వే
రొక్కెట దివ్యభోగముల నుండెడివారిఁ గ్రమక్రమంబునన్.

గీ. చూచుచునువచ్చి దక్షిణక్షోణియందు, భయదహాహారవరుతప్రపంచఘోష
మాలకించి యదెట్టిదోయనుచు వారి, నడిగె వివరంబుగావిని యచటఁ జేరి.

సీ. రౌరవంబును మహారౌరవంబును నశిపత్రవనము కాలసూత్రి కూప
మంధతామిస్రలాలంబు సేవనములు కంటకంబు నధోముఖంబు కూట
శాల్మలియును విశసనమయఃపాత్రిభంజనము తప్తాగ్నిసేచనము తైల
భాండ మజ్జన మగ్నికుండ గోపనశిలాభక్షణంబులు క్రిమిభక్షణంబు
రాక్షసకరాళమును వికరాళమును వి, నుతుదము కుంభిపాకంబు ధూమగర్త
మనఁగ నిరువదియొక్కటి నైనయట్టి, ఘోర నారకబీభత్సరూపములను.

క. పడువారిఁ బొరలువారిన్, బొడవెట్టెడువారి ముంగిపోయెడువారిన్
దడఁబడువారిన్ భయమున, నుడిగొనువారలను జేరిచూచి భయమునన్.

క. గడగడ వణఁకుచుఁ గన్నులఁ, గడువడి మూసుకొని చెవులఁ గరములనిమి యొ
క్కఁడ నిలువక వైవస్వతు, కడకుం జని కేలు మొగిచి కరుణాపరుఁడై.

క. ధార్మికుఁడ వీవు నీకున్, ధర్మాఖ్య జెలంగ నిట్లు దండింపఁగ నే
కర్మములుచేసి రేలా, శర్మేతరులైరియనిన శమనుం డనియెన్.

గీ. ఈశ్వరాధీనమిది పనియేమి తనకు, బ్రహ్మవ్రాసిన కట్టడ పాపపుణ్య
ఫలము లనుభవమొందు నీప్రాణికోటి, కర్మవశులకుఁ గాదనఁగాఁ దరంబె.

క. [illegible] పేనే కేకి, పనరిన నిష్కృతియటన్న ధరణీశ్వరుతో
[illegible] నిన తెనునరినైన వినుము నీహారిత క్తిన్.

సీ. [illegible] చేతో నిష్ఠమై ద్వాదశి
[illegible] మహావ్రతంబు త్రిజగద్విఖ్యాతమై నొక్కరో
[illegible] నొక్కనాఁటి ఫల మియ్యంజాలుదే నందఱు
[illegible] జాలుదు దిమ్మహావిరయ పంక్తుల్ మాట మాత్రంబునన్.

[illegible] కల్మషంబు, బ్రహ్మకల్పంబునందు దీరదు నృపాల
[illegible] కృపాక్షుఁడై యతఁ డట్టులైన, దొలుత నిచ్చితినన ప్రాణజాలమెల్ల.

[illegible] నన్మహానరక రాసుల్ మీఱి యక్కోఁకలుగా
[illegible] చీమనరివీకం ద్రోపుత్రో పాదుము
[illegible] పుష్పకములందుఁ జెంతలఁ దేవతా
[illegible] వారింపఁగన్.

క. [illegible] కుశలంబులు పలికి యింద్రుకొలువున కరిగెన్
[illegible] వరమును శమనుండు బదుప వసునకు శిగితొన్.

క. [illegible] జనులెల్లను ద్వాదశప్రశస్తవ్రత వ
[illegible] గని మన నిలమేల నతఁ డకల్మషమహిమన్.

క. [illegible] శ్రీకరులై కోర్కులెల్లఁ జేకొని పిదపన్
[illegible] నాకులమతి నెపుడు రంగనాయకు కరుణన్.

[illegible] సనత్కుమారుఁడు వ్యాసులు నాగదంత
[illegible] శౌనకాది, మునులతోఁ దెల్పెననుచు మృకండుసుతుఁడు

క. [illegible] వ్రతీవృత్తాంతంబు యోగివరుఁడు భరద్వా
[illegible] మాచరింతు నత్తైవఁ గెల్లన్.

[illegible] పావనవారిని దీర్థమాడి తా
[illegible] శక్తుఁడునామికి మృణ్మయంబుగా
[illegible] చప్పటి వెన్నముద్ద మం
[illegible] జలయుం బరిపూర్ణ కుంభమున్.

[illegible] నావహించి, వెన్నపై నష్టదళపద్మ మున్న కలన
[illegible] బూజసేయంగఁదగు విష్ణుపూజ చేసి.

[illegible] జొప్పమునను శ
[illegible] నగు నగ్రాయుతముఁగనున్.

గీ. అట్టి నవనీతకబళంబు వెట్టి రెండు, పాళ్ళుగా వారి కొక్కటి పద్మవాస
కొక్కటియు వేఱ నైవేద్య మొసఁగి నైష్ఠ, వంబయన ముగ్ధభార్య కీవలయు మొదట

క. శ్రీభాగ మైనకబళము, తా భామినికొసఁగ రెండు ధరణి భుజింపన్
శోభనకరుఁడగు పుత్త్రుని, సౌభాగ్యము గాంచు సుతయు జనియించు నొగిన్.

మంత్రం. పురుషః పూర్ణకామస్య హరిశ్ఛద్రం తనోతినః
యోషిద్వరా సతీ లక్ష్మీర్మంగళం విశతు స్వయం.

గీ. అనుచు నవనీతమును తనయాతిన కొసఁగు, నపుడు మంత్రించి సేవింపు మనఁగవలయు
తరుణి యురమున కేలుంచి నరుఁడు వెనుక, మంత్ర మొక్కటి వలయు నీ మమునఁ బలుక

గర్భాధానమంత్రం. యస్త్వంతరాత్మా భూతానా, మనాదినిధనో౽చ్యుతః
నపరః పరయా భక్త్యా కుక్షిం రక్షంతు తే సదా.

క. అని నాఁటికి నాచార్యా, ది నిజాశ్రితతతికిఁ బెక్కు దీనారంబుల్
తనశక్తి కొలఁది దానము, లొనరఁగఁ గావించి నాఁటి కుపవాసముగన్.

క. జాగర మొనర్చి రాతిరి, వేగిర మఱునాఁడు మున్న విప్రావళికిన్
బాగుగ నన్నంబిడి కల, శాగతు లక్ష్మీశుఁ గొలిచి యాతరువాతన్.

గీ. పారణ మొనర్పఁ జండాంశుభాగ్యవిభూతి, నాటి విధినోపమాను లైనట్టి సుతుల
నెత్తుదురు కోరి యీకథ యంత వినిన, వంధ్య యైనను సత్పుత్త్రవతి నిజంబు.

క. కలదె చతుర్దశభువనం, బులలోఁ జతుర్దశీ ప్రభూరివ్రతమునకున్
దులగా సద్వ్రతమరి వైద్యులకున్ గలుగుండు గలదె యూహింపంగన్.

గీ. నూఁదు లేటికి వెదకంగ మాఁదులగుచు, నష్టవిషకుష్ఠగుల్మజ్వరాతిసార
శూలరోగజ్వరాదులు సోకనీదు, తనచరిత్రంబు చెవిసోక విననఁ జాలు.

గీ. సర్వరోగాదిశాంత్యర్థపూర్వకముగ, మొదట సంకల్ప మొనరించి మునుఁగలేక
యున్న శుచియైన నుపవాసముండి సూర్య, జపతపంబులు నాఁడెల్ల జలుపవలయు.

ఉ. భానుఁడు గ్రుంకునట్టితఱి భానములో రవినుంచి యింద్రియా
ధీనుఁడు గాక సర్వమయు దేవశిఖామణి విష్ణుఁ గొల్చుచున్
మానుట మొప్ప నిద్ర రవిమండల మమ్మరునాఁటి పౌర్ణమిన్
దా నతిభక్తిఁ జూచి సుకరంబుగ నిత్యజపంబు సేయుచున్.

క. సేవించి యాత్మ తనుర, క్షావరమతి నైమపల్లి సద్యోస్పృశ నిం
పానహాకలతమునం గొని, భూసురులు బంగరపురత్నములు నిడవలయున్.

గీ. వస్త్రములు నుడ్చి సూర్యమావాహయామి, యనుచు కలశంబు ధూపగంధాక్షతోప
చారముల గొల్చి కట్టినచీర విడచి, నీడఁ జూచుట మొప్పన నేతిలోన.

గీ. ధరణిసుర పేటఁదెచ్చి సదక్షిణాంక, ముగను నుత్తము తెరకు లోనుగనొనర్చి
మరల వెలువడి మార్తాండమండలంబుఁ, జూచి కరములు మొగిచి యస్తోకభక్తి.

లయగ్రాహి. తామరసమిత్రవిను తామరవరేణ్యాజన
తామరవిదూరశిత తామరసనేత్రా
రామ నిరతాంచితధరామర నిశాచరవి
రామనిగమస్తుత నిరామయసుఖశ్రీ
కామితనిధాన సనకామునుతిప్రియ య
కామన తపఃఫలదకామ రిపుమూర్తీ
నీమరుఁగుఁ జొచ్చితిని నేమమున నన్మనుప
వేమరమరల్దొరగ వేమెరుగు తండ్రీ.

ఉ. నిన్ను నుతింపనట్టి శ్రుతి నీమహిమంబులు గాని శాస్త్రముల్
నిన్నుభజింపకున్న యతి నీస్తుతులంటని సత్పురాణముల్
నిన్ను బ్రధానుఁగా దలఁపనేరని ముక్తులు లేరు దేవ యా
పన్నశరణ్య భాస్కర యపారయశస్కర శ్రీపురస్కరా.

గీ. అనుచు వినుతించి విప్రభోజన మొనర్చి, తాను పారణఁ జేయు నుత్తముఁడు పొందు
నాయురారోగ్యభాగ్యవంశాభివృద్ధు, లనఘ యిఁక పౌర్ణమీవ్రతం బవధరింపు.

గీ. పౌర్ణముల నాచరించిన పాపపుణ్య, కర్మఫలములు తేను జేరుకాలమునకు
మనుజుఁ డరువదివేలేఁడు లనుభవించు, గాన పర్వంబునం దధికంబు ఫలము.

క. ఎఱిఁగియు నెఱుఁగకఁ జేసిన, పరిహార మద్దినమునందు పాటిలు స్నానాం
తరమున జితేంద్రియుండై, నరుఁ డక్షతమండలములు నలుమూలలు గాన్.

గీ. ఉంచి లక్ష్మీహరిని నావహించి క్షీర, కలశ మాపయినుంచి యాకలశములకు
నావహింపఁగవలయు పంచాయుధములు, నలుగడల నాల్గుకలశము న్నిలుపవలయు

గీ. ప్రాణబుద్ధీంద్రియమనఃప్రపంచ మట్టి, కలశమున నిల్పునది సుమంబులను బూజ
చేసి యందావహించు నశేషదైవ, తముల వేర్వేరఁ బొగడి ప్రార్థన లొనర్చి.

క. తా నాప్రాగ్దిశ ననలుని, బూని ప్రతిష్ఠించి త్రిమధుపూర్తిని హోమం
బై నడలెంతన్మంత్రి, స్నాన మొనర్చునది కలశపరణాల చేతన్.

గీ. పలలు నన్నంబు నుప్పు విత్తులును బప్పు, దాన మొనరించి యాచార్య దక్షిణలను
సిరికొలఁది దానములుచేసి మరునెసమున, బ్రాహ్మణారాధన మొనర్పఁగవలయు

క. తాము నను పారణసేయుట, నోము తెఱఁగిందులను మనోరుజ లడఁగున్
నేమములు గలుగు పౌర్ణమి, నీమము లనుస్నానదాననియమము లెల్లన్.

క. ప్రతిపద్వ్రతంబు మిక్కిలి, నతిశయముగ నలికి ముగ్గులమరించి క్రమా
చతురులయి తండులంబులఁ, జతురశ్రముమండలంబు సలుపుట యొప్పన్.

గీ. నలినలోచను నావాహనం బొనర్చి, రేకురాల్పని నవపుండరీకములును
పేర్మిఁ బూజించి పాలుఁ బంచామృతంబు, నారగింపఁగఁ జేసిన న్మేరలందు.

క. సరసిజసంభవు వాణిం, గురు నిందిరిని నావహించి కోర్కెలతో నె
ల్లరఁ బొగడి పూజఁజేసిన, తరువాతను వాయసప్రతానము నలయున్.

క. మఱునాఁడు విదియతిథి స, ద్గురు నారాధించి విద్యను సక్రమమా
చరియించి చదువదొరకొని, ధరణీసుర భోజనంబు తాఁ జేయనగున్.

క. తా వెనుక నారగించుట, యీవిధమున నోచి యప్పుడు యిటు గాఁడై గురుం
డావాక్యము జవదాటక, కేవల గురుశిష్యనియతి క్షితిఁ గొనవలయున్.

సీ. కను మ్రోల శయనింపఁ గా రెట్టివేళల గురుసరాధీశాస్త్రనిరతి మేలు
తద్వధూమణిఁ గన్నతల్లిగా భావించి సోదరబుద్ధి తత్సుతులఁ జూచి
యతనితనూజుల నతఁడె కా భావించి యాచార్యుఁ దండ్రిగా నాత్మనునిచి
గురుఁ డపుత్త్రకుఁడైన పుత్త్రతవహించి ధనయూక ర్త్వ్యమున జెలంగి
మెలఁగునది శిష్యధర్మ మీమేరననుచు, వానిఁ దనుదానె శారద వచ్చిపొందు
తథ్యమైనద్వితీయ తావ్రతంబు, సిద్ధసారస్వతజ్ఞానసిద్ధి కొఱకు.

ఉ. స్నానమొనర్చి శుభ్రనవతండుల మండలమాచరించి యా
పైని నిశాతపుష్పదళపద్మము వ్రాసి సరోజవాసినిన్
దాన సమావహించి కరతామరసంబులు పద్మనేత్రముల్
దాని మృణాళబాహులను దత్సదృశానన మట్టిపాదముల్.

గీ. తన్మరందవశాళికుంతలవిలాస, ఫాలము తదీయకింజల్కభావిభాసి
కోమలాకారమూర్తిని గామతించి, కోరు టొప్పగు నవ్వేళ కోర్కెలెల్ల

గీ. దళములందు సరస్వతి దాంతి భూతి, రతియు కాంతియు విద్య సన్మతియు మైత్రి
యనవెలయు దివ్యశక్తుల నావహించి, తేవలయు వారికడ దిశాదేవతలను.

గీ. ప్రజ్ఞయును మేధయును సత్యప్రభయు ఛాయ
క్షమయుఁ గీర్తియు దయయు నా జనిన పేళ్ల
దేవతల నావహించి ప్రాగ్దిశను శ్వేత
రక్త పీతాశితాంగవర్ణ క్రమమున.

క. ఆవరణమునకు వీరల, కావలిగా నుంచి యనుపఁగావలయు నవీ
ధేవీదక్షారుణసి, ధ్వానిశిఖావిశ్వ చండతర నామ కలన్.

[illegible] నొప్పిల వక్రితుండ, కాలగోపేక్షణారవిందలకాయ
[illegible] ప్రకోష్ఠ, లనగ నడుమను జుట్టులం దనరు నిధులు.
[illegible] లతిక్రాంత, ధాముక వృలును వాసిష్ఠ వామదేవ
[illegible] కణ్వ, మాని మైత్రేయులును చుట్టు నానవలయు.
[illegible] ము దట్టపు భాగకపిలును గుండునుముగ
[illegible] పండువ్వులు నందములుగ బూజను నలయున్.
[illegible] పక్వఫలము, లమరం జెరుకులు నెలవిళ్ళు నాకుం బోక
[illegible] మెర్పరించి, యాచరింపంగనలయుం బూజావిధులు.
[illegible] శ్రీనపుంజమును యుక్తి శ్రీదేవిని ది
[illegible] మానవహానామాదిమాక్షరాళి నిడం దగున్.
[illegible] విష్ణుమాక్తమునను, తత్తదుచితంబుగా దిశాదైవతములు
[illegible] తోన గానింపవలయు గోదాన మపుడు.
[illegible] బసవుగాడి యామతించినకలశం
[illegible] వలయుగా గురుపూజసేయవలయుం బిదపన్.
[illegible] కోరి యిట్లు, నోచి మఱునాడు పారణ యాచరింప
[illegible] కోరి కోరికలెల్ల చేకూరునపుడు.
[illegible] బిడి నోమిన వారి కెందు నిష్టము లొనగుగా
[illegible] నీ కేర్పఱతుం దెలియుమని యిట్లనియెన్.
[illegible] పుండరీకమునట్ల నిండ నునిచి
[illegible] మొనర్చి హారకేయూరమంజీరకటక
[illegible] సౌవర్ణశాటికాభి
[illegible] పుష్పరాజిచే నెంతయుం బూజచేసి
[illegible] సన్నిధిని గీతవాద్యప్రసంగ వినుతి
[illegible] యుంచి చక్రింబుపై నావహించవలయు.
[illegible] లమపం బడునందులం జ
[illegible] బద్ధ్రములు నిడవలయున్.
[illegible] మహాకుంభమునకుం బోలె
[illegible] నావహింపంగవలయు శదంతరమున.
[illegible] దొరకొని యాదిం
[illegible] నావింమనవి ధృవశ్రీ లాదవ్వున్.

గీ. అనలునగ్ని బ్రతిష్ఠించి యాజ్యపాత్ర, నేతహోమంబు జేసిచి నేతఁజాల
సంస్కరించుటఁ దగు ద్రవ్యసంచయంబు, దానహోమంబు సేయుచందంబు వినుము
సీ. ఒనరంగ తేనె నాయుష్కాముఁడై వేల్చు శ్రీకాముఁడై బిల్వచిరదళముల
నారోగ్యకాముఁడు దర్భ శ్రీలకలను హోత్రి సంతానార్థి యుత్తరేణి
నపమృత్యు పరిహారనిపుణాత్ముఁడుగఁ జూచి తుష్టిగోరిన వాఁడు తోఁగలదేత
నర్థంబుఁ బోరయువాఁ డలజాజికొమ్మల నరిజయంబొందువాఁ డంబుజముల
వేల్వనగు నెన్ని యాహుతు ల్వేల్చువాని, ద్విగుణముగ తర్పణములు తద్విగుణములుగ
జపము గావించి తా సుదర్శనముఁ గూర్చి, యరసి మము బ్రోచు నీజ్వాలయా సఁగవలయు
క. భుజియించి యుచితవి..., ద్విజు లభిషేకం బొనర్ప దిక్పాలకులన్
భుజియించి సాధనమ్ముల, నిజమహిమము లాత్మనుంచి నిపుణత మెఱయన్.
సీ. ధర్మవిరోధి యాధశిరోధిదళన చక్రాయుధం బెపుడు నాయంగరక్ష
గర్వితాసురవధూగర్భనిర్భేదనా పాంచజన్యము ప్రాణబలము నాకు
పౌండ్రకసాల్వవిధ్వంసనంబైన గద మాకు సర్వమంగళవిధాయి
శేషకాంతాహ్వలతోచ్ఛేదకంబైన నందకము నా కిహపరానందకరము
దివ్యశరములు నర్షించు దివిజరిపుల, నెంచు శార్ఙ్గంబు ఖేదము ల్దీర్చు మాకు
నబ్జలోచను శక్తి సుగాత్రచయము, నేడు మొదల తెల్లపనులఁ జేదోడు మాకు.
గీ. అనుచు భావించి సకలకల్యాణకార, ణంబయిన బుద్ధి నీరాజనంబు లొంది
దానములొసంగి విప్రసంతానమంత్రి, తాక్షతలు మాళిఁ దాల్చుట యది వ్రతంబు.
క. ఏమరియుండక నాదిమ, యామంబున దీర్పనగు మహావ్రత మిది పై
జామైన నిష్ఫలంబగు, నీమత మాబ్రహ్మచేత నిర్మిత మయ్యెన్.
క. చవితిం బారణ భూసుర, నివహము భుజియింప వెనుక నియమిత మయ్యెన్
భువి నిది నోమినవారికి, నవిరళముగఁ బొందరాని యర్థము గలదే.
క. మునవ్రతమనఁ జెల్లు చతు, ర్థీవ్రత మీవ్రతములను నధికమై జయరా
జవ్రతమునను వలె నిది, యావ్రత మేమరక వినఁగనగు నెట్లన్నన్.
సీ. దంతుల రుజకు భౌమాంతరిక్షోత్పాతములకు గుజ్జములవ్యాధులకు రాష్ట్ర
రోగంబులకు శాంతి యొనర్ప బ్రిదం బిది ద్వాదశారత్నమార్గముగ నరుగ
మూఁడు చొప్పున నేరుపాటుగ వైచి మెట్టు లేర్పఱచి నమ్మేరలందు
ము మ్మాల హోమకుండమ్ములు రచియించి ఖాదిరోదుంబరాదళము బిల్వ
నలదళ్ర సాలసాలాశములును దిలలు, మాషతండుల గోధూమములను సృతములు
పాలును హవిస్సు నాల్గుదిగ్భాగములను, వేల్చియున్నను నదు చక్రి వేల్వనలయు.

[illegible] యందుమీఁద, నారకేళాపుల బియ్యంపుటరుగు వైచి
[illegible] స్థలంబు నడుమ, నునిచి దిక్కులకలశంబు లునిచియటుల.
[illegible] నము, సమక్ శ్రీనారసింహు నావాహింపక్
[illegible] వక ఠౌక, టందంబుగఁ దీర్చి నహ్ని నట నిల్పనగున్.
[illegible] సమగ్రి మగ్నిశుద్ధి, కొలకు సుష్టు ప్రుచే నరహరిసమాఖ్య
[illegible] లను వేల్చి పిదప తాము, స్విష్టకృత్తమహోమంబు సేయవలయు.
[illegible] నన్న మొదటి, కుంభముఖమున గేలుంచికొని నృసింహు
[illegible] జపము కడమ, కలశములుపట్టి గావింపవలయు ద్విజులు.
[illegible] మగాక నాచరింప, వెనుకయాజమానుఁ డిందాద్రివినుతి సేయు
[illegible] రక్షితుచిచి, యగ్రికుంభోదకముల నీరార్పవలయు.
[illegible] కలశంబుల, నటని గజాశ్వాదికముల నభిషేకింపక్
[illegible] వము, మరి కాకను లెత్తవలయు భద్రాపేక్షన్.
[illegible] కదనం బిడియనుచు బునికాయము పలుకన్
[illegible] పదాత్రి, మోసిన జమూభ్యుదయవాంఛ బాటింపంగన్.
[illegible] తెల్ల నొసఁగి, భూరియిడి వస్తువాహన భూహిరణ్య
[illegible] దానములను, ధరణిసురవర్గమును చాలఁ దనుపవలయు.
[illegible] యిడి లక్ష్మీవంతుఁడై పిమ్మటన్
[illegible] జయనిస్సాణాదివాద్యధ్వనుల్
[illegible] జ్ఞులమామోదంబుతోఁ గొల్వ భూ
[illegible] సేయవలయున్ బంధుల్ హితుల్ దోడుగన్.
[illegible] కరి ప్రసోహితులు వాహనపుశాలల నే
[illegible] శాలల, మిగిలిన కలశోదకములు మిత్తి జల్లఁ దగున్.
[illegible] నావహించి, పూజలొనరించి తక్కువేల్పులను గొలిచి
[illegible] కలయ భూర, తృప్తి యొనరించి శాలలందెల్ల వరుస.
[illegible] ద్యాక్తి నెనర్చి వార లాశీర్వాద
[illegible] బాసెడిం బూన్పు నవివాహములన్.
[illegible] సన్మార్గమగ్రి, జన్మలనికి బల మగ్రిజన్మలకును
[illegible] బలము వేమ, ములకు నటుగాన రంగేశు గొలుమటు మరు
[illegible] మనెర్ప, జయరక్షుఁడు సేయు పాపసంచయము లెల్ల
[illegible] నేయుటికిఁ, బ్రీతిఁబ్రాచేతసాన్యసుప్రీతుఁడగుచు

క. గారుడసంహితలోపల, సారాంశం బగువ్రతప్రచారము తెల్లన్
భారద్వాజులు తద్గురుఁ, డారసి విను ముదమునొందె నవనీనాథా.

క. అనవుఁడు మార్కండేయుని, గని హేమకన్యపతి బల్కె కథ సాంగముగా
వినవలయు వ్రతములను సా, టున బల్కిన నాకు నేర్పడునె యొకమాటన్.

క. జయరఘుఁడు పురికిఁజని యే, క్రియ మెలఁగెం బ్రోచె నీధరిత్రి నెట్టుల దు
ర్ణయవృత్తి యేమి యొనరిచి, నయినట్టి తెఱంగు దెలుపుమన యిట్లనియెన్.

శా. వేదోద్ధారణమందరోద్ధరణభూవిన్యస్తదంష్ట్రాగ్ర ప్ర
హ్లాదాంహోఘబలీంద్రశిక్షకర సాంధ్యక్షాత్రత్వయోత్పన్నవి
చ్ఛేదిప్రాభవ రావణాహిత యదుశ్రేష్ఠాత్మ కౌంతేయర
క్షాదారాదికలోకరత్న రజిఘూసాయత్నలీలారతా.

క. శరణాగతభరణా హిత, కరుణా పరిపూర్ణనయన కాసారమునీ
శ్వరనుప్రసన్న లక్ష్మీ, తరుణీనాధాయమాన తతభుజమధ్యా.

వనమయూరం. చండతరకోటి రుచిజాల నమదీశా
ఖండల విరించిముఖ కంధితనయా హృ
త్కాండజ మధువ్రత విఖండిత నిశాటా
పాండవసహాయ నిరపాయ మునిగేయా.

గద్య

ఇది శ్రీవేంకటేశ్వర వరప్రసాదాసాదిత చాటుధారానిరాఘాట సరస చతుర్విధ
కవిత్వరచనాచమత్కార సకల విద్వజ్జనాధార కట్ట హరిదాసరాజగర్భాబ్ధి
చంద్ర వరదరాజేంద్రప్రణీతంబైన గారుడపురాణశతాధ్యాయి
శ్రీరంగమాహాత్మ్యం బను మహాప్రబంధంబునందు

అష్టమాశ్వాసము.

శ్రీరస్తు

శ్రీరంగమాహాత్మ్యము.

నవమాశ్వాసము.

:-(౦)-:

శ్రీసదనాయతనయన సు
ధాసాగరమధ్య భోగితల్పశయన దే
వాసుర చారణ సిద్ధ మ
హా సంయమిగేయ వేంకటాచలరాయా.

వ. అవధరింపు మిట్లు నాగదంతమహామునికి వ్యాసు లానతిచ్చిన తెఱంగు సూతుండు శౌనకాదుల నుద్దేశించి.

సీ. పురికేగి జయరథభూపాలకుఁడు మున్ను దనవర్తనముఁ జూచి కినిసి రోసి
విడిచిపోయిన మహీవిబుధులఁ బ్రార్థించి శ్రీకరలీల బహూకరించి
యగ్రహారము లిచ్చి యాశ్రితకోటిగా మనుపుచు ధర్మవర్తనుచేత
దనపురోహితుఁడు బల్కినజాడ మెలఁగుచు దొలుకటితెక్క పుత్రికులఁగాంచి
పౌత్రులను జెంది పాడియుఁ బంటకలిగి, జనులు సుఖమున రామరాజ్యమనంగ
పుణ్యములపోల్కి యై తలంపున దలంచి, రంగపతిఁ గొల్వవచ్చె శ్రీరంగమునకు,

గీ. వచ్చి తాఁజూచి ...టుల బిల్వంబుచేత, రంగనాయకపూజాపరాయణులను
మానసధ్యాననిరతులు నైన యతుల, లోన విల్లోల్లు వాల్మీకిమూనిఁగాంచి.

క. అతనికి సాష్టాంగముగా, నతియొనరిచి తన్నుఁ బ్రోచిన భరద్వాజున్
మతిఁబూజించి పురోహితు, ననుమతి ననుపెభూపతెపగంబేసఁగన్.

ఉ. ఉంగరముల్ దుకూలములు నొల్లెలుఁ జీరలు మాళ్లు జాళువా
పొంగళు లెచ్చు చౌకటులపోగులు కుండలముల్ మురుంగులున్

బంగరుపాత్రికఁ గట్టికలసాటిల రాసులఁగట్టు బాయితురక్
సంగడివిప్రకోటులకు సమ్మతినిపాటుల కిచ్చె నచ్చటన్.

గీ. ఇచ్చెఁ దనుఁగీర్తిగాఁ జేయు నృపునిఁగాంచి, సేమమే రాజ మరలివచ్చితి వదేమి
యనిన నీకృపనో స్వామి యందఱముసు, వసుధఁబరికాపుడుననున్న వారమిపుడు.

క. నినుఁ బూజచేసె రంగము, గనుఁగొని శ్రీరంగనాయకస్వామిని నే
మనసార గొలిచి రావలె, నని వచ్చితిననిన మునియు నౌ గా కనుచున్.

గీ. చంద్రపుష్కరిణీసర స్స్నాతుఁడైన, రాజు వెంటవచ్చి శ్రీరంగధామ
మందిరముఁజొచ్చి గరుడునిమంటపంబు, మీరి యొయ్యవిమానంబుఁ జేరె నపుడు.

క. భూమీశుఁ డపుడు కణ్వము, నీముని గనుఁగొనుచు వినతుఁడై మ్రొక్కిన యా
భూమీపతి కాశీర్వా, దామలమంత్రాక్షతంబు లతఁ డొసఁగుటయున్.

సీ. ఆ రాజు మదిముదం బలరంగ నలరంగ మందిరమణిమయాళింద కనక
పంజర శారికా పారావత మరాళ కేకినీ శుక ముఖోద్గీయమాన
రంగరంగాభిసంరావకేళీతాండవములు జూచుచు ననుపరమకుట
సేవింప దరిగాక శ్రీవిమానద్వారపాలకోపాంతభూభాగమునను
రత్నకుట్టిమముల మానిరాజు లెల్ల, కెలనవసియింప దానొక్కవలన నుండి
కణ్వమునిఁజూచి యిటను పోకలకు రాజు, పలికె వాల్మీకిమౌని చెంతల వినంగ.

క. ఈలోకు లెల్ల వారక, కాలమునకు వశ్యులట్టి కాలము దానిన్
గాలవశంబున బొందెను, నేలా నీమర్మ మానతిమ్మని పలుకన్.

మ. గరిమన్ గణ్వమునీంద్రుఁ డిట్లను కరాకాష్ఠాముహూర్తంబులన్
దిరుగన్ గాలము స్థావరంబుల నురల్ తిర్యఙ్మనుష్యావళుల్
గెడమో కాలముఁబోనివారతె త్రిలోకీభర్త శ్రీరంగభా
గ్వరశయ్యాశయుఁ డీతఁ డొక్కఁడు సుమీ కాలాత్మకుం డెన్నఁగన్.

క. ఈలీలన్ రంగేశుఁడు, కాలమునను గడచినతేఁడు కాలాత్ముఁడు నా
నాలింపు మనుఁడు నాలో, వేగమొగిన్ సేవ కనుచు వెస సేకాంగుల్.

శా. తోమాలెల్ గొనిరాఁగ వెంబడి మునిస్తోమంబు రా రంగమా
భూమిశోత్తముఁ డొయ్యఁ జేరి యెదుటన్ భోగీంద్రతల్పున్ హరి
శ్యామాంభోధరదేహు రంగవిభు శ్రీజానిన్ విలోకించి ధా
త్రీమందార యనాథరక్షక జితంతే పుండరీకేక్షణా.

చ. తొణుకుకరళ్లలో జలధి దోడొకరేనియు లేవనే నకా
రణమున ముద్దుపాదము కరంబున గూర్చి ముఖంబు జేర్చి యూ

ఘనశేషుని యల్లనాఁటి వటపత్రముగా శయనించు బాలకా
గ్రణివిగదయ్య రంగ ఖగరాజతురంగ భుజంగతల్పకా.

ఉ. తీర కవేరకన్నియ కదే విరజానది వాసుదేవుఁడున్
వారలు మీ కికా పరమవాసము శ్రీతిరురంగమందిరం
బౌర మిముం గనంగలిగె నంతియచాలదె నేకృతార్థుఁడన్
సారసనేత్ర రంగ యని సన్నుతుఁ జేసి భజించె సన్నిధిన్.

క. ఆనందాశ్రులు కన్నుల, సోనలుగా నిండఁ బరవశుండై పులకల్
మేనిం బెం మోడ్పుగరముల, తో నుండె బ్రపత్తిఁ బూని దొలఁగని భక్తిన్.

క. తీర్థప్రసాదములు పుర, సార్థము లొనఁగూడ నంది యాశాస్యంబుల్
ప్రార్థించి వెడలెఁ గోవెలఁ, బ్రార్థిశమశీనము లొసఁగి భాగవతులకున్.

గీ. కణ్వవాల్మీకిముఖ్యులఁ గ్రమముతోడ, నాశ్రమంబుల గనిచి వారనుమతింప
తనపురముఁ జేరువాఁడయి చనుచుఁగాంచె, సహ్యకా సైకతాంతర స్థలమునందు.

సీ. పగడంపుఛాయ నొప్పగు దీర్ఘతుండంబు శింశుపాంకుర రేఖ జెలఁగుగోళ్ళు
తళతళల్ దులకించు తెలిమించు ఱెక్కలు కాంచనప్రభ లీనుకంధరయును
[illegible]బర్హసంపద లీనుసోగలు నరుణారుణాంశుచూడాంచలంబు
వైడూర్యసంకాశవర్తుల నేత్రంబు లున్నతహాటకవర్ణోదరంబు
గలిగియును రూపవరవిహంగములగములు, గొలువ లేతకరళ్ళపైఁ గలసినమ్ము(?)
కొదమతెమ్మెరబోడిఱెక్కఁ గుంపుగదల, మలయుచున్నట్టి యొకపెద్దపులుఁగు గనియె

శ్లో. అనంతానంతశయన పురాణ పురుషోత్తమ
రంగనాథ జగన్నాథ నాథ తుభ్యం నమో నమః.

గీ. అనుచు జలధరగంభీర మైనరావ, ... మారుఘూర్ణిల్లఁ జేయు
పలుకునందజకులసార్వభౌముఁ గాంచి, హితుఁడు నాపుఁడు నగుపురోహితున కనియె

మ. కంటే యొక్కమహావిహంగ మిదిగో కావేరితీరంబునన్
ఘంటారావమహావిరావమున రంగబ్రహ్మ సంకీర్తనల్
వింటే హీనులు వల్లగాఁగ బులినోర్విన్ లోకపాలావళీ
లుంటాకత్వ మొనర్పుచున్నయది సుశ్లోకప్రసంగంబునన్.

ఆ. వె. శాంతివిగ్రహంబు చక్రదనంబుఁ బ్రీ, సన్నభావమును సమున్నతముగ
మున్ను దీనిచెలువు కన్నులకును విందు, చేసె మఱియు నొకవిశేష మిపుడు.

క. ప్రతిపదరంగస్మరణం, బ్రతిపాద్యము లగుచుఁ బ్రమదబాష్పంబువును
న్నతమగుచున్నది రమ్మని, క్షితిపతి మంత్రియును దాను చెంగటి కరిగెన్.

శా. చేరంగారజని తేరిచూచి విహగశ్రేష్ఠుండ వెవ్వాఁడ వా
కారం బిట్టిదిగాని నీమధురవాక్యంబుల్ శ్రవోలంకృతుల్
వీ రెవ్వారలు నిన్నుఁ జేరియును జీవశ్రేణిచందాన ను
న్నారన్నన్ విని మందహాసమున భూనాథు న్విలోకింపుచున్.

క. ఎవ్వఁడనో యేను వీరలు, యెవ్వారలొ కొంద ఱేను నెఱుఁగననిన యే
నెవ్వఁడనో వీరలందఱు, యెవ్వరొ యనఁజెల్లునయ్య యెఱుఁగక యడగన్.

సీ. అనిన నిక్కంచేని నవనిమాట నృపాల యేను నెఱుంగక యిట్టులంటి
యేనెవ్వఁడనొ వీర లెవ్వరో యన నేల వ్యర్థోక్తు లాడంగననిన రాజు
వ్యర్థోక్తులన నెట్లు వచ్చు విశేషార్థ మరయవేసియకాదె యంటి ననిన
పక్షి యిట్లను మంచిపలుకుపలె పలికితి పలుకు నర్థము నాకుఁ దెలియదనిన
నామజాతులువేరయ్యె నాకు నొండు, తెలియదనవచ్చునే యను తెలివిదేవ
బలుకనేననితలఁపు నాతలఁపు వేఱు, గాన నిట్లంటిననిన భూకాంతుఁ డనియె.

గీ. అండజాధీశ నీమాట యైన నాదు, జాతిభేదంబు లరయు నిశ్చయ మెఱింగి
యెఱుఁగననఁజెల్లదన నిట్టి తెరఁగు లోక, సర్వసాధారణము నాకు సమ్మతంబు.

క. పరమార్థంబే పల్కితి, ధరణీశ్వరయనిన నీదు తలఁపెట్టిది నా
తెరఁగెట్టిదియో గాదను, వెఱవకు మెవ్వారు మనల విధ మేర్పరుపన్.

సీ. అనిన నీబుద్ధి మే లనను వివేకివి యాత్మస్వరూపంబె యడిగె దనిన
యెందునేని విశేష మెఱుఁగ వేడినవార లడుగంగఁ దగుచోట నడుగవలయు
యన దేహధారుల మగుట నహంకృతి నిట్లంటె ననిన ధాత్రీశ్వరుండు
దేవ యాచార్యుండవీవు నీదుస్వరూప మానతిండని మ్రొక్కినంత నలరి
పక్షి యిట్లను నీస్వరూపంబుఁ దెలుపు, మెవ్వఁడవనంగ గేల్మోడ్చి యిందువంశ
జాతుఁడ సుకీర్తిరథుఁడుమజ్జనకుఁ డేను, జయరథుండను నితఁడాప్తసచివవరుఁడు

ఉ. రంగముఁ జూడవచ్చు సుకరంబగు పుష్కరిణిన్ మునింగి శ్రీ
రంగనివాసుఁ జిత్తమలరంగ భజించి పురంబుఁ జేరుచో
ముంగిట పెన్నిధానమయి మ్రోలవసించు నినుం బతంగరా
ట్పుంగవుఁ జూడఁగల్గె నిటఁ బొందిన మామకపుణ్యవాసనన్.

క. పేరెండకాకఁ బడు నరు, చేరువ నమృతంబుచెలమ చేకుఱుభంగిన్
గారుణ్యాంబుధి నిను నీ, మేరం గనుఁగొంటి నెంత మేలొనగూరెన్.

మ. అన నోభూవర నీకు నొక్కటి రహస్యం బొప్పరావృత్త మే
వినుపింతున్ జలమెందు రాజులకు నేవెంటం బ్రశస్తంబుగా

వినఁ జిత్రమాట యలంఘ్యనీయమని దేవుఁడా రంగధాముఁడా మనం
బునఁ భావించి నమస్కరించి విహంగంబుఁడా జేరి వాగ్వైఖరిన్.

సీ. సత్య జ్ఞానానంద మవ్యయ మకళంక మవ్యక్తంబు సత్య మనంతమాద్య
మాపరికృతియ సత్త హేయమనీను మనిత్యమపారిష్యంబు నింపెరంబు
జీవుండు బద్ధుఁ డస్థిరుఁ డాత్మ సుఖదుఃఖ హేతుకర్మాదిస మేతుఁ డజ్ఞుఁ
డౌపలనిత్యమకు ద్విజకమ స్త్రీగోమర క్షత్వగాత్మకము వ్యర్థస్వరూప
మయ్యు నీ మేనితో నాత్మపరికృతి..., పరికృతి యీశ్వరునంటి యేర్పరుపరాజ
వాలు కరుసు గలిసినపగిది నుండు, గావున నాత్తు సత్తని గానిపించు.

గీ. రూపుచెడక శుభాశుభరూప మైన, కర్మబీజంబు విశ్వాలాంగలము నందు
మొలచు సంసారవృక్షముగల శరీరి, నాపుబడి తేగయై కర్మమనుసరించు.

ఉ. ఎప్పుటి నేమి హేతువుల నేక్రియ నెవ్వరిచేత నెప్పుడా
నప్పుటి నట్టి హేతువుల నాక్రియ లందఱిచేత నప్పుడా
నొప్పము లేదు కర్మఫలమొందక తోఁగయఁగరాదు ధాతకున్
దప్పని చేలవాల్పు నిరపాయుఁడు రంగవినోది దక్కఁగన్.

గీ. ఇట్టి లీలావిభూతినే నెసఁగుచున్న: శేషశాయికి విశ్వసృష్టిపరిణామ
నముల సంకల్పరూపమబ్జను జలంబు, నంటియును నంటనటు లుండు ననుచు బలికె

క. త్రిమదప్రిందేశు మహాత్, ద్ధాముఁడా శ్రీరంగశబ్దరవినీలతనో
స్వామిఁడా మాంపాహి యనఁడా, తా నుతియుం గన్నవిచ్చి తత్కథ పలుకున్.

గీ. ఎన్ని సుఖంబు లెన్ని పెళ్ళిన్నితనువు, లెన్ని పాపులు భోగంబు లెన్ని యందు
జీకిని జా తండ్రి కొడుకు కిందటికిని దొరయు, బంట నగు లెన్నిమారు లీబంధుతతికి.

క. శ్రీరంగమహాత్మ్యతరంగము, తేపగ భవవార్ధి దాటి తెలఁగెదుఁగనివా
భూపాల పాపకాంతర, మేపట్టున గలదె బోధ నితరుఁడు గలడే.

సీ. అజ్ఞానతిమిరాపహారకణాంబురుహబంధుఁడుపతిమ్యతుండు కల్యాణశీల
వెనుఁడు సర్వాధారమును సనాతనుఁడు పూర్ణుండును నిత్యానన్దుండు రంగ
మందిరస్థాయి పేరును నోపంగు నొక్కట కలుషంబులణఁచుఁ బుష్కరిణి యొకటి
స్థలము రంగక్షేత్రమిల నొక్కటి యొకటి తిరుకావేరియే నటుగాక కలదె
కాలనిర్ణయుడగుణకాలుఁ గాల్పరాక, యున్నవాఁడను నివేశుటొకటి యస్మ
న్నగరమం బొక్కటియుసని దత్తరిలక, విను చెల్వద నొకకళ జనవరేణ్య.

గీ. సర్వసాక్షియగుఁడు ప్రభాకరుఁడనంగ, మోక్షవిజ్ఞానసంపన్నుఁ డమర్త్య తేజుఁ
డఖిలయమనైజిరంగి బహువిద్య లభ్యసించి, యాగమము లెల్లఁ గావలెనని తలంచె.

క. ఈయెన్నిక లధ్యాపకు, లే యే నెలవుల వసింతు రెచ్చోటికై నన్
బోయి చదువుము ధార్మికుఁ, డాయన యిల యెల్లఁ దిరిగి యలయుచు నిలిచెన్.

క. నియమవ్రతుఁ డభ్యస్తా, ధ్యయనుఁడునై మెలఁగుకతన నాయుష్య పెరిగెన్
లయమందక యతఁ డాగమ, చయలాభము నొందలేక నలయున నొకపోన్.

సీ. అవనిలో యతఁడు విద్యాతురాణాన్నను ఖిన్నవిద్రాయని కలదుగాన
యోగమార్గము వార్థియను గాహన మొనర్ప బాలిశుండు దలంచులీల జపము
దశసర్గముల్ మరు దశనుఁడై యొకేడ్లు తానిరాహారుఁడై పూని యున్న
సంవత్సరము లూర్ధ్వపదలక యంగుష్ఠ మిల మోపి రెండు బాహులను జాచి
అమరవిభు చేత విఘ్నంబు లపనయించి, తపము గావింప బ్రహ్మరంధ్రంబునందు
పొగలువెడలెను పొగలపై నెగసె మంట, లభ్రయానంబులో గుడాకట్లు చెదర.

క. యోగీశ్వర తేజం బగు, యోగానల మల్లుకొని మహోద్ధతి నభమున్
భూగోళము దిశలస్థలి, భాగములై యెల్ల జెల్లె పరితాపమునన్.

మ. అది యిందుర్గిం డెఱిఁగింప ధాత విని బ్రహ్మర్షికాకృతిన్ నిల్చి చే
ట్టిదమైనట్టి ఘనత్తపోగ్నిఁ బడి మాడెన్ విశ్వమే మెచ్చితిన్
మది నీకోరిక లిత్తు వేఁడుమన నమ్మౌనీందుఁ డుచ్ఛ్వాసమున్
సదయాలోకునిఁ గాంచి కేల్మోడ్చి యో సర్వేశ వాగ్వల్లభా.

క. ఆగమములెల్ల నామది, లోఁ గోరెదమనుచు నిలువ లోకేశ దయా
సాగర కట్టడసేయుము, నాగేశ్వరుఁ డనియె వేగ నలు మొగములతోన్.

క. వెఱ్ఱివాఁడు తపంబును వేడబంబు, గట్టుకొని జీవరాశికి కడలువెట్టి
నాదుసృష్టియు దెరచి తనంత మైన, యాగమంబులు సాధింతు ననితలంచి.

క. వేదములు వేదమయుఁడగు, శ్రీదయితుని మహిమ యొకటి చేఁజిక్కునని
ర్వేదమున నంగలార్చుట, మీఁదటి మిక్కిలి తపింప మేలే నీకున్.

గీ. వరము లేవైననిచ్చెద వలదు తపము, తనదు మేలున కుర్వి బాధల బొదల్చు
వానిదియు నొక్క బ్రతుకె నా వనజభవుని, గాంచి భయభక్తితో ప్రభాకరుఁడు బలికె.

క. రావని యంటివి నిగమము, లేవెరవున దపముఁ జేసి యైనఁ గొందున్
గావలయు విద్య లనవిని, యావనజోద్భవుఁ డదృశ్యుఁడై తొలఁగుటయున్.

శా. సప్తాశ్వప్రతిమాన తేజుఁ డతిభాస్వంతాంతరంగుండు సం
తప్తాంగారక సన్నిభుండు నయి చిత్తం బాత్మవిత్తంబుగా
సప్తార్చుల్ తనచుట్టు సూక్ష్మభయదజ్వాలావళిం గప్పను
త్తప్తుండై తప మాచరించె భువనత్రాసంబుగా నెండియున్.

ఉ. క్రమ్మర వచ్చి ధాత ముని కట్టెదుటన్ వసియించి యక్కటా
యెమ్మెల కాచరించెదవె యీతపముర్వికి నెల్ల దాయమై
సమ్మతమౌను మాకు నిది జాలును వేదములెల్ల రావనున్
నమ్మకు నాదుమాట విననన్ వినవెన్నడు దెల్పఁగాఁ దగున్.

గీ. ఆయువల్పులు మానవు లందుమీఁద, బుద్ధియును గొంచె మనుజులు బుట్టినిల్లు
కర్మవశ్యులు మీకు నాగమములకును, దలఁప నీ పూర్ణ కీర్తి దపము వలదు.

క. లోకంబులెల్ల గెలిచితి, వేకోరిక నైననిత్తు నేనని పలుకన్
నాకేల కోర్కె లేటికి, లోకంబులు నిగమలాభలోపము లైనన్.

గీ. తపముసేయుటయును యసాధ్యంబుగలదె, తపముచే ముక్తి మొదలుదుస్తరము లెవ్వి
కోరి సర్థంబు చేకొననేరకున్న, వాని తపమేల వ్యర్థజీవన మతండు.

క. నాతపముల నాతపముల, శీతలముస వాతములకుఁ జెదరక నిగమ
వ్రాతము నేరుతు నని, ధాతయు మునువచ్చు త్రోవఁ దప్పక జనియెన్.

చ. మరల తపంబొనర్చె రవిమండలచండతపానలప్రభా
పరిధి నిరర్గళగ్రహితపద్మభవాండకరండజంబుగా
సరసిజగర్భుఁ డాకసము చాడ్పున నిల్చి వచించె వచ్చినన్
శరదముచాటున న్నిలిచి శత్రుము సేచిన నింద్రజిత్తనన్.

శా. ఓరీ విప్రకులైకపాంసన కిరాతోద్యోగివై సృష్టి యి
ట్లౌరా చీఁకటిగ్రమ్మఁజేసెదు తపంబీపాప మెందారు నీ
కౌరా మానిసిదిండిహింసలకు లోనైనావు దుర్మార్గ నీ
ప్రారంభం బొనఁగూడనేర దిది నిర్భాగ్యప్రయాసంబునన్.

గీ. అనిన నాకాశమటు చూచి యమ్మునీంద్రుఁ, డిట్లనియె నీదుచేవర నీయగాకొ
దూషణములకుఁ జొచ్చిన దోషమేమి, నీదు లోనొచ్చె మారాడగాదు తనకు.

గీ. తపముచే మోక్షమందంగ తపముచేత, పాపములువాయుఁ దపముచే శ్రీపురాణ
పురుషుఁడగు శౌరిబొడచూపబోరయోఱెంత, వేదముల బొమ్ము ఏమాటగాదు వినుము.

క. ఏనె సదాచారాత్ముఁడ, నేని శ్రుతుల్ నిజములయ్యెనేని యసత్యం
బేనాడ నేని తపమున, బూనిక నెరవేర్పవాఁడ బొమ్మని పలుకన్.

క. నలుమొగముల నమ్మాటకు, వెలవెలబారంగ ధాత వినువున జనియెన్
గలకల నగుమొగమున ముని, తిలకము తపమాచరించె దినకరుఁ డలరన్.

శా. సూర్యోపాస్తి యొనర్చి కుండలధరున్ జ్యోతిర్మయున్ భాస్కరున్
దిర్యగ్ స్థావర మానవామర సముద్దీప్తున్ గిరీటాభు నం

తిర్యాముల్ నిజమాత్మకావయవుఁ బద్మప్రాణబంధుల్ గ్రీష్మా
పర్యాయంబున జిత్తవీధి నిశి యపారుండు ఘోరంబుగన్.

క. తపమాచరించి పద్మని, కపటపునిద్దురను కన్నుఁగవ మాయ దమిన్
నిపుణుండై కలజనకిన, యపు వలరఁగఁజేయు దొర రయంబున వచ్చెన్.

గీ. తటదుద్వృక్షుజనంబులు పెటిలిపడఁగ, చిటిలి పవగాము కట్టెంపశిఖల కతన
శరనిఘులు వేడియనలంట పొరలిపొరల, నిలకుడిగి సౌమ్యమూర్తియై నిలుచునంత.

క. భానునకు భక్తిని బ్రహ్మ, ద్యానుం డెదిరికొనునట్లు ప్రణమిల్లి మహా
మౌనీంద్రుఁడు త్వమతపో, జ్ఞానాధికుఁ డెదుట నిల్చి సన్నుతిఁ జేసెన్.

సీ. సాష్టాంగములు విబుధారాధ్యునకు నీకు సప్తాశ్వునకు నమస్కారశతము
లలఘుకుండలకిరీటాధారికి బ్రణామార్చనల్ సకలాగమాత్మకునకు
శరణంబు ధృతశంఖచక్రసాధనునకు నంజలిబంధ మబ్జాప్తునకును
నభివాదనము జగదవనవిహారికి మందేహవైరికి మంగళంబు
కర్మసాక్షికినతుల భాస్కరునకర్ఘ్య, పాద్యములు సన్నుతులు లోకబాంధవునకు
తిమిరహంతకు దండమార్యమున కలవు, దోయిళులు దాసుఁడను నీకుఁ దోయజాప్త

గీ. వనజబాంధవ నీ పేరువాఁడ నే ప్రభాకరుండను నీవు ప్రభాకరుఁడవు
తగదుపేక్షింప నాగమజ్ఞానమునకు, తార్థుఁ జేయుమటన్న నయ్యర్కుఁడనియె.

క. ఓపరమతపోధన కృత, పాపంబులు దీర రంగపతి గరుణించున్
శ్రీపతికృప నాగమములు. నీపాలవశించు నన మునివరుం డనియెన్.

గీ. అయ్య పాపంబు లెందుల నణఁగుననిన, యజ్ఞదానతపంబుల నణఁగుననియె.
యజ్ఞదానతపంబు లెట్లంటివేని, మానసము వాక్కు కాయ కర్మంబు లనియె.

క. భూతద్రోహవివర్జిత, మై తనరుల్ త్రికరణంబు లనఘాత్మక రెం
డై తోఁచుఁ జరాచరమై, భూతలమున దీర్థములు విభూతి దలిర్పన్.

గీ. జంగమము లైనతీర్థముల్ సత్పురుషులు, స్థావరము లైనతీర్థముల్ జగతినుండు
తలఁపు నిరువాగు లైనతీర్థములు గలవు, మంగళప్రద మైన శ్రీరంగమునకు.

గీ. మఱిఁ దపస్సిద్ధివలనేని మానినాథ, యొక్కట సునేత్రుఁడను పక్షి యున్నదచట
దానిచే విద్యలొనఁగూడుగాని నీకు, నెందు నట్లున్న లేదది యెట్లులనిన.

సీ. అమ్మహాండజము విద్యార్థియై రంగేశుఁ గొలిచి కైకొనియె నత్యలఘుమతిని
బహుదినంబులనుండి పాయఁ డాతిరుపతి యనిన నేకెతిఁ బ్రత్యక్షమయ్యె
రంగనాయకుఁ డేతెఱంగున పక్షికి నాగమంబు లొసంగె నానతిమ్ము
నావిని యొంగునైన మహాత్ములకు నాకి తనుప్రాణె చూచి యిట్లనఁగ రాదు

యోగ నేమేరనుండిన నుండఁగలరు, వలయు సేవలు దాల్తు రెవ్వరితరంబు
కాదనఁగ నవ్విహంగంబు కననచింతు, నినుఁడను భానుఁడనియె నమ్మునిగురించి

మ. క్షితపాఖ్యుండగు మౌనిరా జెపుడు నక్లిష్టప్రచారుండు శ్రీ
క్షితుఁడయ్యుఁ దన కూరికే నిగమముల్ చేకూరఁగాఁగోరి శా
శ్వతు రంగప్రభు నాత్మలోఁ దలఁచి ప్రాంచత్పుష్కరిణ్యాగ్ర మా
నితపుణ్యాశ్రమభూమిఁ జేసె తప మెన్నేవర్షముల్ మన్నికన్.

గీ. తలకు లేకొక కొన్నివత్సరము లంబు, పర్ణపవనాశనతమూర్ధ్వబాహుఁ డగుచు
నటనిరాహారుఁడై కొన్నిహాయనంబు, లున్న క్షితపునిపైఁ గృపాయుక్తుఁ డగుచు.

సీ. జలధరశ్యామకోమలగాత్ర మిందిరా తరళకటాక్షనైఖరుల బోలిన
దరహాసవదనచంద్రికశోకలాపంబు పాంచజన్యప్రభాపటలి బోలిన
హారమాణిక్యకోటీరకుండలరుచుల్ తనకరాంచలసుదర్శనము బోలిన
కాంచనశాటికాచంచత్ప్రకాశంబు మేననున్న లతాంగి మిసిమి బోలిన
మృగమదమృగనాభి శ్రీవత్సగరిమ బోలిన, చరణములు వైనతేయుహస్తములు బోలిన
నధరము దయారసాలాపము ఘనము బోలిన, తాను మునిఁబోలిన శౌరి ప్రత్యక్షమయ్యె

గీ. కాంచి యయ్యోగి రంగేశుమించి భక్తి, నెంచి పులకలు మేనవర్షించె నశ్రు
లుంచి తత్పదములుమాడ్కి పెంచె ప్రీమద, మెంచె శ్రద్ధన్యత ద్వణీకరించె భవము.

క. దాసోహమనుచు నంగ, న్యాసనముస్కరణుఁడై కృతాంజలికరుఁడై
యాసంయమి శ్రీరంగని, వాసుని నుతియించె సజలవారిదధ్వని తోన్.

స్రగ్ధర. కనుఁగొంటిన్ రంగధామున్ గలశజలధిరాట్కన్యకాపూర్ణకామున్
ఘనదశ్యామాభిరామున్ వనజహితసతావార్యకల్యాణధామున్
బ్రణుతబ్రహ్మాదిధామున్ బహువిధదురితాపాదరక్షోవిరామున్
దినమాసద్యుత్సహస్రేద్ధితభువనమహాదేవతాసార్వభౌమున్.

సీ. శ్రీరంగధామ మీ శ్రీమదాకారంబు వలయుఁ జూడఁగఁ జూడ్కిగల ఫలంబు
దీనమందార మీదివ్యాంఘ్రియుగ్మంబు పూజింపవలె గరాంభోజ ఫలము
కావేరికానాథ మీవిమానమహాత్మ్యములు వినునటయె వీనుల ఫలంబు
కమలానివాస మీకల్యాణగుణములు ప్రకటింపవలయు నాలుక ఫలంబు
కమలజారాధ్య మీదుకైంకర్యములను, బూనిమెలఁగంగవలయు నెమ్మేనిఫలము
గాక యితరఫలాపేక్ష నాగదంత, వాదములు సాక్షి నేనవివాద మేల.

గీ. కెలననిక్షేపరాశి తంగేటి యున్న, ముంగిట సురదుమంబు ముంగొంగుపసిఁడి
యింటిలో కామగవిఁగనుఁగొంటినవక, మనక నినుఁగొల్వజనునాఁడు మనుజవర్యు

క. వేదా నిగమంబులు నా, భావమ్మున గోచరింపఁ బ్రార్థించెద నా
కీవే యానతి ననప్పుఁడు, కావేరీవరదుఁ డనియెఁ గరుణాపరుఁడై.
క. ఆగమములు వేమాఱెడ, నాగతి వివరింతు నీకుఁ బ్రార్థింపు మదేన్
వాగంగన వేగం గొన, సాగున్ గనవలయు నర్థజాలం బెల్లన్.
క. ఆవిద్యాశక్తియె నా, గ్దేవత భజియింపుమని యదృశ్యత నొందెన్
దేవీధ్యాన మొనర్చి మ, హావైష్ణవుఁ డాతఁ డీశ్వరాజ్ఞాపరుఁడై.
శా. దేవీధ్యానపరాయణుం డగుచు ధాత్రీదేవతామౌళి భ
క్త్యావేశంబున గన్ను మోడ్చి నిముషం బంతర్ముఖాలోలుఁడై
భావింపన్ జగదేకమాత కరుణాపాంగిణి వాగ్దేవి తా
నావిర్భావముఁ బొందె బుష్పమయ దివ్యద్దివ్యయానంబునన్.
సీ. తళుకుతళుకున సన్నచలువదువ్వలువతో దులకించు పట్టుకంచులికతోడ
జారుకొప్పున పారిజాతమాలికలతో కమ్రనాసామౌక్తికంబుతోడ
కర్పూరగంధనాగవిలేపనంబుతో మగరాలతాటంకయుగముతోడ
అంచమాపులుదువాళించు పూదెరవుతో చలువముత్యపుగుబ్బసరులతోడ
రంగధామాంకగీతానురాగభసిత, వల్లకీయుతకరపల్లవములతోడ
కెలన గనికొల్చు తెరగంటి కలువకంటి, చాలుతో హరి యెదుట సాక్షాత్కరించె.
క. వీణాసరోజ పుస్తక, పాణీ కమలభవురాణి బంధురవేణీ
పాణీరితశుకవాణీ, వాణీ గనుఁగొనుచు మానివరుఁ డిట్లనియెన్.
గీ. అమ్మ మహాదేవి పరమకళ్యాణి యెల్ల, దానములయందు విద్యాప్రధాన మధిక
మంది లోభించె నీనాథుఁ డతనిదోష, మోసరింపుము నిగమంబులొసఁగి నీవు.
క. రమణీమణి భార్యామూ, లమిదం పుణ్యా మనువచనలక్షితవై యా
గమదాన మొనర్పుము నీ, కొమరుఁడ కరుణింపుమనుచు కోరె వరంబున్.
మ. అనవాగ్దేవి మునీంద్ర పక్షు లిగినా ల్గాత్మీయముల్ గంటివే
చని సేవింపుము వెళ్ళగాయువని మాంసంబుల్ వడిన్ గ్రోలు మీ
వనఘుం డైన విహంగరూపమున విప్రాకార మందంబుగా
దెనయన్ వేదములెల్ల నిన్నునని పోయెన్ శారదాదేవియున్.
గీ. శారదాంబాప్రసాదానుసారమైన, పక్షిరూపంబుతో క్లిశపద్విజుండు
చేరి నాలుగుపక్షుల శ్వేతనీల, లోహితశ్యామములను సుశ్లోకుఁ డతఁడు.
క. చేరినయంతనవినియు, ద్గారించెన్ వివిధమాంసఖండము లవి యా
హారించె విప్రపక్షియు, చేరెన్ సకలాగమములు చింతానుకృతిన్.

గీ. ఆ ప్రభాకరుఁ డాతమిరాపహారి, యెవ్వ రాపత్కులమ్మంస మెద్ది యొట్లు
వేదములువచ్చె నితనికి నాదరమున, బలుకుమనుటయు గమలజబంధుఁ డనియె.
కం. [illegible]ములు నాలుగు నా, ఖగములు వేదస్వరూపకము మాంసము నీ
కగు నధికసిద్ధి యప్పలు, గగణితవేదములు నీకు నావేసించున్.
గీ. ఆశ్రితాహితుఁడైన యయ్యవనిసురుఁడు, చంద్రపుష్కరిణీపరస్సవిసభూమి
క్షేత్రవ్రచెంతకునరిగె పంకేజహితుఁడు, తనకు నానతియిమ్మనఁ దనంబు దెల్పె.
కం. క్షేత్రపుని నుతేత్రించెను. పతగంబై యున్నకతన బిలికె నతనితో
క్షాత్రపుణ్యా ప్రభాకర వి, శ్రుతమై నీతలఁపు మదికి చోద్యం బరయన్.
గీ. ఆగదంగాను నారంభ మననిజనుఁడు, సేయఁబూనిన విరివిగాఁ జేయనలయు
దొడ్డయాత్నంబుపూనితి వడ్డు లేక, స్వామి నారాధనము సేయవలయు నీవు.
కం. పాపంబులెల్లఁ దొలఁగి మ, హాపుణ్యము లెల్లఁ జేరు నవసర మయ్యెన్
శ్రీపాలకలఁడు రంగమ, హాపేటికభూషణంబు హరి యని పలుకన్.
కం. పుష్కరిణి పరపిభావన, పుష్కరముల నీగి హృదయము వికాసముగా
పుష్కరనిధిగాత్రునినిన్, బుష్కరలోచనునిఁ గూర్చి భానుఁడు డనియెన్.
ఉ. [illegible]ట్టి దెందమున భక్తివిధేయుని రంగనాయకున్
పాండురకాన్తుభాభరణుఁ బాయక నిల్పి తపం బొనర్ప నా
ఖండలముఖ్యులౌ సురనికాయము మిన్నెదుమీదు కొల్చిరా
[illegible]డి వియచ్చరీపణవవేణుమృదంగవిరావ మొప్పఁగన్.
సీ. ఒకకన్ను రవిప్రభ్యాళుల[illegible] నొక్క కర శస్త్ర మాతపస్ఫురణనింప
నొకచూపు చందమామకుతల్లిగా నొక కేళిచందము చంద్రికాళి బెనుప
నొకపాదము వియన్నదికి బుట్టిల్లుగా నొకదయ జలరాసి నొకటి బెనుప
నొకయంఘ్రి నిగమశీర్షకలాపమైమించు నొకకృప క్షమజల నూరడింప
పుష్కరిణిమీఁద ఛాయన భూతపర్వ, విగ్రహుండైన దైతేయనిగ్రహుండు
[illegible] పక్షిరాజతురంగుఁడగుచు, నలప్రభాకరునెదుటఁ బ్రత్యక్షమయ్యె.
[illegible]హి. దండము సమస్తజగదండభరణాధిక ప్ర
చండిలశౌరియునకు దండము నిశాట
ప్రచండభుజశౌర్యవనమండలికృశానునకు
దండము జగత్పతికి దండము సకృన్నా
త్రాంజ్ఞ రమణీయతరమండల నివాసునకు
దండము దయానిధికి దండము భుజంగా

ఖండితశరయానుసకు దండము వినూతనగ
మండనునకుఁ హరికి దండ మిదె నీకున్.

క. సేవింపక నిను మదిలోఁ, భావింపక నీదు పాదపద్మంబు లెందుఁ
పేనింతుమనుచు నెంచక, యేవగ నెవ్వాఁడు ముక్తి కేగు ననంతా.

క. నీవే నిగమము లన్నియు, నావేదము లెల్ల నెన్ని యభినుతిసేయుఁ
దేవా శ్రీవల్లభ దయ, నీవే నీవేదములు నిజేకాంతనిధీ.

గీ. అనిన చిలుకనవ్వి శేషాంగశాయి, అటుల నీకొసఁగూడునా నాగమములు
శక్తి యాయువు బుద్ధి కొంచెంబు నరుల, కసుములనఁగక రావు నీ కాగమములు.

గీ. నీకు నఘములువాయు నుపేత్రిచేతఁ, గలుగు నిగమంబు లెల్ల నాభగవతంబుఁ
జేరి నామాట లీవునచించు మచటి, కేగు మని రంగశాయి యదృశ్యుఁ డయ్యె.

క. పోయె ప్రభాకరుఁ డచటికి, నాయండజయోగి యపుడు నమ్మునివరుచే
నాయర్థమెల్ల విని రం, గాయతనము వెడలి పుష్కరావళిఁ జేరెన్.

గీ. మొదట సంకల్పములు జెప్పి మునిబాతు, బాలునయ్యమునింగిచే పాపమెల్ల
బాసి తానుపదేశించె పావనాత్ముఁ, జేసెను ప్రభాకరుని రంగవాను కరుణ.

క. వేదములన్నియు మదిలోఁ, బాదుకొనఁ దాఁ గృతార్థభావనుఁ డయ్యెఁ
వేదార్థ యనుచు సజ్జను, లాదిం బలుకంగవింటి నవనీనాథా.

సీ. ఆప్రభాకరుఁడును హతశేషకల్మషుఁడై పుష్కరిణీతీర్థ మాడు కతన
యాగమంబులు నేర్చి హరియందు సాయుజ్యపదవినొందె సుపేత్రపక్షి యటుల
కైవల్యమునకేగె నావిహగోత్తముసుత నిర్విశేషశిష్యులమునన ను
వర్ణబిందుండను వరతామ్రచూడుఁడు ఘనబృహన్మతులు నాగడఁగువారు
ననఘ నా పేరు నుగర్భనుఁడెటండుఁ, నలుగురికి నేర్పె నిగమముల్ నాల్గు నతఁడు
వెలసె శాఖలు మన్నాముల నెడినాల్గు, వాచ నిఁకనేల యేతదర్థంబు వినుము.

క. ఆచార్యుఁ డున్నయటుల నే, వాచంయమి సుతులమయ్యు వరవిహగాకా
రాచారరతుల మైతిమి, మాచే నన్యాయనవాంఛ మానికుమారుల్.

మ. నానారూపవిహంగమాకృతుల నున్నారిద్దఱంజూచితే
భూనాథోత్తమ యోగనిద్రను జగంబుల్ బ్రోచు రంగేశ్వరుఁ
ధ్యానారూఢి భజింపుచుఁ నిరతముఁ దత్పుణ్యతీర్థస్థలం
బానందంబున బాయలేక పరలోకాపేక్ష స్వేచ్ఛారతిన్.

క. మతికలదే యెందే నిహ, పరసౌఖ్యము లాత్మఁ గోరు భాగవతుల కా
పదవెందు రంగనాయక, చరణమె శరణంబుగాక జగతీనాథా.

క. కూరయసుల్మలతాదులు, నీతీర వనాంతరాళ మృగ కీట ఖగ
వ్రాతము లై సురచారణ, జాతము మోక్షార్థులగుచుఁ జనియింతు రిలన్.

క. నినుఁబోలు పరమధార్మిక, మనుజేంద్రులు ధరణియేల మాద్వ్రతులకు నె
ల్లను యోగతపోనిష్ఠలు, కొనసాగుచు నున్న యని యనుఁతికేలిలన్.

క. ఓగుణసాగర భగవ, ద్భాగవతాచార్య కృప నపారధరిత్రీ
భాగము పాలింపుము పు, రాగమును ద్యోతమటంచు నని విని యంతన్.

క. విహగోత్తమునకు జాగిలి, మహిపతి నిజపురికి నరిగె మంత్రియు దానున్
మహనీయరథముపై తను, బహుసైన్యము గొలువ నవనిఁ బాలించె ననన్.

క. యాగములుచేసి సముచిత, భోగంబులు నందవలయు పుత్రులఁగని భూ
భాగంబు లొసఁగి వారికి, యోగంబున విష్ణులోక యోగము గాంచెన్,

గీ. కావఁ బుష్కరిణీనదీ స్నానవిధులు, మోక్షలక్ష్మీసమాశ్రయ మూలకార
ణములు తీర్థములవుగ్రింకి కమలనేత్రి, రంగపతిఁ గొల్చి కామితార్థములు గనుము.

క. అని పుత్రికామ్యకుండగు, మనుజేంద్రున కానతిచ్చి మార్కండేయుం
డును జనియె నపుడు హేమక, జనపతి శ్రీరంగవిభుని సన్నిధి కరిగెన్.

సీ. అమృతాంశుమూర్తిపై నంకంబు పొంకంబు బెరగు పన్నగశయ్య నొరగువాని
చాచియుఁ జాపని జరణపద్మంబులు కమలలేదొడలపై నమరువాని
ముఖచంద్రమండలసఖి చంద్రికయనంగ నెలవులచిరునవ్వు చిలుకువాని
తలగడచాచిన దక్షిణహస్తము నభయదానాభినయంబువాని
వలుదమణులయనర్ఘ్యకుండలకిరీట, తారహారాంగదప్రభాతతులు వాని
దివ్యమంగళవిగ్రహు భవ్యతేజు, రంగనాయకుఁ గోర్కెలూరంగఁ గనియె.

క. పాడగని తనపై మిగిలిన, తోడ్తవులు దోపాపఁగి మొక్కుల్తో యములగు బ
ల్మడుపులపరాధకానిక, లెడపక యర్పించిపొగడె హేమకుఁ డంతన్.

ఉ. రావణసోదరాసురకరప్రతిపాదిత మైన దుర్గమై
యావరణాంతరప్రణవహ్యాకయుండని గుప్తమై శ్రితా
శ్రివిషహా నిధానమిది చేకొనఁగంటిమి మంటిమంచు వే
రావలె నిన్నుఁగొల్వఁగ ధరాజనులందఱు రంగమందిరా.

ఉ. ఆపదనొందునో జ్వరభరామయపీడలు జేరనేర్చునో
పాపములంటునో గతశుభక్రియ లామటనిల్చునో మన
పాపముగల్గునో పరమధార్మికులై భవదంఘ్రియుగ్మముల్
చూపులనాను వారలకు శోభనదాయక రంగనాయకా.

గీ. దేవ పుత్రార్థినై నీదు తిరువడీసులు, శరణుఁజొచ్చితి జన్మంబు సఫలమయ్యె
కోర్కె లీడేర్చుమన నెంత కొంగుముడిగ, గల్గునన్నట్లు దక్షిణగా బలికె.

క. విని సన్నిధివారలు న, జ్జనపతియును నలరి తత్ప్రసాదము గొని పే
నలు దాను పురికి నరిగెను, గలిగిరి తనయులు నృపాలకశ్రేష్ఠునకున్.

గీ. జ్యేష్ఠతనయుని రాజ్యాభిషిక్తుఁ జేసి, పెక్కుబుద్ధులు బల్కి తానొక్కరుండు.
బంధములు వాపి రంగేశు పట్టణంబుఁ, జేరి కొన్నాళ్ళు మోక్షలక్ష్మిని వరించె.

సీ. వినునాగదంత పావనమైనయట్టి యీయితిహాస మేనరులేని వినిన
జదివిన వ్రాసిన సకలభోగంబులు గూరి మోదనము కారణము సుకృత
తరుణీసుతావాసధనధాన్యపశువస్తువాహనలబ్ధియు నైరిజయము
దుస్స్వప్నశాంతి బంధుసమాగమము నాయురారోగ్యభాగ్యంబు లచలలక్ష్మి
నిత్యమంగళములు రామణీయవిభవ, మఖిలసంతోషములు కామితార్థఫలము
లంది పిమ్మట శ్రీరంగమందిరాంఘ్రి, సారసరసప్రభావులై మీరగలరు.

క. అని వ్యాసు లానతిచ్చిన, యనువున సూతుండు శౌనకాదిమునులతో
వినుపించిన నవ్వలికథ, వినవేడుకయయ్యె ననిన వినుడని పలికెన్.

శా. కల్యాణార్థివినోదిఖండితమహాకాలాగ్రికోదండ కా
సల్యాజాఠరవార్తి కామగమునీశశ్రేణికాజన్మసా
ఫల్యాకారధురీణ మానివర శాపప్రాప్తపాషాణతా
హల్యానూత్నపునర్భవీకరణ పాదాంభోజ రేణుప్రజా.

క. శేషాచలనాయక పు, త్రీషణదాచీపకనక రేఖణమూరా
న్వేషితపదాబ్జ త్రిభువన, పోషణతత్పర వినమ్రపుణ్యప్రసరా.

సుగంధివృత్తము. ఆదితేయ పాకశాసనాబ్జభూత్రివామదే
వాది మౌళిరత్నభాసురాంఘ్రివారిజద్వయీ
నాద బిందుసత్కళాసనాథ యోగయోగిహృ
త్పదదుర్లభప్రకర్షవర్ణితాత్మవిగ్రహా.

గద్య

ఇది శ్రీ వేంకటేశ్వర వరప్రసాదాసాదిత చాటుధారానిరాఘాట సరస చతుర్విధ
కవిత్వరచనాచమత్కార సకల విద్వజ్జనాధార కట్టమూరిదాసరాజగర్భశుక్తి
చంద్ర వరదరాజేంద్రప్రణీతంబైన గారుడపురాణకథాఖ్యాయి
శ్రీరంగమాహాత్మ్యంబను మహాప్రబంధంబునందు
నవమాశ్వాసము.

శ్రీరస్తు

శ్రీరంగమాహాత్మ్యము.

దశమాశ్వాసము.

——:-(0)-:——

క. శ్రీమానితాంబరీష ధ
రామండల రమణ నిజపురాతన పుణ్యా
శ్రీమంగళవిగ్రహ తను
తామర మునియూథ వేంకటాచలరమణా.

వ. అవధరింపు మిట్లు నారదంతమహామునికి వ్యాసు లానతిచ్చిన తెఱంగు సూతుండు శౌనకాదుల నుద్దేశించి.

శా. విద్యా సర్వశుభావహంబగు సుఖావిర్భావమా చూచినన్
పద్మాకంబను తీర్థరాజ మది యొప్పన్ చంద్రికోనేరు చెం
తన్నిర్వాణగతిన్ సువర్చుఁ డనన్ ధాత్రీశ్వరుం డొక్కఁ డ
చ్చోస్నానం బేయుచు ముక్తుఁడై యనిన తద్వృత్తాంత మాద్యంతమున్.

క. తెలుపుమని నారదంతుఁడు, పలికిన నియ్యకొని వ్యాసభట్టారకుఁ డ
వ్వలికథ వేడిత గావున, కలుషవిముక్తుఁడవు మౌనిగణముల యందున్

సీ. జననములనొంది యేకవింశతిశరీర, దుఃఖములు కర్మసంగతి బొందరుచుండ
దాని నత్యంతము లయంబుగా నొనర్చు, జాడయిది దాపుయిది ముక్తి సాధమునకు.

క. పరమైకాంతులు ధర్మా, చరణులు సత్యవ్రతులు ప్రశాంతులు ఋషులున్
నిరతము నీకథ వినుచున్, జరుపుదురు దినంబు లిదిప్రశస్తము వినుమా.

సీ. అనఘ గౌతమమహామునిశిష్యులు సుమంతుఁడును నందుఁడు సమాఖ్యలనెడియిద్ద
ఱిమ్మునిబాలకు లానాక్షరసన్నిధి సహ్యాయనము చేసి యతనివలన

వేదములో మొద లెల్లవిద్యలు నేరిచి తజ్జన్యమైన మేధానిరూఢి
నలరి వసిష్ఠమహాముని యాశ్రమం బనతిదూరము గాన నచటి కరిగి
యమ్మునీంద్రున కభివందన మొనర్చి, నిలుచుటయు వారి యాకారవిలసనములు
గాంచి మీ రెవ్వరన వారు గౌతమునకు, శిష్యులమనంగ మెచ్చి వసిష్ఠుఁ డనియె.

క. ఎయ్యది జదివితి రనవిని, యయ్యా నిగమములు నాల్గు యనవిని మే ల్మే
లియ్యాకారము లరసిన, యయ్యర్థం బడుగ నేల యడిగితి దానన్.

శా. ఏదీ మీకు గురూపదిష్టమగు మీ యిచ్ఛానురూపంబులో
వేదం బొక్కటి యుచ్చరింపుఁ డనన విప్రార్భకుల్ వీనులా
హ్లాదంబొందఁగ జోడుగా శ్రుతిహితంబై మీరు విన్పింప వి
ద్యాదీక్షాగురు నమ్మహాముని మనం బానందముం బొందఁగన్.

గీ. చాలు నుచ్చారణాభ్యాసశక్తులందు, బాలుపడినారు గౌతముపాటి గురుని
శిక్ష యిదియేల యొచ్చము లైదుఁగాన, మంచివారౌట మీ రభ్యసించవలయు.

క. ఆవెలితిఁ దీర్చుకొనుచో, నీ వేదము లెల్ల మీకు హృద్గతమని యా
పావనముని యావటువుల, కీవినమని మర్మసరళు లేర్పడఁ బలికెన్.

క. వేదార్థరహస్యము లీశాదులకును దుర్లభంబు లివి మరుగిడ కే
దా దేశించితి జనుఁ డన, మోదంబున మరలివచ్చి మునిబాలకులున్.

ఉ. ఆదర మొప్ప గౌతముని యంఘ్రులకుం బ్రణమిల్లి మౌని యా
గాదివిశిష్యులం జులకఁగాఁ గని యోరి దురాత్ములార మీ
రే దెస కేగినార లిపు డెక్కడనుండి తలంచి క్రమ్మఱం
నా మసమక్షమంబునకు వచ్చినవారయి వచ్చినా రనన్.

సీ. ఆదరంబున వినుమో దేశికోత్తమ యలవసిష్ఠమునీంద్రు నాశ్రమంబు
చేరి మీ రానతిచ్చిన యాగమము లెల్ల వినుపింప నలరి యా వేదవేత్త
మఱియుఁ దా నాగమమర్మంబు లగుకొన్ని యుపదేశ మొసఁగి మీ యొద్ద కనిచె
నను మాట వీనుల నాలించి భగ్గున నెయ్యంటు నాహవనీయు నటుల
మండిపడి నిండచమటలు మఱియు గ్రమ్మ, కన్నుగోరుల నంగారకణములురుల
బోమలముడిగొన నాగ్రహంబున మునీంద్రు, బాలకులఁ జూచి యొక వేడి పలుకు పలికె

క. నాకును బ్రియశిష్యులరై, మీ కవ్వల నొక్కగురుఁడు మిశ్రములనుచుం
జేకొని యిటకును నెంతయు, రాకనికిని దెల్పవత్తు రా మీ రిటకున్.

గీ. మీరు నాకును శిష్యులుగారు నేను, మీకు గురుఁడను గాను ప్రాజ్ఞులార
మీకుఁ బడినట్టిపాటెల్ల మిథ్యయయ్యె, నలవసిష్ఠుండు నాకెక్కుడా యటంచుఁ

క. కోపించి పిశాచులరై, పోపొండని వారిఁ దిట్టి పొసఁగఁడనక తా
శాపం బొసఁగినవార ర, త్యాపన్నత వేడి వెండి యక్షులు రాలన్.

క. నగచుచుఁ బదములపైఁబడి, తగునే యోతండ్రి యేమితప్పితి మేమీ
నగ లదరి జేరుదుమని కడు, దిగులున వినుపింపఁ గరుణ తేకువనతఁడున్.

ఉ. ఏల విలాపముల్ కినుక యించుక తాళక మించ బల్కితిం
బాలకులార మి మ్మతికృపానిధి రంగనివాసుఁ డిందిరా
లోలుఁడు గట్టుఁజేర్చు నతిలోకుఁ బరాశరుఁ జూచునంత మీ
జాలివొలంగుఁ బొండనిన శాపము తమ్ముఁ బరిగ్రహించినన్.

సీ. అతిభయంకర శుష్క తాంగయష్టులతోడ పుడమిఁ జేరెడు పల్లజడలతోడ
వర్తులారుణభయావహలోచనములతో తెమలరాని మహోదరములతోడ
ననశనామయవివృతాస్యగర్తములతో దారుణక్రూరదంతములతోడ
నిరసనకాష్ఠసన్నిభకరంబులతోడ కడుఁబొడవౌ కుత్తుకములతోడ
కడవమసిరాసియిడు పెండెకట్లతోడ, చిట్టి కమరెత్తు జేవురబొట్లతోడ
పేర్విబుజన్నిదములతోడ నావులింత, లిడి పిశాచంబులైరి వారిరువు రపుడు.

క. ఒదుగుచు నెప్పటిమేనులు, వెదకుచు నెవ్వారు లేని విజనస్థలముల్
కదియుచు నిజధర్మంబులు, వదలక హింసాచరణనివర్తకమతులై.

క. రంగద్వారముఁ జేరి ని, జాంగశ్రమ మపనయించి యచ్చటి మానుల్
గంగాధరచరణాంబుజ, భృంగాయత హృదయులగుచు పేర్చినముదితోన్.

గీ. సకలపుణ్యపురాణప్రసంగములను, వెడయువారలఁ గని చింతనిలిచి తారు
గోచరింపక వారాడుకొను సుభాషి, తముల నిలయెల్లఁ గ్రుమ్మరు తలఁపువొడమి.

వ. అప్పటినుండి నిగూఢసంచారంబున సుమంతసునందనుల తమకలుషంబులు దొలఁగించు సనాతనుండైన బరాశరబ్రహ్మ సాక్షాత్కారం బెచ్చట సిద్ధించునో యని యమనియమాసనప్రాణాయామ ప్రత్యాహార ధ్యానధారణాసమాధ్యష్టాంగయోగ నిరంతరాభ్యాసనపరాయణ నానాయోగిజన శరణ్యం బైన నైమిశారణ్యంబును, నిజసందర్శనమాత్రభూస్వర్గాపవర్గవైభవోదారంబైన కేదారంబును, దేవానాంపూ[illegible]ధ్యాయను శ్రుతివచననిదర్శనంబై నిర్వాణలాభతత్పరపరమభాగవతారాధ్య[illegible]యును, రుక్మిణీసత్యభామాప్రముఖాష్టమహిషీసహచర శ్రీకృష్ణ[illegible] సహాధ్యాసమాన మణిసౌధద్వారకయైన ద్వారకయును, జననానసర[illegible]మానవతపరిభూయమానజననీజాఠరగోళపరిపీడ్యమాన విణ్మూత్రప్రాయా శ్యత్యంతశోషసంతప్యమాన జంతుర్యథావిషవల్లివిచ్ఛేదనకారణాసియైన వారణాసి

యును, శంబరారాతిశాంబరవిడంబన మోహినివ్యూహాయమాన జగన్మోహనవిలాస రుద్రకన్యాసహస్రశింజానచరణమంజీర ఝణఝణత్కార శకలితధైర్యకంచుక కుమారచంగమావాలంబైన శ్రీశైలంబును, నికటకూటదరీఝుటీలహరీఘుమఘుమత్కృత రవస్వీకృతజలశీకరసమాకలితమరుత్కిశోరదంభోళిధారావిదారిత ప్రపన్నజనజనాం తరార్జితమహామోఘకుతిలీలంబైన వేంకటాచలంబును, నిజాచరితజపతపస్స్వాధ్యా యాదిసుకృతపరిపాలాయమానాశ్రాంతశ్రవణధన్యతావలయం బమ్మహాయోగిజన సంస్తూయమాన వీరపుంభావవేగారణద్గణికాకాంచలకాంచి యైన కాంచియును, ఆదివరాహమాహాత్మ్యసుధావృష్టిపరిశమితభవాతపోష్ణంబైన శ్రీముష్ణంబును, మోక్షలక్ష్మీసౌధనిశ్రేణికాశ్రేణికాయమాన సుధాసౌధనిర్మాణంబైన కుంభకోణంబును, జహ్నుకన్యాసాపత్న్య మత్సరసమాచరితతపోబలపరిలబ్ధనిజాతిశయ హేతు శ్రీమద్రంగవిమానపరివృతప్రవాహధన్యయైన కవేరికన్యయును, స్వశ్రేయససంధాయకసార్థంబైన జంబూతీర్థంబును, సాత్వజనవ్రాతసందర్శనమాత్రనూరతాపాపస్వైతరణియైన చంద్రపుష్కరిణియును, మున్నగాఁగల తీర్థక్షేత్రదైవతంబుల నాలోకింపుచు నెచ్చట మనోరథంబు సఫలంబుగానక నప్పిశాచద్వయంబు తదగ్రభాగంబున.

మ. కని రాతీరవనీ రసాల కదళీ ఖర్జూర బిల్వాగముఁ
వనితాత్మీయమహత్త్వవారితమహాపాపవ్యథావేగముఁ
జను రాదిత్రిదశప్రచారభవకాసారోగ్రపున్నాగముఁ
వనజారాతిస్వర్గోగ్రభాగమున సేవ్యంబైన పున్నాగమున్.

సీ. రంగేశపూజాపరాయణ మునిరాజమశ్రాంతయోగిసంయమి సమాజ
మావహనీయాగ్నిహవనముద్ధితధూమమస్య యనాధ్యాప కాగ్రజన్మ
మతిథిసంతతసపర్యాసక్తమానసందరిమనితరేతరవైరవనమృగౌఘ
మంబు భక్షణభజనాసక్తజటాలోక మహారహస్మరణప్రసన్నహ సుజన
మాస్తిమితవిషయాసంగమార్యసేవ్య, మాప్లవనకూరకర్మవిఘాతకరణ
మాకలితరంగమాహాత్మ్య మతిపవిత్ర, మాచరితయోగమైన యయ్యాశ్రమమున.

మ. ప్రసవంబుల్ గొనివచ్చి సన్మునుల పైపైఁ జాల వర్షింపుచుఁ
బ్రసరేణుల్ మునిపాదపద్మములఁ బర్వన్ మేను లానింపుచుఁ
రసభావంబులు గానలేనితరి నర్థం బొక్కెడం బల్కుచుఁ
[illegible]సమానంబగు భక్తిపారఁగఁ గరాబ్జంబుల్ మొగిడ్చెన్ దగన్.

క. ఆచుట్టుఁ జుట్టుఁ జుట్టుఁబి, శౌచంబులు విజనమైన జక్కటిలను దృ
గ్గోచరులుగాక నందఱేఁ, జూచుచు వైష్ణవుల కొదుకుచును నికటములన్.

గీ. పాదప్రక్షాళిణీస్నాతజనులదరిని, శయపుటంబుల నార్ద్రవస్త్రములు పిడువ
తజ్జలంబులుదొరుగ శౌదలలుసాచి, పావనులమైతి మనుకొందు భావములను.

ఉ. వాడొకొ శ్రీపరాశరుఁడు రంగమహత్త్వముఁ జూడ నిచ్చటన్
లేడొకొ యేల యేమరెనొ లెంకల మమ్ముఁదలంప కెందును
వాఁడొకొ బ్రోచుఁ బొమ్మనుచు నమ్మకఁ బల్కిన గౌతమర్షి యున్
గాడొకొ సత్యవాది మునుగాథ లసత్యములయ్యెనో కదే.

క. అనుచుం బున్నాగసరో, జని చుట్టునసించు మానిసింహుల లోనన్
జనకుని వెదకుచునుండఁగ, మును లచటవిశేషములకు ముదితాత్మకులై.

సీ. అలికి ముగ్గులువెట్టి నరుగులు నేలకో కుప్పగా కురిసె నీకుసుమరాజి
మధురస్వరముల సమ్మతి వీనులలరఁగ వినవీయ వేలకో వేదచయము
విలసితసైకతస్థలముల నేలకో వంకరయడుగులు పొంకమయ్యె
చీరలు మురళింప నీరంబులేలకో యిలరాల నటునిట్టు తొలకబారె
వీకలెవ్వరో మాయావు లౌర రంగ, మందిరమునకు వచ్చి రేమందమనుచు
గుములగొని యబ్బురమునొంది తెమలబార, దారుగొని నవ్వుకొనుచు చెంతల మెలంగ

ఉ. వచ్చె సనాతనుండు మునివర్యులు గొల్వ పరాశరుండు వా
రిచ్చదలంచినట్లు మును లీతఁడె బ్రహ్మమనంగ వచ్చినాఁ
డిచ్చటి కచ్యుతుండనఁగ నేమిటిమాట హుతాశనుండు తా
వచ్చెననంగ భాస్కరుఁడు వచ్చెననన్ మహనీయమూర్తితోన్.

శా. [illegible] ను నర్ఘ్యపాద్యములు నర్పింపంగ భూలోకమం
దాయుఁ డమ్మునిచక్రవర్తి తనచెంతన్ దద్విరిద్ధిష్టపీ
తారూఢుండయి పొన్నమ్రానులను ఛాయంబుట్టి వృత్తాంతముల్
పౌరుల్ దెల్పఁగ సర్వముం దెలిసి యాపద్బాంధవుం డయ్యెడన్.

క. ఆమాకందుల్లు మొగ, క్షేమము లారసి పిశాచచేష్టితములుగా
నా మొదట నడుమకార్యము, లామూలము గాఁ దలంచు నాసమయమునన్.

సీ. అఖిలప్రపంచమహాభూత మోహినీమునిజనానుష్ఠాన ముఖ్యవేళ
స్వైరిణీప్రత్యక్షసాక్షాత్కారదైవంబు చోరావళీభావిశోభనంబు
[illegible]సిద్ధి[illegible]కాళికాజనయిత్రి కమలామయావహ క్షతజమూర్తి
[illegible]నాస్వాకుంకుమస్నానకసమృద్ధి యస్తాగదావానలాభివృద్ధి

పరగఁబడమటికి నెరసంజ బంధుజీవ, ఘుసృణకంకేళి దాడిమీప్రసవకింశు
కప్రవాళజపారాగగైరికాగ్రి, కిసలకిలయితరప్రభాగ్రసన మగుచు.

మ. అపు డామౌనిగణంబు కాల్యకరణీయంబుల్ చనన్ దీర్చి రం
గపురాణశ్రవణప్రసంగతతి రంగధ్యాననిష్ఠామహా
జపతాతత్వనిరూఢి రంగరమణాంచత్పూజనాసక్తి రం
గపురీతీర్థమహాత్మ్యకీర్తనల శ్లోకంబుల్ ప్రసంగింపుచున్.

ఉ. వేకపువేడి కాకఁబడు విశ్వము శాంతివహించునట్లుగా
చీకటిపేర యొక్క జపసిద్ధుఁడు గొంగడి గప్పి వచ్చి యొ
తూర్కుకున మంత్రభూతి పయినూదిన క్రైవడి తావి పూఁబొదల్
సోకిన రాగపూరములఁ జొక్కిలి తీర్చె సమీరవారముల్.

క. పుష్పాడి వెంబడి పూవుల్, కుప్పలుగాఁ గురిసె మానికుంజరుహపైఁ దా
నప్పూజ లంది తలఁచిన, యప్పడ కను మోడ్చిల గర్వితాకారములన్.

సీ. నిల్చి తత్పదపద్మముల కింతయెడఁ గల్గి సాగిలి మ్రొక్కి యంజలు లమర్చి
వేదోక్తముగ వెక్కు విన్నుతులు గావించి తమ తెఱఁగెల్ల నూతండ్రితోడ
విన్నపం బొనరింప విని యేల చింతిల గౌతముండు శపించుఁగాక యేమి
యఖిలలోకారాధ్యుఁ డైనట్టి మాతాత యాచార్యుఁ డటె మీకు నతని గరుణ
నొక్క యక్షర ముపదేశ మొందువారు, జగతి భేదంబు బొంద పరిసక్తి గలదె
మిమ్ముఁ గడతేర్తు నింతకు మిగిలినట్టి, తలఁపు లేదెందు నాకుఁ గర్తవ్య మొకటి.

క. కావలయు నర్థ మెయ్యది, యేవరము లాసంగవలయు నిదెయది యనిమీ
భావములఁ గొంక నేటికి, యీవేళ వచింపుఁడన బ్రహ్మాప్తాత్మకుఁడై.

గీ. వరము లేటికి మీపాదవనరుహములు, వరము లితరంబులైన దైవతులఁ గడవ
పాడగనితిమన్న యామాటనుడువ దడవ, విడిచె వారిపిశాచత్వవిభ్రమములు.

ఉ. చక్కఁదనంబు నంగములు చాయలు బ్రహ్మవిశుద్ధతేజముల్
నిక్కముగాఁ గఁ దొంటికరణిన్ దెరమాటుననుండి వచ్చిన
ట్లక్కజమై యొసంగుటయు నందఱు విస్మయమంది వారలన్
బెక్కుతెఱంగులం బొగడి పేర్చి సుమంత్రసునందు లేపునన్.

క. తనసన్నిధి నిలిచినచోఁ, గని యాసక్తిఁ బ్రసూతి కరుణాపరుఁడై
మునిబాలకులం గని యి, ట్లనియెన్ భావ్యార్థనిశ్చితాత్మకుఁ డగుచున్.

గీ. ఈశ్వరుఁడు మేనులని మెడి యిల్లలోన, బూనుకొనియుండు గుణరూపియైన మూం
వనుసరించుఁ జరించు దేవాదితనువు, లెత్తి యిందుకుఁ దగినభోగేచ్ఛ మెలఁగు.

క. ఏమేను లెత్తు యీశ్వరు, తామేనుల యెడ మనుష్యమాది స్వరూపం
బేమరి కులాలచక్రము, నేమం బగు సంసృతికిని నెలవై మెలఁగున్.

క. ప్రాజ్ఞులరై సాలంబున, విజ్ఞానము లేమగక వివేకము బలిమిన్
జిజ్ఞాసాపరులగుట న, భిజ్ఞులు పొగడంగ నిట్లు పెంపును గలిగెన్.

క. ఇటువిధానం బాత్మ, యతనమునం జేయుడీ భవానలతాప
చ్యుతి యొనరింపుఁడు యోగ, ప్రతిభామృతసేచనమున బాయుఁ డఘములన్.

క. శ్రీరంగబ్రహ్మము మీ, కోరిక లీడేర్పఁగాత గురుసన్నిధికిన్
మీరరుగుఁ డనినమాటకు, వారలు నిర్వేదపారవశ్యాకులులై.

మ. గురు లెవ్వారలు పోవు టెచ్చటికి మాకున్ దల్లియుం దండ్రియున్
గురువున్ దైవము ప్రాపు దాపు భవదంఘ్రుల్ గాక వే యున్నదే
కరుణాసాగర చాలుఁజాలు భవదుఃఖంబుల్ సహింపంగ లే
మరనేయం దగదిమ్ము ముక్తి కరుణాయత్తైకచిత్తంబునన్.

సీ. నిను నమ్మి శరణుజొచ్చినవారి నీలీల పొమ్మని విడనాడ పోసగునయ్య
అనిన మీ హృదయశోధనకై యిట్టిటి నటులగావించెద నన్నలార
తాతశిష్యులరునై తనరిరిగావున మేలొనర్పఁగఁ బూని జాలినాఁడ
మన్నాఁడు దీనులపెన్నిధి శ్రీరంగనిలయుండు నాదుప్రాణికై వహించు
గట్టుఁజేర్పుటకై యటుగాన నిపుడ, ముక్తి కనుపుదు మీచేఁ బ్రసక్తమైన
కార్యమొకటిటియపునది గాదనకను, పూను డది మన్నిమిత్తంబు పూర్ణకరుణ.

మ. ఇదె యీచెంత సువర్చలుండనఁగ మాసిందుఁడు మోక్షార్థియై
మదిలో నన్ను గురుంచి యోగనిరతిన్ మాటాడకున్నాఁడు పూ
ర్ణదయన్ మీ రతనిం గటాక్షమిడి నిర్వాణంబు నొందించి నా
మదిగైకొం డనునంతలో నతఁడు ధన్యత్వంబునుం బొందెడున్.

క. మీరు పిశాచాకృతులన, చేరుం డచ్చటికి ముక్తిఁ జెందుడటుల శా
పారంభము క్తముక్తియు, నారయ నొకటైనగాని యందఱు రెంటన్.

క. నాకిది యుపకారంబని, వాకొన శిరసావహించి వారలు పుణ్య
శ్లోకు పరాశరు వీడ్కొని, లోకస్తుతుఁ డగు సువర్చలుం జేరి రనన్.

క. నవ్వి సువర్చలుఁ డనువాఁ, డెవ్వం డతఁ డెట్లు చేరె నీ పున్నాగం
బాన్పుతొంతం బానతి, యీవేళ నొసంగుఁడనిన యిట్లు పలికెన్.

గీ. నాగదంత యనంతపుణ్యంబు వినిన, నా సువర్చలుచరిత మాద్యంత మేను
తేటగా వివరింతు నెంతే నీ భక్తి, నాను పూర్విగ వినుఁడని యానతిచ్చె.

క. వరుణాతరంగిణీపరి, సర మార్యావర్తభూమి సకలసరిత్త్రీ
తరుణీసీమంతముగతి, పుర మమరు విశాల యనవిభూతి దలిర్పన్.

సీ. వెడమువెట్టకరాని ప్రియుగూర్పు మనిరంభ కిచ్చుకమ్మ్రులుపల్కు తెమ్ము విటుల
పారిజాతపుపువ్వు పరిమిళంబులుగట్టి గంధంబుపొడిచేల్చు గంధకారు
యినుమంత గాలితేవిటలెంత పనిచేసితని యగస్త్యునిపల్కు నవనిసురలు
వలయుకార్యములు మాకెలనికొక్కరిఁ బంపుమని యింద్రుఁడేచు రాజానలియును
కలశములు దివ్యవాహినీకమలకోర, కముల బెనఁగొను వరదంబు లమరి యమర
పురము నప్పురమున సౌధవరము లొప్పు, కతన నేకీభవించె నూర్జితవిభూతి.

గీ. అష్టమదముల ఝురపూరితాద్రులనఁగ, మీఱు దంతుల తనదుసజ్జారమునకు
రావుగాయనుభీతి నైరావతంబు, వెలుకనైయుండె నప్పురి దరమె పొగడ.

క. ఆవీట నింద్రుపొగా, మావులు దిగుకతనగాదె మావులనంగా
భూవిగతమరుజ్జయనిజ, ధావనముల మీఱె నున్నతతురంగముల్.

క. అగణితకరణిఁ జెలువడి, నగరికవీనులను జూచి నానాఁటికి ప
న్నగపల్లవులూర్పుఁగ బెట్టుగఁ దత్సంతతికి నలవడును నిట్టూర్పుల్.

వ. మఱియు నప్పురంబు సుందరీమణిగణనికరమణిభూషణమాణవప్రభాకలితమంజార
మంజీరచంపకోత్పలమాలికానుగంధబంధురంబై రుచిరప్రభాతభాస్కరవిలసితమ
ణిమాలికాసుందరంబై వసంతతిలకాకుసుమితలతావల్లిత వనమయూరమత్తకోకిలా
క్రౌంచపదాదిఖచరప్లుతమనోజ్ఞంబై స్రగ్ధరాశ్వలలితభద్రికమత్తేభవిక్రీడితంబై
భూనుతభూతిలకానందంబై మేఘవిస్ఫూర్జితవిద్యున్మాలికాతరళ మానినీరతిప్రియ
భుజంగవిజృంభితప్రహర్షణమంజుభాషలంబై సర్వతోముఖమంగళమహాశ్రీకరంబై
వృత్తరత్నాకరమధ్యంబున వృత్తారంబునం బలె నలరుచుండె. వెండియు.

ఉ. ఆపురి కాశ్యపాహ్వయమహాద్విజముఖ్యుఁడు మాధవీవధూ
టీపతియై పదార్థము గడించి క్రియవ్రజముల్ సమస్తముఁ
మాపత్నిఁగూర్చి చేసె సుకుమారు సువర్చలునామ పుత్రిగా
నాపరమేశులబ్ధపరుఁడై కని మెఁ గృతపుణ్యవాసనన్.

క. పాడియు పంటయు తోడవులు, పోడిమియుఁ గలిగి కాశ్యపుఁడు మహి నెనఁగా
నేఁడు గృహమేధియని యే, నాడుఁ దనమాట వాసిన మెలంగుతటెన్.

మ. సుతుఁడైనట్టి సువర్చలుండు నిగమస్తోమంబులుఁ శాస్త్రసం
తతులుఁ నేరిచి తండ్రియాజ్ఞ నొకకాంతారత్నముఁ బెండ్లియై

శతవర్షంబులు నిండ మన్నగరులన్ సంతాపవారాశిలో
నతఁ డన్యాయతముంచి తా విరతిచే ధన్యాత్మబోధంబునన్.
ఉ. చెక్కిట చేయిఁజేర్చి తనచిత్తములో వగపుంచి యాలిపై
యక్కఱలేక సొమ్ములని యందక ద్రవ్యమునందు డెందమున్
జిక్కఁగనీక యెవ్వరిని జీరక పిల్చిన పల్కు కూరకే
యొక్కఁడనో విచారమయి యింటికి రాకొకపంచ నుండఁగన్.
క. ఉన్నాడను దల్లిదండ్రులు, గన్నట్టి జనంబుచేత గల చుట్టములున్
విన్న ప్రజలెల్ల మూగుచు, నెన్నఁడు నీచింత యెఱుఁగ మెఱుఁగ మనంగన్.
గీ. కాశ్యపుఁడు వంతఁ గనకపాంగళ్ళు గదల, తలవణఁకగ తనసోమిదమ్మగారి
నూతఁగొని యొండుకరమున నూతకోల, దాల్చి మెల్లనవచ్చి నందనునిగాంచి.
క. లేవడు జనకుఁడు వచ్చిన, నావలనుం దొలఁగ డున్నయరుగునఁ జోటీ
డేవచనము నాడడు కను, గావడు తలయెత్తి చూడఁ గానడు విరతిన్.
క. ఇటులున్న కుమారుని చెం, గటికిన్ దాఁజేరి వెడదకన్నుల నశ్రుల్
బొటబొటఁ గురియఁగ నెమ్మది, దిటఁదప్పి యొలుంగు రాల దీనుం డగుచున్.
క. ఆకీనుండై విశిష్టా, గోపర ధర్మంబు లీవెఱింగియు మహాత్మ
దాసీన్యంబునఁ జూచిన, నీసభ్యత కొంతవెలితి నేడు ఘటిల్లెన్.
ఉ. నేర్పితి నాగమంబు లికఁ నేరనిశాస్త్రము లెల్లఁ దెల్పితిన్
దీర్పరివైతి వీవు జగతీవరసన్నిధులందు నన్నిఁటిన్
నేర్పరి విట్టులుండఁదగునే యిది యేటివిచారమన్న మా
నేర్పులు నేరముల్ మదిగణించితొ నీకొరు లెగ్గుఁ జేసిరో.
ఉ. కానకకన్నబిడ్డవు గావున నీవిటు చింతనొందఁగాఁ
దా నిదెవచ్చి నీజనని దైన్యముతోఁ గనుగంటనీరు వె
ళ్లానుచు మాట వెల్వడక యుండనవుంగుడువుంగుఁడై విచా
రానుభవంబుతో నడల నక్కటికింప విదేమి పుత్రకా.
సీ. అడుగువెట్టిన గందు నరికాళ్లు మురిపెంపుకొరమాటగండచక్కెరలు రాలు
నెలుగదల్చిన కిసలయంబు లిసుర్చు పాలయుమో నెల్లమించులు ఘటించు
మొగమెత్తునప్పుడెల్ల మొలపించు హరికాంకు నిలిచిన జాళువానిగ్గు గులుకు
నిం ద్రజాలంబువహించు పెన్నెరులార్చి కలవరేకులుచల్లు కలయు జూచి
శీలములకెల్ల నెలవు లక్ష్మివిలాస, మందిరము పుణ్యసాధ్వి నీమందిరమున
సమన మోహాపముల గౌరవముల మఱచెదు, యుండియుండంగ నేర కిట్లుండ నేల.

క. తన కపిప్రియం బొనర్చిన, వనితఁ బతివ్రతనైన వదలుట ధర్మం
బనిమిత్తము కులకాంతా, జనము న్విడనాడు దుష్టజన్ములు గలరే.

సీ. ఏమన్న మాతోడ నెదురాడ దెన్నఁడు నెందు వంచినతల యెత్త దీవు
తనపాలి దైవంబ వనినిన్ను భావించు మాకు శుశ్రూష లేమరక సేయు
నతిథిసపర్యల నలయకల్ చూపదు గడపదు ముష్టి భిక్షులవారి
ననదలఁ దనదునందనులట్ల బోషించు నన్యులఁ జూచి మాటాడఁబోదు
కోపమెఱుఁగదు తనుఁదిట్టుకొనదు పెద్ద, మాటఁబల్కదు నిద్దురమగనియుండ
పరవదాపను మర్మంబు లనలనుడువ, దట్టియిల్లాలిఁ బాయ నేలయ్య నీకు.

గీ. పుణ్యచారిత్రి మాకేకపుత్రివిషయ, మన్వయము పుత్రులను గాంచి యలరఁజేయు
విత్తు మొదలయినవాఁడవు వెనకముంద, రెవ్వరును లేరు మాకుఁ బ్రాపెవ్వ రింక.

క. నీవు విరక్తుఁడవగుచుఁ ద, పోవనవృత్తి మెలఁగు దీన పుణ్యము గలదే
యీవల మేమును యిల్లా, లావలఁ బలవింప దురితమంట కుమారా.

గీ. పుత్రహీనుండు సద్గతిఁ బొందఁడనుచు, నీవు చదువులఁ జదువుట లేదె యుర్వి
నాశ్రమంబులలో గృహస్థాశ్రమంబు, సాధుజనులకు నిహపరసాధనంబు.

శా. నామాటల్ వినసేరకే నియతినున్నన్ భస్మహవ్యంబుగా
కేమీ దానఁ బ్రయోజనంబు గలదే యేలన్న బూర్వంబునన్
రామాదుల్ పితృవాక్యపాలకులుగారా వారు నీసాటి రా
రా మొండుండఁగ నేలరా తనయ రారా లేచి నావెంబడిన్.

శా. ఈశా న్మిత్రధన మీదుకూలములు నీయిల్లున్ బశువ్రాత మీ
దాసీదాసజనంబు లీసకలసంతానంబు లీయాశ్వ ము
న్నా సంసారసుఖంబు మాని జెడనేలా వృద్ధుఁడే గాక స
న్యాసం బింతయులంతియే నడప భోగాయత్తకాలంబునన్.

గీ. నేఁడు మముబోఁటులకు నెల్ల నిన్నుఁ జూచి, చలువయింతయె గాక యేఫలముగలుగు
పలుకవనియేమి యేమింత పలునరింప, రా కటా దెందమూనకురా కుమారా.

గీ. ఆదరింపుము నన్నుఁ దల్లియడలు మాన్పు, మారడిలఁజేసి యిల్లాలు గాసిలింప
వలువ దిటులుండ లౌకికవైదికముల, నీవెఱుంగవె నియతమానసే తనూజ.

క. పితరుల ఋణంబుఁ దీర్పుము, సుతలాభముఁ బొంది మమ్ముఁ జూడుము నీవే
గతియనెడు వారమింకే, గతినోర్తుము నిన్ను బాయఁగలమె కుమారా.

మ. వినరావో చెవు లేమి విస్మృతియొ యావేశాంతరంబో మనం
బున నజ్ఞానము గప్పెనో యనుచుఁ దాఁ బుత్రాళిచేఁ బెట్టుచా

కొన నాలించి సువర్చలుండుఁ బిత్రుభక్తుం డిట్లనుఁ దండ్రితోఁ
దనవిజ్ఞానవిరక్తిభావము యథార్థత్వంబు సంధిల్లఁగన్.

సీ. అయ్య యీక్రియ మీర లానతిచ్చినదెల్ల సత్యంబె యేనసంసారి నగుట
వార్ధకం బవ మనిత్యం బనికాంచితి కర్మపాశంబులు గట్టువడియు
తాపత్రయముల సంతప్తుఁడయ్యును దదృష్టాకశాహతులక్లేశములఁ బడియు
నజ్ఞానతిమిరకారావాసమునఁ జిక్కి వాఁడాగ్రహాగ్రస్తవర్తనుండు
నయ్యు మేమత్వమును నుడియందుమునిఁగి, గర్భవాసానలజ్వాలఁ గ్రాగి గోర
పంజరాంతరవర్తినై బరగునట్టి, యేనుమరచుట చింతిల్లు టేమియరుదు.

క. అకటా యనవై యమ్మ, క్రకచచ్ఛేదనవిభిన్నగాత్రుఁడనై పో
నొక దిక్కులేని తనుగని, నికటాహితములు వచింప నితరమె తండ్రీ.

గీ. పుట్టుమొదలును మృతికి సంపూర్ణభీతి, పెనచి రోగజ్వరంబుల పీడ నొంది
కర్మవాసన జెడక యొక్కెడ నసత్తుఁ, జూచి సత్తును దానికి సుఖము గలదె.

క. తీరమునునుండి యెయ్యది, ఘోరంబని యెఱుఁగలేని భ్రాంతిమతికి నా
త్మారామానందసుఖ, శ్రీరంజిలునయ్య యేను జింతిలు టరుదే.

గీ. వలదు చింతిల్లననుచు మీవచనసరణి, దాటరాదటుగాన జింతలు నొలంగి
యున్నవాఁడ నెఱుంగక యున్నవారె, నాదువర్తన మిదికాదనంగఁ దగునె.

క. తమతమ భోగవ్యవహా, రములగు దుర్విషయతత్పరత శ్రీపురుషుల్
తమిఁగూడి బంధరూపాం, గముల సృజింపుదురు వారె కారే యహితుల్.

గీ. మాతృపితృశుక్లశోణితాత్మకశరీర, ధారులకు వైష్ణవంబాపదంబె గాక
కలుగునే యొండుగతి యపార కార్శ్యపునకుఁ, బుట్టువానికి తనువులు బొందదనగునె.

క. కరుణింపుఁడు నను నేనీ, దురితములకు వెరతు జట్టి దొంతర లంతన్
వెరతునని దల్లితండ్రుల, చరణంబుల వ్రాలుటయుఁ బ్రసన్నాత్మకులై.

క. సేవించి నీదు కతమున, పావనులము నీవు వంశపావనుఁడవు రం
గావాసము చేరుము మా, దీవన నిష్ఠారసిద్ధి తిరముగు నీకున్.

క. ఆరాధింపు పిశాచా,కారంబుల నున్నవారి ఘనుల నిరువురన్
శ్రీరంగపుష్కరిణిదరి, వారలచే ముక్తి నీ కవశ్యముఁ గలుగున్.

క. ఆశక్తిఁ దనయుఁడైన బ, రాశరునకు శిష్యు లాకరణినున్నా రా
వేశాకారంబులతోఁ బైశాచికరూపవేషభాషణు లగుచున్.

సీ. తనతల్లిదండ్రుల యనుమతిచేతను శ్రీరంగధామంబుఁ జేరి యచట
విజనస్థలంబులు వెదకుచు చంద్రపుష్కరిణీపరితీర కదళికార

సాల పున్నాగ వాసంతికా చంపక మాధవీ రమ్యాశ్రమంబు లరసి
కానక పితృపరాధీనుఁ డగు నేని యామ్నాయములు సత్యమయ్యె నేని
గురుల దైవంబుగా నెంచి కొలుతు నేని, యెప్పుడును సూనృతం బేను దప్ప నేని
యేను గనుఁగొన నధికారి నేని నాదు, మ్రోల నిలుతురుగాక యమ్మునియుగంబు.

క. అనుచుఁ బిశాచాకారులఁ, దనమది దేవతలుగాఁగఁ దలఁచి తలఁచినన్
గని మ్రోల వారు నిల్చినఁ, గని సాష్టాంగప్రణామకము గావింపన్.

క. ఎటు లెఱిఁగితివో మమ్మున్, జటివర నీవనిన సూర్యచంద్రులు నరులె
చ్చటు నున్నఁ దెలియఁజాలరె, స్ఫుటమై యున్నయది మీయపూర్వఖ్యాతుల్.

క. సర్వేశుకరణి మీరలు, సర్వాంతర్యాము లెందు సామాన్యులరే
గర్వాంధుఁడ మిముఁగొల్చుట, సర్వశుభాచరణహేతు సాధన మయ్యెన్.

గీ. అనిన వారు సువర్చలుఁగని మునీంద్రు, మమ్ముఁ జూచినకతన నీ నెమ్మనమున
గోరునర్థంబు లెల్లఁ జేకూడె ననుచుఁ, జాల నమ్రము మదిలో నసంశయముగ.

క. కోరుము వరమున వారా, త్మారామము పరాశరమహాత్ము గురున్
శ్రీరంగవిభునిఁగా మది, నారసి తద్వచనసరణి నని రాజనితోన్.

మ. భవరోగౌషధ మాత్మసౌఖ్యకర మాపన్నార్తివిచ్ఛేదకం
బవలంబం బగుణం బమేయ మనఘం బాద్యం బనంతం బనన్
వివిధాభిఖ్యల నొప్పు బ్రహ్మమతఁ డుర్విన్ రంగధామాఖ్యమై
యవతారించెఁ దదంఘ్రిమూలములు నీకౌఁగాక యాధారముల్

గీ. అని సుమంతుండు వెండియు ననియె వాను, దేవుఁడు పరాశరుండు రమావినోది
రంగపతి యిచ్చు ముక్తిసామ్రాజ్యసౌఖ్య, మరుగుమని వారు చెయిచూపినంతదడవ

గీ. ముక్తుఁడయ్యె సువర్చలముని ముకుందు, చరణసరసీరుహధ్యాన నిరుపమాన
పావనామృత శమితపాపజ్వాలంబు, లన వటుజ్వాలులై వారు జనిరి యటులు.

క. కావున పున్నాగంబను, పావనతీర్థంబు శీతభానుసరంబున్
సేవించువారు ముక్తి, శ్రీవరదులు రెండు నధికసిద్ధం బనఘా.

క. ఈతొమ్మిదియును బుష్కరి, ణీతీర్థము లందు నెపుడు నెలకొను కావే
రీతోయ మునీతోయము, శీతలపవమానవశతఁ జేయును చలమున్.

క. కావున నీకథ విన్నజ, నావళికిన్ వలయు కామితార్థము లెల్లన్
దేవాదిదేవుఁడగు రం, గావాసుం డొసఁగు శోభనావహ లీలన్.

శా. ఆతీర్థంబులు నట్టిపుష్కరిణి యయ్యారామపుణ్యాశ్రమ
వ్రాతం బిచ్చటి సహ్యజాతటిని యారంగంబు నప్పట్టణం

చాతీరోత్సవమంటపంబులను నాహా రంగరా జాత్మకం
జాతం బెంతయొనర్చె నందుఁగల సౌభాగ్యైకసంయోగముల్ .

సీ. విహరించు నొకవేళ బహుళకావేరికాలహరిప్లవారోహవిహరణములు
జరియించు నొకవేళ సరసవిద్యాధరుల్ గొలువ సైకతశుభస్థలములందు
మెలఁగు నొక్కొకవేళ నలఘుపుణ్యాశ్రమాంచలమహాభూరుహచ్ఛాయలందు
గ్రీడించు నొకవేళ కేళీసరోవరకమఠాంత రాళావగాహనములు
రంగనాయకితోడ శ్రీరంగవిభుఁడు, రంగమీఱంగ నెనలేని రాజసమున
ప్రతిదినము నిట్లు మెలఁగుచు భావవీధిఁ, దలఁచి యొకనాఁడు తీరకాంతారగములను

సీ. ఒకపరి సికమీఁద నొరపుగాఁగట్టిన బురుసారుమాలు బిత్తరము మీఱఁ
దళుకులీను సుతారతపు ముత్తెముల పెద్దచౌకళుల్ చెక్కులఁజౌకళింపఁ
దగుజిల్లుతాఫుతాదట్టిపైఁ బసిఁడిదువ్వలువచెరంగులు దురఁగలింపఁ
గస్తూరి సాళాలుగలుగు కుంకుమబూత మెయిచాయతోడ సమ్మేళనముగ
నొక్కసామ్రాణిజెక్కిన హాయటంచు, వందిజనములు సన్నిధి గ్రందుకొనఁగ
నాప్తసైన్యంబుతో మృగయావినోద, కేళి రంగేశ్వరుండు వాహ్యాళి వెడలె.

క. ప్రియనోత్సాహముతోఁ దా, నుచితక్రియ వచ్చునప్పు డొరయూరపురిన్
నిచుళాధినాథకన్యక, విచలితధమ్మిల్ల రంగవిభునిన్ జూచెన్.

ఉ. చూచి విరాళి జాలిపడుచున్ వగజాపఁగఁజేయు ప్రాయపున్
రాచమిటారి తాల్మి వలరాచకటారికి నగ్గమైనచో
లోచెలి జొక్కి సారసవిలోచనముల్ ముకుళించి పాన్పుపై
లేచుఁ బడున్ గలంగుఁ దరళీకృతబాష్పముఖారవిందయై,

సీ. అదివిని పద్మినీ హృదయాంబుజాత మారంగేశునందుఁ గరంగు టెఱిఁగి
మతనూరడించి భూసురవరేణ్యులచేత శుభలేఖఁ బనిచిన జూచి యప్పుడ
కైచేసి తనతిరుకళ్యాణమునకు మహర్షు లేతేర ప్రహర్ష మెసఁగ
రాజులుగొల్వ భద్రగజాధిరూఢుఁడై భేరీమృదంగముల్ మూరటిల్ల
చోళరాజన్యనగరియస్తోకమహిమ, సుందరంబైన మాణిక్య మందిరమున
సామజంబునుదిగి పెండ్లిచవికెకరిగి, రంగవిభుఁ డొక్క శుభముహూర్తంబునందు

మ. చోళక్ష్మాపతి పుత్రికన్ గనకవాసోమాల్యభూషాది నా
నాలంకార విభూషితాంగిని మనోజ్ఞాకారకల్యాణమై
యాలీలావతిఁ బల్లకీమనిచి రంగావాసముం జేరి తా
నేలెన్ బద్మిని నిచ్చలున్ రతముఖాభీష్టప్రధానంబులన్.

గీ. తోడు శ్రీరంగనాంచారుతోడఁ గూర్చి, లీలనోరయూరునాంచారు నేలె సరణి
సమయకారత ముఖ్యవాంఛలను దేర్చి, వింతయొకటున్నయది నాగదంత వినుము

సీ. శ్రీమహనీయమా శ్రీవిల్లిపుత్తూర విష్ణుచిత్తుం డను వేదవేత్త
కలఁ డొక్క వైష్ణవాగ్రణి యమ్మహాత్తిరుపతినున్న శ్రీవటపత్రశయనుఁ
గని కొల్చి మాలికాకైంకర్య మొనరించి మత్స్యధ్వజునిఁ జేరి మధురలోన
విద్వజ్జనము విశిష్టాద్వైతసుప్రతిష్ఠయు నొంది శౌరి సాక్షాత్కరింప
నలరి తనవిభుఁడుజేరి కృతార్థుఁడగుచు, దినములుగ్రమింప నొకనాఁడు వనములోన
దులసికాననసీమ కన్నులు జెలంగ, నెట్టిదో పుణ్య మొకముద్దుపట్టిఁ గనియె.

ఉ. చామనచాయ మేనుగల చక్కని యన్నన నట్టిచూచి చే
యామరకెత్తు నేర్పున సమంచితలీలల హస్తపద్మమున్
బ్రేమ గ్రహించి సంతతము ప్రీతి జెలంగగ రంగధాముఁ డు
ద్దామగతిన్ సమస్తజగదావనదీక్షితుఁ డత్తటిన్ గృపన్.

ఉ. అందఱు రాణివాసముల యక్కఱ లెక్కువముల్ స్వభావముల్
కందువ లిచ్చలుం దెలిసి కామితవస్తులొసంగి ప్రోచి తా
నందఱ కన్నిరూపులయి యార్తశరణ్యుఁడు రంగధారుణీ
మందిరుఁ డుర్వియేలె ననమానమహామహిమానుభావతన్.

సీ. శ్రీరంగనాయకుఁ డీరీతి నలరుచు ననుదిన పక్షమాసాబ్ద విరచి
తోత్సవంబుల మించి యొకమాటు తనుఁ జేరుకొనునారలకు నెల్లఁ గోర్కెలొసఁగి
యవనినాద్యస్వయంవ్యక్తవిమానమా గంగసాంజ్ఞిక మను నాగకథల
తెలివిడైన ప్రధానతిరుపతి విలసిల్లె నని నాగదంతుతో వ్యాసమౌని
తెలిపెనని శౌనకాదిమౌనులకు సూతుఁ, డిటు శ్రీరంగమాహాత్మ్య మెరుపరుప
వారలెల్లఁ గృతార్థులై మీరి యుభయ, లోకసౌఖ్యము లంది రస్తోకమహిమ.

మ. నరు లీదృగ్విధ మైన గారుడపురాణప్రోక్త పద్యావళిన్
జరణం బైన లిఖించినన్ జదివినన్ జర్చించినన్ బల్కినన్
బురుషార్థంబులుఁ గామితార్థములు సంపూర్ణాగమస్థైర్యముల్
పరమాయుర్విభవాంగనాయత సుసౌభాగ్యావళుల్ చేకురున్.

మ. శతకళ్యాణకలాప సేవకజనానందస్వధాపాంగ సం
శ్రితభోగప్రద పాదపద్మభజనక్షేమంకరా వైభవా

ధృతభక్తవ్రజ దానదాక్ష్యతవిదారికారనిష్ఠామనో
వ్రతపుణ్యోదయ భాగధేయ సుజనైశ్వర్యోపకన్యాత్మకా.

క. కమలా మనస్సరోరుహ, కమలాలంకరణ సలలిత కరుణాభరణా
కుముదాది దాసలోచన, కుముదసుధాకిరణ సుగమకుటముఖ నగణా.

స్రగ్విణి. ఖండనవ్యాళి నిర్బంధ నిగ్రంథినా
పాండజస్వామిసాహాయ్యచర్యాధృతీ
చండదోశ్శౌర్యరక్షాకులీనోచ్చనో
ర్దండ కోదండ పాండిత్య గండాత్మకా.

గద్య.

ఇది శ్రీ వేంకటేశ్వర వరప్రసాదాసాదిత చాటుధారానిరాఘాట సగుస ని
ర్వ్యథకవిత్వరచనాచమత్కార సకలవిద్వజ్జనాధార కట్టి హరిదాసరాజ
గర్భాబ్ధిచంద్ర వరదరాజేంద్ర ప్రణీతం బైన గారుడపురాణ
శతాధ్యాయి శ్రీరంగమాహాత్మ్యం బను మహా
ప్రబంధంబునందు సర్వంబును

దశమాశ్వాసము

సంపూర్ణము.